



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:68:- శనివారం 25 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు25:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


దేశంలోనే కేరళలో అత్యంత

## ఆదర్శవంతమైన లింగ నిష్పత్తి



2

### అడవులు

## జాతి సంపద

ప్రతి అంగుళం అమూల్యమే.. వాటిని కాపాడుకోవాలి

ఆక్రమణలకు పాల్పడిన వారు

ఎంతటి వారైనా ఉపేక్షించం

శేషాచలం అడవుల్లో ఎర్రచందనం

విత్తనాలు చల్లించేందుకు ప్రణాళిక

దేశ అవసరాలకు తగిన కలప రాష్ట్రం నుంచి అందిద్దాం

ఎకో టూరిజం ప్రోత్సాహంతో

గిరిజన యువతకు ఉపాధి

అటవీ శాఖను ఆదాయార్జన శాఖగా తయారు చేయాలి

గ్రేట్ గ్రీన్ వాల్ రాష్ట్రానికి వరం కావాలి

అటవీ శాఖ సిబ్బంది భద్రతకు అధిక ప్రాధాన్యం

రాష్ట్ర స్థాయి అటవీ అధికారుల వర్క్ షాప్ లో

ఉపముఖ్యమంత్రి, అటవీ,

పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్



2

శబరిమల గోల్డ్

## స్కామ్ లో కీలక పరిణామం



2



# ఘోర ప్రమాదం



### కర్నూలు వద్ద కావేరి ట్రావెల్స్ బస్సు దగ్ధం

### ప్రమాదంలో 20 మంది సజీవ దహనం

### ప్రాణాలతో బయటపడ్డ 21 మంది ప్రయాణికులు

### బైక్ ఢీకొట్టడంతోనే చెలరేగిన మంటలు

### శుక్రవారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు ప్రమాదం











దురదృష్టకర రాత్రి హైదరాబాద్ నుంచి బెంగళూరుకు బయలుదేరిన ఆ బస్సులో ఉన్న ప్రతి ఒక్కరిదీ ఒక కథ. కొందరు పండుగ సెలవులు ముగించుకుని ఉద్యోగాలకు తిరిగి వెళ్తున్నవారు.. మరికొందరు తమ భవిష్యత్తు కోసం ఇంటర్వ్యూలకు వెళ్తున్న యువత.. వీరందరి ప్రయాణ లక్ష్యాలు వేరు కావొచ్చు, కానీ వారి తుది గమ్యం మాత్రం ఆ మృత్యువు ఒడిలోనే దాగి ఉందని ఎవ్వరూ ఊహించలేదు.

హైదరాబాద్ అక్టోబర్ 24 మనసులో మాట న్యూస్.నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు దగ్ధమైన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనలో 20 మందికి ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. మరో 21 మంది తీవ్రంగా గాయపడ్డారు. కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద వేగంగా వస్తున్న బస్సును ఓ బైక్ ఢీకొట్టింది. దీంతో బైక్ బస్సు ముందు భాగంలో చిక్కుకుపోయి ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 39 మంది ప్రయాణికులు,ఇద్దరు డ్రైవర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నిమిషాల వ్యవధిలోనే మంటలు బస్సు మొత్తానికి వ్యాపించడంతో లోపల ఉన్న ప్రయాణికులు బయటకు రాలేకపోయారు.

**ఆల్టేషన్ తో రిజిస్ట్రేషన్...**


సీటింగ్ బస్సుకి రిజిస్ట్రేషన్ చేయించుకున్న కావేరీ ట్రావెల్స్.. అధికారులను ప్రలోభాలకు గురిచేసి స్లీపర్‌గా ఆల్ట్రేషన్ చేయించుకుని బస్సులు నడుపుతున్నారు. 2018లో తెలంగాణలో బస్సుకి రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆ తరవాత 2023లో డయ్యూ డామన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకుని నేషనల్ పర్మిట్‌తో బస్సునడుపుతున్న ఆపరేటర్లు ఇటీవల ఒడిశాలోని రాయగడలో బస్సుకు ఆల్ట్రేషన్‌తో పాటు ఫిట్‌నెస్ చేయించారు. ఆల్ట్రేషన్ సీటింగ్‌కి పర్మిషన్ రాయగడ ఆర్టీఏ అధికారులు అనుమతులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. ఆల్ట్రేషన్ వలన సీట్లు ఇరుకుగా ఉండడంతో ఏదైనా ప్రమాదం బస్సులో చోటుచేసుకుంటే ప్రయాణికులు బయటకు రావడానికి ఇబ్బంది పడాల్సివస్తుంది. నేడు అదే కారణంతో ఎక్కువమంది ప్రయాణికులు బయటకు రాలేకపోయారని తెలుస్తుంది.

**బస్సుపై భారీగా జరిమానాలు**

కర్నూలు జిల్లాలో జరిగిన

మిగతా 2

### నిర్లక్ష్యమే కారణమని తేలితే కఠిన చర్యలు: చంద్రబాబు



కర్నూలు జిల్లా చిన్నటేకూరు ప్రైవేట్ ట్రావెల్స్ ఘటనపై సీఎం చంద్రాబాబు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రైవేటు బస్సులపై ఫిట్నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.ఈ దుర్ఘటనలో మొత్తం 21 మంది చనిపోయినట్లు తెలిపింది. మృతుల్లో19 మంది బస్సులోని ప్రయాణికులు కాగా మరొకరు బైకర్. చనిపోయిన వారిలో 18 మంది వివరాలు గుర్తించిన ప్రభుత్వం.. ఒకరిని మాత్రం ఐడెంటిఫై చేయలేదు. మృతుల్లో తెలంగాణకు చెందిన వారు ఆరుగురు, ఏపీకి చెందిన వారు ఆరుగురు, కర్నాటకకు చెందిన వాళ్లు ఇద్దరు, బీహార్ చెందిన వారు ఒకరు, ఒడిషాకు చెందిన వారు ఒకరు, తమిళనాడుకు చెందిన వారు ఇద్దరు ఉన్నట్లు తెలిపింది. మృతుల వివరాల కోసం హెల్ప్ లైన్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

### 21మంది మృతి చెందారు : హెూంమంత్రి అనిత



కర్నూలు బస్సు ప్రమాదంలో 21 మంది మృతి చెందినట్లు ఏపీ హెూం మంత్రి అనిత వెల్లడించారు. బస్సు ప్రమాదంపై మీడియాతో మాట్లాడిన ఆమె.. బైక్ ను ఢీ కొట్టడంతోనే ప్ర మాదం జరిగిందని చెప్పారు. అక్టోబర్ 24న ఉదయం 3.30 సమయంలో ప్రమాదం జరిగిందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం వచ్చిందని.. వెంటనే ప్రమాద స్థలానికి అధికార యంత్రాంగం వెళ్లిందన్నారు. ప్రమాదం సమయంలో బస్సులో 39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నవాళ్లు, మరో ఇద్దరు ఉన్నారని చ ప్పారు. మొత్తం 27 మంది ప్రమాదం నుంచి తప్పించు కున్నారని తెలిపారు. ప్రమాదంలో బైకర్ అక్కడిక్కడే చనిపోయాడని చెప్పారు. మృతదేహాలు గుర్తుపట్ట లేనంత విధంగా ఉన్నాయని.. వాటిని గుర్తించేందుకు 16 ఫోరెన్సిక్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదంపై విచారణ జరుగుతోందన్నారు. ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకునేందుకు నాలుగు బృందాలు పనిచేస్తున్నాయని చెప్పారు. డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నారని చెప్పారు. ప్రమాదంపై విచారణ కమిటీ వేస్తామని చెప్పారు హెూమంత్రి అనిత. మృతి చెందిన ఏపీ ప్రయాణికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్గ్రేషియా, గాయపడ్డవారికి రూ. 2లక్షలు ఇస్తామని ప్రకటించారు.

## ఈతకు వెళ్ళి నలుగురు మృతి

స్వర్ణముఖి నదిలో ఈతకు

వెళ్లిన ఏడుగురు విద్యార్థులు

నీటి ప్రవాహానికి గురై

నలుగురు గల్లంతు

కొనసాగుతున్న సహాయక

చర్యలు

2



రానున్న వారం రోజుల్లో

## మరో రెండు అల్పపీడనాలు



2

## తమిళనాడులో ఎస్ఐఆర్: ఈసీ వెల్లడి

తమిళనాడు: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) తమిళనాడులోనూ నిర్వహించనున్నారు. రాష్ట్రంలో ఒక వారంలో ఎస్ఐఆర్ ప్రారంభం అవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం మద్రాస్ హైకోర్టుకు తెలిపింది. అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్ శాసనసభలకు 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయిదేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ఇది వరకే వెల్లడించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్న బిహార్‌లో ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తయింది. 22 ఏళ్ల విరామం

మిగతా 2



## ప్రజలు కోరితే కొత్త పార్టీ

### ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన

### ఈనెల 25న నిజామాబాద్ నుంచి 'జనం బాట' ప్రారంభం

### ప్రజల అభిప్రాయం తెలుసుకుంటా..

### యాదాద్రి ప్రాశస్త్యాన్ని కాపాడేలా ప్రభుత్వం ప్రయత్నించాలి

### శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న కవిత



యాదగిరిగుట్ట: ఒక రాజకీయ పార్టీ పెడితే తన కోసం కాదని..ప్రజలకు మేలు జరగాలని, ప్రజలు కోరుకుంటే తప్పకుండా రాజకీయ పార్టీ పెడతానని ఎంఎల్‌సి, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

మిగతా 2




# దేశంలోనే కేరళలో అత్యంత ఆదర్శవంతమైన లింగ నిష్పత్తి

తిరువనంతపురం : దేశంలోనే కేరళ రాష్ట్రం అత్యంత ఆదర్శంతమైన లింగ నిష్పత్తిని సాధించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. ఇతర రాష్ట్రాలు కూడా ఈ మార్గాన్ని అనుసరించాలని సూచించారు. గత దశాబ్దకాలంలో లింగ ఆధారిత బడ్జెట్ కేటాయింపులు నాలుగున్నర రెట్లు పెరిగాయని అన్నారు. 2011 మరియు 2024 మధ్య మహిళల నేతృత్వంలో ఎంఎస్‌ఎంఇలు దాదాపు రెట్టింపయ్యాయని అన్నారు.కొచ్చిలోని సెయింట్ థెరిసా కాలేజీ శతాబ్ది ఉత్సవాలకు శుక్రవారం ముర్ము హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహిళలు తమ అభిరుచిని, సామర్థ్యాలను వ్యక్తికరించడానికి అనువైన మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. మహిళా నేతల నేతృత్వంలోని సమాజం మరింత సమర్థవంతంగా పనిచేస్తూనే, మరింత మానవీయంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. మహిళలు స్పష్టతతో, ధైర్యంతో శ్రేష్టమైన జీవితాన్ని ఎంచుకోవాలని అన్నారుఆధ్యాత్మిక విలువలకు దృఢ నిబద్ధతతో మహిళా విద్యను ప్రోత్సహిస్తున్న కళాశాల సామాజిక పరివర్తన మరియు జాతీయ నిర్మాణానికి గొప్ప కృషి చేసిందని అన్నారు. ఈసంస్థను నిర్మించిన, శతాబ్దాల పాటు నిరంతర విజయాలు సాధించేందుకు నేతృత్వం వహించిన విశిష్ట వ్యక్తుల దార్శనికత మరియు వారసత్వం ప్రశంసనీయమని అన్నారుకేరళకు చెందిన పలువురు మహిళలు దేశానికి నాయకత్వం వహించారని అన్నారు. 15మంది అసాధారణ మహిళా సభ్యులు భారత రాజ్యాంగ నిర్మాణంలో గొప్ప దృక్పథాలను జోడించారని అన్నారు. ఆ 15మందిలో ముగ్గురు కేరళకు చెందినవారని అన్నారు. అమ్ము స్వామినాథన్, అన్నీ మస్కరీన్, దాక్షాయణి వేలాయుదన్ ప్రాథమిక హక్కులు, సామాజిక న్యాయం మరియు లింగ సమానత్వంతో పాటు అనేక ఇతర ముఖ్యమైన అంశాలపై చర్చలను ప్రభావితం చేశారని అన్నారు. కేరళ మహిళలు సమర్థతకు గొప్ప ఉదాహరణగా నిలిచారని అన్నారు. భారతదేశంలో హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి మహిళ జస్టిస్ అన్నాచాండీ. 1956లో ఆమె కేరళ హైకోర్టు జడ్జీగా నియమితులయ్యారని అన్నారు. 1989లో భారత సుప్రీంకోర్టు తొలి మహిళా జడ్జీగా జస్టిస్ ఎం.ఫాతిమా బీవి చరిత్ర సృష్టించారని అన్నారుఈ కార్యక్రమంలో కేరళ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్, కేంద్ర మంత్రి సురేష్ గోపి సహా మంత్రులు పి.రాజీవ్, వి.ఎన్.వాసవన్, ఎంపి హిబిఈడెన్, ఎమ్మెల్యే టి.జె.వినోద్,కాలేజీ ప్రిన్సిపల్ అనుజోసెఫ్‌లు పాల్గొన్నారు. కాలేజీ శతాబ్ది ఉత్సవాల లోగోను కూడా రాష్ట్రపతి ఆవిష్కరించారు.

# ఘోర ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

ప్రమాదంలో దగ్ధమైన బస్సుపై 16 ట్రాఫిక్ ఉల్లంఘనలు ఉన్నాయి. ఓవర్ స్పీడ్, డేంజరస్ డ్రైవింగ్ సహా మొత్తం రూ.23 వేల వరకు ఫైన్లు ఉన్నాయి. వేమూరి కావేరి సంస్థకు చెందిన బస్సు డ్రైవర్లు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారనే దానికి ఈ ఫైన్లే నిదర్శనం. 2018లో కొనుగోలు చేసిన ఈ బస్సును డామన్ %డ%డయ్యూలో రిజిస్ట్రేషన్ చేయించారు. 2025లో ఒడిశాలో రీ-రిజిస్ట్రేషన్ చేశారు. యజమాని వేమూరి వినోద్ కుమార్

**అన్ని రకాల అనుమతులు ఉన్నాయి : ట్రావెల్స్ యాజమాన్యం**

ఈ ఘోర ప్రమాదం నేపథ్యంలో వి కావేరి ట్రావెల్స్ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని తమ కార్యాలయాలన్నింటినీ మూసి వేసింది. ఘటన జరిగినప్పటి నుంచి అందుబాటులోకి రాని యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేశారు. "రాత్రి ప్రమాదం జరిగినట్టుగా మూడు గంటల 30 నిమిషాలకు మాకు సమాచారం అందింది. వర్షం పడుతున్న టైంలో రోడ్డుపైన బైకర్ స్కిడ్ అయ్యి.. బస్సును ఢీ కొట్టి పడిపోయాడు. బైక్ మంటలు చెలరేగి బస్సు కిందకు రావడంతో ప్రమాదం జరిగినట్టుగా తెలిసింది. సమయంలో మెయిన్ డోర్ వద్ద మంటలు చెలరేగాయి. దీంతో ప్రయాణికులు బయటకు రాలేకపోయారు. రాడ్లతో మా డ్రైవర్లు అద్దాలు పగలకొట్టడంతో కొందరు బయటపడ్డారు. మా బస్సు కు సంబంధించి అన్ని ఫిట్నెస్ సర్టిఫికెట్లు వ్యాలిడ్లోనే ఉన్నాయి. బస్సులో మొత్తం 40 మంది రిజర్వ్ ప్యాసింజర్ లు ఉన్నారు. అందరికీ మా ఏజెన్సీ తరఫున ఇన్సూరెన్స్ ఉంది. ప్రమాద ఘటనపై చింతిస్తున్నాం. మృతుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం" అని ఆ ప్రకటనలో ఉంది. అయితే..ప్రమాదంలో వీ కావేరీ ట్రావెల్స్ యాజమాన్య నిర్లక్ష్యం అడుగడుగునా కనిపిస్తోందని బస్సును పరిశీలి అధికారులు అంటున్నారు.

**ఆ సమయంలో ...రాంగ్ రూట్లో వచ్చి ఢీ**

హైవేపై రాంగ్ రూట్ లో వెళ్లి ప్రమాదానికి కారకుడయ్యాడు శివశంకర్. ఒక్కడి తప్పిదం వలన 20 మంది ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. రాంగ్ రూట్ లో పల్సర్ బైక్ పై వచ్చి బస్సును ఢీకొట్టడంతో ఎగిరి దూరంగా పడ్డాడు. కానీ బైక్ బస్సు కిందికి వెళ్లి ఇరుక్కుంది. దీంతో 300 మీటర్లు బైక్ను లాక్కెళ్లింది బస్సు. రోడ్డుపై బైకును ఈడ్చుకెళ్లడంతో నిప్పురవ్వలు పుట్టి మంటలు అంటుకున్నాయి. అయితే కర్నూలు సిటీకి చెందిన ఈ శివశంకర్.. అర్ధరాత్రి సమయంలో తన పల్సర్ బైక్ పై చిన్నటేకూరు ఎందుకు వచ్చాడు.. ఎక్కడి నుంచి ఎక్కడికి వెళుతున్నాడు అనేది కుటుంబ సభ్యులు కూడా చెప్పలేకపోతున్నారు. ఇక్కడ మరో విషయం ఏంటంటే.. అక్టోబర్ 24వ తేదీ శుక్రవారం శివశంకర్ కు పెళ్లి చూపులు అంటే.. శుక్రవారం పెళ్లి చూపులకు వెళ్లాల్సిన శివ శంకర్.. ముందు రోజు అర్ధరాత్రి 2 గంటల 30 నిమిషాల సమయంలో.. తాను ఉండే కర్నూలు సిటీలోని ప్రజానగర్ ఏరియాలోని ఇంట్లో ఉండకుండా.. 20 కిలోమీటర్ల దూరంలోని చిన్నటేకూరు ఎందుకు వెళ్లాడు అనే ప్రశ్నలు ఇప్పుడు అందరిలోనూ ఆసక్తిని రేపుతున్నాయి.

**మృతిచెందిన వారి వివరాలు...**

1.ఫిలోమెన్ బేబీ (కర్నాటక)2. కిషోర్ కుమార్ (కర్నాటక)3. ప్రశాంత్ (తమిళనాడు)4.అర్ఘ బంధోపాధ్యాయ (తెలంగాణ)5.యువన్ శంకర్ రాజ్ (తమిళనాడు)6.మేఘనాధ్ (తెలంగాణ) 7.అమృత్ కుమార్ (బీహార్)8.జి ధాత్రి (ఆంధ్రప్రదేశ్)9.చందన (తెలంగాణ)10. సంధ్యా రాణి (తెలంగాణ)11.అనూష (తెలంగాణ)12.గిరి రావు (తెలంగాణ)13.కెంగువా దీపక్ కుమార్ (ఒడిషా)14.రమేష్ (ఆంధ్రప్రదేశ్)15. అనూష (ఆంధ్రప్రదేశ్)16. శశాంక్ (ఆంధ్రప్రదేశ్)17. మావత (ఆంధ్రప్రదేశ్)18.శ్రీనివాస్ రెడ్డి (ఆంధ్రప్రదేశ్)19. గుర్తించ లేదు20. బైకర్ (ఆంధ్రప్రదేశ్)

ప్రమాదానికి గురైన బస్సును రోడ్డు మీద నుంచి పక్కకు తొలగిస్తుండగా క్రేన్ బోల్తా పడింది. ఈ ఘటనలో క్రేన్ ఆపరేటర్కు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. 20 మంది మృతి చెందిన ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగిస్తుండగా అక్కడే మరో ప్రమాదం జరగడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# శబరిమల గోల్డ్ స్కామ్‌లో కీలక పరిణామం

కేరళ (మనసులో మాట) :దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన శబరిమల ఆలయ బంగారం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బంగారం తాపడాల నుంచి వేరు చేసిన పసిడిని కర్ణాటకలోని ఓ వ్యాపారి విక్రయించినట్లు

ఈ కేసులో ప్రధాన నిందితుడి ఉన్నికృష్ణన్ అంగీకారించాడు. విచారణలో నిందితుడు పూర్తి వివరాలు వెల్లడించినట్లు సిట్ అధికారలు తెలిపారు. బంగారు తాపడాలను మరమ్మతుల కోసం తీసుకెళ్లగా.. తరువాత చోరీకి గురయ్యాయి.

# తమిళనాడులో ఎస్‌ఐఆర్: ఈసీ వెల్లడి

మొదటి పేజీ తరువాయి

తర్వాత అక్కడ ఈ సవరణ చేపట్టారు. దానిపై విపక్షాలు విమర్శలు చేశాయి. ఎస్ఐఆర్ పేరుతో బిహార్‌లో పెద్ద ఎత్తున ఎన్నికల రిగ్గింగ్ జరుగుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. ఈసీ ఉద్దేశపూర్వకంగా హస్తం పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడిన సంగతి తెలిసిందే.

# నాలుగు రాజ్యసభ స్థానాలకు కొనసాగుతున్న ఓటింగ్

(మనసులో మాట) :హస్నైన్ మసూది ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పిడిపి)లు తమ అభ్యర్థులకు మద్దతు ప్రకటించాయని అన్నారు. ఎన్‌సి అభ్యర్థులకు మద్దతు ఇస్తున్నట్లు పిడిపి గురువారం ప్రకటించిన సంగతి తెలిసిందే. జమ్ముకాశ్మీర్ ప్రయోజనాల దృష్ట్యా తాము ఎన్‌సికి ఓటువేయాలని నిర్ణయించుకున్నామని పిడిపి ఎమ్మెల్యే వహీద్ ఉర్ రెహ్మాన్ పర్రా పేర్కొన్నారు. భూమి, రోజువారీ కూలీలకు సంబంధించిన బిల్లులకు అసెంబ్లీలో ఎన్‌సి ఆమోదం తెలియజేయాలని పిడిపి అధ్యక్షురాలు ముఫ్తీ స్పష్టం చేశారని అన్నారఎన్‌సి మూడు స్థానాలను గెలుచుకోగలదని, బిజెపి బయటి నుండి మద్దతు పొందగలిగితే ఒక స్థానంలో విజ యంసాధించగలదని విశ్లేషకులు అంచనా వేశారు. అయితే నాలుగవ సీటుపై అందరి దృష్టి ఉంది. ఎన్‌సి అనుకూల ఓట్లు, స్వతంత్రులు గైర్హాజరైతే లేదా క్రాస్ ఓటింగ్ జరిగితేనే బిజెపి విజయం సాధ్యమవుతుందని విశ్లేషకులు పేర్కొన్నారు 90 సభ్యులు కలిగిన జెకె అసెంబ్లీలో మొత్తం 88మంది శాసనసభ్యులు ఉండగా, బుద్గామ్, నగ్రోటా స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఎన్‌సి, కాంగ్రెస్ కూటమికి అత్యధికంగా 52మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎన్‌సికి 41, కాంగ్రెస్‌కు ఆరుగురు ఉండగా, ఐదుగురు స్వతంత్ర సభ్యుల మద్దతు ఉంది. పిడిపికి చెందిన 18మంది ఎమ్మెల్యేల మద్దుతుతో ఎన్‌సికి 59 ఓట్లు లభించాయి. అవామీ ఇత్తెహాద్ పార్టీ కూడా పాలక ఎన్‌సి అభ్యర్థులకు ఓటు వేయనుంది. బిజెపికి ఓటు వేసేందుకు ఎన్‌సికి ఓటు వేస్తానని ఆ పార్టీ ఎమ్మెల్యే షేక్ ఖుర్షీద్ పేర్కొన్నారు. సజ్జద్‌లోనికి చెందిన జెఅండ్‌కె పీపుల్స్ కాన్ఫరెన్స్ ఓటింగ్ దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. బిజెపికి కేవలం 27 స్థానాలు మాత్రమే ఉన్నాయి.

# తెలంగాణలో జాయింట్ కలెక్టర్ పదవి రద్దు

**రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం**

హైదరాబాద్ (మనసులో మాట) :తెలంగాణలో జాయింట్ కలెక్టర్ పదవిని రద్దు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లను ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో అడవి భూ సర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరిధిలోకి వస్తాయి. 1967 ఫారెస్ట్ యాక్ట్ కింద ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పర్యవేక్షణలో దీనిని అమలు చేయనుంది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది.

ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లే పనులు ఇవే..

ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లు.. అటవీ భూముల హక్కులు, అటవీ ప్రాంతాల నిర్ధారణ చేపడతారు. వీరిని 1927 చట్టం ప్రకారం నియమిస్తారు. వీళ్లు భూముల వివరాలను పరిశీలించడం, అవకతవకలు ఉన్నవాటిపై విచారణ నిర్వహించడం, అటవీ భూములకు సంబంధించిన ప్రకటనలు జారీ చేయడం వంటివి చేస్తారు. అటవీ ప్రాంతంలోకి ప్రవేశించే అధికారం వీరికి ఉంటుంది.

అదనపు కలెక్టర్ విధులు ఇవే..

అదనపు కలెక్టర్ పదవిలో ఉన్న అధికారులు కలెక్టర్‌కు సహాయంగా రెవెన్యూ కార్యకలాపాలు, భూముల కేటాయింపులు, పౌరసరఫరాలు, భూభారతి వంటి అంశాలన పర్యవేక్షిస్తారు. అదే విధంగా గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాల స్థానిక సంస్థల అభివృద్ధి ప్రణాళికలను చూసుకుంటారు. పరిశుభ్రత, పచ్చదనం వంటి ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు, వాటిని సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షిస్తారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తర్వాత వీరు ముఖ్యంగా ఉంటారు.

# ఈతకు వెళ్ళి నలుగురు మృతి

**తిరుపతి, అక్టోబర్ 24:(మనసులో మాట):**

తిరుపతి జిల్లా రూరల్ మండలంలోని వేదాంతపురం సమీపంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. శుక్రవారం సాయంత్రం అగ్రహారం గ్రామానికి చెందిన 7 మంది యువకులు నదిలో ఈత కొడుతుండగా ప్రమాదం జరిగిందని, ఇసుక దిబ్బలపై ఆడుతూ స్నానం చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా పెరిగిన నీటి ప్రవాహానికి నలుగురు యువకులు కొట్టుకుపోయారని తెలిపారు. ముగ్గురు మాత్రం స్థానికుల సాయంతో ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత శాఖలకు అప్రమత్తం అవ్వాలని, గల్లంతైన విద్యార్థుల కోసం తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

గల్లంతైన యువకులు

ప్రకాశ్ (17), చిన్న (15), తేజు (19), బాలు (16)గా గుర్తించారని, రక్షణ సిబ్బంది గాలింపు చర్యలు ప్రారంభించగా, బాలు అనే యువకుడి మృతదేహం బయటపడింది. మిగిలిన ముగ్గురి కోసం గాలింపు కొనసాగుతోంది. జిల్లా పోలీసులు, రెవెన్యూ, ఫైర్, ఎన్డీఆర్ఎఫ్, బృందాలు, సిబ్బంది సంయుక్తంగా రక్షణ



చర్యల్లో పాల్గొంన్నారు. ఇటీవలి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నందున విద్యార్థులు మరియు యువకులు జాగ్రత్తగా ఉండాలని, ఇలాంటి ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లకూడదని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి, వారిని భద్రతతో ఉంచాలని సూచించారు.

# అడవులు జాతి సంపద

అమరావతి (మనసులో మాట) :

కూటమి ప్రభుత్వం అడవుల సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చి ముందుకు సాగుతోంది. రాష్ట్ర స్థాయి అటవీ అధికారుల వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అడవులను కాపాడే విషయంలో రాజకీయాలకు, పార్టీలకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు. "అడవులు జాతీయ ఆస్తి. వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత. ప్రతి అంగుళం అమూల్యం. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అడవుల రక్షణలో మార్గదర్శకత్వం అందిస్తున్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులు కూడా పకడ్బందీగా, వ్యూహాత్మకంగా అడవులను రక్షించాలి" అని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అటవీ భూముల ఆక్రమణలు ఏర్పడిన సందర్భాలను ఆయన ఉదహరించారు. "పాత ప్రభుత్వంలో ఒక మంత్రికి తన ఇలాకా అడవులు ఆక్రమించే అవకాశం ఉన్నా, అధికారులు ఎందుకు ఆ సమస్యను నివారించలేకపోయారో అర్థంకా కుండా ఉంది. అలాంటి తప్పిదాలు కూటమి ప్రభుత్వంలో జరగకూడదు. పార్టీలు, వ్యక్తుల బాధ్యతా ప్రక్కన, ఆక్రమణ చేసిన ప్రతి కేసుపై అటవీ అధికారులు వేగంగా, కఠిన చర్యలు తీసుకోవాలి" అన్నారు. వర్క్‌షాప్‌లో ఆయన ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా అధికారులకు భయపడవద్దని, సిబ్బంది భద్రత ప్రభుత్వానికి ప్రధాన ప్రాధాన్యం అని చెప్పారు. "విధి నిర్వహణలో ఉన్న అధికారులను ఇబ్బందిచేస్తే, దాడులు చేస్తే, అది ఎవరైనా అయినా ఉపేక్షించము. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. సమస్య ఉంటే నేరుగా నన్ను సంప్రదించండి. శ్రీశైలం ఘటనలో సిబ్బందికి న్యాయం జరిగేలా చూశాం" అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 22 శాతం భూ భాగంలో నోటిఫై చేసిన అడవులు ఉన్నాయని, డీ-నోటిఫై చేసిన భూములను కలిపితే మొత్తం 31 శాతానికి చేరవచ్చని ఆయన చెప్పారు. అయితే ఆక్రమణల కారణంగా వాస్తవ పచ్చదనం తక్కువగా ఉందని, దీనిపై సమగ్ర సర్వే చేయడం, ఇతర శాఖలతో సమన్వయం చేసి అడవులను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. 2047 నాటికి రాష్ట్ర భూ భాగంలో 50 శాతం పచ్చదనాన్ని చేరువ చేయడం లక్ష్యం అని, దీనికి ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విస్తరణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. "1987లో హెలీకాప్టర్ల ద్వారా ఎర్రచందనం విత్తనాలు చల్లారు, ఇప్పుడు మరోసారి విస్తారంగా ప్రయత్నిస్తాము. ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధానికి ఆధునిక సాంకేతికత ఉపయోగిస్తాం. ఇతర రాష్ట్రాల్లో పట్టుబడిన ఎర్రచందనాన్ని తిరిగి రాష్ట్రానికి రప్పించే చర్యలు తీసుకుంటాం" అన్నారు. కలప, ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మల తయారీకి అవసరమైన చెట్లను పెంపకం చేస్తూ, అటవీ శాఖను ఆదాయార్జన శాఖగా తీర్చిదిద్దడం ద్వారా సిబ్బంది కొరత సమస్యను అధిగమించగలమని చెప్పారు. "దేశానికి అవసరమైన కలపను రాష్ట్రం నుండి అందించడం, విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకోవడం లక్ష్యం. ఖాళీ ప్రదేశం ఉన్న ప్రతిస్థలంలో కలపను పెంచాలి" అన్నారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రయత్నానికి ప్రాధాన్యతను ఇచ్చారు. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు తీర ప్రాంతంలో తాటి, పాల్మిరా, పాడనస్ వంటి చెట్లను పునరుద్ధరించడం ద్వారా తుపాన్లు, సునామీల నుంచి సహజ రక్షణ, సముద్ర జీవ జాతుల సంరక్షణ కల్పిస్తుందన్నారు.ఎకో టూరిజం ప్రోత్సాహంతో గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించాలని, అడవుల అందాలను ప్రజలు ఆస్వాదించేలా ఏర్పాటు చేయాలని చెప్పారు. "కొండపల్లి బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్లపొనికి చెట్లను విస్తృతంగా పెంచి, కళాకారుల అవసరానికి సరఫరా నిర్ధారించాలి. మానవులు-జంతువుల సంఘర్షణను నివారించడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి" అన్నారు. ఈ సందర్భంగా గ్రేట్ గ్రీన్ వాల్ ప్రచార పోస్టర్లను పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. అంతకుముందు ఎన్ఐఆర్డీ నక్షత్ర వనాన్ని పరిశీలించి, ప్రతి మొక్క వివరాలను ఆసక్తిగా తెలుసుకున్నారు, జమ్మి చెట్టును నాటారు. వర్క్‌షాప్‌లో అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ చలపతిరావు, అటవీ సలహాదారు మల్లికార్జున రావు, శాఖ

# భారత్ తొందరపడి ఎటువంటి వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయదు : పీయుష్ గోయల్

**న్యూఢిల్లీ అక్టోబర్ 24:(మనసులో మాట):** భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలును నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గత కొన్ని నెలలుగా ఒత్తిడి పెంచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గి ప్రధాని మోడీ రష్యా నుంచి కొనుగోలును నిలిపివేతకు అంగీకరించినట్లు ట్రంప్ ఇప్పటికే పలుమార్లు చెప్పారు. ఈ నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోలును నిలివేయడం లేదని, భారత్ తొందరపడి ఎటువంటి వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయదని కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖా మంత్రి పియుష్ గోయల్ శుక్రవారం స్పష్టం చేశారు. అమెరికాతో సహా ప్రధాన భాగస్వాములతో వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో వాణిజ్య ఎంపికలను పరిమితం చేసే భాగస్వామి దేశాల షరతులను భారత్ తిరస్కరిస్తుంది అని పియుష్ గోయల్ అన్నారు. పీయుష్ గోయెల్ బెర్లిన్ అధికారిక పర్యటనలో ఉన్నారు. ఈ



సందర్భంగా అక్కడ జరిగిన గ్లోబల్ డైలాగ్‌లో ఆయన మాట్లాడుతూ.. 'మార్కెట్‌పరంగానూ, పర్యావరణ ప్రమాణాలు, వాణిజ్య నియమాలపై విభేదాలు ఉన్నప్పటికీ.. యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై భారత్ చర్చలు జరుపుతోంది. భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలను విధించిన అమెరికా, ఇతర దేశాలతో కూడా వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. యూరోపియన్ యూనియన్, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా రష్యా నుండి చమురు దిగుమతులు తగ్గించాలని భారత్‌పై ఒత్తిడి చేస్తున్నాయి. చమురు కొనుగోలు ద్వారా భారత్ అందించే నిధులు.. రష్యా %-% ఉక్రెయిన్ యుద్ధానికే సాయపడతాయని, ఆ యుద్ధం మరింతకాలం సాగే అవకాశం ఉందని పాశ్చాత్య దేశాలు భారత్‌పై ఆరోపిస్తున్నాయి' అని ఆయన అన్నారు. వాణిజ్య ఒప్పందాలు దీర్ఘకాలికమైనవి. భారత్ విధానం దీర్ఘకాలిక దృక్పథంతో నడిచేది. తక్షణ వాణిజ్య లక్ష్యాలను చేరుకోవాలనే ఒత్తిడి ద్వారా కాదు. సుంకాలు మోపిందని తాత్కాలిక ఒప్పందాలు చేసుకోవడం కాదు. వాణిజ్య ఒప్పందాలంటే.. నమ్మకం, ఇరుదేశాల మధ్య సంబంధాలు, వాపారాలు కూడా అని పియుష్ గోయెల్ తెలిపారు.

# రానున్న వారం రోజుల్లో మరో రెండు అల్పపీడనాలు

**అమరావతి (మనసులో మాట), అక్టోబరు 24:**

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అల్పపీడన ద్రోణి ప్రభావంతో పలు ప్రాంతాల్లో మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.ఇప్పటికే తెలంగాణతో పాటుగా ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ లోనూ పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. కాగా.. భారీ వర్షాల హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయింది. రానున్న వారం రోజుల్లో మరో రెండు అల్పపీడనాలు ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల్లో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావం కారణంగా పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇవాళ, రేపు, ఎల్లుండి భారీ వర్షాలు పడతాయని అంచనావేసింది. ద్రోణి కారణంగా హైదరాబాద్?లో వాతావరణ పరిస్థితులు భిన్నంగా మారాయి. మేఘావృతమైన ఆకాశంతో పాటు కాసేపు ఎండ కాస్తోంది. ఇవాళ సాయంత్రం వరకు ఇదే పరిస్థితి ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉదయం నుంచి నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. దీంతో నగర వాసులు ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల వర్షం వల్ల రోడ్లపై వర్షపు నీరు చేరింది. వర్షం కొనసాగితే మరింతగా ట్రాఫిక్ సమస్య పెరిగే అవకాశం కనిపిస్తోంది. శుక్రవారం ఉమ్మడి మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాలతో పాటు నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగా రెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. ఈ నెల 28న, నవంబరు 2న అల్ప పీడనాలు ఏర్పడే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఇక.. ఏపీలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు జిల్లాలతో పాటు యానాంలో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశముందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. రాయలసీమలోనూ పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. రోడ్ల పైకి నీరు చేరింది. ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వర్షం కొనసాగుతోంది. వర్ష ప్రభావిత ప్రాంతాలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని ప్రభుత్వం నిర్దేశించింది.

# ప్రజలు కోరితే కొత్త పార్టీ

మొదటి పేజీ తరువాయి

అన్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని గురువారం ఆమె దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం ఆమె విలేఖరులతో మాట్లాడారు. ఈనెల 25 నుం చి దాదాపు నాలుగు నెలల పాటు 'జనం బాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగాకొత్త రాజకీయ పార్టీపై ప్రజల అభిప్రాయం తె లుకుంటానని అన్నారుమొన్న తిరుపతి, ఈరోజు యాదగిరిగుట్టకు వచ్చామని, 'జనం బాట'కు శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు కావాలని ప్రత్యేక పూజలు చేశామని తెలిపారు. 'జనం బాట' కార్యక్రమానికి ఎలాంటి అవాంతరాలు రాకుండా చూడాలని స్వామివారిని వేడుకున్నామని తెలిపారు. 'జనం బాట'లో అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుంటానని అన్నారు. ఈనెల 25న తమ సొంత ఊరు నిజామాబాద్ నుంచే జనం బా ట కార్యక్రమం ప్రారంభమవుతుందని, 33 జిల్లాల్లో 4 నెలల పాటు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారుప్రతి జిల్లాలో రెండు రోజు ల పాటు ఉండి అక్కడి మేధావులు, విద్యావంతు లు, రైతులు, యువత, మహిళలను కలుసుకొని స మస్యలు తెలుసుకుంటామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మూడు, తమిళనాడులో రెండు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయని, ఇక్కడి ప్రజలు కోరుకుంటే త ప్పకుండా పార్టీ పెడతానన్నారు. పార్టీలు ఉండడం కాదని, వాటితో ప్రజలకు మేలు జరగాలని అ న్నారు.ల

ప్రజలు ఏం కోరుకుంటున్నారో తెలుసుకునేందుకే 'జనం బాట' కార్యక్రమం చేపడుతున్నట్లు స్పష్టం చేశారుతెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ యాదాద్రిని మహాద్భుతంగా పునర్నిర్మించారని, ఇప్పుడు ఉన్న ప్రభుత్వం కూడా యాదాద్రి ప్రాశస్త్యాన్ని కాపాడే విధంగా ప్రయ త్నం చేయాలని హితవు పలికారు. యాదగిరిగుట్ట వస్తుంటే దారిపొడవునా విచిత్రమైన హోర్డింగ్‌లు ఉన్నాయని, వాటిని వెంటనే తొలగించి ఆలయానికి సంబంధించిన హోర్డింగ్‌లు మాత్రమే పెట్టాలని సూచించారు. మళ్లీ యాదగిరిగుట్టను సందర్శిస్తానని, అప్పుడు ఇప్పటి సమస్యలపై వివరంగా మాట్లాడుతానని అన్నారు.

## బీహార్ ఎన్నికలు: మొకామాలో 'బిగ్'ఫైట్



**బిహార్,అక్టోబర్ 24:(మనసులో మాట):** అసెంబ్లీ ఎన్నికల్లోఅధికార, విపక్షాల మధ్య హోరాహోరీ పోరు కొనసాగుతున్న వేళ కొన్ని నియోజకవర్గాల్లో కీలక అభ్యర్థులు తలపడుతున్నారు. ఈ క్రమంలో మొకామా స్థానం నుంచి ఇద్దరు బడానేతలు బలపరీక్షకు సిద్ధమయ్యారు. ఓ కేసులో జైలుకు వెళ్లి వచ్చిన సీనియర్ నేత అనంత్‌సింగ్ మళ్లీ పోటీ చేస్తుండగా.. హత్య కేసులో దోషిగా తేలి అనర్హతకు గురైన సూరజ్‌భన్ సింగ్ తరఫున ఆయన భార్య బరిలో దిగారు. నేరాల్లోనే కాదు, భూమిహార్ సామాజిక వర్గంలో బలమైన పట్టున్న ఈ ఇద్దరి మధ్య పోటీ ఆసక్తిగా మారిందిఆర్జేడీ నేత సూరజ్‌భన్ సింగ్ గతంలో మొకామా ఎమ్మెల్యేగా, ఎంపీగా (ఎల్‌జేపీ తరఫున) ఎన్నికయ్యారు. ఈయనకు నేర చరిత్ర ఉంది. ఓ హత్య కేసులో దోషిగా తేలడంతో ఎన్నికల్లో పోటీకి అనర్హుడయ్యారు. దీంతో ఆయన సతీమణి, మాజీ ఎంపీ వీణాదేవీ ఈసారి పోటీ చేస్తున్నారు. ముంగేర్ నుంచి ఎంపీగా (2014–19) పనిచేసిన ఆమె.. ప్రస్తుతం ఆర్జేడీ తరఫున బరిలో దిగి ముమ్మర ప్రచారం చేస్తున్నారనా భర్తను మార్చుకున్నట్లే."నా భర్త నేరగాడు కాదు. పెళ్లికి ముందు ఏం జరిగిందో తెలియదు. ఇప్పుడు ఆయన మారిపోయాడు. ఆయన్ను మార్చుకున్నట్లే నియోజకవర్గాన్నీ తీర్చిదిద్దుతా" అని ఎన్నికల ప్రచారంలో వీణా దేవీ చెబుతున్నారు. ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌పై విరుచుకుపడిన ఆమె.. రాష్ట్రంలో హైవేలు, ఫ్లైఓవర్లకే అభివృద్ధి పరిమితమైందని, పేదలు ఉండే గ్రామాలు, పట్టణాలను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల సమయంలో అగ్ర నేతలు హెలికాప్టర్లలో పర్యటిస్తుంటారని, కానీ, ఎంపీలు, ఎమ్మెల్యేలు మాత్రం ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోయారుమరోవైపు మొకామా నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు (2005 నుంచి రెండుసార్లు జేడీయూ, ఒకసారి స్వతంత్ర, మరోసారి ఆర్జేడీ తరఫున) గెలుపొందిన అనంత్ సింగ్‌కూ నేర చరిత్ర ఉంది. ఆయన మద్దతుదారులు 'ఛోటే సర్కార్'గా పిలుస్తారు. గత ఎన్నికల్లో (2020) ఆర్జేడీ తరఫున విజయం సాధించిన అనంత్ సింగ్.. ఆయుధ చట్టం కింద ఓ కేసులో దోషిగా తేలడంతో 2022లో అనర్హత వేటు పడింది. నాటి ఉప ఎన్నికలో గెలుపొందిన ఆయన భార్య నీలం దేవీ.. ఆ తర్వాత జేడీయూలో చేరిపోయారు. ఇటీవల జైలు నుంచి వచ్చిన అనంత్ సింగ్ అధికార పార్టీ తరఫున మళ్లీ పోటీ చేస్తున్నారు

## కర్పూరీ ఠాకూర్‌కు నివాళులు అర్పించి.. బీహార్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన మోదీ

**బిహార్ అక్టోబర్ 24:(మనసులో మాట):** అసెంబ్లీ ఎన్నికలను అటు ఎన్డీయే.. ఇటు ఇండియా బ్లాక్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీ శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు సమస్తీపుర్ జిల్లాలోని కర్పూరీ గ్రామం అందుకు వేదికైంది. బిహార్ మాజీ సీఎం, దివంగత నేత కర్పూరీ ఠాకూర్ కు నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులను కలిశారు. ఈ సందర్భంగా రోజ్‌గార్‌మేళాను ఉద్దేశించి ప్రసంగించారు. "యువతకు సాధికారత కల్పించడమే మా కూటమి ప్రాధాన్యం. ఫెస్టివల్ సీజన్‌లో ఆఫర్ లెటర్స్ అందుకోవడం వేడుకలను రెట్టింపు చేస్తుంది. ఈ రోజు 51 వేల మంది యువత ఆ ఆనందాన్ని పొందుతున్నారు. అది నాకు ఆనందాన్నిస్తోంది. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారికి కృతజ్ఞతలు" అని మోదీఅన్నారు. "తమ నాయకుడు తేజస్వీ యాదవ్ అని మరి మీ నేత ఎవరు" అంటూ



ఇండియా బ్లాక్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "నీతీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి అన్ని రికార్డులను బ్రేక్ చేస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తుంది" అని వెల్లడించారు. అధికార కూటమి సీఎం అభ్యర్థి నీతీశ్ అని మోదీ చెప్పడం ఇదే తొలిసారి కావడం గమనార్హంబిహార్ రాజకీయాల్లో కులం కీలక పాత్ర పోషిస్తుంది. ఎన్నికల ఫలితాలు నిర్ణయించడంలోనూ కుల సమీకరణాలదే ముఖ్య భూమిక. ఈ పరిస్థితిని మార్చేందుకు కొన్ని దశాబ్దాల క్రితమే పోరాడిన నేత కర్పూరీ ఠాకూర్. తన ఊరు పితౌంఝియాలో కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన పోరాడారు. అట్టడుగున ఉన్నవారిని రాజకీయంగా చైతన్య పరిచారు. ముఖ్యమంత్రి స్థాయికి చేరినా పూరి గుడిసెలోనే ఉండేవారు. బిహార్‌కు రెండు పర్యాయాలు (డిసెంబరు 1970 నుంచి జూన్ 1971 వరకు, డిసెంబరు 1977 నుంచి ఏప్రిల్ 1979 వరకు) సీఎంగా సేవలందించి తన పాలనా దక్షతతో జన నాయక్‌గా చెరగని ముద్ర వేసుకున్నారు. గతేడాది ఆయన శత జయంతి వేళ కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న తో గౌరవించింది.

## ఐరాస నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించవు: జై శంకర్

దిల్లీ,అక్టోబర్ 24:(మనసులో మాట): భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దాని నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించలేవని వ్యాఖ్యానించారు. ఐరాస 80వ వార్షికోత్సవం నేపథ్యంలో పోస్టల్ స్టాంపు విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వివాదాల యుగంలో శాంతి అనేది అవసరమని జై శంకర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళ్తుందన్నారు. ఈక్రమంలో యూఎన్‌లో అంతా సరిగా లేదన్నారు. ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది అత్యవసరమైనప్పటికీ.. యూఎన్‌లో మార్పులు జరిగేలా ఆ సంస్కరణలు ఉండాలన్నారు. ఐరాసకు భారత్ ఎప్పుడూ బలమైన మద్దతుదారుగానే ఉంటుందని.. అలాగే కొనసాగుతుందని తెలిపారు. కానీ.. యూఎన్ నిర్ణయాలు దాని సభ్యత్వాన్ని, ప్రపంచ ప్రాధాన్యాలను



ప్రతిబింబించవని వ్యాఖ్యానించారు ఇటీవల మైనారిటీల రక్షణకు, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులు కాపాడేందుకు భారత్ సమర్థమంతమైన చర్యలు తీసుకోవాలంటూ ఐరాస మానవ హక్కుల కమిషన్ ప్రస్తుత ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. దీనికి భారత్ దీటుగా బదులిచ్చింది. ఆ దేశం జాత్యహంకారం, క్రమబద్ధమైన వివక్ష, విదేశీయులపై విద్వేషం వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రస్తావించింది. ముందు వాటిని పరిష్కరించుకోవడంపై దృష్టిపెట్టాలని సూచించింది. మరోవైపు.. పహల్గాంలో పౌరులపై జరిగిన ఉగ్రదాడిని ప్రపంచవ్యాప్తంగా ఖండించినప్పటికీ.. పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మార్చుకోలేదు. యూఎన్ సమావేశాల్లో పదేపదే కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించడంతో పాటు భారత్‌పై నిందలు మోపే ప్రయత్నాలు చేస్తుంది. అయితే, భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతుంది. ఈ పరిణామాల నేపథ్యంలో జై శంకర్ జరిగిన సమావేశాల్లో పాక్ దౌత్యవేత్తలు ఉగ్రవాదులను స్వాతంత్ర్య సమరయోధులుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అయితే, భారత్ వీటిని తీవ్రంగా వ్యతిరేకించింది.

## నేరాలు, అవినీతి రహితంగా బీహార్‌ను మారుస్తాం : తేజస్వియాదవ్

**పాట్నా అక్టోబర్ 24:(మనసులో మాట):** బీహార్‌లో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో నేరాలు, అవినీతి పెరిగిపోయాయని రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) నేత తేజస్వియాదవ్ తీవ్రంగా విమర్శించారు. దేశంలో అత్యధిక నేరాల రేటు కలిగిన టాప్ 5 రాష్ట్రాలు బిజెపి పాలిత రాష్ట్రాలేనని తేజస్వియాదవ్ ఆరోపించారు. శుక్రవారం పాట్నాలో తేజస్వియాదవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. 'మేము తప్పుడు వాగ్దానాలు చేయము. మేము చెప్పినట్టే చేస్తాం. తేజస్వియాదవ్ ముఖ్యమంత్రి అయితే.. బీహార్ ప్రజలు కూడా ముఖ్యమంత్రి అయినట్టే. మేము అధికారంలోకి వస్తే బీహార్‌లో నేరాలు, అవినీతి లేకుండా చేస్తాము. రాష్ట్రవ్యాప్తంగా అవినీతి కుంభకోణాలు పెరిగిపోయాయి. ప్రధానమంత్రే స్వయంగా నితీష్‌కుమార్ చేసిన 55 కుంభకోణాల జాబితాను రూపొందించారు. దీనిపై ఏ చర్యలు తీసుకున్నారు? కుంభకోణాలు జరుగుతున్నప్పుడు, ఎటువంటి చర్య తీసుకోనప్పుడు అది జంగిల్ రాజ్‌నే. తుపాకీ కాల్పులు, హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు, కిడ్నాప్‌లు లేకుండా బీహార్‌లో ఒక్కరోజు కూడా లేదు. ప్రతిరోజూ నేరాలు



జరుగుతూనే ఉన్నాయి. దేశంలో అత్యధిక నేర రేటు కలిగిన రాష్ట్రం ఉత్తరప్రదేశ్. బీహార్ రెండవది. దేశవ్యాప్తంగా క్రైమ్ రేటు కలిగిన రాష్ట్రాలు టాప్ 5 బిజెపి పాలిత రాష్ట్రాలే' అని ఆయన అన్నారు. కేంద్ర సంస్థలను తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్‌డిఎ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని ఆయన అన్నారు. గుజరాత్‌లో ఫ్యాక్టరీలు పెట్టి.. వారు (బిజెపి) బీహార్‌లో విజయం కోరుకుంటారు.

## ఆనాడు మా అమ్మ మౌనంగా తీసిచ్చిన బంగారం నాకింకా గుర్తే: ఆనంద్ మహీంద్రా

అక్టోబర్ 24:(మనసులో మాట): మంచి ఉద్దేశంతో పాటు ఆలోచింపజేసేలా ఉండే సందేశాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా తాజాగా చిన్ననాటి అనుభవాన్ని నెటిజన్లతో పంచుకున్నారు. భారత ప్రజల ఐక్యతను ప్రతిబింబించిన సందర్భాన్ని వెల్లడించారకొన్ని రోజులుగా భారత్‌లో బంగారం వార్తలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. భారత ప్రజలకు మరీ ముఖ్యంగా మహిళలకు పసిడి అంటే మక్కువ ఎక్కువ. వారివద్ద 24వేల నుంచి 25వేల టన్నుల బంగారం ఉందని, అది అమెరికా, జర్మనీ వంటి దేశాల వద్ద ఉన్న పుత్తడి కంటే ఎంతో ఎక్కువ అని ఓ నెటిజన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. దానికి ఆనంద్ మహీంద్రా స్పందించారు. 'ఆకట్టుకునే గణాంకాలు' అంటూ బదులిచ్చిన ఆయన.. ఈ గణాంకాలు 60 ఏళ్ల క్రితం దేశ ప్రజల సాటిలేని దాతృత్వాన్ని గుర్తుచేస్తున్నాయి. "1962లో చైనా తో యుద్ధం నడుస్తోంది. అందుకు కావాల్సిన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం నేషనల్ డిఫెన్స్ ఫండ్‌ను ఏర్పాటుచేసి, దేశ రక్షణ చర్యల కోసం బంగారం, ఆభరణాలు విరాళంగా ఇవ్వాలని పౌరులను కోరింది. ఈనాటి ధరల ప్రకారం వేల కోట్ల రూపాయల



విలువైన పుత్తడిని సేకరించారు. ఒక్క పంజాబ్ నుంచే 252 కిలోల బంగారం విరాళంగా అందిందటఅప్పుడు నా వయసు ఏడు సంవత్సరాలు. ప్రజలు విరాళాలు ఇవ్వాలని కోరుతూ కొన్ని ప్రభుత్వ ట్రక్కులు ముంబయి వీధుల్లో తిరుగుతున్నాయి. అప్పుడు నేను మా అమ్మతో కలిసి బయటే నిలబడి ఉన్నాను. ఆ పిలుపు విన్న నా తల్లి బంగారు గాజులు, హారాలను ఒక గుడ్డలో చుట్టి ట్రక్కులోని వాలంటీర్లకు అందించింది. ఎంతో నిశ్శబ్దంగా తనకు ఉన్నంతలో దాతృత్వాన్ని చాటుకుంది. ఆ దృశ్యం నా మనసులో అలా ముద్రించుకుపోయింది. ఆ స్థాయిలో స్వచ్ఛంద ఉదారతను చాటుకునే సందర్భం మరొకటి ఉంటుందా..? అని అప్పుడప్పుడు ఆశ్చర్యం వేస్తుంటుంది. దేశం ఎలాంటి పరిస్థితుల్లోనైనా తట్టుకొని నిలబడగలిగే సామర్థ్యం విధానపరమైన చర్యలపై మాత్రమే గాకుండా ప్రజల సమష్టి సంకల్పంపైనా ఆధారపడి ఉంటుంది. అందుకు ఇదొక ఉదాహరణ" అని మహీంద్రా వెల్లడించారు. ఈ విరాళాలు దేశభక్తిని చాటుకున్న సందర్భం మాత్రమే కాదని దేశ ప్రజల ఐక్యత, విశ్వాసానికి చిహ్నమని రాసుకొచ్చారుఇటీవల కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) బంగారం నిల్వలు పెంచుకుంటోంది. ఆ నిల్వల మొత్తం 880 మెట్రిక్ టన్నులు దాటేసింది. గత నెల 26వ తేదీ నాటికి ఈ బంగారం విలువ 95.02 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8.36 లక్షల కోట్లు). ఆర్‌బీఐ వద్ద ఉన్న 700.24 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు ద్రవ్యంలో ఈ మొత్తం 13.5 శాతానికి సమానం. ప్రస్తుతం పది గ్రాముల బంగారం ధర రూ.లక్ష పైనే ఉన్న సంగతి తెలిసిందే.

## తొలిసారి కృత్రిమ వర్షానికి దిల్లీ రెడీ.. ప్రయోగాత్మక పరీక్ష విజయవంతం



**దిల్లీ,అక్టోబర్ 24,(మనసులో మాట):** దేశ రాజధాని దిల్లీని వాయు కాలుష్యం వేధిస్తోంది. కొన్ని రోజులుగా పరిస్థితులు మరింత దిగజారాయి. ఈ నేపథ్యంలో కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు స్థానికంగా తొలిసారి కృత్రిమ వర్షం (కురిపించేందుకు దిల్లీ ప్రభుత్వం సిద్ధమైంది. ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ మేరకు సన్నాహాలు పూర్తయినట్లు వెల్లడించారు. బురారీ ప్రాంతంలో ప్రయోగాత్మకంగా నిర్వహించిన పరీక్ష విజయవంతమైనట్లు వెల్లడించారు." దిల్లీలో తొలిసారి 'క్లౌడ్ సీడింగ్ ప్రక్రియ ద్వారా కృత్రిమ వర్షాన్ని కురిపించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. బురారీ ప్రాంతంలో నిర్వహించిన ప్రయోగాత్మక పరీక్ష విజయవంతమైంది. వాతావరణ విభాగం అంచనాల ప్రకారం.. ఈ నెల 28, 29, 30 తేదీల్లో నగరంలో ఆకాశం మేఘావృతమై ఉంటుంది. వాతావరణం అనుకూలంగా ఉంటే ఈ నెల 29న దిల్లీలో తొలిసారి కృత్రిమ వర్షం కురుస్తుంది" అని ముఖ్యమంత్రి రేఖా గుప్తా ట్వీట్ చేశారుమరో వందేళ్లయినా 'జంగల్‌రాజ్'ను మర్చిపోరు..: ప్రధాని మోసాంకేతికత కోణంలో ఈ ప్రయత్నం చరిత్రాత్మకమే కాదని.. వాయు కాలుష్యంపై పోరాటంలో శాస్త్రీయ పద్ధతిగా నిలుస్తుందని సీఎం రేఖా గుప్తా తెలిపారు. కృత్రిమ వర్షం ద్వారా రాజధానిలో గాలిని పరిశుభ్రంగా, పర్యావరణాన్ని సమతుల్యంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారఎలా కురిపిస్తారుతొలుత పర్యావరణ శాస్త్రవేత్తలు కృత్రిమ వర్షానికి అనువైన మేఘాలను గుర్తిస్తారు. వాటిలో సరిపడా తేమ ఉంటుంది. కానీ, వర్షించేందుకు అనువైన పరిస్థితులు ఉండవు. అలాంటి సందర్భంలో.. సిల్వర్ అయోడైడ్, పొటాషియం అయోడైడ్ లాంటి రసాయన ఉత్ప్రేరకాలను మేఘాలపై చల్లి.. క్లౌడ్ సీడింగ్ ప్రక్రియ నిర్వహిస్తారు. ఇవి మేఘాల్లోని తేమను కరిగించి.. వర్షపు బిందువుల రూపంలో కింద పడేందుకు సహకరిస్తాయి. కొన్ని సార్లు పొడి మంచును కూడా వినియోగిస్తారు. దీనివల్ల మేఘాలు చల్లబడి వర్షం కురిసేందుకు వీలుంటుంది.

## కింగ్ మేకర్లు దళితులే

**బిహార్ అక్టోబర్ 24:(మనసులో మాట):** అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి దళితులే కింగ్ మేకర్లుగా నిలవనున్నారు. సాధారణంగా మహిళలు, యువతే అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయిస్తారనే అభిప్రాయం ఉంటుంది. కానీ ఈసారి ఎన్నికల్లో వారిని మించి దళితులే ఎన్నికల ఫలితాలను శాసించనున్నారు. రాష్ట్రంలో ప్రతి ఐదో ఓటరూ దళితులే. ఎస్సీలకు కేటాయించిన 38 నియోజకవర్గాలే కాదు.. చాలాచోట్ల 20 శాతంపైగా ఆ వర్గానికి చెందినవారున్నారు. తొలుత ఎన్డీయేకు పూర్తి మద్దతుగా నిలిచిన ఈ వర్గంవారు.. జేడీయూ, ఆర్జేడీతో జట్టు కట్టడం.. వంటి పరిణామాలతో కొంత మార్పు చోటుచేసుకుంది. ఈసారి కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వానికి వారి ఓట్లు కీలకం కానున్నాయి. రాజకీయంగా, ఆర్థికంగా వారికి ఎవరు గట్టి హామీలిచ్చి ఆకట్టుకుంటారో వారికే ఎస్సీల ఓట్లు పడే అవకాశముంది. అందుకు ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం కీలకం కానుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం.. బిహార్‌లో 16శాతం మంది ఎస్సీ ఓటర్లుండేవారు. 2023లో నీతీశ్ ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో వారి సంఖ్య 20శాతానికి పెరిగింది. అంటే ప్రస్తుతం 60 లక్షల మందిదాకా ఈ ఓటర్లున్నారు. ఎస్సీల్లో ముఖ్యంగా 3 ఉప కులాలది ఆధిపత్యం. రవిదాస్‌లు, పాశ్వాన్‌లు 5శాతం చొప్పున, మూసహార్‌లు 3శాతం ఉంటారు. ఈ ముగ్గురూ కలిస్తే చాలా నియోజకవర్గాల్లో ఎన్నికల ఫలితాలను శాసించగలరు. కానీ ఒక్కో వర్గం ఒక్కో పార్టీకి అండగా ఉంటుంది.2020లో ఇలా..గత అసెంబ్లీ ఎన్నికల్లో 40 శాతం మంది దళిత ఓటర్లు ఎన్డీయేకు మద్దతుగా నిలిచారు. మహాగఠ్‌బంధన్‌కు 25శాతం మంది మద్దతిచ్చారు. 35 శాతం మంది ఇతర పార్టీలవైపు మొగ్గారు. అందులో ఎక్కువ మంది పాశ్వాన్లు.. లోక్ జన్‌శక్తి పార్టీకి ఓటేశారు. ఆ ఎన్నికల్లో పార్టీ ఎన్డీయే నుంచి విడిపోయి పోటీ చేసింది. 32 శాతం మంది పాశ్వాన్లు.. లోక్ జన్‌శక్తికి ఓటేశారుఏ వర్గం ఎటుసంప్రదాయంగా రవిదాస్ వర్గం.. బహుజన్ సమాజ్ పార్టీ, కాంగ్రెస్‌కు అండగా ఉంటూ వచ్చింది. దీనికి అనుగుణంగానే రాజేశ్ రామ్ అనే రవిదాస్ వర్గం నేతను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించింది. దీంతో పాశ్వాన్లు, మూసహార్లు ఎన్డీయేవైపు మొగ్గుచూపుతున్నారు. వారిపై చిరాగ్ పాశ్వాన్, జీతన్ రామ్ మాంఝీ ప్రభావం అధికంగా ఉంటుంది2024లో బలం



పెంచుకున్న మహాగఠ్‌బంధన్..2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎస్సీల ఓట్లను తనవైపు తిప్పుకోవడంలో మహాగఠ్‌బంధన్ కొంత సఫలమైంది. ఆ ఎన్నికల్లో ఎన్డీయేకు 60శాతం, ప్రతిపక్ష కూటమికి 40 శాతం ఓట్లు వచ్చాయి. రిజర్వేషన్లు, కుల గణన వంటి అంశాలు ఇందుకు దోహదం చేశాయి. ఈ సానుకూలతను మరింత పెంచుకునేందుకు మహాగఠ్‌బంధన్.. ఓటర్ అధికార్ యాత్ర, ఓటర్ల జాబితాలో ఎస్సీల ఓట్లను తొలగిస్తున్నారన్న ప్రచారం ద్వారా ప్రయత్నించింది38 సీట్లలో.బిహార్‌లోని 38 అసెంబ్లీ సీట్లు ఎస్సీలకు రిజర్వు అయ్యాయి. 2010లో జరిగిన ఎన్నికల్లో 37 సీట్లను ఎన్డీయే గెలుచుకుంది. 2020 నాటికి వచ్చే సరికి ఆ కూటమి 21 సీట్లకే పరిమితమైంది. మహాగఠ్‌బంధన్ 17 సీట్లను సొంతం చేసుకుంది. 2015లో ఆర్జేడీ, జేడీయూ కలిసి పోటీ చేయగా 29 ఎస్సీ రిజర్వుడు సీట్లు ఆ కూటమికి దక్కాయిఅన్‌రిజర్వుడు సీట్లలోనూ20శాతానికి పైగా ఎస్సీల ఓట్లున్న అన్‌రిజర్వుడు సీట్లలోనూ వారి నిర్ణయమే ప్రభావం చూపుతోంది. రిజర్వుడు సీట్లలో అందరూ ఎస్సీ అభ్యర్థులే కావడంతో కొంత చీలిపోయి.. ఇతర వర్గాల మద్దతూ అవసరమవుతుంది. అదే అన్‌రిజర్వుడు అయితే.. గంపగుత్తగా ఎస్సీల ఓట్లన్నీ ఒక్కరికే పడే అవకాశముంది. 27 అన్ రిజర్వుడు నియోజకవర్గాల్లో 10 శాతానికిపైగా పాశ్వాన్ వర్గానికి చెందిన ఓటర్లున్నారు. 2020లో వీటిలో 14 సీట్లను ఆర్జేడీ కూటమి గెలుచుకుంది. 13 ఎన్డీయేకు దక్కాయి. 29 అన్ రిజర్వుడు సీట్లలో రవిదాస్‌లు 10 శాతానికంటే అధికంగా ఉంటారు. 2020లో మహాగఠ్‌బంధన్ 22 సీట్లను గెలుచుకుంది. ఎన్డీయే కేవలం 6 సీట్లకే పరిమితమైంది 82 సీట్లలో 20 శాతానికంటే ఎక్కువగా ఎస్సీ వర్గానికి చెందినవారున్నారు. ఇందులో 2020లో మహాగఠ్‌బంధన్ 52 సీట్లను గెలుచుకుంది. ఎన్డీయే 29 చోట్ల విజయం సాధించిసంక్షేమమూ ముఖ్యమే.. బిహార్‌లోని ఎస్సీల ఓట్లను గెలవాలంటే కుల సమీకరణాలే కాకుండా సంక్షేమమూ ముఖ్యమనే వాదన వినిపిస్తోంది. వారి సామాజిక, ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది. ఎస్సీల్లో 43 శాతం మంది నెలకు రూ.6,000 కంటే తక్కువ ఆదాయం సంపాదిస్తున్నారు. 72 శాతం మంది ఆదాయం రూ.10,000లోపే. అది రాష్ట్ర సగటు కంటే చాలా తక్కువ విద్యాపరంగానూ దళితులు బాగా వెనుకబడ్డారు. వారిలో కేవలం 3.14 శాతం మందే డిగ్రీ వరకూ చదువుకున్నారు. రాష్ట్ర స్థాయిలో అన్ని వర్గాలకు కలిపి అది 6.47 శాతంగా ఉంది. రిజర్వేషన్లున్నా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఎస్సీలకు ఉపాధి అందని ద్రాక్షలాగే ఉంది ఆర్థికంగా బాగా వెనుకబడి ఉండటంతో సంక్షేమ పథకాలపైనే చాలా మంది ఆధారపడుతున్నారు. నగదు బదిలీ, సబ్సిడీల వంటి పథకాలను అందించడం ద్వారా వారిని ఆకట్టుకునే ప్రయత్నాలను ఎన్డీయే చేస్తోంది. యువత, రైతులు, సీనియర్ సిటిజన్లు, కార్మికులే లక్ష్యంగా వివిధ పథకాలను ప్రవేశపెట్టింది. కొద్ది మంది మినహా రాజకీయంగానూ ఎస్సీలకు కీలక పదవులు దక్కడం లేదు. ప్రభుత్వంలో లేకపోవడంతోపాటు విధాన నిర్ణయాల్లో వారి పాత్ర నామమాత్రంగానే ఉంది.

## దిల్లీలో ఆత్మాహుతి దాడికి ప్లాన్.. భగ్నం చేసిన అధికారులు




**దిల్లీ,అక్టోబర్ 24(మనసులో మాట):** దేశ రాజధాని దిల్లీ లోని అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి ప్లాన్ చేయగా.. పోలీసులు దాన్ని భగ్నం చేశారు. ఈ క్రమంలో ఐఎస్‌ఐఎస్‌తో సంబంధాలు ఉన్నట్లు అనుమానిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.నిఘా సమాచారం ఆధారంగా దిల్లీలోని సాదిక్ నగర్, భోపాల్‌లలో దిల్లీ సూపర్ సెల్ పోలీసులు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో ఆత్మాహుతి దాడులకు శిక్షణ పొందుతున్న ఇద్దరు అనుమానిత ఉగ్రవాదులను అరెస్టు చేశారు. నిందితుల్లో ఒకరు భోపాల్‌కు చెందిన అద్నాన్ కాగా.. మరొకరు మధ్యప్రదేశ్‌కు చెందినవారు. నిందితులకు ఐసిస్‌తో సంబంధాలు ఉన్నాయని, దిల్లీలో ఓ పెద్ద ఆత్మాహుతి దాడికి ప్లాన్ చేశారని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని సీనియర్ అధికారి తెలిపారు. వారి నుంచి ఆయుధాలు, మందుగుండు సామగ్రితో పాటు పలు ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారి నుంచి మరింత సమాచారం తెలుసుకునేందుకు విచారిస్తున్నామన్నారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతుందన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## బీహార్‌లో ముస్లిం ఓట్లు ఎటువైపు?

బీహార్‌లో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయా లు మరింత వేడెక్కుతున్నాయి. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్నీ ప్రచార పర్వంలో మునిగి తేలుతున్నాయి. 243 అసెంబ్లీ స్థానాలున్న బీహార్‌కు వచ్చే నెల 6,11వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధా న పోరు ఎన్డీయే కూటమి, ప్రతిపక్ష మహాఘట్ బంధన్ కూటమి మధ్యనే ఉండ నుంఎన్డీయే కూటమిలో బీజేపీ, జేడీ యు ప్రధాన పార్టీలు కాగా.. ఇండియా కూటమిలో ఆర్జేడీ, కాంగ్రెస్ కీలకం కానున్నాయి.ఇప్పటికే ఆయా కూటమిలోని పార్టీలు అభ్యర్థులకు కేటాయించిన స్థానా ల నుంచి నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేసి ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ప్రచారం జోరు ఎంతగా ఉన్నప్పటికీ ఎన్నికలను శాసించేది మాత్రం సామాన్య జన మే అన్న సంగతి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. గత ఐదేళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందిరాబోయే ఐదేళ్లలో ఎవరిని గెలిపిస్తే మెరుగైన ప్రయోజనాలు పొందవచ్చ నేది ఓటర్ల చేతుల్లోనే ఉంది. కాబట్టి అంతిమంగా ఓటర్లే ఏ కూటమికి అధికారం కట్ట బెట్టాలన్నది నిర్ణయించడం జరుగుతుంది. అయితే ఈసారి బీహార్ ఎన్నికల్లో ముస్లిం ఓట్లు కూడా కీలకంగా మారనున్నాయిబీహార్ జనాభాలో 17.7 శాతం ఉన్న ముస్లింలు ఈసారి ఎన్నికల్లో ఎటువైపు మొగ్గుతారనేది ఆసక్తికర అంశం. రోజురోజుకు మారుతున్న రాజకీయాలకనుగుణం గా ఫలితాలు ఇలాగే వస్తాయని మాత్రం చెప్పలేం. ఇప్పటికే విపక్ష నేత రాహుల్ గాంధీ 'ఓట్ అధికార్ యాత్ర' పేరుతో ఈసీపై ఆరోపణలు చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ నేపథ్యంలో ముస్లిం సమాజం ఓట్లు ఎటు వెళ్తాయనేది చెప్పలేని స్థిప్రాతినిధ్యం తక్కుఎబీహార్ జనాభా సుమారు 13 కోట్లు. అందులో ముస్లిం జనాభా 17.7 శాతం. ఉత్తర బిహార్‌లో 70 శాతం ముస్లింలు నివసిస్తున్నారు. సీమాంచల్ ప్రాంతం కీల కం. కతిహార్, పుర్నియా, అరారియా జిల్లా ల్లో ముస్లిం జనాభా 40 శాతం వర కు పెరిగింది. కిషన్‌గంజ్ జిల్లాలో 68 శాతం ముస్లింలు ఉన్నారు. 87 నియోజకవర్గాల్లో 20 శాతానికి మించి ముస్లింలు ఉన్నారు. ఈ ఓట్లు 80 సీట్లలో ప్రభావం చూపే అవకాశం ఉందిఅయితే బీహార్‌లోని ముస్లిం లు పేదరికం, నిరక్షరాస్యతలో చాలా వెనుకబడ్డారు. వారిలో 73 శాతం పస్మందా ముస్లింలు. ఇవి వెనకబడిన వర్గాలు. ఈ వర్గం నుంచి రాజకీయ ప్రాతినిధ్యం తక్కు వ. అయితే బీహార్ చరిత్రలో ముస్లిం ప్రాతినిధ్యం తక్కువగానే ఉంది. 1952 నుంచి 2020 వరకు 17 ఎన్నికల్లో 390 మంది ముస్లిం శాసనసభ్యులు మాత్రమే ఎన్నికయ్యారు. ఇది మొత్తంగా చూస్తే 7.8 శాతం మాత్రమే1985లో ఉమ్మడి బీహార్‌లో 34 మంది ఎన్నికయ్యారు. అప్పుడు చట్టసభల్లో ముస్లింల ప్రాతినిధ్యం బలం 10 శాతానికి పైగా పెరిగింది. అదే మొదలు.. అదే చివరిసారి కూడా. 2020 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 243 సీట్లలో 19 మంది మాత్రమే ముస్లిం అభ్యర్థులు ఉన్నారు. పస్మందా ముస్లింల నుంచి 2020లో ఐదుగురు మాత్రమే ఎన్నికయ్యారు. నలుగురు ఏఐఎంఐఎం నుంచి, ఒకరు ఆర్‌జేడీ నుంచి ఉన్నారు. ఇక బీహార్ రాజకీయాల్లో ముఖ్యమంత్రి పదవి ముస్లింలకు ఒక్కసారి మాత్రమే వరించి1970లో అబ్దుల్ గఫూర్ ముఖ్య మంత్రి అయ్యారు. కానీ పార్టీలో విభేదాల కారణంగా రెండేళ్లు కూడా ఆయన సీఎం పదవిలో కొనసాగలేకపోయారు. ఇక బీహార్‌లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ముస్లిం అభ్యర్థి ఉపముఖ్యమంత్రి అయిన దాఖలాలు లేవు. మంత్రి పదవుల్లోనే కేవలం నాలుగు నుంచి ఐదు మాత్రమే దక్కేవి. అయితే స్పీకర్, చైర్మన్ పదవులు మాత్రం కొందరిని వరించాయి.కొందరికి వచ్చాయి. కానీ గత నాలుగు దశాబ్దాలుగా ఇందులోనూ ముస్లింల ప్రాధాన్యత తగ్గుతూనే వస్తుందిఓట్ల తొలగింపు ప్రభావఇక ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం అభ్యర్థులు తక్కువే ఉన్నారు. బీజేపీ అయి తే ఒక్క ముస్లిం అభ్యర్థికి కూడా టికెట్ ఇవ్వలేదు. జేడీ(యూ) నాలుగు సీట్లలో ముస్లిం అభ్యర్థులను నిలబెట్టగా.. ఎన్డీయే కూటమిలోని ఇతర పార్టీలు మొత్తంగా ఐదుగురు ముస్లిం అభ్యర్థులకు టికెట్లు ఇచ్చింది. వీరిని ముస్లిం మెజారిటీ సీట్లలోనే నిలబెట్టారు. ఆర్‌జేడీ ప్రకటించిన 143 మందిలో 18 మంది ముస్లింలు ఉ న్నాంఏఐఎంఐఎం 25 మంది అభ్యర్థులను ప్రకటించింది. కాంగ్రెస్, జేడీ(యూ), ఎల్‌జేపీ ముస్లిం అభ్యర్థుల సంఖ్యను తగ్గించాయి. మొత్తం ముస్లిం ప్రాతినిధ్యం జనాభాకు సరిపడదు. దాదాపు అన్ని పార్టీ లు ఎలాంటి మినహాయింపు లేకుండా ముస్లింలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయి. పెద్ద సంఖ్యలో ఓట్లను తొలగించడం కూడా ఇక్కడ పెద్ద సమస్య గా మారిపోయింది. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో బీహార్‌లో దాదాపు 65 లక్షల ఓట్లు తొలగించారుఅందులో ముస్లింలు 24.7 శాతం (ఇది సుమారు 16 లక్షలు). ముఖ్యంగా ఓట్ల తొలగింపు ప్రభావం సీమాంచల్ ప్రాం తంలో ఎక్కువగా కనిపిస్తుంది. ధాకా నియోజకవర్గంలో 80 వేల ముస్లిం ఓట్లు తొలగించే ప్రయత్నాలు జరిగాయి. అయితే దీనిపై ఎన్నికల కమిషన్ ఇంతవరకు స్పందించలేదు. మతం డేటా ను మేము ట్రాక్ చేయలేమని, అది సున్నితత్వంతో కూడుకుందని ఈసీ పేర్కొంది. అయితే ముస్లిం సమాజంలో మాత్రం ఓటుపై భయాలు పెరిగాయి. ఇది ఎన్నికల ఫలితాలను ఎంత మేరకు ప్రభావితం చేస్తుందో చూడాలాభం ఎవరికఅసెంబ్లీ ఎన్నికలకు ముందే ముస్లిం ఓట్లలో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. గతంలో మై (ముస్లిం- కాంబినేషన్ ఆర్జేడీకి బలాన్ని ఇచ్చింది. 1990లలో లాలూ ప్రసాద్ యాదవ్‌కు ముస్లింలో మద్దతు బాగానే దొరికింది. ఇప్పుడు కూడా ముస్లింలు బీజేపీకి వ్యతిరేకంగానే ఉన్నారని ప్రీ ఎలక్షన్ సర్వే సంస్థ లు పేర్కొంటున్నాయి. నిజానికి బీజేపీ కూడా ముస్లిం జనాభా ఓట్లను ఏ మాత్రం ఆశించటం లేదకనుక బీహార్‌లో ముస్లిం ఓట్లన్నీ దాదాపు మహాఘట్ బంధన్ కూ టమివైపే మొగ్గుచూపే అవకాశం లేకపోలేదు. సీమాంచల్‌లో ముస్లింలు కులాలు, భాషలు, ఇస్లామిక్ మూవ్‌మెంట్ల ప్రకారం విభజన ఉంటుందన్న వార్తలు ఉన్నాయి. అయితే ఏఐఎంఐఎం, ప్రశాంత్ కిషోర్ 'జన్ సురాజ్' పార్టీలు కూడా కాస్తో కూస్తో ప్రభావం చూపనుండడంతో ఓట్లు చీలే అవకాశమైతే బాగానే ఉంది. అయితే టెస్ట్ సర్వేలు ఆసక్తికరంగా ఉన్నాయిఒక పో ల్‌లో ఎన్డీయే, ఇండియా కూటముల మ ధ్య ఓట్ల శాతం తేడా 1.6 శాతంగా ఉంది. ఇందులో ఎన్డీయే ముందుంటే.. మరో సర్వేలో ఎన్‌డీఏ ఫ్రంట్ రన్నర్‌గా ఉంది.



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# కాకమ్మ కబుర్లు.. కాకిలెక్కలు



**కళాకారులకు అందని డబ్బులు..!**

**ముందుగానే రెవిన్యూ స్టాంప్ పై సంతకం తీసుకున్న అధికారులు !**

**ఉత్సవాల నిర్వహణతీరుపై కళాకారుల ఆవేదన**

విజయనగరం, అక్టోబర్ 23,(మనసులో మాట): మనవాళ్ళు ఒఠివెదవాయలోయ్ అన్నాడు మహాకవి గురజాడ కన్యాశుల్కంలో... అదే నాటకాన్ని ప్రదర్శనకు పెట్టిన జిల్లా యంత్రాంగం అందులో మరో మాటను ఆపర్థంగా తీసుకుని "తాంబూలాలలిచ్చాం తన్నుకు చావండి" అన్నట్లు ప్రవర్తిస్తున్నారని విమర్శలొస్తున్నాయి. ఇటీవల ఎంతో వైభవంగా జరిగిన విజయనగరం ఉత్సవాలు...శ్రీపైడితల్లమ్మ జాతర ఉత్సవాలు ఒకేసారి చేయడం వల్ల కాస్త తికమక పడినా కళాప్రదర్శనల దరఖాస్తులు వచ్చినకాడికి ఎంపిక చేసి వనంగుడి..చదురుగుడి దగ్గర అమ్మవారి ఉత్సవాల సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. గురజాడ ఒపెన్ ఎయిర్ థియేటర్, మ్యూజిక్ కాలేజీ, సంస్కృత కళాశాల, అయోధ్య మైదానం, విజ్జిస్టేడియం, లయిన్స్ కమ్యూనిటీ హాల్, గురజాడ గృహం, బొంకుల దిబ్బ ఇలా వివిధ వేదికలపై ఉదయం నుంచి సాయంత్రం వరకు విజయనగర ఉత్సవాలునిర్వహించేవారు. "సబ్ ఠీక్ హై"అని అధికారులు ఉన్నతాధికారులముందు వాలిపోయారు. కానీ ఇక్కడే కళాకారులకు చిర్రెత్తుకొచ్చింది. ఉత్సవాలకు అయిన ఖర్చు...వచ్చిన విరాళాలు చాలా హుందాగా కలెక్టర్ బుధవారం ప్రకటించారు. మరి కళాకారులకు ఇవ్వవలసిన పారితోషకాలు గూర్చి ప్రస్తావన తేలేదు. వారి పారితోషకం చెల్లించేందుకు నిధులు మంజూరు చేసింది లేనిది స్పష్టత లేక నగదు అందుకోని కళాకారులు ఆందోళన చెందుతున్నారు. ప్రదర్శనలు ఇచ్చిన కళాకారుల బృందాలు 76వరకు ఉన్నాయి. ఒక బృందంలో ఇద్దరు..ముగ్గురు నుంచి 10మంది వరకూ కూడా ఉంటారు. ఇస్తారో... ఇవ్వరో.. ఇస్తే ఎప్పుడు ఇస్తారో చెప్పకుండా.. రెవిన్యూ స్టాంపుపై సంతకాలు పెట్టండి వస్తే ఇస్తాం..లేదంటే లేదని ఒక మెలిక పెట్టి బృందానికి బాధ్యత వహించిన వారి దగ్గర రెవిన్యూ స్టాంపులపై సంతకాలు తీసుకున్నారు కొందరు అధికారులు. ఇది మహారాజా సంగీత కళాశాలలో జరిగింది. ప్రదర్శన అయిన ఉత్తరక్షణం సంతకాల జాతర జరిగిపోయింది. అంటే ఈనెల 5, 6 తేదీల్లో ఆ కార్యక్రమం అయిందనిపించారు. తర్వాత కళాకారులు అడిగితే ముందే చెప్పాముకదా వస్తే ఇస్తాం..అని సమాధానం వచ్చింది. ఆ తర్వాత మీ ఎకౌంటు నెంబర్లు ఇవ్వండని అడిగి తీసుకోవడంతో మళ్ళా కళాకారులకు ఆశలు చిగురించాయి. ఒక్కో వేదికకు ఒకరు లేదా ఇద్దరు జిల్లా అధికారులు నిర్వాహకులుగా ఉన్నారు. ఈ స్టాంప్ కాగితాలు ఎవరిదగ్గరున్నాయో ఏ కళాకారుడికి తెలియటం లేదు. కొందరు నిరక్షర్యాశ్యులున్నారు. వారికి ఈ భాగోతం ఒంటపట్టక రోడ్డుమీద తమ అక్కసు తెలిసిన వాళ్ళదగ్గర వెళ్ళబుచ్చుతున్నారు. సరికదా! 435 మంది దాతలు కలిపి 2,02,51,904/- (రెండు కోట్ల రెండు లక్షల యాభై ఒక వెయ్యి తొమ్మిది వందల నాలుగు రూపాయలు) వచ్చాయని,61,12,885/- (అరవై ఒక లక్ష పన్నెండు వేల ఎనిమిది వందల ఎనబై ఐదు రూపాయలు) "విజయనగరం ఉత్సవాలు ' బ్యాంక్ ఖాతాలో ఉంచామని కలెక్టర్ ప్రకటన విడుదల చేశారు. అది కళాకారులకు చెల్లించాల్సిన మొత్తం కూడా ఖర్చుల్లో ఉందా? లేదా? అన్నది మీమాంశ. అయితే బ్యాంకులో ఎందుకు..? నేరుగా కళాకారులకు చెల్లించచ్చుకదా? అని ప్రశ్నిస్తున్నారు. ఇక వేదిక ఇన్‌ఛార్జిలుగా వ్యవహరించిన వాళ్ళు ఆ సంతకాల పేపర్లో ఎంత రాస్తారు? ఎంత వస్తుందో తెలీక వారిలో గందరగోళం నెలకొంది. ఇంతకీ ఇస్తారా ఇవ్వరా? అన్న సందేహం కూడా మరోవైపు ఉంది. ఇప్పటికే సుమారు...22 రోజులయింది. ఎటూ తేలలేదు. మొదట్నించి ఉత్సవాల నిర్వహణ తీరుపై అనేక సందేహాలు..వివాదాలు వచ్చాయి. డబ్బులు చేతికి రాకుండా ఈ సంతకాల గొడవేంటని అడిగే సాహసం ఎవరూ చేయలేదు. కానీప్రతిపక్షాలు మాత్రం ప్రజల దగ్గర ఎందకు విరాళాలు వసూలు చేశారని నిలదీశారు. దానికి తోడు ఇప్పుడు ఇదో వివాదం....ఎటుతేలుతుందో ఏమో అని కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నిర్వహణ అధికారి వివరణ:

ఈ విషయమై సంగీత కళాశాలలో ఉత్సవ నిర్వహిణలో కొంత భాగంపంచుకున్న కళాశాల ప్రిన్సిపాల్ మండపాక నాగలక్ష్మి ని "మనసులో మాట' ప్రతినిధి ప్రశ్నించగా... సంతకాలు పెట్టించుకున్నాం...కొందరి బ్యాంకు పుస్తకాల నంబర్లు...మొదటి రెండు పేజీల జిరాక్స్ కూడా తీసుకున్నాం. కళాకారులకు బ్యాంకులో డబ్బులు వేస్తాం. మరి వారి రిసీవింగ్ ఓచర్లు మాకు రావాలిగా...ఎవరికి వారు డ్రా చేసి వెళ్ళిపోతే ఎవరు బాధ్యత వహిస్తారు? అని ప్రశ్నించారు. అలాగే కళాకారులు ఇచ్చిన రెవిన్యూ స్టాంపు కాగితాలు ప్రధాన నిర్వాహకురాలు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారికి ఇచ్చాం. బ్యాంకులో డబ్బులు పడ్డాయి. వాటి వివరాలు ఇంకా రాలేదు. వాటిని సరిచూసుకుని చెల్లిస్తాం అని వివరించారు. ఈ విషయమై కళాకారులను ప్రశ్నించగా...మాకు ఎంత వచ్చిందో ఎలా తెలుస్తుంది. మాకు ఇచ్చిన దానికి ఓచర్లోకి తేడా రాదా? అని ప్రశ్నిస్తున్నారు. ఎద్కైనా చట్టబద్ధంగా ఆలోచించినా ముందు రెవిన్యూ స్టాంపులపై సంతకాలు తీసుకోవడం సరికాదని అంటున్నారు. గతంలో అదే కళాశాల నుంచి ప్రకటనలు పత్రికలకు ఇచ్చారు. మూడేళ్ళు అయింది దానికి అతీగతీ లేదు. అందుకే ఈ డౌటనుమానం.

# పేదరికాన్ని జయించేలా చేశారు



దేశం నిజమైన అభివృద్ధి, ఆ దేశ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంలోనే ఉందని కేరళ ప్రభుత్వం నిరూపించింది. దేశంలో 100 శాతం అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా ఇప్పటివరకు చరిత్ర సృష్టించిన కేరళ- ఇప్పుడు మరో మైలురాయి అందుకుంది. ఈ నవంబరు 1 నాటికి నీతి ఆయోగ్ ప్రతిపాదించిన తీవ్ర పేదరిక రహిత లక్ష్యాలని సాధించిన రాష్ట్రంగా నిలవనుంది. పేదరిక నిర్మూలన అంటే అంత ఆషామాషీ కాదు. కానీ కేరళ సాధించింది. పరిపాలనా వికేంద్రీకరణ, సమగ్రమైన, పటిష్ట పాలన అందించడం, వ్యవసాయం, కార్మికరంగం, ప్రజా సంక్షేమ పథకాలు, ఆహారం, ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలు ‰% ఇలా ప్రతి రంగం పటిష్టంగా పనిచేసేలా చర్యలు తీసుకుంది. కేరళ ప్రభుత్వం సాధించిన ఈ విజయం ఇప్పుడు దేశ ప్రజలనే కాదు, ప్రపంచం దృష్టిని కూడా ఆకర్షిస్తోందిమే 2021లో తీవ్ర పేదరిక నిర్మూలన ప్రాజెక్టు (ఇపిఇపి)ని కేరళ ప్రారంభించింది. తీవ్ర పేదరికాన్ని గుర్తించడం, పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రాజెక్టులో భాగం చేసిన కుటుంబాల వివరాలని 2024లో కేరళ రాష్ట్ర ప్రణాళిక బోర్డు ప్రచురించింది. స్థానిక వార్డుల నుండి 1,18,309 పేద కుటుంబాలని ఈ ప్రాజెక్టులో భాగం చేశారు. వీటిల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్న వారిని మినహాయించారు. ఆహారం, ఆదాయం, ఆశ్రయం, ఆరోగ్య సంరక్షణ లేని కుటుంబాలనే తుది జాబితాలో చేర్చారు. దీని ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లోని 81 శాతం (64,006) కుటుంబాలు తీవ్ర పేదరికంలో ఉన్నాయని తేలింది. 40 వేల కుటుంబాలని ఆరోగ్య సంక్షోభాలు ప్రభావితం చేశాయి. 34,523 గృహాల్లో ఆహార అభద్రత ఉంది. 15,091 కుటుంబాలకి తగినంత ఆశ్రయం లేదు. ఈ గణాంకాలే ప్రతి ఇంటికి సూక్ష్మ స్థాయి ప్రణాళికలని రూపొందించేలా చేశాయి. పేదలని గుర్తించడం ఒక ఎత్తయితే, వారి జీవనప్రమాణాలని పెంచడం మరో ఎత్తు. ఆ దిశలో కేరళ వేసిన ప్రతి అడుగుకి ఎంతోమంది జీవితాలు ప్రభావితమయ్యాయికేరళలో మేం లేకపోతే మా బిడ్డ ప్రాణాలు పోయేవి. కేరళలో అమలవుతున్న 'హృదయం' ప్రాజెక్టు గురించి ఉత్తరప్రదేశ్ నుండి వలస వచ్చిన శిశుపాల్ కుటుంబం ఇలా చెబుతోంది. శిశుపాల్ రెండేళ్ల క్రితం కసర్‌గడ్‌లోని కొత్తూర్‌కి వస వచ్చాడు. గడ్డి కోసే యంత్రాన్ని ఆపరేట్ చేసే పనికి కుదిరాడు. భార్య గృహిణి. వాళ్లకి ఐదు నెలల బాబు రామ్‌రాజ్ ఉన్నాడు. తనకి పుట్టుకతోనే గుండె సంబంధించిన వ్యాధి ఉంది. ఊపిరి తీసుకోవడం కూడా చాలా కష్టం. కడుపునిండా పాలు కూడా తాగలేని ఆ బిడ్డ అవస్థ అంతాఇంతా కాదు. ఈ పరిస్థితుల్లోనే రామ్‌రాజ్‌ని ములియార్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అక్కున చేర్చుకుంది. 'హృదయం' ప్రాజెక్టులో ఆ బిడ్డ పేరు నమోదుచేశారు. రామ్‌రాజ్‌ని మొదట కన్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి అక్కడి నుండి రోజుల వ్యవధిలోనే కోజీకోడ్ అస్టర్ ఎంఐఎంఎస్ హాస్పటల్‌కి చేర్చారు. అక్కడ రామ్‌రాజ్‌కి గుండె ఆపరేషన్ నిర్వహించారు. రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకంలో ఈ చికిత్స జరిగింది. ఈ మొత్తం వ్యవహారాన్ని దగ్గరుండి చూసిన శిశుపాల్ ఆస్పత్రి నుండి వచ్చేటప్పుడు రెండు చేతులు పైకెత్తి కేరళ ఆరోగ్య వ్యవస్థకి దణ్ణం పెట్టాడు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అత్యున్నత వసతులు గల ఆస్పత్రి వరకు అడుగడుగునా వైద్య సిబ్బంది చూపించిన ఆదరణకి ఆ క్షణంలో అతని కళ్లు వర్షించాయిఅక్కడే ఉన్న శిశుపాల్ భార్య రుచి ధారాపాతంగా వస్తోన్న కన్నీళ్లని ఆపుకుంటూ ఇలా అన్నది. 'మేము మా రాష్ట్రం (ఉత్తరప్రదేశ్)లోనే ఉంటే మా బిడ్డని కోల్పోయేవాళ్లం. ఎందుకంటే మేము పేదవాళ్లం. మాలాంటి ఎంతోమంది అక్కడ సరైన వైద్య సౌకర్యాలు లేక బిడ్డలని పోగొట్టుకున్నారు. కానీ మేము మాత్రం ఇక్కడికి వచ్చి మా బిడ్డని బతికించుకున్నాం' అని చెబుతున్నప్పుడు ఆమె గొంతు దు:ఖంతో వణికింది. ఆరోగ్యరంగంలో కేరళ సాధించిన విజయానికి రామ్‌రాజ్ ఉదంతం ఒక ఉదాహరణ మాత్రమే!%57 వయసులో చదువు.కేరళ అక్షరాస్యత మిషన్ గురించి తెలుసుకుంటే ఎన్నో విజయగాథలు మన కళ్లముందు ఉంటాయి. కొల్లాంకి చెందిన పూతక్కులమ్ పంచాయతి ప్రెసిడెంట్ అమ్మి కథ అందులో ఒకటి. అక్షరాస్యత మిషన్ ప్రాజెక్టు పనిమీద కోఆర్డినేటర్ శోభా పూతక్కులమ్ పంచాయతిని సందర్శించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువు మధ్యలో ఆపేసిన మహిళలని తిరిగి చదువుబాట పట్టించడం ఈ ప్రాజెక్టు లక్ష్యాలలో ఒకటి. అప్పుడు 'ఇందులో నేను కూడా భాగం కావొచ్చా?' అని అమ్మి అడిగింది. అప్పుడు ఆమె జీడిపప్పుల ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికురాలు. అమ్మి పరిస్థితి ప్రతి చోటా ఉంది. ఉన్నత చదువులు చదువుకోవాలనుకున్న ఆడపిల్లలు చదువు మధ్యలోనే ఆపేసి కుటుంబ బాధ్యతల్లో తలమునకలవుతారు. పెళ్లి, పిల్లల బాధ్యతల్లో మునిగిపోయి, ఆర్థిక వెసులుబాటు లేక వాళ్ల చదువు కోరిక అలాగే ముగిసిపోతుంది. కానీ అమ్మికి అలా అవ్వలేదు. 57 ఏళ్లు వచ్చినా తన చదువును కొనసాగించింది. ప్రాజెక్టులో భాగంగా ఉచితంగా ఉన్నత చదువులు చదివింది. చదువు ఆమెని ఎంతలా అందలం ఎక్కించిదంటే.. 2020లో ఆమె పూతుక్కులమ్ పంచాయతి ప్రెసిడెంట్‌గా ఎన్నికైంది. ఇంకా అమ్మి తన చదువుని కొనసాగిస్తోంది. ఒక మహిళ ఆకాంక్షలకి, ఆలోచనలకి కేరళ ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహం అది. మహిళా అక్షరాస్యతలో కేరళ రాష్ట్రం సాధించిన ప్రగతికి ఇటువంటి ఉదాహరణలు ఎన్నోఆ రాష్ట్రంలో కౌలు రైతులకి భూమి యాజమాన్య హక్కులని మంజూరు చేశారు. భూమి లేని వ్యవసాయ కార్మికులకి మిగులు భూమిని పున:పంపిణీ చేశారు. ఈ చర్యలు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలని గణనీయంగా మెరుగుపరిచాయి. కార్మిక చట్టాల అమలులో కూడా కేరళ ముందంజలో ఉంది. అక్కడ అనేక రంగాల్లో కనీసవేతనాలు అమలవుతాయి. మహిళల ఆరోగ్యం, విద్య, ఉపాధిలో కూడా ప్రత్యేక కార్యచరణ ఉంది. అభివృద్ధి అంటే మనం ఒక్కళ్లమే ఆర్థికంగా పుంజుకోవడం కాదు.. మన చుట్టూ ఉన్న కుటుంబాలు, సమాజాలు కూడా ఎదగాలి. అది కూడా 'ఆరోగ్యంగా, సంక్షేమంగా, ఉపాధియుతంగా ఉండాలి' అని కేరళ నిరూపించింది.

# ఎండిన పువ్వులు, ఆకులతో ఎరువు



ఈ సమయంలో ఇళ్లల్లో, వీధుల్లో ఉపయోగించేసిన, వాడిపోయిన పువ్వులు, ఆకులు, ఆహార పదార్థాలను ఎక్కడపడితే అక్కడ వృథాగా పారేస్తుంటారు. అలా పారేయాల్సిన వాటితో ఎంచక్కా మీ పెరటి మొక్కలకు ఉపయోగపడే కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవచ్చు.ఏదేని కార్యక్రమాలు పూర్తయిన తరువాత ఉపయోగించిన వాటిలో ఏవి కంపోస్ట్‌కి పనికొస్తాయో ఒక అంచనాకి రావాలి. ప్రకృతి నుండి లభించినవి మాత్రమే కంపోస్ట్‌కి ఉపయోగపడతాయని గుర్తుంచుకోవాప్లాస్టిక్, సింథటిక్, గ్లిట్టర్, మట్టిలో సులభంగా కలిసిపోని ఇతర వస్తువులని ముందుగా వేరుచేసి పెట్టుకోవాఇప్పుడు ఉపయోగించిన, ఉపయోగించని రెండు రకాల పువ్వులు, ఆకులతో కంపోస్ట్ తయారుచేసుకోవచుఇంట్లో ఖాళీ స్థలం ఉన్నవాళ్లు ఎంచక్కా నేల మీదే కంపోస్ట్‌ని తయారు చేసుకోవచ్చు. ఏదో ఒక మూల కుప్పలాగా పోసినా కొన్ని రోజులకు అది మొక్కలకి మంచి ఎరువుగా పనికివస్తుందిచిన్న ఇళ్లు, అపార్ట్‌మెంట్లలో ఉండేవారు మార్కెట్లో దొరికే కంపోస్ట్ డబ్బాలు ఉపయోగించుకోవచ్చు. అయితే వర్మీ కంపోస్ట్ డబ్బాలు ఎంచుకోవడం ఉత్తమం. ఇవి వ్యర్థాలను త్వరగా విచ్ఛిన్నం చేయడానికి కొన్ని రకాల పురుగులని ఉపయోగిస్తాయి. దీంతో ఇంట్లో ఏ మూల పెట్టినా దుర్వాసన రాదుమేలైన కంపోస్ట్ కావాలంటే. ఆకుపచ్చని పదార్థాలు, గోధుమరంగు పదార్థాలు.. ఇవి వేటికవే కంపోస్ట్‌ని మరింత ఉపయోగకరంగా మారుస్తాయి. ఆకుపచ్చని వాటిలో నత్రజని అధికంగా ఉంటుంది బంతిపువ్వు, మందారం, మల్లెలు, తాజా పువ్వులు, ఆకులు, మిగిలిపోయిన ఆహారం తక్కువ మొత్తంలో వాడాలికార్బన్ అధికంగా ఉండే గోధుమ రంగు పదార్థాల్లో ఎండిన అరటి ఆకులు, తరిగిన కొబ్బరిచిప్పలు, వాడిపోయిన ఏదేని ఆకులు, కాగితాలు వంటివి. అయితే కాగితాలపై ఏవిధమైన ప్లాస్టిక్, సిరా లేకుండా జాగ్రత్తపడాలి ఎండిన అరటి ఆకులు, సువాసనలు వెదజల్లే మల్లెల మిశ్రమం మంచి కంపోస్ట్‌ని తయారుచేస్తుంది. ఇందులో సూక్ష్మజీవుల కార్యకలాపాలకి అవసరమైన తేమ, నత్రజని, కార్బన్ సంవృద్ధిగా అందుతుందిమిశ్రమం తయారీ పద్ధఅరటి ఆకులు, కొబ్బరి చిప్పలు వంటి వాటిని చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించుకోవాలి. ఇలా చేయడం వల్ల ఉపరితల వైశాల్యం పెరిగి, వేసిన పదార్థాలు వేగంగా కుళ్లిపోతాయి. మిశ్రమం మధ్యలో అవకాశాన్ని బట్టి అక్కడక్కడ ఎండిన వేప ఆకులు, పేడని వేయాలి. ఇవి ఉపయోగించడం వల్ల తెగుళ్లు రాకుండా నాణ్యమైన కంపోస్ట్ తయారు అవుతుంది కంపోస్ట్‌ని తేమగా ఉంచుకోవాలి. అయితే నీళ్లతో నింపేయకూడదు ఆక్సిజన్ అందేలా కంపోస్ట్‌లో వేసిన మిశ్రమాన్ని పైకి కిందకి కదుపుతూ ఉండా కంపోస్ట్ నుండి దుర్వాసన వస్తుంటే మరిన్ని ఎండిన ఆకులు, వేప అకులు వేసి తేమని తగ్గించుకోవాలి ఇలా అన్ని జాగ్రత్తలు తీసుకున్న తరువాత 6 నుండి 8 వారాలకు కంపోస్ట్ తయారు అవుతుంది. మట్టి వాసనతో ముదురు రంగులోకి మారిన మిశ్రమం తయారుఅవుతుంది. ఈ స్థితికి చేరుకోవడం అంటే ఉపయోగించడానికి సిద్ధంగా ఉందని అర్థం ఇప్పుడు ఏదేని కుళ్లిపోని ముక్కలు, ఇతర వ్యర్థాలు తొలగించేలా పెద్ద జల్లెడతో ఈ మిశ్రమాన్ని జల్లించుకోవాలి ఇలా తయారైన కంపోస్ట్ పెరటి మొక్కల పాదుల్లో, పూల కుండీల్లో వేసుకుంటే మొక్కలు ఎంతో ఆరోగ్యకరంగా పెరుగుతాయి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం



# డబ్బై లక్షలతో ఎన్టీఆర్ హాస్పెటల్ లో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్

**ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కు పలువురి అభినందన**



**అనకాపల్లి, అక్టోబర్ 24 (మనసులో మాట):**అనకాపల్లి ఎన్టీఆర్ హస్పెటల్ లో డబ్బై లక్షలు రూపాయలతో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటైంది. ఎన్టీఆర్ ఏరియా హాస్పిటల్ లో గతంలో ఎన్నడూ లేని విధంగా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని ఆసుపత్రికి వచ్చే రోగులకు సౌకర్యాలు కల్పించడానికి అన్ని విధాలుగా నిరంతరం హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆళ్ల రామచంద్రరావు తెలిపారు. సి ఎస్ ఆర్ గ్రాండ్ నుండి 70 లక్షలతో ఆధునీకరణ పరికరాలతో ఆపరేషన్ థియేటర్ కు నోవాపోరా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు సహకారంతో ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం ఆస్పత్రి సూపరెడెంట్ డాక్టర్ కృష్ణారావు అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు, ఏనిస్థిష్ డాక్టర్ శ్రీధరి, నర్సింగ్ సూపరెడెంట్ సోసియా, అభివృద్ధి కమిటీ సభ్యులు శాంతి కుమారి రామకృష్ణ, గొర్లె శేఖర్, ఉల్లింగల రమేష్, డాక్టర్ డి డి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాల మధ్య కల్వర్టు నిర్మించాలి



**కోటవురట్ల మండలం అక్టోబర్ 24 (మనసులో మాట):** కె. వెంకటాపురం–కొడవటిపూడి గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రహదారిపై కల్వర్టు నిర్మించాలని వాహన చోదకులు ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఏ మాత్రం వర్షం పడినా కొండ గెడ నీరు రహదారిపై అడ్డంగా ప్రవహిస్తూ రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ రహదారిపై నుంచి కాకినాడ జిల్లా తునికి రోజు పలువురు రాకపోకలు సాగిస్తుంటారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ రహదారిని పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా రాకపోకల సమస్యను పరిష్కరించడానికి కల్వర్టు నిర్మించాలని కోరుతున్నారు.

# జి.వి.ఎం.సి లోడర్స్ జీత బకాయిలు చెల్లించాలి

**అనకాపల్లి జోనల్ కార్యాలయం ఎదుట నిరసన**



**అనకాపల్లి, అక్టోబర్ 24 (మనసులో మాట):**జివిఎంసీ అనకాపల్లి జోన్ లోడర్స్ జీత బకాయిలను వెంటనే ఇవ్వాలని జోనల్ కార్యాలయం ఎదుట కార్మికులు శుక్రవారం నిరసన కార్యాక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రుత్తల శంకరరావు మాట్లాడుతూ బకాయి పడ్డ 2024 ఆగస్టు, 2025 అక్టోబర్ జీతాలు వెంటనే లోడర్స్ కి చెల్లించాలని లేదంటే వచ్చే నెల ఒకటి తర్వాత ఎప్పుడైనా క్లాప్ వాహనాలును నిలుపుదల చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కావాలనే కాంట్రాక్టర్ ఆ రెండు నెలల జీతాలను కాజేయాలని చూస్తున్నా రన్నారు. ప్రతి సంవత్సరం ఒక నెల వేతనాన్ని ఇవ్వకుండా ఆ వేతనాన్ని అక్రమంగా కాంట్రాక్టర్ నిలుపుదల చేస్తున్నారని, దీనికి అధికారులు సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆ రెండు నెలల జీతాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ ఎఫ్ ఐ, పిఎఫ్ ఇవ్వాలని, ప్రతి నెల 10 వ తేదీ లోపు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్, ప్రసాద్, ఎస్, భారతి, భవాని, ఎం.బాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య ఉచిత వైద్య శిబిరం

**రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర సందర్శన**



**అనకాపల్లి, అక్టోబర్ 24 (మనసులో మాట):**అనకాపల్లి పట్టణం 81 వ డివిజన్ గవరపాలెంలోని భీశెట్టీ అప్పారావు కళ్యాణ మండపంలో శుక్రవారం సుఖీ సురక్ష ఉచిత మహిళల ఆరోగ్య మెడికల్ క్యాంపు నిర్వహించారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర శిబిరాన్ని సందర్శించారు. అనంతరం సురేంద్ర మాట్లాడుతూ మహిళల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో సుఖీ సురక్ష పేరుతో మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు, స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తారని మహిళలు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, జీవీఎంసీ ఏపీడీ సంతోష్ కుమార్,విల్లూరి హరి,బుద్ధ శ్రీనివాసరావు,స్వర్ణ శ్రీను,చదరం శివఅప్పారావు,మద్దాల నారాయణ రావు,బుధ లక్ష్మి అప్పారావు,దాడి వాసు,ఎల్లపు కొండ,కొణతాల సందీప్,బుద్ధ కాశీ విశ్వనాథ్,యల్లపు కిరణ్,జీవీఎంసీ ఎపిడి, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కాలుజారి వ్యక్తి మృతి



**అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం, (మనసులో మాట) అక్టోబర్ 24:** ఈరోజు శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో ఆర్ దొడ్డవరం గ్రామానికి చెందిన మొట్టడం శ్రీనివాసరావు(50) అనే వ్యక్తి తన వరి పొలానికి వెళ్ళి తిరిగి వస్తుండగా తన వరిపొలం సమీపంలో ఉన్న చాపరాయి మీద కాలుజారి ప్రమాదవశాత్తు వెనక్కి పడటం వల్ల తల, వెన్నుముక భాగంలో బలమైన దెబ్బ తగిలి మరణించాడు.విషయం తెలుసుకున్న మంప ఎస్ఐ శంకర్రావు విచారణ చేపట్టారు.మంప ఎస్ఐ వివరణ:ప్రాథమిక విచారణ ప్రకారం మొట్టడం శ్రీనివాసరావు ప్రతిరోజు తన పొలాన్ని పందుల నుండి కోతుల నుండి కాపాడటం కోసం రాత్రి సమయంలో వెళ్లేవారు. 23వ తేదీ గురువారం రాత్రి ఇంటి వద్ద భోజనం అనంతరం పొలానికి వెళ్లి మరుసటి రోజు 24వ తేదీ శుక్రవారం ఉదయాన్నే తిరిగి వస్తూ చాపరాయి మీదుగా నడుస్తుండగా దాని మీద ఉన్న నాచు వల్ల ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడినట్లు తెలుస్తుందని ఎస్సై తెలిపారు. దీంతో ఆయన తలకు వెన్నెముకకు తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు అలాగే గ్రామస్తులు ఆయనను త్వరతగతిన వై రామవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి ఆసుపత్రికి తీసుకువచ్చే దారిలోనే మరణించినట్లు తెలిపారన్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై కేసు నమోదు చేసి చట్టపరమైన విచారణ కొనసాగిస్తున్నామని ఎస్సై శంకర్ రావు తెలిపారు. ఈ సంఘటనలో ఎటువంటి అనుమానాస్పద పరిస్థితులు లేవని కుటుంబ సభ్యులు చెప్పారన్నారు.

# రోడ్డు లేక పిల్లలకు చదువు యుద్ధం

**ప్రతిరోజూ అడవిలోనూ, రాళ్లలోనూ నడుస్తూ పాఠశాలకు బయలుదేరే చిన్నారులు**

**రీడబంద కోటగుమం మధ్య మారుమూల విద్యార్థుల ఆవేదన**



**హుకుంపేట మనసులో మాట అక్టోబర్ 24:** మండలంలోని రాప్ప పంచాయతీ మారుమూల అడవి ప్రాంతాల్లో విద్యార్థుల విద్యాభ్యాసం నిజంగా ఒక యుద్ధమై మారింది.రిడె బందా నుంచి కోటగుమ్మరు వరకు నడిసి వెళ్లి విశ్రాంతి తీసుకున్న ఘటన శుక్రవారం జరిగింది.ప్రతి ఉదయం చదువు కోసం బయలుదేరే చిన్నారులు అడవి దారుల గుండా, మట్టి రోడ్లలో, రాళ్ల గుట్టల్లో నడుస్తూ పాఠశాలకు చేరుకుంటున్నారు. హుకుంపేట మండలం రీడబంద గ్రామం సమీపంలోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాల కోటగుమం కు వెళ్ళే రహదారి లేనందున విద్యార్థులు రెండు కిలోమీటర్ల దూరం కాలిబాటనే ఆధారపడుతున్నారు.ఎండలోనూ, వర్షంలోనూ, మట్టి దారులలో జారిపడే ప్రమాదాలనూ తట్టుకుంటూ చదువు పట్ల ఆసక్తిని కోల్పోకుండా ఈ చిన్నారులు శ్రమిస్తున్నారు. కొందరు విద్యార్థులు పాఠశాలకు వెళ్లే మార్గమధ్యంలో విశ్రాంతి తీసుకుంటూ అడవి చెట్ల నీడలో కూర్చుంటారు. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో బైసికిల్ లేదా వాహనాలు ఉపయోగించలేక పూర్తిగా కాలినడకే ఆధారం అవుతున్నారనివిద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. ప్రతిరోజూ పిల్లలు పాఠశాలకు వెళ్లే దారిలో జారిపడతారేమోనని భయం వేస్తుంది. రోడ్డు లేకపోవడం వల్ల వర్షాకాలంలో గోతుల గుండా మునిగిపోతూ వెళు_న్నారు.గ్రామస్తులు, తల్లిదండ్రులు కలసి చెబుతున్నారు.మేము ప్రభుత్వంపై విశ్వాసం పెట్టుకున్నాం. మా పిల్లల భవిష్యత్తు కోసం ఒక చిన్న రోడ్డు వేస్తే చాలు. చదువుకోదలచిన ఈ చిన్నారులకు అది ఒక వరం అవుతుంది అని వేడుకుంటున్నారు.ఈ పరిస్థితులను గమనించి గౌరవనీయులైన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ని, అధికారులను విద్యార్థుల ఇబ్బందులను స్వయంగా పరిశీలించి తక్షణమే రహదారి సదుపాయం కల్పించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. చదువు కోసం శ్రమించే ఈ చిన్నారులకు రోడ్డు రూపంలో ప్రభుత్వం ఒక పాఠం నేర్పించే సమయం ఇది అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# నిర్భందాలుతో ఉద్యమాలును ఆపలేరు



**ఎస్. రాయవరం, అక్టోబర్ 24,(మనసులోమాట):** మత్స్యకారులు చేస్తున్న ఆందోళన నేపథ్యంలో రెండువారాలుగా ఎస్. రాయవరం మండలం ధర్మవరం గ్రామంలోని తన ఇంటి వద్ద పోలీసులు రాజయ్యపేట వెళ్ళకుండా తనను నిర్భందించారని, ఇటువంటి నిర్భందాలుతో ఉద్యమాలను ఆపలేరని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం. అప్పలరాజు అన్నారు. బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కువ్యతిరేకంగా రాజయ్యపేట లో మత్స్యకారులు చేస్తున్న అందోళనలో భాగంగా వారితో మాట్లాడేందుకు శుక్రవారం జిల్లాకలెక్టర్ వచ్చినందున తనను ఎస్. రాయవరం ఎస్ ఐ విభీషణరావు అధ్వర్యంలో పోలీసులు రాజయ్యపేట వెళ్ళకుండాతన ఇంటివద్ద నిర్భందించారన్నారు. తన సెల్ ఫోన్ తో ఎవ్వరితో మాట్లాడకుండా ఆంక్షలు విధించినట్లు ఆయన తెలిపారు.రాజయ్యపేట మత్స్యకారులు బల్క్ డ్రగ్స్ ఏర్పాటుకు వ్యతిరేకం గాచేస్తున్న పోరాటానికి అండగాతాను నిలబడటంతో పలు ఆంక్షలుతో తననుఇంటినుండి బయటకువెళ్ళనీయలేదని, బల్క్ డ్రగ్స్ పార్కు ఏర్పాటురద్దుచేసే వరుకు మత్స్యకారులు అండగా ఉండి పోరాడతామని అప్పలరాజు తెలిపారు. కాగా వైఎస్సార్సీపి నేత, మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు సిహెచ్. అప్పన్నను శుక్రవారం పోలీసులు గృహా నిర్భంధం చేసినట్లు ఆయన తెలిపారు.

# బెల్ట్ షాపులకు ప్రోత్సాహం ఇస్తే చర్యలు తప్పవు

**హుకుంపేట వైన్ షాప్‌పై ఆకస్మిక తనిఖీ కల్తీ మద్యం నిరోధంపై పిలుపు.**



**అక్టోబర్ 24 మనసులో మాట హుకుంపేట:**హుకుంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ మద్యం దుకాణాన్ని (వైన్ షాప్) గురువారం రాత్రి అరకు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఆర్టీసీ విజయనగరం జోనల్ రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర ఆకస్మికంగా తనిఖీ చేశారు. మద్యం నాణ్యతను పరిశీలిస్తూ, కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయా లేదా అన్నది తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దుకాణ సిబ్బందికి ఆయన సూచిస్తూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. తర్వాత మీడియాతో మాట్లాడుతూ, "జగన్ పాలనలో నకిలీ మద్యం తయారీకి అధికార ముద్ర వేసి, ఏరులా పారించిన ఘటనలకు వైసీపీ నాయకులే కారణం" అని తీవ్రంగా విమర్శించారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు రాష్ట్రంలో కనిపించకుండా చేసి, డిస్టిలరీలను స్వాధీనం చేసుకొని నేర సామ్రాజ్యం నడిపారని ఆరోపించారు.వైసీపీ ఎంపీ మిధున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వంటి నాయకులు కల్తీ మద్యం వ్యవహారాల్లో నిందితులుగా ఉన్నా, జగన్ వారిని సస్పెండ్ చేయకపోవడం మాఫియాలో భాగస్వామ్యాన్ని సూచిస్తోందని అన్నారు. గత ఐదేళ్లలో కల్తీ మద్యంతో సంపాదించిన డబ్బులతో కొందరు విదేశాల్లో వ్యాపారాలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.జగన్ పాలనలో మూడు లక్షల బెల్ట్ షాపులు నడిచాయని, అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటికి పూర్తిగా చెక్ పెట్టిందని, దొన్నుదొర స్పష్టం చేశారు. బెల్ట్ షాపులు నడిపేవారిపై కఠిన చర్యలు, జరిమానాలు తప్పవని హెచ్చరించారు. అలాగే, కల్తీ మద్యం నిరోధానికి విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో ఆధునిక మద్యం పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 13 రకాల నాణ్యతా పరీక్షలు చేసి, కల్తీకి అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.డిస్టిలరీలు, డిపోలు, మద్యం షాపులు, బార్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి శాంపిళ్లు సేకరించి పరీక్షిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు శతక బొంజుబాబు, మహిళా నాయకురాలు సూర్యకాంతం, జనసేన నాయకులు సత్తిబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు కొమ్మ రమ్మ, చిట్టిబాబు, బాలకృష్ణ, మాదల సర్పంచ్ శ్రీనివాసరావు, మాజీ ప్యాక్స్ చైర్మన్ కోములు నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు వెంకటరమణ, గ్రామ కమిటీ



అధ్యక్షులు బాబురావు, మత్స్యరాజు, పాంగి దాసుబాబు, ఆనందరావు, వంతల వెంకటరావు, అలాగే అరకు అసెంబ్లీ కోఆర్డినేటర్ బాలుదొర తదితరులు పాల్గొన్నారు.

కొట్టక్కి భూములు ఎపిఐఐసి

## వే బొబ్బిలి ఆర్డీఓ జెవిఎస్ రామ్మోహన్



**విజయనగరం:(మనసులో మాట)అక్టోబర్24:**జిల్లాలోని రామభద్రపురం మండలం కొట్టక్కిలో ఎంఎస్ఎంఈ పార్కుకు కేటాయించిన భూములు ఎపిఐఐసి కి చెందినవేనని ఆర్డీవో జెవిఎస్ రామ్మోహన్ స్పష్టం చేశారు. కొట్టక్కి పంచాయతీలో ఎంఎస్ఎంఈ పార్కులో జరుగుతున్న పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. పనులను అడ్డుకోవడానికి వచ్చిన కాకర్లవలస గ్రామస్తులను వారించారు. ఈ భూమిని 2018 లోనే ఏపీఐఐసీకి కేటాయించడం జరిగిందనీ ఆర్డీవో తెలిపారు. ఈ 187.08 ఎకరాల భూమికి ఏపీఐఐసీ ప్రభుత్వానికి రూ.7 కోట్లు చెల్లించడం జరిగిందనీ చెప్పారు. గ్రామస్థులకు వేరే చోట ఆర్వోఆర్ పట్టాలను ఇచ్చామని, వాటిని సాగు చేసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ ఎం .శ్రీను, ఏపీఐఐసీ డి జెడ్ఎం జయ చంద్ర గారు, జెఈ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## భారత్ బంద్ నేపథ్యంలో వాహనాల తనిఖీలు

**జి. బొడ్డపుట్టు పాఠశాల వద్ద పోలీసులు తనిఖీలు**



**మనసులో మాటఅక్టోబర్24: హుకుంపేట 24:**మావోయిస్టుల భారత్ బంద్ నేపథ్యంలో భద్రతా చర్యల్లో భాగంగా పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. శుక్రవారం హుకుంపేట మండలం జి. బొడ్డపుట్టు పాఠశాల గేటు వద్ద అంతగిరి ఎస్సై ఎస్. శ్రీనివాస్,హుకుంపేట సివిల్ పోలీస్ సిబ్బంది, ఏపీఎస్పీ సిబ్బంది కలిసి వాహనాలను ఆపి పరిశీలించారు.ప్రాంతంలోకి ప్రవేశిస్తున్న వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువుల కోసం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముమ్మరంగా గస్తీ ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు.ప్రజలు భయపడవలసిన అవసరం లేదని, అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని ఎస్సై శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శివారు భూములకూ సాగునీరు అందాలి

**మడ్డువలస రిజర్వాయర్ ను పరిశీలించిన కలెక్టర్ రాం సుందర్ రెడ్డి**



**విజయనగరం:(మనసులో మాట): అక్టోబర్ 24:**మడ్డువలస రిజర్వాయర్ శివారు భూములకి సైతం సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయన వంగర మండలంలో శుక్రవారం పర్యటించారు. మడ్డువలస రిజర్వాయర్ ను పరిశీలించారు. ప్రాజెక్టులోకి నీటి ప్రవాహ స్థితిగతులపై ఆరా తీశారు ఆ ప్రాజెక్ట్ కింద సాగులో ఉన్న భూమి నీటి ప్రవాహ స్థితిని ఆరా తీశారు మ్యాప్లను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు లక్ష్యం పూర్తిగా నెరవేరేలా శివారు భూములకు కూడా సాగునీరు అందించేందుకు చర్యలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. సాగునీటి కాలవలో పూడికను తొలగించడానికి, ఇరువైపులా గట్లను బలోపేతం చేయడానికి, అవసరమైన చోట ల్కెనింగ్ నిర్వహించేందుకు ప్రతిపాదన తయారు చేయాలని సూచించారు. నీటి పన్ను వసూలు చేసి, ఆ డబ్బులతో లష్కర్లకు జీతాలు చెల్లించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మడ్డువలస ఈఈ పి.గోవిందరావు, డీఈలు పి.అర్జున్, పి.నాగేశ్వర పట్నాయక్, ఏఈ నితిన్, ఇంచార్జ్ తాసిల్దార్ పి. రామారావు ఇతర మండల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## దోమలు వల్ల ఇబ్బందులు పడుతున్న వెదురుపల్లి ప్రజలు

**యాంటీ లార్వా కార్యక్రమం చేపట్టని అధికారులు**




**నాతవరం: అక్టోబర్24, మనసులో మాట :** నాతవరం మండలం వెదురుపల్లి గ్రామంలో దోమల బెడద ఎక్కువగా ఉంది దీనికోసం అధికారులు ఇప్పుడు వరకు యాంటీ లార్వా కార్యక్రమం చేపట్టలేదు. దోమలపాడు ఎక్కువగా ఉన్నా సరే పాగింగ్ కూడా చేయట్లేదు దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు ఈ దోమల వల్ల మలేరియా డెంగు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చాలా చెందుతున్నారు దీనిపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు

ఎస్.సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో

## హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ

**జెండా ఊపి ప్రారంభించిన జె.సి సేదు మాధవన్**



విజయనగరం:(మనసులో మాట) అక్టోబర్ 24: ఎస్.సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన ఎస్.సి యువత కు 45 రోజుల పాటు హెవీ వెహికల్ డ్రైవింగ్ లో ఉచిత శిక్షణను ఇచ్చుటకు గానూ 15 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. శుక్రవారం కలెక్ట ఆవరణ నుండి బయలుదేరిన శిక్షణా బస్సు కు సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్ జెండా ఊపి ప్రారంభించారు. వీరికి వి.టి అగ్రహారం లో గల ఆర్.టి.సి శిక్షణా కేంద్రంలో శిక్షణ ఇవ్వనున్నట్లు జె.సి సేదు మాధవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి కార్పొరేషన్ ఈ.డి డి.వెంకటేశ్వర రావు, ఆర్.టి.సి డి.పి.టి.ఓ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వాడ్రాపల్లి శ్రీ దక్షిణేశ్వర స్వామి కార్తీక మాస గోడ పత్రిక ఆవిష్కరణ

**గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుందర విజయకుమార్**



**మునగపాక, మనసులో మాట, అక్టోబర్ 24 :**జిల్లాలోని అత్యంత ప్రసిద్ధి చెందిన వాడ్రా పల్లి శ్రీ దక్షిణ కాశీ విశ్వేశ్వర స్వామి కార్తీక మాస మహోత్సవ ఆహ్వాన పత్రికను ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆవిష్కరించారు. కార్తీక మాసంలో నాలుగు సోమవారాలు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశామని ఆలయ ధర్మ అనువంశి కర్త సూరిశెట్టి పరమేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు ఆహ్వాన పత్రికను స్థానిక ఎమ్మెల్యే సుందర విజయకుమార్ కు కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు దొడ్డి శ్రీనివాసరావు, కాంగ్రేగుల నూక అప్పారావు, సూరిశెట్టి శివ, ఆడారి జనార్ధన్ రావు, ఆడారి ఆనంద సన్యాసి నాయుడు, పాలిపిని సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ సభ్యులు పలువురు పాల్గొన్నారు

# మదర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ



**సబ్బవరం ,(మనసులో మాట) అక్టోబర్ ,24:**సబ్బవరం స్థానిక మదర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాధలకు యాచకులకు సబ్బవరం నుండి విశాఖపట్నం వరకు పెందుర్తి వేపగుంట సింహాచలం గోపాలపట్నం ఎన్ఏడి కంచరపాలెం విశాఖపట్నం మీదుగా సుమారుగా 200 మంది పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందనీ ట్రస్ట్ చైర్మన్ సత్య గంగరాజు తెలిపారు ముందుగా ఈ కార్యక్రమాన్ని మొదట కార్యాలయం నందు సబ్బవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ దేద్దం ప్రసాదరావు ,కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ పల్లతారావు వైయస్సార్ పార్టీ మండల ప్రెసిడెంట్ కర్రి బాబు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వి సత్య గంగరాజు ట్రస్ట్ సభ్యులు ఉమామహేశ్వరి డేవిడ్ భాస్కర్ నవ్య శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేసే హక్కు ఎవరు ఇచ్చారు

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**




**విజయనగరం:(మనసులో మాట): అక్టోబర్ 24:** పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ పి.పి.పి పేరుతో ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేట్ పరం చేస్తే వైద్య విద్య పూర్తిగా కార్పొరేట్ల కబంధ హస్తాలలోకి పోయి పేద విద్యార్థులకు వైద్య విద్య, పేదలకు వైద్య సౌకర్యం అందని ద్రాక్ష లా మారిపోతుందని ఈ రాష్ట్రంలో ఇప్పటికే పేద విద్యార్థులకు ఉన్నతి విద్యను దూరం చేసే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ అండతో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ఆరోపించారు.అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కారానికై ఈనెల 22వ తేదీన ఇచ్చాపురం నుంచి ప్రారంభమైన బస్సు జాత శుక్రవారం ఉదయం విజయనగరం కి చేరుకుంది ఈ సందర్భంగా స్థానిక గురజాడ కళాక్షేత్రం వద్ద బహిరంగ సభ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్. నాగభూషణం అధ్యక్షతన జరిగింది. సభలో ఈశ్వరయ్య మాట్లాడుతూ..డిగ్రీలు పీజీలు ఇంజనీరింగ్లు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వక పెండిరగ్ లో ఉన్న 6800 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు నడిరోడ్డు మీద పడ్డారని విద్యా హక్కుల కోసం ఏఐఎస్ఎఫ్ ఎంత పోరాటం చేసిన ప్రభుత్వం కి తలకెక్కకపోవడం అత్యంత హేయమైన చర్యని తెలిపారు గత వారంలో గిరిజన విద్యార్థులు నీళ్ల సౌకర్యం లేక నాణ్యమైన తిండి లేక నలుగురు విద్యార్థులు మరణించినా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఒక్క రూపాయి కూడా ఎక్స్గ్రేషియా ప్రకటించకుండా గిరిజన విద్యార్థుల బ్రతుకులతో ఈ కూటమి ప్రభుత్వంఆట్లాడుకుంటుందని రాబోయే రోజుల్లో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయకపోతే ఈ బస్సు యాత్ర కాస్త సమరయాత్రగా మారుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ దేవాంగ్ మాట్లాడుతూ నూతన విద్యా విధానం ముసుగులో విద్యను పూర్తిస్థాయిలో కాషాయికరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పండుతుందని యూనివర్సిటీల స్వయంప్రతిపత్తి లేక స్వార్థపూరిత రాజకీయాల్లో పడి యూనివర్సిటీలను రాజకీయ పార్టీల కార్యాలయాలుగా మార్చేసి ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయక విద్యార్థులకు నాణ్యమైన చదువులు అందక విద్యార్థులు యూనివర్సిటీకి దూరమవుతున్నారని తెలిపారు ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ విద్యకు పెద్దపీట వేసి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గ ృహాలు, ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలలు పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని ఏఐఎస్ఎఫ్ బస్సు యాత్రలో భాగంగా విద్యారంగ సమస్యలన్నింటినీ పరిష్కారం చేయకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నడూ చూడని విద్యార్థి పోరాటాలు చవిచూడాల్సిస్తుందని హెచ్చరించారు ఈ బస్సు జాతకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ వైయస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.యుగేందర్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు జి.వలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.కుళాయి స్వామి,



సహాయ కార్యదర్శి, షేక్ మస్తాన్, ప్రసంగించారు,

## యూనిటీ మార్చ్ ఆఫ్ మోడర్న్ ఇండియా" పోస్టర్ల ఆవిష్కరణ



**విజయనగరం (మనసులో మాట) అక్టోబర్ 24:** జాతీయ సమైక్యత, ఐకమత్య భావనలను ప్రజల్లో ముఖ్యంగా యువతలో బలోపేతం చేయాలని జిల్లా కలక్టర్ రాంసుందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం తన ఛాంబర్లో సర్దార్ 150 జయంతి కార్యక్రమంలో భాగంగా యూనిటీ మార్చ్ ఆఫ్ మోడర్న్ ఇండియా పోస్టర్లను ఆవిష్కరించారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకొని అక్టోబర్ 31 నుండి డిసెంబర్ 6 వరకు వివిధ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల ద్వారా యువతలో దేశభక్తి, సమైక్యత, సేవా స్ఫూర్తి విలువలను పెంపొందించాలని సూచించారు.జిల్లా స్థాయిలో కనీసం వెయ్యి మంది యువకులతో యూనిటీ మార్చ్ పాదయాత్రను ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా దేశ రాజధాని ఢల్లీలో జరిగే జాతీయ స్థాయి పాదయాత్రకు విజయనగరం జిల్లా నుండి ఇద్దరు ప్రతిభావంతులైన యువకులను ఎంపిక చేసి పంపించాలని ఆదేశించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత ఏకీకరణకు ప్రతీక. ఆయన ఆలోచనలు నేటి యువతకు ప్రేరణగా నిలుస్తాయని, ఈ వేడుకల ద్వారా సమైక్యత, సేవ, దేశప్రేమ వంటి విలువలు సమాజంలో మరింతగా వ్యాప్తి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మై భారత్ కార్యాలయ జిల్లా యువజన సమన్వయకర్త ప్రేమ్ భరత్ కుమార్, సెట్విజ్ మేనేజర్ ఏ.వి. రమణ, డీఎస్డీవో వెంకటేశ్వరరావు, యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదం బాధాకరం

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

**అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్**

**అనకాపల్లి, అక్టోబర్ 24 (మనసులో మాట):**హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దుర్ఘటనలో పలువురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమని, ఈ విషాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు భగవంతుడు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే ధైర్యం,శక్తి ప్రసాదించాలని ఆయన మనస్ఫూర్తిగా ప్రార్థించారు. అలాగే ఈ ప్రమాదంలో



గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సదుపాయాలు అందేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందని ఎంపీ సి ఎం రమేష్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలి

**ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్**



**అరకులోయ( మనసులో మాట) అక్టోబర్ 24:**అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల పాడేరు అరకులోయ, ముంచంగిపుట్టు, చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు కనీసవేతనంతో పాటు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని తక్షణమే ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలాదేవ్ తెలిపారు.అరకులోయ ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు సమ్మె శిబిరంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మద్దతు శుక్రవారంతెలిపిన అనంతరం బాలదేవ్ మాట్లాడుతూ 2024 నవంబర్ లో పెంచిన కొత్త వేతనం 18,600 రూపాయలు చెల్లించాలని కొత్తగా చేరిన కార్మికులకు పీఎఫ్ అమలు చేయాలని ఈ ఎస్ ఐ కార్డులు ఇవ్వాలని ఎఫ్ ఆర్ ఎస్ జీతంతో ముడిపెట్టే విధానం రద్దు చేసి అదనపు పనులు అప్పగించవద్దని టెండర్ విధానం రద్దు చేయాలని పాతవారికి నాలుగు నెలల బకాయి జీతం కొత్తవారికి సంవత్సరం నుండి బకాయి వేతనాలు చెల్లించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ చెల్లించాలని పని పరికరాలు రక్షణ కవచాలు ఇవ్వాలని కార్మికులకు విశ్రాంతి గది కేటాయించవలని జీతంతో కూడిన జాతీయ సెలవులు ఇవ్వాలని ప్రతినెలా మొదటి వారంలో వేతనాలు చెల్లించాలని కాంట్రాక్టు విధానం రద్దు చేసి వైద్య విధాన పరిషత్ ద్వారా కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఆయనడిమాండ్ చేశారు. ఆయనఈ కార్యక్రమంలో ఆసుపత్రి పారిశుధ్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.రఘు నాయకులు బాలన్న, సూర్య, రమేష్, సుశీల పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఇద్దరు నిందితులకు 3 సం.ల ఖైదు, జరిమాన




**విజయనగరం(మనసులో మాట)అక్టోబర్ 24:** విజయనగరం జిల్లా ఎస్.కోట పోలీసు స్టేషన్ 2018 సం.లో నమోదైన గంజాయి కేసులో డుంబ్రిగూడ మండలం, ఎ.ఎస్.ఆర్. జిల్లాకు చెందిన నిందితుడు (ఎ1) కిముడు జయరాం (22 సం.లు), సబ్బవరం మండలం, అనకాపల్లి జిల్లాకు చెందిన నిందితుడు (ఎ2) దత్తి ప్రవీణ్ (22సం.లు)లకు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ.20,000/- జరిమానా విధిస్తూ విజయనగరం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎం.మీనాదేవి అక్టోబర్ 23న తీర్పు వెల్లడిరచినట్టు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. విజయనగరం జిల్లా ఎస్.కోట పోలీసు స్టేషన్ పరిధిలో ఆకుల డిపో ప్రాంతంలో 2018 లో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై గంజాయి రవాణా చేస్తున్నట్టు రాబడిన ఖచ్చితమైన సమాచారంతో ఎస్.కోట పోలీసులు ఆకుల డిపో వద్దకు చేరుకొని అనుమానాస్పదంగా ఉన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని ద్విచక్ర వాహనం తనిఖీ చేసి 3.750 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, అప్పటి ఎస్. కోట పోలీసు స్టేషన్ ఎస్ఐ ఎస్.అమ్మి నాయుడు కేసు నమోదు చేయగా, అప్పటి ఎస్. కోట సిఐ బి. వెంకటరావు దర్యాప్తు చేపట్టి, నిందితులనుఅరెస్టు చేసారన్నారు. తదుపరి ఎస్.కోట సిఐగా బాధ్యతలు చేపట్టిన బి.శ్రీనివాసరావు కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారు. కోర్టు విచారణలో నిందితులు (ఎ1) కిముడు జయరాం (22 సం.లు), (ఎ2) దత్తి ప్రవీణ్ (22 సం.లు)లపైనేరారోపణలు రుజువు కావడంతో నిందితులకు విజయనగరం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీమతి ఎం.మీనాదేవి గారు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ.20,000/- జరిమానా విధించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో పోలీసుల తరువున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.సత్యం గారు వాదనలు వినిపించగా, ఎన్. కోట పోలీసు స్టేషన్ కోర్టు మహిళా కానిస్టేబులు పి. సల్మ, సి.ఎం.ఎస్. కానిస్టేబులు కే.త్రినాధరావు సాక్ష్యులను సకాలంలో హాజరపర్చి నిందితుడికి శిక్షింపబడే విధంగా వ్యహరించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ తెలిపారు. ఈ కేసులో ముద్దాయిలకు శిక్ష పడే విధంగా వ్యవహరించిన పోలీసు అధికారులని, సిబ్బందిని మరియు ఎపిపి ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అభినందించారు

## రాజయ్యపేట వెళ్తున్న సిపిఐ నాయకులను అడ్డుకున్న పోలీసులు

**పాయకరావుపేట పోలీస్ స్టేషన్ కు తరలింపు**



**పాయకరావుపేట అక్టోబర్ 24 మనసులో మాట:**బల్క్ డ్రగ్స్ పార్క్ కు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న నిరసన కార్యక్రమం నేపథ్యంలో శుక్రవారం రాజయ్య పేట గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు కలెక్టర్ వస్తుండటంతో మత్స్యకారుల సమస్యలను సిపిఐ పార్టీ తరఫున కలెక్టర్ కు తెలిపేందుకు వెళ్తున్న సిపిఐ నాయకులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పాయకరావుపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి అక్రమ అరెస్టులు సరికాదని, ఇటువంటి చర్యలను ఖండిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి మాకినీడు రాము నాయుడు తెలిపారు.సిపిఐ పార్టీ మత్స్యకారుల ఉద్యమానికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రావు వెంకట జగ్గారావు మాట్లాడుతూ ఇటువంటి పరిశ్రమలు ఏర్పాటు వల్ల మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతారని,మత్స్య సంపద పూర్తిగా నాశనం అవుతుందని అన్నారు.పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో మాకినీడు రాము నాయుడు, రావు వెంకట జగ్గారావు తో పాటు మరో జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురు

# ఉపాధి కల్పన లక్ష్యంగా జాబ్ మేళాలు

అరకులోయ,**అక్టోబర్ 24** (మనసులో మాట ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ( ఏపీ ఎస్ ఎస్ డి సి ఆర్ ఐ టి ఐ కళాశాల నందు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి అధికారి డా.పి.రోహిణి అన్నారు. ఆమెమాట్లాడుతూ , చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను అభివృద్ధి మెరుగుపరచుకోవాలని తెలిపారు. శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళకి శుక్రవారం నిర్వహించిన మెగా 132 మందిఅభ్యర్థులు హాజరవ్వగా హాజరవ్వగా వీరిలో పలు కంపెనీలకు 54మంది ఉద్యోగాలకుఎంపికయ్యారన్నారు. ఈ జాబ్ మేళా లో పలు కంపెనీలు పాల్గొన్న యన్నారు.



ఇంటర్వ్యూ లో ఎంపికైనా అభ్యర్థులకు నెలకు జీతం 10,000/- నుండి 20,000 వరకు జీతం ఉంటుందన్నారు. మెగా జాబ్ మేళాలో ముఖ్య అతిథులుగా అరకులోయ ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపల్ ఉమాశంకర్ రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్బవరం లో ఉత్సాహంగా కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం

**ప్రజల నుండి సంతకాలు సేకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆదీప్ రాజ్**



**సబ్బవరం, (మనసులో మాట) .అక్టోబర్ 24:**పేద విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం నిర్మించిన మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కానివ్వకుండా వైయస్ఆర్సీపీ చేపడుతున్న సంతకాల సేకరణ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ప్రజలు నుండి నేరుగా సంతకాల సేకరణ చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు కర్రి అప్పలనాయుడు (బాబు)ఆధ్వర్యంలో పెందుర్తి నియోజకవర్గంలో సబ్బవరం మూడు రోడ్ల జంక్షన్ వద్ద కోటి సంతకాల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ హాజరై వ్యాపారస్తులతో మాట్లాడి సంతకాలు సేకరించారు. సంతకాల సేకరణ ఉద్యమ కరపత్రాలను అందజేసి కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్, గండి రవి కుమార్ ,కోటాన రాము మాట్లాడుతూ ఆనాడు జగన్మోహన్ రెడ్డి పేదలు డాక్టర్లు కావాలన్న సంకల్పంతో, పేదలకు మెరుగైన వైద్యం అందివ్వడం కోసం నిర్మాణం చేపట్టిన 17 కాలేజీలను చంద్రబాబు తొత్తులకు ధారాధత్తం చేసేందుకు కుట్ర పన్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి మంచి ఉద్దేశాన్ని అబద్దాలుగా చూపిస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని గుర్తుంచుకోవాలన్నారు. జగనన్న చేసిన అభివృద్ధిని నేలమట్టం చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బోకం సూర్యకుమారి,రామునాయుడు, పాలిశెట్టి సురేష్ రాజు, దేడ్డం ప్రసాద్,సబ్బవర నారాయణమూర్తి ,సబ్బవరపు ముత్యాలయుడు, ఎర్ర శ్రీను వనం అచ్చంనాయుడు ,ఐడి బాబు, వడ్డాది అప్పలరాజు, కాపుశెట్టి శేషుబాబు,బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు, ధనిమిరెడ్డి శ్రీనివాసరావు, ఎడ్ల నాయుడు, బోను గంగునాయుడు, దెడ్డము పద్మావతి, మొల్లి చిన్నారావు, సబ్బవరపు సత్యనారాయణ బుజ్జి, నాగభూషణం,నియోజకవర్గం వైఎస్ఆర్సిపి శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామ పంచాయితీలలో ఫ్రైడే, కార్యక్రమం విజయవంతం

గ్రామ పంచాయితీలలో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమం **విజయవంతంలి అరకులోయ, ( మనసులో మాట)అక్టోబర్ 24:** అరకులోయ మండల పరిధిలోని 14 పంచాయతీలలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు అరకులోయ మండల ప్రజా పరిషత్ అధికారి లవరాజు తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఫ్రైడే, డ్రై డే కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు కారణంగా గ్రామాల్లో నీటి వలన వ్యాప్తి చెందే డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధుల నివారణకు ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ సిబ్బంది అలాగే సచివాల సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో ప్రజలు తమ చుట్టుపక్కల పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంతేకాకుండా నీరు నిలువ కాకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయాసాక అంతేకాకుండా గ్రామాల్లో ప్రజలు తమ చుట్టుపక్కల పరిసరాల ను పరిశుభ్రంగా



ఉంచుకోవాలని అంతేకాకుండా నీరు నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు అవగాహన పరచాలనిఆయా శాఖల సిబ్బందికి ఎంపీడీవో సూచించారు. పద్మాపురం పంచాయితీ లో నిర్వహించిన ఫ్రైడే, డ్రై డే కార్యక్రమంలో ఎస్టి కమిషన్ మెంబర్ కిల్లో సాయిరాం మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 28 న నర్సీపట్నంలో వైఎస్ఆర్సీపి ప్రజా ఉద్యమ కార్యక్రమం



**నర్సీపట్నం, అక్టోబర్ 24 (మనసులో మాట):** నర్సీపట్నంలో ఈనెల 28 న వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం కార్యక్రమం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. నర్సీపట్నం లో శుక్రవారం ఆయన పోస్టర్స్ అవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటికరణ చేయుటకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఈనెల 28 న నర్సీపట్నం నియోజకవర్గం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం అనే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించే యువతకు ఉజ్వలమైన భవిష్యత్తు

**చెడుగుడు పోటీలు నిర్వాహకుడు కొయిలాడ దశావతారం**

**రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు ప్రారంభం**



**మునగపాక, మనసులో మాట, అక్టోబర్ 24:** మునగపాక మండలంలో నివాద్రాపల్లి గ్రామంలో సతకం పట్టు వద్ద గౌరి పరమేశ్వరులు మరిము నాగులచవితి సందర్భంగా యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ ఆశీస్సులతో వీరాంజనేయ యూత్ ఆద్వర్యంలో రాష్ట్ర స్థాయి చెడుగుడు పోటీలు కొయిలాడ దశావతారం ప్రారంబించారు.మొదటిరోజు జరిగిన ఈ పోటీల్లో టీములు కుంచంగి,గణపర్తి హెూరాహెూరిగా తలపడ్డాయి.రెండవ రోజు 24 తేదిన మరియు 25 వ తేదిన నాగులచవితి సందర్భంగా ఫైనల్స్ ను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కాంద్రేగుల నూక అప్పారావు,మాజీ కోఆపరేటివ్ డైరక్టర్ కొయిలాడ రాంబాబు,జనసేన నాయకులుసూరిశెట్టి శివ ,ఉత్సవకమిటి చైర్మన్ మళ్ళ సంజీవరావు గ ,స్కూల్ కమిటి చైర్మన్ విల్లూరి ఆదిబాబు ,చిన్న ఆవ కాలువ చైర్మన్ సూరిశెట్టి పరమేశ్వరరావు, కొయిలాడ రమణబాబు,కాంద్రేగుల రామారావు,మద్దాల సత్తిబాబు ,మద్దాల పారునాయుడు,మల్ల జోగినాయుడు,మల్ల ప్రకాష్ ,కొయిలాడ సత్యసింహాచలం,సూరిశెట్టి ప్రసాద్ మరియు వీరాంజనేయయూత్ సబ్యులు పాల్గొన్నారు.



# నవంబర్ 2 న రాష్ట్ర స్థాయి పాటల పోటీలు



**గాజువాక (మనసులో మాట)అక్టోబర్ 24:** వై.ఆర్ కె మ్యూజికల్ కాన్సెర్ట్ మరియు స్టీల్ క్లబ్ సంయుక్త నిర్వహణలో రాష్ట్ర స్థాయి పాటల పోటీలు నిర్వహిస్తున్నామని వై.ఆర్.కె మ్యూజికల్ కాన్సెర్ట్ ప్రతినిధులు తెలిపారు . శుక్ర వారం స్టీల్ క్లబ్ కార్యాలయం లో స్టీల్ ప్లాంట్ జనరల్ మేనేజర్ ( ఎం.ఎస్ , సి.ఎస్ ఆర్ , అడ్మిన్ ) ఎం. మధుసూదన్ రావు చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి పాటల పోటీల బ్రో చ ర్ లను ఆవిష్కరించారు . రాష్ట్ర స్థాయి పాటల పోటీలు నవంబర్ 2 న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని , సాయంత్రం 7 గంటల నుంచి 10 గంటల మధ్య విజేతలకు బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు . ఈ కార్యక్రమం లో స్టీల్ క్లబ్ కార్యదర్శి పెంట కోట రామ కృష్ణ , సంయుక్త కార్యదర్శి వై.రవికుమార్ , కోశాధికారి దేవర కొండ వేణుగోపాల్ , కార్యవర్గ సభ్యులు జె.రమేష్ కుమార్ , కె.రంగనాథం , ఎం.వెంకట్ రాజు , జి.వి.రమణ , ఏ. రమేష్ , కె.ఎల్ .నరసింహం ,వి. ఎన్ బి రాజు , ఎం .భువన కిరణ్ , ఎం. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాంబశివుని నంది చెట్టు భజన ప్రారంభం

**మునగపాక, మనసులో మాట, అక్టోబర్ 24** :ఉత్తరాంధ్ర జిల్లాలకే ప్రసిద్ధి చెందిన శ్రీ సాంబశివుని శూలాల మహెూత్సవం నవంబర్ మూడో తారీఖున ఘనంగా నిర్వహించడానికి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేస్తుంది. యాట కార్తీక్ మాసం రెండో సోమవారం సోలాల మహెూత్సవం నిర్వహించడం ఆయన ఆనవాయితీగా వస్తుంది. దీనిలో భాగంగా నంది చెట్టు భజన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శివ భక్తులంతా నంది చెట్టు భజనతో ఇంటింటికి వెళ్లి శివునిపై ప్రత్యేకమైన గీతాలు ఆలపించి తమ భక్తి భావాన్ని చాటుకుంటున్నారు. మహిళలంతా ఆనంది చెట్టు భజన కార్యక్రమాన్ని ఆహ్వానిస్తారు. ఇంటి ముందు పూజలు చేసి స్వామివారిని మొక్కుకుంటారు. ఉత్సవ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం గ్రామంలోని పది రోజులు పాటు నిర్వహిస్తారు.

## క్యాడిట్ టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలకు అనుమతి లేదు

**అసోసియేషన్ కార్యదర్శి త్రినాధ రావు.**



**కొత్తవలస (మనసులో మాట) అక్టోబర్ 24:** విజయనగరం జిల్లాలో రాష్ట్రస్థాయి జూనియర్ అండ్ క్యాడిట్ టైక్వాండో ఛాంపియన్షిప్ నిర్వహిస్తున్నట్లు తెలిసిందని, ఆ పోటీలకు విజయనగరం జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రమేయం లేదని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి మునగపాక త్రినాధరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ తరపున ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, ఇది అనధికారికంగా నిర్వహిస్తున్న పోటీలని ఆయన పేర్కొన్నారు. అనధికారకంగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ఎగువ స్థాయిలో ఎటువంటి అన్యాయం జరిగిన ఆంధ్రప్రదేశ్ టైక్వాండ అసోసియేషన్ కానీ విజయనగరం జిల్లా తైకొండ అసోసియేషన్ గాని ఎటువంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని క్రీడాకారులు కోచ్ లు క్రీడాకారుల తల్లిదండ్రులు గమనించాలని విజ్ఞప్తి చేశారు. విజయనగరం జిల్లాలో జరుగుతున్న రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్, టైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేసి వారిపై చర్యలు తీసుకోమని లేఖలు ద్వారా తెలియజేస్తూ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నామని త్రినాధరావు వెల్లడించారు. ఈ విషయాన్ని విజయనగరం జిల్లాలో జరుగుతున్న పోటీలకు హాజరయ్యే ప్రజా ప్రతినిధులు,అధికారులు పత్రిక విలేకరులు గమనించవలసిందిగా అభ్యర్థించారు. ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ అనంతపూర్ జిల్లాలో ఈనెల 25,26 తేదీలలో 42వ జూనియర్ క్యోర్గి, 15వ జూనియర్ ప్యూంసీ టైక్వాండో పోటీలు అధికారికంగా నిర్వహిస్తోందని, అనంతపూర్ లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు మాత్రమే కర్ణాటకలో ఈనెల 31వ తేదీ నుండి నవంబర్ రెండో తేదీ వరకు జరగబోయే జాతీయస్థాయి జూనియర్ టైక్వాండో పోటీలలో పాల్గొనేందుకు అర్హత లభిస్తుందని త్రినాధరావు తెలియజేశారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వద్దే వద్దు

**పాడేరు హైడ్రో పవర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా అరణ్య గర్జన ర్యాలీ**

**జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె. లోకనాథం డిమాండ్**




**మనుసులో మాట పాడేరు24:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రాంతంలో ప్రతిపాదిత హైడ్రో పవర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన "అరణ్య గర్జన ర్యాలీ" విజయవంతంగాశుక్రవారం జరిగింది.పాడేరు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మైదానం నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు వేలాది మంది గిరిజనులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొని "హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వద్దే వద్దు!" అంటూ నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద భారీ ముట్టడిని నిర్వహించారు.ముట్టడి సభకు గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బాలదేవ్ అధ్యక్షత వహించగా, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె. లోకనాథం ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా అక్రమంగా ఒప్పందాలు కుదుర్చుకోవడం తీవ్రంగా ఖండనీయం. జీఓ నంబర్ 51, 13 మరియు 02లను వెంటనే రద్దు చేయాలి" అని డిమాండ్ చేశారు.గుజ్జిలి, పెదకోట, చిట్టం వలస, ఎర్రవరం, సీలేరు ప్రాంతాల్లో నిర్మించనున్న హైడ్రో ప్రాజెక్టులు సుమారు 7400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో 20 వేల ఎకరాల అటవీ భూమిని ధ్వంసం చేస్తాయని, 250 గ్రామాలు నీట మునిగే ప్రమాదం ఉందని, దాదాపు 50 వేల గిరిజనులు తమ నివాసాలను కోల్పోతారని హెచ్చరించారు. "ఇది గిరిజనులపై కొత్త రకమైన ఆక్రమణ" అని ఆయన అన్నారు.గ్రామసభల ఆమోదం లేకుండా ప్రాజెక్టులను అమలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని, ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో చట్టం ప్రకారం) గ్రామసభల అనుమతి లేకుండా భూములు బదిలీ చేయకూడదని పేర్కొన్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు అటవీ భూములపై హక్కులు కలిగాయని, కానీ ఈ ప్రాజెక్టులు ఆ హక్కులను ఉల్లంఘిస్తున్నాయని అన్నారు.సుప్రీం కోర్టు తీర్పులు పర్యావరణ రక్షణ, గిరిజన హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదు. అభివృద్ధి పేరుతో ఆదివాసుల సంస్కృతి, జీవనోపాధిని నాశనం చేయడం దారుణం" అని లోకనాథం తీవ్రంగా విమర్శించారు.ఆదివాసి ప్రాంతాల్లో నిజమైన అభివృద్ధి అంటే విద్య, ఆరోగ్యం, ఉపాధి, మౌలిక వసతుల కల్పన కావాలని, ప్రాజెక్టుల రూపంలో భూములు కోల్పోవడం కాదు అని అన్నారు. ప్రతి పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, స్థానికులకు ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ గారికి హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణ అనుమతులు రద్దు చేయాలని గిరిజన సంఘం ప్రతినిధులు వినతి పత్రం అందజేశారుఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పి. అప్పలనర్స, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సురేంద్ర, అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు, పార్టీ జిల్లా నాయకులు ఎస్బీ పోతురాజు, వి. ఉమామహేశ్వరరావు, సాగిన్న ధర్మానపాడల్, తాపుల పులకృష్ణారావు, ప్రాజెక్ట్ వ్యతిరేక కమిటీ నాయకులు మజ్జి సురేష్ కుమార్, కొర్ర స్వామి, బురిడి దశరథు, నోబో, రమేష్, రామన్న, గేమ్మిలి చిన్నబాబు, సీవెరీ కొండలరావు, హరి, బి. చంటిబాబు, సోమెల. స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ సిమెంట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నగదు అందజేత



**కశింకోట అక్టోబర్ 24(మనసులో మాట) :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్ల అందజేసే కార్యక్రమం శుక్రవారం బయ్యవరం సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓ లు మూర్తి సురేష్ కుమార్ లు పాల్గొని మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కాలర్షిప్లను అందజేశారు. ఈ సందర్భంగా సాగర్ సిమెంట్ జనరల్ మేనేజర్ ఎన్ వి ప్రసాద్ రావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, పాండురంగారావు మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాల నుంచి సాగర సిమెంట్ వ్యవస్థాపకులు స్వర్గీయ సమ్మిడి వీరారెడ్డి జయంతిని పురస్కరించుకొని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రథమ, ద్వితీయ తృతీయ నగదు బహుమతులను అందిస్తున్నామన్నారు. అదే విధంగా సాగర్ సిమెంట్ ఆరు ప్రాంతాలలోనూ ఈ విధంగానే ప్రోత్సాహ బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సాగర్ సిమెంట్ యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పదో తరగతి మొదటి బహుమతి 20,000, ద్వితీయ బహుమతి 15,000 తృతీయ బహుమతి పదివేలు మండలంలో ఉన్న 13 స్కూల్ లకు అందజేస్తున్నమన్నారు. ఈ విధంగా మొత్తం ఐదు లక్షల 85 వేల రూపాయలు విద్యార్థులకు అందజేశామన్నారు. నగదు తో పాటు విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మెరిట్ సాధించిన 39 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పుస్తకాలతో స్నేహం పేజీల్లో ప్రపంచం



**అనకాపల్లి రూరల్ అక్టోబర్ 24(మనసులో మాట):**పుస్తక మహోత్సవం అక్టోబర్ 28 నుండి నవంబర్ 5 వరకు అనకాపల్లి ఎన్.టి.ఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్నారు

ఆ పుస్తక మహోత్సవాన్ని ఒకసారి దర్శించండి

డిజిటల్ యుగంలో సమాచారం వేళ్లపై అందుబాటులో ఉన్నా, పుస్తకం తెరిచి చదివే ఆనందానికి మాత్రం సాటి లేదు. స్క్రీన్పై చదవడం క్షణిక సౌలభ్యాన్ని ఇస్తుంది కానీ, పుస్తకం మనసును నిలబెట్టే శక్తి కలిగి ఉంటుంది. ప్రతి పేజీ ఒక అనుభవం, ప్రతి పదం ఒక ఆలోచన ు పుస్తకం మనలోని ప్రశాంతతను మళ్లీ మేల్కొలుపుతుంది.ఈ నేపథ్యంతో అనకాపల్లి పుస్తక మహోత్సవం అక్టోబర్ 28 నుండి నవంబర్ 5 వరకు అనకాపల్లి ఎన్.టి.ఆర్ స్టేడియం ప్రాంగణంలో నిర్వహించబడనుంది. ఈ మహోత్సవాన్ని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ , సాంస్కృతిక శాఖ సహకారంతో, స్థానిక సాహిత్యాభిమానులు , పాఠక సంఘాలు కలిసి నిర్వహిస్తున్నారు.దేశవ్యాప్తంగా పేరుపొందిన ప్రచురణకర్తలు, రచయితలు, పుస్తక ప్రేమికులు ఈ మహోత్సవంలో పాల్గొననున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ పుస్తకాలపై ఆసక్తి పెంచేలా పుస్తక ప్రదర్శనలు, రచయితలతో ముఖాముఖీలు, సాహిత్య చర్చలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి.డిజిటల్ పఠనంలో మనసు తాత్కాలికంగా తృప్తి పొందుతుందేమో కానీ, పుస్తక పఠనం మనసుకు నిలకడనిస్తుంది. పుస్తకాలు మనలో ఆలోచన, విలువ, మానవత్వం పెంచుతాయి.ఈ మహోత్సవం ద్వారా పుస్తకాల విలువను, పఠన సంస్కృతిని మళ్లీ మన జీవితాల్లోకి తీసుకురావాలనే లక్ష్యంతో నిర్వాహకులు ముందుకు సాగుతున్నారు.

**పారిశుధ్య కార్మికులకు తోపుడుబండ్లు**

## అందజేసిన కార్పొరేటర్ సేనాపతి



**పెందుర్తి (మనసులో మాట) అక్టోబర్ 24:** జీవీఎంసీ 97వ వార్డు చిన్నముషిడివాడ పరిధిలో గల పంచాయతీ ఆఫీస్ వద్ద, పారిశుద్ధ్య కార్మికులకు(పుష్ కార్ట్స్) తోపుడుబళ్ళును, స్తానిక కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు సేనాపతి వసంత శంకర్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ ఎమ్ హెచ్ ఓ, ఎస్ ఎస్, 97వ వార్డ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్, సూపర్వైజర్స్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో పారిశుధ్యం మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని కోరారు.

**హుకుంపేటలో**

## పారిశుద్ధ్య కార్యక్రమాలు

**ప్రజల సహకారం కోరిన పంచాయతీ కార్యదర్శి**



**మనసులో మాట,హుకుంపేట24:**హుకుంపేట మండల ప్రధాన కార్యాలయంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు శుక్రవారం ముమ్మరంగా సాగాయి. పంచాయతీ పరిధిలోని ప్రధాన వీధులు, బజార్ ప్రాంతం, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, హోటల్ ఏరియాలు వంటి ప్రాంతాల్లో చెత్త, వ్యర్థాలను తొలగిస్తూ పంచాయతీ సిబ్బంది శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్థానిక పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ పర్యవేక్షణ వహించారు. సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పరిశుభ్రత అంటే ఆరోగ్యానికి పునాది. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం మానుకుని, క్రమబద్ధంగా మున్సిపల్ చెత్త బిన్స్లో వేయడం అలవాటు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన కొనసాగిస్తూ,హుకుంపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. దీనికి ప్రజల సహకారం అత్యవసరం అని పేర్కొన్నారు.కొందరు తమ దుకాణాల ముందు స్వయంగా చెత్తను తొలగించగా, కొందరు చెత్త సేకరణ వాహనాలకు సహకరించారు. రోజువారి శుభ్రత కార్యక్రమం సందర్భంగా ప్రజల్లో మంచి అవగాహన ఏర్పడిందని ఆయన అన్నారు.పంచాయతీ సిబ్బందితో పాటు పౌరులు కూడా గ్రామాన్ని శుభ్రంగా ఉంచే బాధ్యత తమదేనని భావించి ముందుకు రావాలని పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ సూచించారు. ఒక గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే అక్కడి ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. వ్యాధుల నివారణలో పరిశుభ్రతకు ప్రాధాన్యం చాలా ఎక్కువ" అని ఆయన పేర్కొన్నారు.అంతేకాకుండా, హుకుంపేట పంచాయతీ పరిధిలో ప్రతిరోజూ చెత్త సేకరణ వాహనాలు తిరుగుతాయని, ప్రజలు వాటికి సహకరించాలని ఆయన అభ్యర్థించారు. చెత్తను కాల్చడం లేదా రహదారుల పక్కన వేయడం వల్ల కాలుష్యం పెరుగుతుందని, దానివల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు.హుకుంపేట పంచాయతీ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ పారిశుద్ధ్య కార్యక్రమం రాబోయే వారాల్లో మరింత విస్తృతంగా కొనసాగనుంది. ప్రతి వారమూ ఒక ప్రాంతాన్ని ప్రత్యేకంగా శుభ్రపరిచే ప్రణాళికను అధికారులు సిద్ధం చేస్తున్నాట్లు పేర్కొన్నారు.హుకుంపేట ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు అవుతూ "మా గ్రామం మా బాధ్యత" అన్న నినాదంతో ముందుకు రావాలని పంచాయతీ కార్యదర్శి కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజేష్, నాయకులు స్వామి పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

**డివిజన్ స్థాయి పోటీల్లో సత్తా చాటిన**

## పరహాపురం హై స్కూల్ విద్యార్థులు



**చీడికాడ, (మనసులో మాట) అక్టోబర్24:**డివిజన్ స్థాయిలో నర్సీపట్నం జరిగిన అండర్ 17 14 వివిధ పోటీల్లో వరహాపురం హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు 3000 మీటర్ల పరుగుపందెంలో మెదట స్థానంలో ధరిమి శెట్టి వసంత రెండవ స్థానంలో గొర్లి వసంత150 పరుగు పందెములో మొదటి స్థానంలో గొర్లి వసంత రెండవ స్థానంలో సరస పల్లి లిఖిత 400 మీటర్లు లో మొదటి స్థానంలో ధర్మశెటి వసంత అండర్ 17 బాలికల విభాగంలో 600 మీటర్ల లో కరణం జ్యోతి రెండవ స్థానంలో సిరసపల్లి లిఖిత నాలుగు వందల మీటర్లు లో కరణం జ్యోతి రెండవ స్థానంలో సిరిసిపల్లి లికిత త్రో బాల్లో తాటికొండ నీరజ అండర్ 17 లో వై జంపులో బొబ్బిలి భారతి లాంగ్ జంపులో ఎం వసంత విజయం సాధించారు వీరిని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వరహ మూర్తి డ్రిల్ మాస్టర్ సింహచలం పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు

## బ్రల్క్ డ్రగ్స్ పార్కు వద్దంటూ మత్యకారులు నిరసన



**నక్కపల్లి అక్టోబర్ 24 మనసులో మాట** :అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట ప్రాంతంలో బల్క్ డ్రగ్స్ పార్కు ఏర్పాటు చేయవద్దంటు మత్యకారులు 42 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఇటీవల మత్యకారులు బల్క్ డ్రగ్ పార్కును వ్యతిరేఖిస్తు నక్కపల్లి జాతీయ రహదారిని దిగ్బందించగా జిల్లా కలెక్టరు వచ్చి మత్యకారులు సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెల్లి రాజయ్యపేట గ్రామానికి వచ్చి ఈ సమస్య వింటానని చెప్పడంతో మత్యకారులు ఆందోళన విరమించిన విషయం తెలిసిందే. ఈమేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ రాజయ్యపేట గ్రామానికి వచ్చి మత్యకారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా మత్యకారులు మాట్లాడుతూ ఇప్పటికే ఈ ప్రాంతంలో హెటిర్ డ్రగ్స్ వంటి మందుల పరిశ్రమలు రావడంతో మత్యసంపద నశించి తమ జీవనోపాధి పోయిందని చాలామంది అనారోగ్య సమస్యలు వచ్చి సుమారు 50 మంది పనిపోయారని మరికొంత మంది లివర్ కిడ్నీ వ్యాధులతో భాదపడుతున్నారని,ముఖ్యంగా మహిళలు గర్భశాయ వ్యాదులకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. హెటిరో పరిశ్రమ వల్ల ఈ ప్రాంతం కలుషితమైందని దీనిపై పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోవడంలేదని ఇదిలా ఉంటే బల్క్ డ్రగ్ పార్కు పేరుతో పరిశ్రమలను ఈ ప్రాంతములో ఇప్పటికే పనులు ప్రారంబిచారని ఒక కలెక్టర్ గా మీరు పనులు అపమని చెప్పిన పనులు ఆపడం లేదని కలెక్టర్ని ప్రశ్నించారు. ముందుగా మత్యకారులు వారి సమస్యలను విన్న కలెక్టర్ మాట్లాడుతూ ఈ బల్క్ డ్రగ్ పార్కు, దేశంలో గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్లో మాత్రమే ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతంలో బల్క్ డ్రగ్స్ పార్కు నిర్మాణానికి ముందుకు వచ్చిందని దీనిపై భూసేకరణ జరిగిందని కేవలం బల్క్ డ్రగ్ పార్కు నిర్మాణానికి కావల్సిన రోడ్లు, సదుపాయాలు మాత్రమే జరుగుతున్నాయని తెలిపారు. మత్యకారులు చేపడుతున్న నిరసనను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హోమ్ మంత్రి అనితలు అసెంబ్లీలో చర్చించడం జరిగిందని దీనిపై ప్రభుత్వం నిపుణులతో కమిటీని ఏర్పాటు చేసి 100 రోజుల్లో ఒక అ కమిటిలో వచ్చిన నివేదిక ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మత్యకారులు పరిశ్రమలు వల్ల వస్తున్న వ్యర్థాలు వల్ల సముద్రంలో మత్య సంపద నశించిపోతుందని చెప్పగా దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కంపెనీ విడుదల వ్యర్థాలను రిసైక్లింగ్ చేయాలని దీనిపై పాల్యుషన్ బోర్డు చర్యలు తీసుకుంటుదని చెప్పారు. అలాగే త్రాగునీరు కలుషతం గురించి చెప్పగా కలెక్టర్ ఈ ప్రాంతంలో సిపిడబ్ల్యూ స్కిమ్ ఏర్పాటు చేసి మంచినీరు సరఫరా చేస్తామన్నారు. అలాగే పరిశ్రమలు స్థాపన వల్ల ఈ ప్రాంత యువకులకు ఉద్యోగాలు రావడంలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువెల్లాగా ఉద్యోగాలు విషయంలో ఈ ప్రాంత ప్రజలకు ప్రాధన్యత ఇస్తామన్నారు. బల్క్ డ్రగ్ పార్కు విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. ఈ మేరకు మత్యకారులు కలెక్టర్ సరియైన నిర్ణయం తీసుకోలేదని యధావిధంగా నిరసన కొనసాగిస్తామని అవసరం అయితే పార్లమెంటు వరకు తమ గళం వినిపిస్తామని తెలిపారు. ఈ మేరకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు ఉ న్నతాధికారుల ఆదేశాలు మేరకు నాలుగు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కేవలం ఆ గ్రామానికి చెందిన వారిని మాత్రమే అనుమతించారు. సమావేశ ప్రాంగణంలో పోలీసులు బారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. కలెక్టర్ ఎటువంటి నిర్ణయం తీసుకుపోవడంతో మత్యకారులు ఆవేదన చెందారు. కొంత మంది మత్యకారులు బల్క్ డ్రగ్ పార్క్ రద్దు అయిన చేయండి లేదా మా గ్రామన్ని తరలించండి అని నివాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో వి.వి. రమణ తహసీల్దార్ నరసింహమూర్తి, పలువురు ఉన్నతాధికారులు, డిఎస్సీ శ్రీనివాసరావు, సీ ఐ మురళి తో పాటు పలువురు ఉన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా 28 న వైఎస్సార్సీపీ ప్రజా ఉద్యమం



**అనకాపల్లి రూరల్ అక్టోబర్ 24(మనసులో మాట):**మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ప్రజా వ్యతిరేక చర్య అని ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈనెల 28న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మాజీ మంత్రి అనకాపల్లి జిల్లా నియోజక వర్గ ఇంచార్జ్ గుడివాడ అమరనాథ్ ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నా మన్నారు. 28 న జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు ఆ నియోజకవర్గ సమన్వయకర్తలతో కలసి ప్రజా ఉద్యమంగా ముందుకు వెళ్తాం అన్నారు.ఈ నెల 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీ సందర్శనకు జగన్ వస్తే ప్రజా మద్దతు ఎలా ఉందో ఈ ప్రభుత్వానికి తెలిసిందన్నారు. 17 మెడికల్ కాలేజీల్లో ఐదు కాలేజీల్లో 65 పీజీ సీట్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు ఆ ఘనత వైసిపి ప్రభుత్వానిదే అన్నారు.కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు పెద్ద ఎత్తున కుట్ర చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం కాకూడదని ఉద్యమాలు జరుగుతున్నాయి అన్నారు.మెడికల్ కాలేజీల్లో ప్రైవేట్ సీటుకు గవర్నమెంట్ సీటు కు ఉన్న తేడా ఒక మెరిట్ విద్యార్థి సీటు సాధిస్తే ప్రభుత్వ మెడికల్ కాలేజీలో 15వేల రూపాయలు మాత్రమే అవుతాయి అన్నారు.అదే ప్రైవేట్ కాలేజీలో అయితే మూడున్నర లక్షలు కట్టాలి అన్నారు.ఇంతటి ప్రజా వ్యతిరేక చర్య ఉన్నప్పుడు అసలు ఈ ప్రభుత్వం ప్రైవేటీకరణ ఎందుకు మొగ్గు చూపుతోందో చైతన్యం గల ప్రతి ఒక్కరు ఆలోచించాలని ఆలోచించి రేపు 28న జరగబోవు ప్రజా ఉద్యమానికి చేయూతనివ్వాలని అమర్నాథ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడు నియోజకవర్గాల సమన్వయకర్తలు పాల్గొన్నారు.

## 11 మంది సభ్యులతో గ్రామస్థాయి బాలల రక్షణ సంక్షేమ కమిటీ



**బుచ్చయ్యపేట,( మనసులో మాట ) అక్టోబర్ 24:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిని ఎన్.సూర్య లక్ష్మి సూచనలతో జిల్లా బాలల సంరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో రావికమతం ప్రాజెక్ట్, బుచ్చయ్యపేట మండలం, వడ్డాది గ్రామంలో సచివాలయం నందు (విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ కమిటీ )ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ సలహాదారులు పీ.మంగ మాట్లాడుతూ కమిటీ సభ్యుల బాధ్యతలు, విధులు వివరించారు. బాల్య వివాహం నిరోధక చట్టం, బాల కార్మికులు, బాలికలపై లైంగిక వేధింపులు, చైల్డ్ బెగ్గింగ్, పోక్స యాక్ట్, డ్రగ్స్ ,చైల్డ్ లేబర్, బాల బాలికలకు(0- 18 సంవత్సరం) సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్న జిల్లా బాలల సంరక్షణ విభాగం తెలియజేయవలసిందిగా కోరడమైనది లేదా 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ సమాచారం అందజేయవలసిందిగా కోరడమైనది. ప్రత్యేక దత్తత ఏజెన్సీ, పిల్లలు దత్తత కావాలంటే వారు ఎడాప్షన్ ఏజెన్సీని సంప్రదించవలసినదిగా కోరడమైనది. సోషల్ మీడియా, మెంటల్ హెల్త్ గురించి, పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డాది సచివాలయం మహిళా సంక్షేమ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, సెక్రటరీ గారు, డిస్టిక్ మెంటల్ హెల్త్ సైకాలజిస్ట్ బి. అనిల్ కుమార్, స్కూల్ హెచ్.ఎం, కాలేజ్ టీచర్, ఏ.ఎన్.ఎం, ఆశ వర్కర్లు, సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ పాలకవర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సమీక్ష



**రాంబిల్లి (మనసులో మాట) అక్టోబరు 24:** నియోజకవర్గంలోని అచ్యుతాపురం, రాంబిల్లి ఎలమంచిలి, మునగపాక మండలాలకు చెందిన పాలకవర్గ సభ్యులకు, అధికారులతో శుక్రవారం రాంబిల్లిలో లారెన్ కార్యాలయంలో రైతు అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ హాజరయ్యారు. రైతు లాభసాటి వ్యవసాయాన్ని చేపట్టాలన్నారు. వ్యవసాయంలో ఆర్టికల్చర్ అగ్రికల్చర్ ఆక్వా కల్చర్ వంటి సాగుతూనే అధిక ఆదాయాన్ని పొందే విధానాలు అవలంబించాలి అన్నారు. ఇందుకోసం వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పంటల సాగుకు సలహాలు సూచనలు అందిస్తూ ప్రభుత్వం అందించే రాయితీలు సంక్షేమ పథకాలు కూడా పొందేలా

అవగాహన కలిగి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ సాయి సుధా ఏవో సుమంతాలు దిమిలి రాంబిల్లి దుత్తూరు కొండకర్ల ఎలమంచిలి హరిపాలెం మునగపాక చెందిన పి ఎస్ సి ఎస్ పాలకవర్గ సభ్యులు చైర్మన్లు, కార్యదర్శిలు ఎం లోవరాజు సుంకర రవి చోచ్చుపట్ల కొండబాబు, కరణం శ్రీహరి పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
శనివారం 25 అక్టోబర్ 2025


# దొండగుంట రేవు వద్ద అక్రమ ఇసుక రవాణా పట్టివేత




- కలెక్టర్ ఆదేశాలతో సంయుక్త తనిఖీ
- ఏడీ మైన్స్ ఫణి భూషణ్ రెడ్డి

**కొవ్వూరు (రాజమండ్రి-మనసులో మాట), అక్టోబరు 24:** జిల్లా స్థాయి ఇసుక కమిటీ తూర్పు గోదావరి జిల్లా చైర్మన్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు సాధారణ తనిఖీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా గనులు, భూగర్భశాఖ అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి, రాయల్టీ ఇన్స్పెక్టర్ డీ జ్యోతిర్మయి, ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తదితర జిల్లా స్థాయి ఇసుక టాస్క్ ఫోర్స్ అధికారులు కలిసి కొవ్వూరు మండలం దొండగుంట గ్రామంలోని డిసిల్టేషన్ రీచ్ వద్ద గల ఇసుక ర్యాంపును సందర్శించి తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా పరిమితికి మించి అధిక లోడ్‌తో వెళ్తున్న నాలుగు వాహనాలను గుర్తించారు. వాటిని తదుపరి చర్యల కోసం, సంరక్షణ నిమిత్తం కొవ్వూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. అలాగే పబ్బతిరెడ్డి సుధీర్ రెడ్డి, రాజవరం (వి), గంపలగూడెం (ఎం), ఎన్టీఆర్ జిల్లాకు చెందిన మూడు వాహనాలలో ఒక్కొక్క లారీకి సుమారు 36 టన్నుల ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. విచారణలో ఉచిత ఇసుక విధానం-2024లో ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని గత నెల (సెప్టెంబరు) 12 నుండి ఈ నెల 23వ తేదీ మధ్య మొత్తం 2071 మెట్రిక్ టన్నుల ఇసుక పొందినట్లు తేలింది. అయితే సంబంధిత గంపలగూడెం మండలం రాజవరం గ్రామం వద్ద అధికారులు తనిఖీ చేసినప్పుడు ఎటువంటి ఇసుక నిల్వలు లేవని నిర్ధారించబడింది. దాంతో, ఇసుకను దొండగుంట గ్రామం నుండి రాజవరం పేరుతో తరలించి, వాస్తవానికి తెలంగాణ రాష్ట్రానికి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. అందువల్ల ఆ వాహనాలను సంరక్షణ నిమిత్తం కొవ్వూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించి, చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. ఉచిత ఇసుక విధానం - 2024 మార్గదర్శకాలను ఉల్లంఘించినవారు, పరిమితికి మించి ఇసుక రవాణా చేసినవారు లేదా నిషేధితంగా ఇతర రాష్ట్రాలకు ఇసుక తరలించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని అధికారులు తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి, రాయల్టీ ఇన్స్పెక్టర్ డీ జ్యోతిర్మయి, ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, జిల్లా స్థాయి ఇసుక టాస్క్ ఫోర్స్ అధికారులు పాల్గొన్నారు.



# అధైర్య పడొద్దు..

## అన్నదాతకు అండగా ఉంటాం

- ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం
- రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం
- పంట పొలాల్లో దిగి పరిశీలించిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం(మనసులో మాట) అక్టోబర్ 24 :** రాష్ట్రంలోని అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, గాలివానల కారణంగా రామచంద్రపురం నియోజకవర్గంలోని మండల గ్రామాల్లో పంటలు, నీట మునిగి నేలమట్టమయ్యాయి. ఈమేరకు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పంట పొలాలను మంత్రి సుభాష్ కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అక్కడ రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అధైర్య పడవద్దు.. కూటమి ప్రభుత్వం మీకు అన్నివేళలా అండగా ఉంటుందంటూ భరోసా ఇచ్చారు. ఎంతమంది రైతులు క్రాఫ్ ఇన్సూరెన్స్ చేయించుకున్నారో తెలుసుకొని ఒక నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పంటలు గింజ గట్టిపడే దశ నుండి పాలు నిండే దశ వరకు ఉన్నాయన్నారు. అకాల వర్షాల కారణంగా రైతాంగం ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈ సీజన్లో పంట అంచనా దిగుబడి సుమారు 1.49 లక్ష మెట్రిక్ టన్నులుగా ఉందన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో పంటల పరిశీలనలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తూ, నష్టపోయిన రైతులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. 68 పీపీసీలు ద్వారా ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు ఈనెల 27 నుంచి నవంబర్ 10 వరకు ప్రారంభమయ్యే అవకాశం ఉందని మంత్రి సుభాష్ వెల్లడించారు. అన్నదాతలు కలత చెందవద్దని, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ నాయకులు, అధికారులు ఉన్నారు.



# ఏలేరు వరదలపై అప్రమత్తంగా ఉండండి

**- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 24 :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా ఏలేరు జలాశయం నిండుకుండలా మారిందని రోజు 2100 క్యూసిక్కులు నీరు దిగువ ప్రాంతానికి వదలడం జరుగుతుందని అదే 2500 క్యూసెక్కుల నీరు కిందకు వదిలితే కృష్ణవరం, ఎస్ తిమ్మాపురం, శృంగారాయుని పాలెం, భూపాలపట్నం, రాజుపాలెం గ్రామాల కు ముంపు వాటిల్లే ప్రమాదం ఉందని కాబట్టి ఈ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ముఖ్యంగా ముందు మనం చేపట్టిన బ్రిడ్జి పనులు ముంపు నివారించే పనులు మళ్లీ చేపట్టుకుని ఎత్తైన ప్రాంతాలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పరంగా కూడా ఎమ్మార్వో గ్రామాల్లో దండోరా కూడా వేయించాలని కోరడం జరిగిందని కాబట్టి ఏలేరు పరివాహక గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నానని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.

# బాణసంచా పేలుడులో మృతి చెందిన వారికి ఎక్స్ గ్రేషియా పంపిణీ

## ఒక్కొక్క కుటుంబానికి 15 లక్షల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సుభాష్



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 24 :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం వెదురు పాక శివారు వి సావరం శ్రీలక్ష్మీ గణపతి గ్రాండ్ ఫైర్వ ర్క్స్ నందు ఈ నెల 8న జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో మరణించిన బాధిత 10 కుటుంబాలలో ఒక్కొక్క కుటుంబానికి రూ 15 లక్షలు చొప్పున ఎక్స్గ్రేషియాను రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ శాసనస భ్యులు వేగుళ్ల జోగేశ్వర రావు నల్లమిల్లి రామకృ ష్ణారెడ్డిలు పంపిణీ చేశారు. శుక్రవారం కొమరిపాలెం పంచాయతీరాజ్ కళ్యాణ మండ పంలో నిర్వ హించిన ఎక్స్ గ్రేషియా చెల్లింపు పంపిణీ కార్యక్రమంలో మంత్రి వర్యులు మాట్లాడుతూ బాణా సంచా ప్రేలుడు ప్రమాదంలో మరణించిన వారు అత్యంత పేదకుటుంబాల వారని, కూటమి ప్రభుత్వం వారి యోగక్షేమాలను దృష్టిలో ఉంచుకొని అన్ని విధాల ఆదుకోవాలని సంకల్పంతో కార్మిక సంక్షేమ శాఖ ద్వారా ఒక్కొక్కరికి 15 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియాను అందించడం జరిగిం దన్నారు.. అదేవిధంగా మరణించిన వారిలో ఎనిమిది మంది బాధితులకు తెలుగుదేశం సభ్యత్వం ఉన్నందున ఒక్కొ క్కరికి రూ.5 లక్షల చొప్పున బీమా పరిహారం కూడా అందు తుందన్నారు. ఈ సంఘటనలో 10 మంది మృత్యు వాత పడ్డార న్నారు. ఈ సంఘటనపై పలు ఆరోపణలు ఎదురైనప్ప టికీ వాటిపై విచారణ చేపట్టి ప్రేలుడు వలన మాత్రమే ప్రమాదం సంభవించిందని నిర్ధారిం చారన్నారు. పేలుడు వల్ల మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని కార్మిక సంక్షేమ శాఖ నుండి కేటాయిం చడం జరిగిందన్నారు. ఏపీ దుకాణాలు, సంస్థల చట్టం కింద నమోదైన సంస్థల్లో పనిచేసే కార్మికులకు కార్మిక సంక్షేమ మండలి నందు రూ.100 వంతున వెల్ఫేర్ ఫండ్ చెల్లిం చడం జరుగుతుంద న్నారు. యజమాని వాటా రూ.70, కార్మికుని వాటా రూ.30 చొప్పున చెల్లిస్తారన్నారు దీని ద్వారా సంక్షేమ పథకాలు అందించే వారని అయితే ప్రస్తుతం ఈ పథకాలను తాత్కాలికంగా నిలుపుదల చేసినప్పటికీ కూటమి ప్రభుత్వ ప్రత్యేక చొరవతో రాయవరం ఘటన బాధితులకు రూ.కోటి 50 లక్షలు మంజూరు చేయడం జరిగిందని మంత్రి వర్యులు తెలిపారు. బాధిత కుటుం బాలకు మంత్రివర్యులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడు తూ లక్ష్మీ గణపతి గ్రాండ్ ఫైర్ వర్క్స్ యజ మాని బాధిత కుటుంబాల వారికి ఒక్కొక్కరికి రూ.2 .50 లక్షల చొప్పున నష్ట పరిహారంగా ప్రకటించారన్నారు. శాసనస భ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రసంగిస్తూ జిల్లా యంత్రాంగం ప్రమాద సంఘటన పట్ల సత్వర మే స్పందించి సహాయక చర్య లు చేపట్టిందన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్డిఓ దేవరకొండ అఖిల, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొ న్నారు.

# టీఎన్టీయూసీ భవనం ప్రారంభం


- కార్మికులంతా మనకు అండగా ఉన్నారు
- కూటమి ప్రభుత్వం కార్మికులకు సహకారం అందిస్తుంది
- ఏపీపీఎం టీఎన్టీయూసీ నూతన కమిటీకి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 24:** కార్మికులంతా తమకు అండగా ఉన్నారని, కూటమి ప్రభుత్వం కార్మికులకు ఎప్పుడు సహకారం అందిస్తుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఏపీ పేపర్ మిల్ ఎదురుగా ఉన్న టీఎన్టీయూసీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై టీఎన్టీయూసీ నాయకులు వర్రే శ్రీనివాసరావు, నక్కా చిట్టిబాబు, నాయకులు కాశీ నవీన్ కుమార్, కొయ్యల రమణ, బుడ్డిగ రవి, మొకమాటి సత్యనారాయణ, దుత్తరపు గంగాధర్ ల పర్యవేక్షణలో నూతనంగా నియమించబడిన ఏపీపీఎం టీఎన్టీయూసీ నూతన కమిటీ సభ్యులను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కమిటీ నియామకం విషయంలో సామాజికపరంగా, సీనియార్టీ పరంగా, పార్టీ కమిట్మెంట్ పరంగా చూసి సభ్యులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. మిల్లులో ఏమైనా లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నూతన కమిటీ ఇకపై మన టీఎన్టీయూసీ కార్యాలయానికి వచ్చి వారితో పాటు మిగిలిన సభ్యులను కూడా తీసుకువచ్చి ఇక్కడ మాట్లాడుకుని సమస్యలపై చర్చించుకుని తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం దిశగా ఆలోచన చేయడం జరుగుతుందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో టీఎన్టీయూసీ చాలా బలంగా వెళ్లనుందన్నారు. గతంలో కార్మికులంతా బదిలీలను పర్మినెంట్ చేయించేలా చూడండి, మంచి అగ్రిమెంట్ చేయించండి, కాంట్రాక్ట్ వర్కర్లకు కూడా మంచి అమౌంట్ పెరిగేలాగా చేయమన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మికుల కోరిక మేరకు అవన్నీ చేయడం జరిగిందన్నారు. అలాగే పెన్షనర్ల సమస్య కూడా పరిష్కరించడం జరిగిందన్నారు. ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టీఎన్టీయూసీ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు జిల్లాలో ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర దిగ్భ్రాంతి



**నిడదవోలు ( మనసులో మాట) అక్టోబర్ 24..** కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు సమీపంలో జరిగిన ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కర్నూలు బస్సు ప్రమాదం మనసును కలచివేసింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో 20 మందికి పైగా మృతి చెందడం దురదృష్టకరం, బాధాకరం అన్నారు. ప్రమాదంలో గాయపడ్డవాళ్లు త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థించారు. ప్రమాదానికి కారణాలపై విచారణ చేస్తున్నామని, దోషులను కఠినంగా శిక్షిస్తామన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ట్రావెల్స్ బస్సుల యజమానులు బస్సు ఫిట్ నెస్, సేఫ్టీ, పర్మిట్ తదితర నిబంధనలు పాటించాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజల భద్రతే ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## 2027 గోదావరి పుష్కరాల విజయవంత నిర్వహణకు

# సమగ్ర కార్యాచరణ అవసరం

- అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి
- ప్రణాళికలు, సన్నద్ధతపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్ష




**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 24 :** 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. శుక్రవారం బొమ్మూరు కలెక్టరేట్ సమావేశ మందిరంలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలు, సన్నద్ధతపై సంబంధిత శాఖలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పోలీసు, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పుష్కరాలకు చేపడుతున్న ఏర్పాట్లను వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత పుష్కరాల అనుభవాలను పరిగణలోకి తీసుకుని 2027 గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సుమారు ఆరు కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు చేయనున్నారని అంచనా ఉన్నందున, మౌలిక సదుపాయాలు, క్రౌడ్ మేనేజ్‌మెంట్, రవాణా వ్యవస్థ, వసతి, ఆహారం, వైద్య సేవలు, స్వచ్ఛత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలను నిర్దేశించి దశల వారీగా పనులు పూర్తి చేయాలని, ట్రాఫిక్, క్రౌడ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అంశాలపై పోలీసు శాఖ రూపొందించిన ప్రణాళికలను మరింత శాస్త్రీయంగా అమలు చేయాలని సూచించారు.

విశాఖపట్నం, విజయవాడ, ఖమ్మం ప్రాంతాల నుంచి రాజమండ్రి మీదుగా వచ్చే వాహనాలను పట్టణంలోకి రానివ్వకుండా ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పుష్కరాలకు వచ్చే వాహనాలు పట్టణ సరిహద్దుల్లో ఏర్పాటు చేయబోయే ప్రత్యేక పార్కింగ్ జోన్లలో నిలిపి, అక్కడి నుంచి షటిల్ బస్సులు నడిపి భక్తులను ఘాట్లకు తరలించడం ద్వారా ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించాలన్నారు.

పుష్కరాల సమయంలో రోజుకు సుమారు రెండు లక్షల మంది రైలు మార్గంలో, 25 వేల మంది బస్సుల ద్వారా రావచ్చని అంచనా ఉన్నందున, రైల్వే, ఆర్టీసీ, రవాణా శాఖలు సమన్వయంతో వారం రోజుల్లో సమగ్ర ప్రణాళిక సమర్పించాలని సూచించారు.

పుష్కరాల దృష్ట్యా పట్టణంలోని సుమారు 25 ప్రధాన రోడ్ల విస్తరణ ప్రతిపాదనలో ఉందని కలెక్టర్ వెల్లడించారు. వీటిలో ముఖ్యంగా తూర్పు రైల్వే స్టేషన్, ఎయిర్‌పోర్ట్, కాతేరు, మొరంపూడి నుంచి సరస్వతి ఘాట్ రోడ్డు, కోటిలింగాల ఘాట్ రోడ్డు మార్గాల విస్తరణ ద్వారా ట్రాఫిక్, భక్తుల రాకపోకలు సులభతరం అవుతాయని వివరించారు.

రాజమహేంద్రవరం పట్టణంలోని ఖాళీ స్థలాలను గుర్తించి పార్కింగ్ జోన్లు, తాత్కాలిక వసతి గృహాలు, ఆహార పంపిణీ కేంద్రాలు, సాంస్కృతిక కార్యక్రమాల వేదికలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం పట్టణంలో 34 ఘాట్లు, కొవ్వూరు నియోజకవర్గంలో 31 ఘాట్లు కలిపి మొత్తం 65 ఘాట్లు 2.7 కిలోమీటర్ల మేర ఉన్నాయని, కొత్తగా 1.95 కిలోమీటర్ల మేర ఘాట్లను విస్తరించడం, నూతనంగా నిర్మించడం ద్వారా మొత్తం 4.7 కిలోమీటర్ల మేర ఘాట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. వీఐపీల కోసం విమానాశ్రయం, జాతీయ రహదారుల సమీపంలో ప్రత్యేక ఘాట్లను ఏర్పాటు చేయాలని, వృద్ధులు, మహిళలు, వికలాంగులు పుష్కర స్నానాలు చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధవళేశ్వరం నుంచి సీతానగరం వరకు గోదావరి ఫ్లడ్ బ్యాంక్ రహదారి అభివృద్ధి చేయడం ద్వారా రాజమహేంద్రవరం పట్టణ ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందని ఇరిగేషన్ అధికారులు వివరించారు. పుష్కరాలు వర్షా కాలంలో జరిగే అవకాశం ఉన్నందున, వరదల ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని డ్రెయినేజ్ సిస్టమ్, ఘాట్ల స్థిరత్వం, భక్తుల భద్రత వంటి అంశాలపై సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక కంట్రోల్ రూమ్, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్, సీసీ కెమెరా పర్యవేక్షణ, హెల్ప్ సెంటర్లు, ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్స్, స్వచ్ఛత సిబ్బంది, వాలంటీర్లను సమన్వయంతో పనిచేయించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, డీఆర్ఓ టీ సీతారామమూర్తి, ఆర్డీవోలు రాణి సుష్మిత, ఆర్ కృష్ణ నాయక్, ఆర్.ఎం.సి అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సామర్లకోటలో ప్రజల నుండి

## అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప



**సామర్లకోట, (మనసులో మాట) అక్టోబర్ 24 :** కాకినాడ జిల్లా సామర్లకోటలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ కార్యాలయంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పింఛన్లు, ఇళ్ల స్థలాలు, తదితర వ్యక్తిగత అంశాలపై మొత్తం 24 మంది అర్జీలు అందించినట్లు రాజా సూరిబాబు రాజు, అడబాల కుమారస్వామి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహించినట్లు ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, పడాల వీరబాబు, గోల్టి సత్యనారాయణ, బలుసు వాసు తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ తల్లిని దర్శించుకున్న న్యాయమూర్తులు





పెద్దాపురం, (మనసులో మాట) అక్టోబర్ 24: యావత్తు భారతదేశంలోనే ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మరిడమ్మ తల్లిని శుక్రవారం న్యాయమూర్తులు దర్శించారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అర్చకులు న్యాయమూర్తులకు శుక్రవారం అపూర్వ స్వాగతం పలికారు. హైకోర్టు న్యాయమూర్తి మాందేతి సీతారామమూర్తి, పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి చంద్రమల్లేశ్వరి మరిడమ్మ తల్లిని దర్శించారు. అర్చకులు విజయ్, నాని, ప్రసాద్ శర్మ, వెంకట శాస్త్రి న్యాయమూర్తుల పేర్ల మీదుగా మరిడమ్మ తల్లికి విశేష పూజలు చేశారు. పూజల అనంతరం న్యాయమూర్తులకు వేద ఆశీస్సులు అందించారు. ఈవో విజయలక్ష్మి న్యాయమూర్తులను ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందించారు. అమ్మవారి దర్శనం, ఆలయ ఈవో విజయలక్ష్మి, అర్చకుల అభిమానం ఆనందదాయకమని న్యాయమూర్తులు తెలిపారు.

## వైసీపీ ఎంపీటీసీ భాస్కరరావు టీడీపీలో చేరిక



**కపిలేశ్వరపురం (మనసులో మాట) అక్టోబర్ 24 :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం,కపిలేశ్వరపురం ఎంపిటిసి-2 శీలం భాస్కరరావు వైసీపీ పార్టీ వీడి తెలుగుదేశం లో చేరారు. కపిలేశ్వరపురం టీడీపీ నాయకులు,మాజీ ఇంచార్జి ఎంపీపీ నెక్కంటి రాంజీ, ఆ గ్రామ సర్పంచ్ సాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో టీడీపీ లో చేరారు. ఈ సంధర్భంగా భాస్కరరావు కు ఎమ్మెల్యే వేగుళ్ళ టీడీపీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# ఎడతెరిపిలేని వర్షం

### ఖరీఫ్ గట్టెక్కేనా..? - ఆందోళనలో రైతులు



**రామచంద్రపురం(మనసులో మాట) అక్టోబర్ 24:** ఆరుగాలం శ్రమిచే రైతన్నకు కష్టం వచ్చింది. పంట చివరి దశకు వచ్చేసరికి భారీ వర్షాలు రైతుల పాలిట శాపంలా మారింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంతో ఖరీఫ్ పంట గట్టెక్కుతుందా అనే ఆందోళనలో రైతులున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా గత రెండు రోజులుగా రామచంద్రపురం నియోజకవర్గంలో ఎడతెరిపి లేని వర్షం కురుస్తుంది. గోదావరి పరివాహక ప్రాంతమైన కె.గంగవరం మండలంలో అత్యధికంగా వర్షపాతం నమోదు అవుతుంది. దీంతో వరి పంట తీవ్రంగా నష్టం వచ్చే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయాధికారుల లెక్కల ప్రకారం రామచంద్రపురం నియోజకవర్గంలోని రామచంద్రపురం మండలంలో 18450 ఎకరాలు, కె.గంగవరం మండలంలో 15864, కాజులూరు మండలంలో 18802 ఎకరాల్లో ఖరీఫ్‌లో ఈ ఏడాది వరిసాగును చేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా సుమారుగా 20శాతం వరకు పంట పొలాలు నెలకొరిగిన ట్లు వ్యవసాయాధికారులు అంచనా. కానీ ఇంత వరకు వర్షాలు ఇంకా తగ్గకపోవటంతో పంట పొలాల్లో నీరు లాగిన తరువాత ఈ నష్టం మరింత పెరిగే అవకాశం ఉటుందని తెలుస్తుంది. ఇప్పటివరకు రామచంద్రపురం నియోజకవర్గంలో సుమారుగా 2500 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. రానున్న రెండు రోజులు పాటు మరింతగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటిస్తున్న నేపథ్యంలో వరి పంట నేలకొరిగే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాగా రామచంద్రపురం నియోజకవర్గంలో గల మూడు మండలాల్లోను ప్రతీ ఏటా ఖరీఫ్‌లో స్వర్ణ రకం వరి వంగడాలను సాగుచేస్తుంటారు. దీని మూలంగా చిన్న పాటి వీదురు గాలులకు వరి పంట పడిపోయే అవకాశం ఉంటుంది. భారీ వర్షాలతో పాటుగా చిన్న పాటి వీదురు గాలులు వీయటంతో పంట పొలాలు పడిపోతున్నాయని రైతులు చెబుతున్నారు. కె.గంగవరం మండలంలో అయితే వర్షపాతం అధికంగా ఉడటంతో ఈ మండలంలో నష్టం అధికంగా ఉంటుందని అంచనా. దీనిపై మండల వ్యవసాయాధికారి టీ ఆర్ మణిదీప్‌ను వివరణ కోరగా ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో ఎంత మేరకు నష్టం వాటిల్లిందనేది తెలియదు. వర్షాలు తగ్గిన తరువాత పంట చేలలో నీరు దిగిన తరువాత కూడా పంట నేలకు ఒరిగే అవకాశం ఉంటుందన్నారు. వర్షాలు తగ్గిన తరువాత కానీ పూర్తినష్టం అంచనా వేయలేమని తెలిపారు.

# పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

### - కమిషనర్ రాహుల్ మీనా -





**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 24:** నగరాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత మెరుగ్గా చేపట్టాలని కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. శుక్రవారం తెల్లవారుజామున 8వ వార్డు ప్రకాష్ నగర్ పరిసర ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు, రిజిష్టర్లను పరిశీలించారు. ప్రతి రోజూ ఎంత మంది పారిశుద్ధ్య కార్మికులు విధులకు వస్తున్నది ఆరా తీశారు. ఉదయం 7 గంటలకల్లా డోర్ టూ డోర్ చెత్త సేకరణ మొదలు కావాలని ఆదేశించారు. ప్రతి వాహనానికి రూట్ మ్యాట్ తప్పని సరిగా ఉండాలన్నారు. అలాగే పలు వీధులలో శానిటేషన్, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్వహణ విధానాన్ని పరిశీలించి సిబ్బందికి పలు ఆదేశాలిచ్చారు. వర్షాల నేపథ్యంలో సైడ్ కాలువల్లో ఎక్కడా నీరు నిలిచిపోకుండా ఎప్పటికప్పుడు పూడికను తొలగించాలన్నారు. రోడ్లపైన వ్యర్థాలు ఉండటానికి వీల్లేదని.. ఊడ్చిన చెత్తను ఎప్పటికప్పుడు ఎత్తివేయాలన్నారు. ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని.. ఇందుకోసం స్థల యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే ఖాళీ స్థలం చుట్టూ గ్రీన్ మ్యాట్ ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా స్థానికులు చెత్త వేయకుండా పరిరక్షించవచ్చన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆయన వెంట నగర ఆరోగ్యశాఖాధికారి వినూత్న, ఇతర అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు.

# ప్రశాంత్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

### సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద నిర్వహించిన పాలచర్ల నాగేంద్ర చౌదరి



**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 24 :** స్థానిక హై స్కూల్ వద్దగల శ్రీ సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద సత్య సనాతన గో సంరక్షణ పరిషత్ జగ్గంపేట, ఆధ్వర్యంలో భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహకఅధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి హిందూ బంధువులు కలిసి గో సంరక్షకుడు సోను అలియాస్ ప్రశాంత్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని, గోవధను నిషేధించాలని, డిమాండ్ చేస్తూ నిన్న జరిగిన హైదరాబాదులో ఘటన గో సంరక్షకుడు ప్రశాంత్ పై జరిగిన దాడి మీ అందరికీ తెలిసిందే, దేశవ్యాప్తంగా చర్చనీయంగా మారింది అని అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ వద్ద గో సంరక్షణ కార్యకర్త సోను, అలియాస్ ప్రశాంత్, అక్రమంగా కబేలలకు తరలిస్తున్న గోవులను, అడ్డుకుంటున్న పరిస్థితుల్లో గోవులను తరలించే మాఫియా ముఠాలు దారుణంగా సోను పై కాల్పులు జరపటంపై మేము ఖండిస్తున్నాం అని అన్నారు. ఆయనతో పాటు మిగతా ఉన్న గో రక్షకులు వెంటనే సికింద్రాబాద్ లో ఉన్న యశోద హాస్పిటల్ కి తరలించడం వారికి ట్రీట్మెంట్ జరుగుతోంది, సోనుని చూడడానికి హాస్పిటల్ దగ్గర గోరక్షకులు హిందూ బంధువులు వేలాదిగా వెళ్లడం జరుగుతుంది, సోను తల్లి గ మాట్లాడిన మాటలు యావత్ హిందూ బంధువులు అందరూ కూడా గర్వించే విధంగా ఉన్నాయి అన్నారు.మేము వాల్మీకి సామాజిక వర్గం హిందువులం మా సనాతన ధర్మం కోసం గోమాత కోసం ఇంకో 10 మంది కొడుకుల్ని ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను, రోజు నా కొడుకుల్ని కాల్చారు అని చెప్పేసి ఈ కార్యక్రమం ఇంతటితో భయపడి ఆగిపోవడం జరగదు , గోవులని ని తరలించే మాఫియా ముఠాలు కి వార్నింగ్ ఇవ్వడం జరిగింది, అలాంటి మహాతల్లి దేశం కోసం ధర్మం కోసం ఒక పది మంది కొడుకులు ఇస్తానని ఆ తల్లికి పాదాభివందనాలు తెలియజేసుకుంటూ మేం కూడా ఈరోజు మా జగ్గంపేట గ్రామంలో మా సోమాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద, సోను త్వరగా కోలుకోవాలని, ప్రత్యేక పూజలు చేస్తున్నాము. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఆర్టికల్ 48 లో గోవుల గురించి ప్రత్యేక చట్టం తీసుకువచ్చారు, కానీ ఇప్పుడు అవి అమలులో లేని పరిస్థితిలో ఉన్నాయి, గోవులను సంరక్షించాలి గో జాతిని పెంపొందించాలి గో ఆధారిత వ్యవసాయం చేయాలి గోవధ చేసేవారికి ప్రత్యేక శిక్షలు ఇవన్నీ ఆర్టికల్ 48 లో ఉన్నాయి.
అలాగే మా జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో గాని ఇక్కడ నేషనల్ హైవేలో గాని అక్రమంగా తరలిస్తున్న గోవులను మేము కూడా మా గోరక్షకులు 24 గంటల వెళ్లి వెహికల్స్ అన్నీ కూడా పరిశీలిస్తూ ఉంటాం ఇకనుంచి మేము కూడా ఇప్పుడు దాకా మేము గోవులని తరలించే వెహికల్స్ ని పట్టుకుని పోలీస్ స్టేషన్ కి అప్ప చెప్పడం జరిగేది, ఏదైతే హైదరాబాదులో ఈ ఘటన జరిగిందో అన్యాయంగా కాల్పులు జరిపారు. ఇకనుంచి మేము సహించేది లేదు, గోవులని తరలించే మాఫియా ముఠాలకి, ఇదే మా వార్నింగ్.ఖబడ్దార్, గోవులని మా గోమాతలను ఎవరైనా అన్యాయంగా తరలిస్తే వారి తాటకి తీస్తామని చెప్పేసి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అని నాగేంద్ర చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా అందజేత



**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 24:** జగ్గంపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా వచ్చే బీమా పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ మేనేజర్ సతాడ నవీన్ కుమార్ తెలిపారు. శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం కింద సంవత్సరానికి 436 చెల్లిస్తే ఎటువంటి మరణానికైనా రెండు లక్షలు బీమా పొందవచ్చని తెలిపారు. దీనిలో భాగంగా జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన రాచపోయిన దుర్గమ్మ కొన్ని నెలలుగా అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో ఆమె ఈ బీమా చెల్లించడం వల్ల ఆమెకు రావలిసిన రెండు లక్షలు తన భర్త అయిన రాచపోయినా తాత బాబుకు అందాయని ఈ సందర్బంగా అయన తెలియజేసారు. కావున ప్రతి ఒక్కరు స్టేట్ బ్యాంక్ ద్వారా లభించే పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం రెండు లక్షల బీమా ఇన్సూరెన్స్ డబ్బులను తాత బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ మేనేజర్ దేవర నాగరాజు , బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎడ్యుఐకాన్ అవార్డు బాధ్యతను మరింత పెంచింది

### రూట్స్ స్కూల్ డైరెక్టర్ బి. విద్యాకాంత్

**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 24 :** మూడు దశాబ్దాలుగా రూట్స్ స్కూల్ ఆఫ్ ఎసెన్షియల్ ఫ్యాకల్టీస్ డైరెక్టర్ బి. విద్యాకాంత్ విద్యా రంగానికి చేసిన అత్యుత్తమ కృషికి గాను మల్లా బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్ మెంట్ సంస్థ ఎడ్యు ఐకాన్ అవార్డుతో సత్కరించారు. విశాఖపట్నంలో ఫెయిర్ ఫీల్డ్ మారియట్ హొటల్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన ఎడ్యు ఐకాన్ 2025 అవార్డును ఎంపీ భరత్, ఎన్.ఐ.ఎస్.ఏ. అధ్యక్షులు కుల భూషణ్ శర్మ, అపుస్మా అధ్యక్షులు తులసి విష్ణు ప్రసాద్, ట్రెస్మా అధ్యక్షులు ఎస్ మధుసూదన్ రావు చేతుల మీదగా బి. విద్యా కాంత్ ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆవార్డ్ తన భాద్యతను మరింత పెంచిందని, విద్యారంగంలో విలువలతో కూడిన విద్యావ్యాప్తికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా బి. విద్యా కాంత్ ను రూట్స్ స్కూల్ ఆఫ్ ఎసెన్షియల్ ఫ్యాకల్టీస్ డైరెక్టర్స్ ఎన్ .సుధాకర్ వర్మ , ఎల్. కె. త్రిపాఠి , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## ఈ శిక్ష వారు భరిస్తున్నారు..

# కొత్తగా మీరు ఏ శిక్ష వేయొద్దు..

**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 24 :** సీతను చెరబట్టిన రావణాసురుడును లంకకు వెళ్లి చంపిన రాముడు.. రావణుడి కుటుంబంపై ఈగ కూడా వాలనివ్వలేదు.. దేవుడు చూపిన ధర్మం అది..తప్పు చేసిన వాడే శిక్ష అనుభవించాలి కానీ అతని కుటుంబం కాదు అనేది రామాయణ ఇతిహాసం మనకు నేర్పిన నీతి...కానీ ఈ మతి లేని సమాజంలో కొందరు ఆ నీతిని మర్చిపోయి ప్రేతాత్మల్లా పీక్కుతింటున్నారు తాటిక నారాయణరావు కుటుంబాన్ని... రాబందుల బంధువుల్లా మారి బతికుండగానే పొడుస్తున్నారు.. తప్పు చేసిన వాడి కుటుంబాన్ని కూడా రాళ్లతో కొట్టే ఆచారం రాతియుగం నాటిదని పుస్తకాల్లో చదివాం.. ఇప్పుడు కూడా అలానే ఆ నాటు పోకడలకు పోతున్నారు.... తప్పు ఒకరు చేస్తే శిక్ష ఒకరికి వేస్తున్నారు... నేరం ఒకరు చేస్తే నరకాన్ని ఒకరికి చూపిస్తున్నారు.. తాటిక నారాయణరావు అనే 70 ఏళ్ల ముసలోడి మెదడులో కామకోతి దూరి కొంటె పనులకు పురుగొల్పింది.. క్షమించరాని తప్పు చేసి చివరికి చితికి పోయాడు... మీకో విషయం తెలుసా.. ఈ సంఘటనకు సంబంధించి నారాయణరావుకు ఏ దశలోనూ అతని కుటుంబం మద్దతు పలకలేదు... ఏ సందర్భంలోనూ వెనకేసుకురాలేదు.. ఏడు పదుల వృద్ధుడిని ఇంటి నుంచి తీసుకెళ్లి దేహశుద్ధి చేస్తున్నా ఇంటిలోనే మౌనంగా ఉండిపోయారు కానీ ఇలా ఎందుకు చేస్తున్నారని ఒక్కరు కూడా అడగలేదు...వారికి తెలుసు నారాయణరావు చేసిన పాపం ఎంత పెద్దదో...ఆ పాపంలో తాము భాగస్వాములు కాకూడదనో ఏమిటో తెలియదు కానీ కుటుంబ సభ్యులు అంతా ఆ బాలికకే మద్దతు పలికారు.. తప్పు చేసిన వాడికి శిక్ష పడాలనే తలంపులోనే వారు ఉండిపోయారు..తాము కూడా పిల్లలతో ఉన్నామని ఒకవేళ ఆ పరిస్థితి వస్తే తామూ అలానే స్పందిస్తామని వారు చెప్పకనే చెబుతున్నారు... నారాయణరావు పోలీస్ స్టేషన్లో ఉన్నప్పటి నుంచి చివరకు చనిపోయే వరకు ఏ క్షణంలోనూ అతను మావాడని ఒక్కరు కూడా ముందుకు రాలేదు... నారాయణరావు చేసిన పనిని చూసి సమాజంలో ఉన్నవారు ఎలా స్పందించారో, ఎలా కోప్పడ్డారో, ఎలా ఆక్రోషం వ్యక్తం చేశారో నారాయణరావు కుటుంబ సభ్యులు కూడా అలానే చేశారు.. "నా దృష్టిలో నా తండ్రి ఎప్పుడో చనిపోయాడు" అని కొడుకు సురేష్ తన ఫేస్బుక్ ఖాతాలో పెట్టిన పోస్టే దానికి నిదర్శనం.. తప్పు చేసిన వాడు చావాల్సిందేనని నారాయణరావు కోడలు మీడియా ముందు గట్టిగా చెప్పారు.. దీనిని బట్టి ఈ రెండు రోజుల్లో వాళ్ళు పడ్డ వేదన ఏంటో అర్థం అవుతుంది.. ఏ నాన్న అయినా పోతూ పోతూ ఆస్తులు అప్పజెప్పుతాడు, అప్పులు అప్పజెప్పుతాడు..కానీ తాటిక నారాయణరావు పిల్లలకు వందేళ్ళకు సరిపడే అవమాన భారాన్ని అప్పజెప్పి వెళ్ళిపోయాడు.. ఆ కుటుంబానికి అతను వేసిన శిక్ష చాలు సోషల్ మీడియా వేదికగా మీరు కూడా శిక్ష వేయద్దు.. ఇప్పుడు వేయించి తింటున్న ఏ ఒక్కరూ ఆ అవమాన భారాన్ని మోయలేరు... నారాయణరావు కుటుంబం మాత్రమే మోయాలి... మీ మాటలు, మీ చేష్టలు, మీ కామెంట్లు మీ పనులు... ఆ భారాన్ని పెంచుతాయే తప్ప తగ్గించవు.. క్షమించరాని తప్పుచేసి కోర్టు ప్రమేయం లేకుండానే నారాయణరావు తనకు తానే శిక్ష విధించుకున్నాడు... ఇకనైనా ఆపేద్దాం... నారాయణరావు కుటుంబాన్ని వదిలేద్దాం.. ఆ స్థానంలో ఉన్న వారికే ఆ నరకం ఏంటో తెలుస్తుంది... అందరికీ ఒకటే విన్నపం... దోషి ఎలాగో పోయాడు... కనీసం అతని కుటుంబ సభ్యులను అయినా నిర్దోషులుగా ప్రకటించి వదిలేద్దాం..వాళ్లని బతకనిద్దాం... మళ్లీ వారికో కొత్త బతుకునిద్దాం...

## ఏపీపీఎం టీఎన్టీయూసీ నూతన కమిటీ నియామకం

### కమిటీని ప్రకటించిన టిఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి వర్రే



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 24 :** తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ (టిఎన్టీయూసీ) ఏపీ పేపర్ మిల్లుకు సంబంధించిన నూతన కమిటీని నియమించింది. సదరు నూతన కమిటీని టిఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, టీఎన్టీయూసీ జిల్లా మాజీ అధ్యక్షుడు నక్కా చిట్టిబాబు, నాయకులు బుడ్డిగ రవి, మొకమాటి సత్యనారాయణ, దుత్తరపు గంగాధర్ లతో కలిసి ప్రకటించారు. అధ్యక్షుడిగా ఆకుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కే సందీప్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా మోతా బోసు, కోశాధికారిగా కే సురేష్, ఉపాధ్యక్షులుగా నలుగురు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆరుగురు, సెక్రటరీలుగా ఆరుగురు, ఒకరిని ఆఫీస్ బేరర్ గా నియమించినట్టు, వారంతా త్వరలోనే ప్రమాణ స్వీకారం చేస్తారని వర్రే శ్రీనివాసరావు తెలిపారు.



వాడపల్లి క్షేత్ర ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి

# రూ. 6 కోట్లు

- నిధులు మంజూరు చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు అభ్యర్థనకు తక్షణ స్పందన

**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 24 :** మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు . ఉప ముఖ్యమంత్రి ని కలిసి వాడపల్లి ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కోరిన కోర్కెలు తీర్చే దైవంగా పేరున్న వాడపల్లి ఏడు వారాల వెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తుల రద్దీ పెరుగుతూ వస్తోందని, రావులపాలెం మీదుగా ఉన్న ప్రస్తుత రహదారి ఇరుకుగా ఉండడంతో ట్రాఫిక్ రద్దీతో భక్తులు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. రావులపాలెం 216 జాతీయ రహదారి నుండి ఏటిగట్టు మీదుగా 7 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తే. సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి తక్షణం నిధులు మంజూరు చేసినట్లు బండారు ఒక ప్రకటన లో తెలిపారు.

ఆధార్ క్యాంపులను విద్యార్థులు

# సద్వినియోగం చేసుకోవాలి



**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 24** ఆధార్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జె .రాంబాబు కోరారు .శుక్రవారం మండలంలోని కోలంక వింగ్స్ పాఠశాల, కాజులూరు వినాయక పాఠశాల లలో నిర్వహిస్తున్న ఆదార్ క్యాంపులను పరిశీలించారు .ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ 15 సంవత్సరాల బాలురు , బాలికలు ఉచిత ఆధార్క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ప్రతి ప్రభుత్వ పథకానికిఆధార్ కార్డు ప్రతి పౌరుని వ్యక్తిగత గుర్తింపు పత్రంగా ఎంతో ప్రాధాన్యం పొందిందని ప్రభుత్వం అందించే చాలా పథకాలు, సబ్సిడీలు, విద్యా, వైద్య, బ్యాంకింగ్ సేవలు ఇవన్నీ ఆధార్ ఆధారంగా అందుబాటులో ఉండడంతో ప్రతి ఒక్కరూ ఆధార్ కలిగి ఉండడం, దానిలో ఉన్న వివరాలు సరిగ్గా ఉండడం అత్యంత అవసరమని ప్రభుత్వం తరచుగా గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, కార్యాలయాలు వంటి ప్రదేశాల్లో ఆధార్ నమోదు మరియు సవరణ శిబిరాలు (క్యాంపులు) నిర్వహిస్తోందన్నారు. ఈ క్యాంపుల్లో పౌరులు తమ బయోమెట్రిక్ వివరాలు నమోదు చేయించుకోవచ్చనీ అలాగే ఫోటో, చిరునామా లేదా మొబైల్ నంబర్ మార్పులు చేయించుకోవచ్చన్నారు ఈ క్యాంపులు మనకు ఎంతో ఉపయోగకరమైనవైనా, చాలామంది నిర్లక్ష్యం వలన వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. చివరిముహూర్తంలో ఆధార్ అవసరం వచ్చినప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ కాబట్టి, ఈ క్యాంపులు సమీపంలో నిర్వహించినప్పుడు తప్పక హాజరై, మన వివరాలు సరిచూసుకోవాలని ఆధార్ సరిగ్గా ఉండటం వలన ప్రభుత్వ పథకాలు, బ్యాంకు సేవలు, స్కాలర్‌షిప్లు, పెన్షన్లు వంటి అనేక సదుపాయాలు సులభంగా పొందవచ్చనీ తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆధార్ తప్పక చేయించుకోవాలనీ పౌరులుగా మన కర్తవ్యంగా ఈ సేవలను వినియోగించుకోవాలి. అవగాహన పెంచి ఇతరులను కూడా ప్రోత్సహించాలన్నారు. ఆధార్ క్యాంపులు ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం అందించే గొప్ప అవకాశం. సమయం ఉన్నప్పుడు వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా మనం భవిష్యత్తులో అనేక సమస్యల నుండి దూరంగా ఉండగలము. ప్రతి ఒక్కరూ ఈ క్యాంపుల ప్రాముఖ్యతను గుర్తించి చురుకుగా పాల్గొనాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు డేవిడ్ , జాన్ , వింగ్స్ పాఠశాల కరస్పాండెంట్ దేగల రాంబాబు వినాయక పాఠశాల కరస్పాండెంట్ తిరగాటి కిషోర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నర్సరీల అభివృద్ధిని పట్టించుకోని చంద్రబాబు

## - ఎంఆర్ పాలెం 'రచ్చ బండ' కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన





**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 24:** నర్సరీల అభివృద్ధి, నర్సరీ రైతుల సంక్షేమం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని మాజీ మంత్రి, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి పాలనలో సీఎం చంద్రబాబు నర్సరీల వ్యవస్థనే నీరుగార్చే రీతిలో వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కడియం మండలం మాధవరాయుడు పాలెం గ్రామంలో 'రచ్చబండ', కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని గ్రామ ఇంచార్జ్ సంగీత వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెల్లుబోయిన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడియం మండలం నర్సరీల ద్వారా దేశం మొత్తం ఖ్యాతిని సంపాదించుకుందని, అలాంటి నర్సరీ వ్యవస్థ వృద్ధి చెందడానికి వైసీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి తొమ్మిది గంటల పాటు నిర్విరామంగా నర్సరీలకు విద్యుత్తు అందించారన్నారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో పగలు నాలుగు గంటలు, రాత్రి మూడు గంటల చొప్పున ఏడు గంటలు మాత్రమే విద్యుత్తు అందించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ రోజున కడియం మండలం నుంచి ఒక పేద విద్యార్థి జగన్ మోహన్ రెడ్డి రాజమండ్రిలో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలో డాక్టర్ విద్యా చదువుతోందని, ఇదే జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు నిదర్శనం అన్నారు. పాదయాత్ర చేస్తున్నప్పుడు పేదవాడి కష్టం చూసి వాడి కన్నీళ్లు తుడిచే విధంగా పాలన సాగించిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని, ఏ పేదవాడూ ఆకలి పస్తులతో ఉండకూడదని, ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ది చేకూర్చిన నాయకుడు దేశంలో ఎవరైనా ఉన్నారు అంటే అది ఒక్క జగన్మోహన్ రెడ్డే అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు నిర్ణయించడాన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను చేపడుతున్న కూటమి సర్కార్ కు, సీఎం చంద్రబాబు పాలననూ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణను ఒక ఉద్యమంగా వైఎస్సార్ సీపీ నిర్వహిస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సంతకాలు చేయడం అభినందనీయం అన్నారు. అధికారం లో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తన పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తుందనటానికి ఇదే నిదర్శనం అని చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శులు గిరిజాల బాబు, నక్కా నగేష్, తాడల చక్రవర్తి, ఈలి గోపాలం, ఆకుల సుధాకర్, విప్పర్తి ఫణికుమార్, ముద్దాల అను, రుఖియా సయ్యద్, బుడ్డిగ పండు, గంగారావు, చింతపర్తి రాంబాబు, రానా హరిశ్చంద్ర, గుబ్బల రామ్మూర్తి, నరమామిడి గణేష్, డాక్టర్ చోల్లంగి సత్యగిరి, పరిమళ నాని, చింతపర్తి చిట్టిబాబు, నాగిరెడ్డి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పెదపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా గణేష్



**పెదపూడి, (మనసులో మాట) అక్టోబర్ 24 :** పెదపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా సంపర గ్రామానికి చెందిన తిబిరిశెట్టి గణేష్ (చిన్నారి) ఏకగ్రీవంగా ఎంపికయ్యా. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ ఈ మేరకు మండల కమిటీని ఖరారు చేయటం జరిగింది. శుక్రవారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి పెదపూడి మండలం తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులు గణేష్ ను అభినందిస్తూ, ఘనంగా సత్కరించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కోరారు. కూటమి నేతలు కరకుదురు దత్తుడు, పుట్ట గంగాధర్ చౌదరి, మెర్ల చినబాబు, పలివెల బుజ్జి, బండారు నాగబాబు, కోటికలపూడి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రత్నగిరికొండపై 2.5 కోట్లతో టెన్సల్ షెడ్ నిర్మించిన విశాఖ లారస్ ల్యాబ్స్ సంస్థ

## షెడ్డుని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ



**అన్నవరం (మనసులో మాట) అక్టోబరు 24 :** అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో భక్తులకు కావాల్సిన ఆధునిక సదుపాయాలను అందించేందుకు గాను విశాఖపట్నం కేంద్రంగా ఉన్న " లారస్ ల్యాబ్స్ " యాజమాన్యం ఉదారంగా ముందుకు వచ్చింది. సంస్థ సొంత నిధులతో భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు, సేవలు పొందేందుకు అనువుగా ఈ నిర్మాణం చేపట్టింది. పడమర రాజగోపురం వద్ద విశ్రాంతి హాలు, సత్యదేవుని కళ్యాణం, వ్రతం, దర్శనం, ప్రసాదం ఇలా అన్ని బుకింగ్ కౌంటర్లు ఒకేచోట ఉండేలా " టెన్సల్ షెడ్ " నిర్మించారు. ఈ అభివృద్ధి పనులు రూ. 2.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించారు. ఈ సదుపాయాలను భక్తులకు కార్తీకమాసం లో అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో నిర్మాణన్ని త్వరగా పూర్తిచేశారు. ఈ షెడ్డు ని శుక్రవారం ఉదయం ఉదయం 9:45 గంటలకు ఎమ్మెల్యే వరుపుల. సత్యప్రభ చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రారంభోత్సవమునకు దాతలతోపాటు, స్థానిక శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ, తోపాటు పార్టీ కార్యకర్తలు, దేవస్థానం ఛైర్మన్ ఐ వి రోహిత్ కుమార్, కార్యనిర్వహణాధికారి వీర్ల. సుబ్బారావు దేవస్థానము సిబ్బంది ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళా స్వయం సహాయ సంఘాల

# ఆర్థిక బలోపేతానికి సమిష్టి కృషి అవసరం

- ▶ గ్రౌండింగ్ పై ప్రత్యేక కార్యాచరణ, సమస్యలు డీఆర్‌డీఏ దృష్టికి తీసుకురావాలి
- ▶ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్వీవీఎస్ మూర్తి
- ▶ బ్యాంకర్ల సహకారం అత్యవసరం: ఎల్‌డీఎం డీవీ ప్రసాద్





**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 24:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని డీఆర్డీఏ పీడీ ఎన్వీవీఎస్ మూర్తి తెలిపారు. ఇందులో భాగంగా బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని, బ్యాంకర్లు సహకరించాలని ఆయన కోరారు. తూర్పు గోదావరి జిల్లా డీఆర్‌డీఏ-సెర్ప్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రాజమహేంద్రవరం రూరల్‌లోని సైన్స్ మ్యూజియం సమావేశ మందిరంలో అన్ని బ్యాంకు కంట్రోలర్లు, బ్యాంకు మేనేజర్లు, డీఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్న కన్వర్జెన్స్ సమావేశం ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్వీవీఎస్ మూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మూర్తి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక చేకూర్పు చేసే విధానంలో ఎట్టి పరిస్థితుల్లోనూ మహిళా సంఘాలను ఇబ్బందులకు గురి చేయరాదని, రుణాల విడుదలలో పారదర్శకత పాటించాలని సూచించారు.

మైక్రో క్రెడిట్ ప్లాన్ (ఎంసీపీ) అనుసరించి ఎంసీపీల అమలులో ఆంక్షలు, నిలుపుదల, మహిళా నేతృత్వంలోని వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్, ఎస్హెచ్‌జీ (ఎస్హెచ్జి) పొదుపు మొత్తంలో స్థిర డిపాజిట్లు, ఎన్‌పీఏ ఎస్హెచ్‌జీల రికవరీ, అలాగే ప్రధాన్ మంత్రి ఉపాధి సృష్టి పథకం (పీఎమ్‌ఈజీపీ), ప్రధాన్ మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం (పీఎంఎఫ్ఎంఈ) యూనిట్ల గ్రౌండింగ్ వంటి అంశాలపై చర్చ నిర్వహించి, వాటి పరిష్కారం కోసం సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వారా మంజూరు చేసిన మొత్తాన్ని రుణ మొత్తానికి సర్దుబాటు చేయకుండా జాగ్రత్త వహించాలని, అంతర్గత రుణాల సక్రమ వినియోగం జరగాలని ఆయన సూచించారు. ప్రతి కుటుంబం నుండి ఒక మహిళ పారిశ్రామిక వేత్తగా తయారవ్వడం ప్రభుత్వ లక్ష్యం అని, అందుకు ప్రతి బ్యాంకు, అధికారులు, డీఆర్‌డీఏ సిబ్బంది తమ వంతు బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. 2025-26 సంవత్సరానికి ఎంసీపీ మోడల్ కింద లక్ష్యం..9,246 ఎస్హెచ్‌జీలు రూ.698.83 కోట్లు కాగా ఇప్పటి వరకు 6182 ఎస్హెచ్‌జీలు %-% రూ.461.18 కోట్లు సాధించినట్లు తెలిపారు. బ్యాంకు రుణాల చెల్లింపులు, వసూళ్లలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే డీఆర్‌డీఏ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. బ్యాంకర్ల మధ్య పరస్పర సహకారం, సమన్వయం (మ్యూచువల్ అండర్‌స్టాండింగ్) తో లక్ష్య సాధన సులభమవుతుందని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్‌డీఎం) డీవీ ప్రసాద్ మాట్లాడుతూ మహిళా స్వయం సహాయ సంఘాల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర అత్యంత కీలకమన్నారు. ప్రతి బ్యాంకు శాఖ మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం ఎస్హెచ్‌జీలకు సమయానికి రుణాలు మంజూరు చేయాలని, గ్రౌండింగ్ ప్రక్రియలో బ్యాంకులు చురుకైన భాగస్వామ్యం వహించాలని సూచించారు. బ్యాంకు స్థాయిలో ఎన్‌పీఏ ఎస్హెచ్‌జీల రికవరీ, పునరుద్ధరణ చర్యలు, స్థిర డిపాజిట్ల రూపంలో పొదుపులు పెంపు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేస్తే మహిళా సాధికారతకు గట్టి బలాన్నిస్తుందని తెలిపారు. బ్యాంకు అధికారుల మధ్య సమన్వయం, డీఆర్‌డీఏ సిబ్బందితో పరస్పర అవగాహనతో కార్యక్రమాలు సాఫీగా సాగుతాయని బ్యాంకర్లు అన్నారు. సమావేశంలో అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ వైటీ నాయుడు, డీపీఎం వై జనార్ధన రెడ్డి, అన్ని బ్యాంక్ కంట్రోలర్లు, బ్రాంచ్ మేనేజర్లు, డీఆర్‌డీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ శిరికి ప్రకాశరావుకు ఘన నివాళి

## - 200 మంది మహిళలకు చీరలు పంపిణీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 24 :** స్థానిక 14వ డివిజన్‌లో వైద్య సేవలందించిన మారుతీ క్లినిక్ అధినేత డాక్టర్ సిరికి ప్రకాశరావు 31వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో పాటు పలువురు వైద్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రకాశరావు భార్య రవణమ్మ, కుమారుడు డాక్టర్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో 200 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అక్షయ సొసైటీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ లంక సత్యనారాయణ, రమేష్ చెస్ట్ హాస్పిటల్ అధినేత డాక్టర్ రమేష్ పాల్గొన్నారు. డాక్టర్ ప్రకాష్ రావు చేసిన సేవలను కొనియాడుతూ పలువురు ప్రసంగించారు. పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండి 24 గంటలు వైద్యం అందించే వారని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు వారి కుమారుడు అజయ్‌కుమార్ కూడా అదే బాటలో పయనిస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ సందీప్, డాక్టర్ శాంతి, శిరికి అక్కునాయుడు, దత్తి సుజాత, అల్లు కనకరత్నం, హేమలత, ధనేష్, శేషుబాబు, సాయిరామ్, ఈతలపాటి రవి, రాజ్‌కుమార్, ప్రతాప్, నాగేశ్వరరావు, లక్ష్మి, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ఆలయ

# నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 24 :** ఏడు వారాల వెంకన్న గా పేరు పొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ నిత్య అన్నదాన పథకానికి సఖినేటిపల్లి మండలం అంతర్వేది కి చెందిన బెల్లంకొండ నాగమల్లేశ్వరరావు, భానుకళ దంపతులు రూ లక్ష 116 విరాళాలం చైర్మన్ ముదునూరి వెంకటరాజు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు లకు అందజేశారు. దాతలకు ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి చిత్రపటం చేశారు.

## సత్యనారాయణ స్వామి దేవస్థానం

# పాలక మండలి ప్రమాణ స్వీకారం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 24:** స్థానిక ఆర్యాపురంలో వేంచేసియున్న ఉన్న శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఉదయం 11.23 గంటలకు ఆత్మీయులు, కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరిగింది. ఆలయ ఇనస్పెక్టర్ రామలింగేశ్వరరావు పాలక మండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. పాలక మండలి ప్రమాణ స్వీకారం అనంతరం డైరెక్టర్లు అందరూ చైర్మన్‌గా మళ్ల వెంకటరాజును ఎన్నుకున్నారు. చైర్మన్ వెంకట్రాజు, డైరెక్టర్లుగా కోలా రామచంద్రరావు, పెండ్యాల ఉమామహేష్, నక్కెళ్ళ హరిప్రసాద్, వంజరపు శంకర్, సేలం సత్యనారాయణ, పాణింగిపల్లి సత్య శ్రీనివాసచార్యులు, తంగేళ్ల పద్మావతి, ఉప్పులూరి సూర్యకుమారి, కల్లూరి సూర్య నాగ వెంకట అన్నపూర్ణ, అరవ సువర్చల సంతోషి, కుప్పల రామేశ్వరి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాజమండ్రి సిటీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు, తెలుగు యువత నాయకులు నక్కా దేవి వరప్రసాద్ తదితరులు హాజరై పాలక మండలికి శుభాకాంక్షలు తెలియజేశారు. పాలకమండలి సభ్యులుగా నియమితులైన ప్రతి ఒక్కరు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నగరంలోని సత్యనారాయణ స్వామి దేవస్థానం అంటే ఎంతో ప్రసిద్ధి చెందిందని ఈ ఆలయంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి చాలా మంది వివాహ కార్యక్రమాలు జరిపించుకుంటారని తెలిపారు. దానికి తగినట్టుగా ఏర్పాట్లు కల్పించే విషయంలో పాలక మండలి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మద్రి దుర్గా శ్రీనివాస్, నాయకులు జక్కంపూడి అర్జున్, ఉప్పులూరి జానకి రామయ్య, సింహాద్రి కోటిలింగేశ్వరరావు, సింహాద్రి సతీష్, వానపల్లి శ్రీనివాస్, జీ కొండబాబు, అప్పలరాజు, కేవీ శ్రీనివాస్, బీజేపీ నాయకులు కాలెపు సత్య సాయిరాం, తంగెళ్ల శ్రీనివాస్, గార్లపాటి సూర్యనారాయణ, పులి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ.17.4 లక్షల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం (మనసులో మాట)అక్టోబర్ 24:** నియోజకవర్గంలో వివిధ కారణాలతో అనారోగ్యం పాలైన వారి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన(సీఎంఆర్ఎఫ్) చెక్‌లను శుక్రవారం రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ స్థానిక క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. మొత్తం 19 మంది లబ్ధిదారులకు రూ.17 లక్షల 40 వేల 308 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం,టీడీపీ పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కె గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్ , మాజీ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, కంచుమర్తి బాబురావు, వైట్ల సూర్య ప్రకాష్, విత్తనాల వెంకటరమణ, వనుం వీరబ్రహ్మం, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



### పాఠశాలలో ఆధార్ కేంద్రాలను
# సద్వినియోగం చేసుకోండి
### -డీఐ బీ దిలీప్ కుమార్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 24:** ఆధార్ బయోమెట్రిక్ పెండింగ్ ఉన్న విద్యార్థుల కోసం పాఠశాలలోనే ఆధార్ క్యాంపు లు ఏర్పాటు చేసినట్టు అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్ తెలిపారు. స్థానిక జేఎన్ రోడ్ లో గల రూట్స్ స్కూల్ లో ఆధార్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.రాష్ట్ర గ్రామ సచివాలయం, వార్డ్ సచివాలయం డైరెక్టర్, రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 23 నుంచి 31వ తేదీ వరకు ఎంపిక చేయబడిన స్కూల్స్, కాలేజీలలో (05- 17 వయస్సు గల వారికి) సచివాలయ సిబ్బందిచే ఆధార్ ప్రత్యేక క్యాంప్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉచితంగా బయోమెట్రిక్ అప్డేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ పాఠశాలలో ఆధార్ బయోమెట్రిక్ పెండింగ్ ఉన్న విద్యార్థుల లిస్ట్ తీసుకుని, తల్లిదండ్రులకు తెలియజేసి నూరు శాతం బయో మెట్రిక్ పూర్తి చేయించాలన్నారు.

### తుని హాస్టల్ ఘటన పై
# సమగ్ర విచారణ జరిపించాలి
### హాస్టల్ లో సమస్యలు పరిష్కారం చేసి, మెరుగైన సౌకర్యాలు కల్పించాలి



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 24:** కాకినాడ జిల్లా తుని మండలం తుని పట్టణంలో ఆంధ్రప్రదేశ్ గురుకులం పాఠశాల ఘటన పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, హాస్టల్ లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగ సూరిబాబు డిమాండ్ చేశారు. తుని హాస్టల్ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి పూర్తి దర్యాప్తు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గురుకుల విద్యాలయం లో సుమారు 473 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు.. వీరికి ఒక ప్రిన్సిపాల్ ముగ్గురు టీచర్లు, ఒక స్టాఫ్ నర్స్ పర్మినెంట్ పోస్టులు ఉన్నారని చెప్పారు. . మిగిలిన 22 పోస్టులు సీఆర్టీలో రెండు, గెస్ట్ లో 10, ఐఎంజీలో 10 పోస్టులతో ఈ పాఠశాల నడుస్తుందని వివరించారు. ఈ పాఠశాలలో 473 మంది పిల్లలకు కేవలం 10 రూములు మాత్రమే ఉన్నయని, ఒక్కొక్క రూములో 80 మంది చొప్పున నాలుగు రూముల్లోవారు సర్దు కుంటున్నారని ఆయన చెప్పారు., మిగిలిన విద్యార్థులు చాలీచాలని చోటు లో ఒకే రూమ్లో అక్కడే క్లాసులు అక్కడే పడుకునే పరిస్థితి హాస్టల్ లో ఉందన్నారు. ఈ పాఠశాలకు హాస్టల్ ఉంది కానీ కనీసం విద్యార్థులకు ఆటస్థలం కూడా లేదని విమర్శించారు. ఇటువంటి పరిస్థితులు నడుస్తున్న ఈ హాస్టల్లో అమ్మాయిల హాస్టల్ అయినా కనీసం పర్మినెంట్ వాచ్మెన్ పోస్ట్ కూడా లేదన్నారు . ఉన్న గెస్ట్ ఔట్సోర్సింగ్ లో ఉన్నటువంటి స్టాఫ్ వాచ్మెన్ గా వ్యవహరిస్తున్నారు. దీనివలన ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని గంగ సూరిబాబు వ్యాఖ్యానించారు . అమ్మాయి ఇంజక్షన్ చేయించుకోవాలనే ఉద్దేశంతో వెళ్లడంతో ఈ ఘటన జరిగింది. అసలు హాస్టల్లో స్టాఫ్ నర్స్ ఉండగా ఆవిడ సెలవుల్లో ఉండడంతో అమ్మాయి బయటికి వెళ్లే అవకాశం వచ్చింది. అలా కాకుండా ప్రభుత్వమే స్టాఫ్ నర్స్ సెలవుల్లో ఉంటే అదనంగా స్థానిక సిహెచ్సి నుండి గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గాని కనీసం నర్సులు గానీ, ఏఎన్ఎం గాని అక్కడ బాధ్యతలు నిర్వర్తించి ఉంటే ఈ ఘటనకు అవకాశం ఉండకం పోనన్నారు . హాస్టల్ కు గ్రౌండ్ సౌకర్యం లేదు, హాస్టల్ కు పక్కన ఉన్నటువంటి స్థలం కేటాయింపు కోసం అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న నేటికీ జిల్లా అధికారులు లకు స్థలం కేటాయించుకోవడంతో గురుకులం పాఠశాల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటుంది. హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలను కోరుతూ భారత విద్యార్థి ప్రదర్శన ఎస్ఎఫ్ఐ ఇప్పటికే అనేక దపాలుగా జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన కనీసం అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ఇటువంటి ఘటంలో జరుగుతున్నాయని విమర్శించారు. హాస్టల్లో ఉన్న సమస్యల్ని గతంలో జరిగినప్పుడు అధికారులు హడావుడి చేయడం తప్ప, అధికారులు నిరంతరం హాస్టల్ పర్యవేక్షణ చేయడం లేకపోవడం లోపం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పగడాల.సత్యం,పి.జైరామ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఇలాంటి గురుకుల పాఠశాలలో ఏ విధంగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు మాకు ఎటువంటి సౌకర్యాలు ఉన్నాయి ఇంకా ఏ సౌకర్యాలు ఏర్పాటు చేయాలి ఇలాంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టవచ్చు అనే అంశాలను పరిగణలోకి తీసుకొని జిల్లాలో ఉన్న అన్ని గురుకుల పాఠశాలలో కనీసం వారానికి ఒక రోజైనా పర్యటించి పర్యవేక్షిస్తే విద్యార్థులు విద్యను అభ్యసించడంతోపాటు వారి అవసరాలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లవచ్చునని ఎన్ని పోరాటాలు చేసిన అధికారులకు నిమ్మకు నీరు ఇచ్చినట్లుగానే వ్యవహరిస్తున్నారని ఈ సందర్భంగా ఆక్షేపించారు

### కోనసీమ వ్యాప్తంగా రెండు రోజుల నుండి
# దంచి కొడుతున్న వాన
### లోతట్టు ప్రాంతాలు జలమయం - స్తంభించిన జనజీవనం





**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 24:** ఉపరితల ఆవర్తనతో రెండు రోజుల నుండి కోనసీమ వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తుంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో జనజీవనం స్తంభించింది .ఉదయం నుండి రాత్రి వరకు ఎడతెరపి లేని వర్షం కురవడం తో వాగులు వంకలు పొంగిపొర్లి ప్రవహిసు న్నాయి. ప్రజలు ఇల్లకే పరిమితమైయ్యారు. చిరు వ్యాపారులు వర్షం వలన తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. గ్రామాల్లో వర్షపు నీటితో రోడ్లు జలమయమై ఇంటి చుట్టూ నీరు చేరడంతో అనేక అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో అధిక వర్షాలు వచ్చిన నీరు ఎటు కదలలక గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వరిచేలు పొట్టదశలో ఉండటంతో నీటి మునిగిన వరిచేలలో నీరు మురుగు కాలువలనుండి దిగువకు వెళ్ళే పరిస్థితులు ఉన్నా ప్రస్తుతం భారీ వర్షాలకు పొంగిపొర్లడంతో దిగువ ప్రాంతాలకు నీరు వెళ్లకుండా ప్రస్తుతం నిలకడగా ఉంది.దీంతో వరిచేలలో నీరు నిలిచిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా రెండు రోజులు పాటు కోనసీమ వ్యాప్తంగా భారీ వర్షపాతం నమోదు అవుతుందని వాతావరణ అధికారులు హెచ్చరికల నేపథ్యంలో ప్రజల ఆందోళన చెందుతున్నారు. రైతులు కోనసీమ వ్యాప్తంగా 13 18 వరి వంగడం వేయడంతో ఇవి తుఫానుకు తట్టుకునే స్వభావం ఉండటం వలన కొంతవరకు రైతులు ఇబ్బందులు లేకుండా ఉండగా స్వర్ణ ,సంపద లాంటి వరి వంగడాలు సాగు చేస్తున్న రైతులకు ఈ భారీ వర్షాలు వలన తీవ్ర నష్టం జరిగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రెండు రోజుల నుండి ఏకధాటిగా కురిసిన వర్షాలకు ఏ పని లేకుండా ఇంటికే పరిమితమైన గ్రామస్తులు మరో రెండు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరికలు నేపథ్యంలో గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పాడి రైతులు పశువులకు పశుగ్రాసనం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# ఆహార పదార్థాలు కల్తీలపై స్పెషల్ డ్రైవ్
### - జెసి టి నిశాంతి తనిఖీలు -





**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 24:** కోనసీమ జిల్లాలో ఇటీవల ఆహార పదార్థాల కల్తీపై ఫిర్యాదులు నమోదవుతున్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఆహార పదార్థాల కల్తీ, భద్రతపై స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి వెల్లడించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఆహార భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి ,దసరా దీపావళి సందర్భాలలో పలు ఫిర్యాదులు ఆహార కలుషితంపై అందాయని వీటిని దృష్టిలో ఉంచుకొని కాకినాడ, రాజమండ్రి ,ఆహార భద్రతా అధికారులను స్థానికంగా డిప్యూటేషన్ పై నియమించి స్పెషల్ డ్రైవ్లు ఆహార భద్రత, తూనికలు కొలతల శాఖల అధికారులు పోలీసు అధికారుల సమన్వయంతో నిర్వహించను న్నట్లు తెలిపారు. ఆహార విక్ర యించే హోటల్ దుకాణాలను నిబంధన మేరకు తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు అతిక్రమించిన వారినపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. కల్తీ, కాలం చెల్లిన ఆహార పదార్థాలు ఫ్రిజ్లో నిలువచేసిన హానికర పదార్థాల విక్రయంపై జరిమానాలు శిక్షలు వంటి తీవ్రమైన చర్యలు ఉంటా యన్నారు. ప్రజారోగ్యం అనేది చాలా కీలకమైన అంశమని ఆమె స్పష్టం చేశారు. అదేవి ధంగా పాల ఉత్పత్తి డైరీలు హోటల్లు క్రమంగా తనిఖీ చేసి కల్తీకి ఆస్కారం లేకుండా పటి ష్టమైన చర్యలను గైకొనా లన్నా రు. ప్రతి అంశాన్ని నిర్దేశిత ప్రామాణికంగా అన్ని అనుమతు లతో నిర్వహిస్తున్నది లేనిది తనిఖీ చేయాలన్నారు. ఆహార పదార్థాలలో కల్తీ నీ నిరోధించడానికి అధికారులు సమన్వయం వహించాలన్నారు. వినియో గదారుల ఆరోగ్య రక్షణ ధ్యేయంగా మార్కెట్లో లభించే ఆహార పదార్థాలు పాలు, నూనెలు, మసాలా పదార్థాలు, స్వీట్లు, పానీయాలు మొదలైనవి నాణ్యత ప్రమాణాలకు అను గుణంగా ఉన్నాయా లేదా తనిఖీ చేయాలన్నారు.కల్తీ, మానవ ఆరోగ్యానికి హానికరమైన పదార్థాల వినియోగాన్ని గుర్తించి కఠిన చర్యలు గైకొనాలన్నారు.

ఆహార భద్రత చట్టాల అమ లును పూర్తిగా పర్య వేక్షించాలని ఆదేశించారు.ఫుడ్ సేఫ్టీ అధి కారుల బృందాలు మార్కెట్లలో, హోటళ్లలో, స్వీట్స్ షాపు ల్లో, తయారీ యూనిట్లలో అక స్మాత్తుగా తనిఖీలు నిర్వహిస్తూ పదార్థాలు తయారీ వద్ద అగ్నిమాపక పరికరాలు హైజిన్ వాతా వరణ పరిస్థితులు ఉన్నాయో లేదో పరిశీలిం చాలన్నారు.అనుమానాస్పద పదార్థాల శ్యాంపిల్స్ సేకరించి, ప్రయోగశాలలలో పరీక్షలు నిర్వహించాలన్నా రు.కల్తీ నిర్ధారితమైతే సంబంధిత వ్యాపారులపై జరిమానాలు, లైసెన్స్ రద్దు, కేసులు చేయాలన్నారు..ప్యాకేజ్డ్ ఆహారంపై %ఖీూూూ×% లైసెన్స్ నంబర్ ఉందో లేదో తనిఖీ చేయాలన్నారు. పండుగల సీజన్లు సంక్రాంతి దీపావళి, దసరా సంద ర్భాలలో మిఠాయి లు, పానీయాలు మొదలైన వాటిలో కల్తీ ఎక్కువగా జరుగుతుందని, ఆ సమ యంలో ఈ డ్రైవ్లు అత్యంత అవసరమన్నారు

ఈ తనిఖీలు నిర్వహించడమనేది ప్రజా ఆరోగ్య రక్షణకై కీలకమైన చర్యగా ఆమె అభివర్ణించారు. ఆహార ఉత్పత్తి నిల్వ విక్రయ కేంద్రాలలో ఉన్న భద్రత ప్రమాణాలు స్వయంగా తనిఖీ చేయాలన్నారు. స్పెషల్ డ్రైవ్ నోడల్ అధికారి ,జిల్లా పౌరసరఫరాల అధికారి కడప ఉదయభాస్కర్ ప్రసంగిస్తూ ఆహార పదార్థాలు తయారు చేసే చోట్ల పరిశుభ్రత అంశాల పట్ల మిగిలిపోయిన ఆహార వ్యర్థాలు డ్రైన్లలో వేయకుండా సైంటిఫిక్ గా డిస్పో జల్ సక్ర మంగా జరుగుతున్నది లేనిది వంటి అంశాలపై తనిఖీలలో పర్యవేక్షిం చాలని ఆదేశించారు. టీ కప్పు లు ఆహార పదార్థాలు పార్సిలలో హానికర ప్లాస్టిక్ వినియోగానికి చెక్ పెట్టేలా ప్రత్యామ్నాయ పర్యావరణహిత క్యారీ బ్యా గులు ఉత్పత్తి చేసే సంస్థలను ప్రోత్సహించి ఆ యొక్క ఉత్పత్తులను ఆచరణల్లోకి తెచ్చే దిశగా యోచన చేయాలని ఆదేశించారు. డిఆర్ఓ కే మాధవి మాట్లాడుతూ అధికారులతో జాయింట్ తనిఖీ టీములను ఏర్పాటు చేసి షెడ్యూల్ ను ప్రకటించ డం జరుగుతుందని ఆ ప్రకారం స్పెషల్ డ్రైవ్ జాయింట్ తనిఖీలు నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో తూనికలు కొలతలు శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ విశ్వేశ్వరరావు జిల్లా ఆహార భద్రత అధి కారి వై రామయ్య అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జిఏబి నందాజి (కాకినాడ) డిపిఓ పోలీస్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ముంపులో 682 ఎకరాల వరి పంట..
### ప్రాథమిక అంచనా వేసిన వ్యవసాయ శాఖ - నష్ట నివారణ కు సూచనలు

**కపిలేశ్వరపురం (మనసులో మాట) అక్టోబర్ 24** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావం తో మండలం లో సుమారు 682 ఎకరాల వరిపంట నేలకొరిగిందనీ మండల వ్యవసాయ అధికారి బలుసు రవి వ్యవసాయ సిబ్బంది సాయం తో ప్రాథమిక అంచనా వేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. మండలం లోని గ్రామాల్లో తుఫాను, ఈదురు గాలులు,వర్షాల వల్ల వ్యవసాయ క్షేత్రాల్లో దెబ్బతిన్న వరి పంటలు పాడవకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పంట నష్టాన్ని తగ్గించవచ్చని, కోతకి సిద్ధంగా ఉన్న వరి కోత దశలో ఉన్న పంటలను వర్షాలకు ముందు కోయరాదనీ,అలాగే ఇప్పటికే కోసిన పంట పూర్తిగా ఆరని పంట పనలను కుప్పలు గా వేసేటప్పుడు ఎకరాకు 25 కిలోల ఉప్పును



పనలపై చల్లుకుంటూ కుప్ప వేసుకోవడం వల్ల నష్టాన్ని నివారించుకోవచ్చన్నారు.కోత కోసి పొలంలో ఉన్న పనలు వర్షానికి తడిచినట్లైతే గింజ మొలకెత్తకుండా ఉండడానికి 5% ఉప్పు ద్రావణాన్ని పనలపై పడేవిధంగా పిచికారీ చేయాలి. ఒక వేళ పొలం లో నీరు నిలిచి ఉన్నట్లయితే పనలను గట్ల పైకి తెచ్చుకొని విడగొట్టి ఉప్పు ద్రావణం చల్లుకోవాలి. వర్షాలు తగ్గి ఎండ రాగానే పనలను తిరగేసి ఎండబెట్టి నూర్చుకోవాలి.

కల్లాల మీద ఉన్న ధాన్యాన్ని వర్షానికి తడవకుండా భద్రపరుచుకోవాలి. నూర్చిన ధాన్యం 2-3 రోజులు ఎండ బెట్టడానికి వీలు కాకపోతే కుప్పలలో గింజ మొలకెత్తడమే కాక రంగు మారి పాడవుతుందన్నారు. వర్షాలు తగ్గే వరకూ పంట కోతలు నిలుపుదల చేయాలని రవి రైతులకు సూచించారు.



### కాట్రావులపల్లిలో 26న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు
# ప్రవచన కార్యక్రమం

**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 24...** ఈనెల 26వ తేదీ ఆదివారం సాయంత్రం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో అఖిలభారత అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో జరగనున్న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అర్చక పురోహిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి అయ్యప్ప కోరారు.ఈ సందర్భంగా కాట్రావులపల్లి గ్రామంలో నిర్వాహకులు శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రహ్మశ్రీ ఇంద్రగంటి సత్యం గురువు (కాశీ) ఆశీస్సులతో కాట్రావులపల్లి గ్రామంలోని హై స్కూల్ రోడ్లో ఏలేటి బొజ్జయ్య (లేటు) సన్నిధానం, చలివేంద్రం ఎదురుగా ఉన్న గ్రౌండ్లో చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమానికి భారీ స్థాయిలో 5000 మంది భక్తులు హాజరయ్యేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.కాట్రావులపల్లి పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చే భక్తుల రద్దీకి అనుగుణంగా పాసులు(ఉచితంగా) సమకూర్చడం జరిగిందన్నారు. పాస్ ఉన్నవారిని లోపలకి అనుమతించడం జరుగుతుందన్నారు.అయ్యప్ప భక్తులు ,సాయి మాల ధారణ చేసిన భక్తులు శివ మాల ధారణ చేసిన భక్తులు, సాధారణ భక్తులు మహిళలు హాజరై చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలను భక్తిశ్రద్ధలతో తిలకించాలని కోరారు.కార్యక్రమంలో నిర్వాహకులు, గిడియాల సూరిబాబు, యడ్లపల్లి రమేష్, సముద్ర ఫ్లెక్స్ గణేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### గోదావరి బాలోత్సవం
# తాత్కాలికంగా వాయిదా..
- వర్షాల కారణంగా..
- వెల్లడించిన ఆర్గనైజింగ్ సెక్రటరీ తులసి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 24:** రాజమహేంద్రవరం ఎస్కేవీటీ డిగ్రీ కళాశాలలో ఈ నెల 25, 26 తేదీల్లో జరగాల్సిన గోదావరి బాలోత్సవం మూడవ పిల్లల పండుగ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్టు ఆర్గన్మెజింగ్ సెక్రటరీ పీ తులసి వెల్లడించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఇంకా కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఏర్పాట్లు చేయడానికి పరిస్థితులు అనుకూలించడం లేదని తెలిపారు. 'ది రాజమండ్రి ప్రెస్క్లబ్'లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చాలా మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని వివరించారు. మరొక మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతున్నారని, ఎస్కేవీటీ కళాశాల మైదానం కూడా నీటిలో మునిగిపోయిందని, దీని వల్ల ఏర్పాట్లకి ప్రతిబంధకాలు ఎదురవుతున్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని నిర్వహణ కమిటీ సమావేశమై తాత్కాలికంగా వాయిదా వేయడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇలా వర్షాలు కురవడం వల్ల పిల్లలని తీసుకుని రావడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కూడా ఇబ్బంది ఎదురవుతుందని, తమకు కూడా కార్యక్రమానికి వచ్చే వారికి అవసరమైన సౌకర్యాల కల్పన సాధ్యం కాదనే ఉద్దేశ్యంతో వాయిదా వేశామని తెలిపారు. మళ్లీ ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే వెల్లడిస్తామన్నారు. పాఠశాలల యాజమాన్యాలకు వాయిదా వేసిన విషయాన్ని తెలియజేస్తున్నామని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కూడా పరిస్థితిని అర్థం చేసుకోవాలని తులసి కోరారు. కార్యక్రమం వాయిదా పడిన నేపథ్యంలో రిజిస్ట్రేషన్ కి కూడా ఇంకా గడువు ఇస్తున్నామని, బాలోత్సవంలో పాల్గొనాలనే ఆసక్తి ఉండి ఇప్పటి వరకు ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకోలేని స్కూల్స్ ఏమైనా ఉంటే దరఖాస్తులు పంపించవచ్చు అన్నారు. అలాగే స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా చేసుకునేందుకు అవకాశం కల్పించామని తులసి తెలిపారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి సాయిబాబు, ఉపాధ్యక్షురాలు ఐ నవీనకుమారి, ఆర్గన్మెజింగ్ కమిటీ సభ్యులు రవీంద్ర, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇర్రిపాకలో ప్రజాదర్బార్
### నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 24:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం ఆవరణలో ప్రజల నుంచి శుక్రవారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వినతులు స్వీకరించారు. ఈ వినతుల పై తక్షణం స్పందిస్తూ అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. జగ్గంపేట గ్రామానికి చెందిన వి రిషిత కైట్ విద్యాసంస్థల్లో బీటెక్ సి ఎస్ ఈ(ఏఐడి) బ్యాచ్ నందు అడ్మిషన్ కు అప్లై చేసుకుంది. అని ఈ అమ్మాయి ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉందని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అమరావతిలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ లో అర్జీ సమర్పించిందని మంత్రి లోకేష్ నాకు ఎండార్స్ చేయడం జరిగిందని వెంటనే ఈ అమ్మాయికి ఫీజు తగ్గించాలని చైర్మన్ పోతుల విశ్వం కు లెటర్ రాసి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ. రోడ్లు, కాలువల నిర్మాణం వంటి కనీస వసతులపై అధికంగా విజ్ఞప్తులు వస్తున్నాయని, గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కనీస వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భారత్, జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, మణికర్ణిక యువజన సంఘం అధ్యక్షురాలు గున్నాబత్తుల అనూష కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఎక్స్ప్రెస్ ట్రైన్లు నిలుపుదలపై డిఆర్ఎం, మంత్రి కందుల దుర్గేష్ స్పందన

**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్ 24..** నిడదవోలు అమృత్ భారత్ రైల్వే స్టేషన్ కి జన్మ భూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ ఇవ్వాల్సిందే రైల్వే డి ఆర్.ఎం తో నిడదవోలు నియోజక వర్గం శాసన సభ్యులు. రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. చిరకాలంగా నిడదవోలు ప్రజలు కోరుకుంటున్నా జన్మ భూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ నిడదవోలు కాకుండా అనపర్తి కి హాల్ట్ ఇస్తున్నట్లు ఎంపీ దగ్గుపాటి పురంధరేశ్వరి ప్రకటించటంతో నిడదవోలు ప్రజలు పట్టణ ప్రజల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. దీనికి స్పందించిన మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఉదయం ఫోన్లో డివిజనల్ రైల్వే అధికారి మోహిత్ సొనాకియా (డి.ఆర్.ఎం/బి.జెడ్. ఎ) తో మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జన్మ భూమి, ఎల్. టి . టి ఎక్స్ప్రెస్, కోకినాడా ఎక్స్ప్రెస్ లకు హాల్ట్ కల్పించాలని,రద్దు చేసిన రాజమండ్రి నరసాపురం పాసింజర్ ట్రైన్స్ పునరుద్ధరణ చెయ్యాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ చాలా ప్రాముఖ్యం కలిగిన నిడదవోలు జంక్షన్ లో జన్మ భూమి ఎక్స్ప్రెస్ కు హాల్ట్ ఇవ్వాలని డి.ఆర్.ఎం.కి చెప్పినట్లు ఆయన సానుకూలంగా స్పందించినట్లు మంత్రి తెలిపారు. జువ్వల రాంబాబు కె .గోపి లు వినతి పత్రాన్ని అందించారు.

## వ్యక్తికి పాముకాటు



**ముమ్మిడివరం (మనసులో మాట) అక్టోబరు 24:** డా. బీ.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం లంకాఫ్ ఠానేలంక గ్రామానికి చెందిన పొద్దోకు అబ్బులు శుక్రవారం పాముకాటుకు గురయ్యాడు. గోదావరి నదీపాయ దాటి పశువులను మేపడానికి వెళ్లిన అబ్బులు పాముకాటుకు గురై ఆ విషయాన్ని గ్రామస్తు లకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో గ్రామస్తులు 108 వాహనం ద్వారా అతన్ని ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అబ్బులు ప్రస్తుతం ముమ్మిడి వరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## ఆదిత్య లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్




**గండేపల్లి (మనసులో మాట) అక్టోబర్ 24..** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలోఎఫ్ పిజిఎ డిజైన్ ల్యాబొరేటరీ ప్రారంభోత్సవం అనంతరం అల్టేరా యొక్క ఎఫ్ పిజిఎ డిజైన్ పై రెండు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించబడిందని డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బెంగళూరుకు చెందిన ఇంటెల్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ మరియు కంట్రీ సేల్స్ మేనేజర్ మనోజ్ గోపాలన్ నాయర్ హాజరయ్యారు.తదుపరి సాంకేతిక సెషన్ ప్రముఖ వనరుల వ్యక్తులచే నిర్వహించబడ్డాయి. వాటిలో బిట్స్ హైదరాబాద్ నుండి డా. అనఖి హసరికా వేగవంతమైన ఇంటెలిజెన్స్ రియల్-టైం ఏ1 అనువర్తనాల కోసం రీకాన్ఫిగరబుల్ హార్డ్‌వేర్ అనే అంశంపై ప్రసంగించారు. మరియు అల్టేరా ఇండియా యూనివర్సిటీ ప్రోగ్రాం అంబాసిడర్,సాఫ్ట్వేర్ ఎనేబ్లింగ్ %ఽ% ఆప్టిమైజేషన్ ఇంజనీర్ పద్మనాభన్ కె డిజిటల్ సిస్టం డిజైన్ అల్ట్రా ఎఫ్ పిజిఎ మరియు ఎస్ఓసి ఎఫ్ పిజి ఏఎస్ ఉపయోగించి అనే సెషన్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్-చాన్సలర్ డా ఎం బి శ్రీనివాస్,ప్రో వైస్-చాన్సలర్ డా ఏ రమేష్,అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరయ్యారు.

# స్థిరమైన సాంకేతిక అభివృద్ధికి సెన్సార్లు కీలకం

### - వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ




**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 24:** ప్రస్తుత ప్రపంచం గ్లోబల్ వార్మింగ్, కాలుష్యం వంటి అనేక పర్యావరణ సమస్యలను ఎదుర్కొంటోందని, ఈ తరుణంలో స్థిరమైన సాంకేతికతల అభివృద్ధికి సెన్సార్లు కీలక పాత్ర పోషిస్తాయని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఒక రోజు వర్క్ షాప్ ను నిర్వహించారు. శుక్రవారం యూనివర్సిటీ సెమినార్ హాల్లో "సెన్సార్లు ఇంటర్ఫేసింగ్ అండ్ ఇంటెగ్రేషన్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్" అనే అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై వర్క్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ స్థిరత్వాన్ని సాధించడంలో, వన్ హెల్త్‌కు మద్దతు ఇవ్వడంలో, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను నెరవేర్చడంలో సెన్సార్ల కీలక పాత్రపై దృష్టి పెడుతుందన్నారు. స్థిరమైన అభివృద్ధిని సాధించడంలో, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, యంత్ర అభ్యాసం, 5జీ కమ్యూనికేషన్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి సాంకేతికతలు పర్యవేక్షణ, నివారణ అనువర్తనాల కోసం ఉపయోగించబడ్డాయన్నారు. అయితే సెన్సార్లు ఈ తెలివైన, స్థిరమైన సాంకేతిక పురోగతికి ప్రాథమిక వెన్నెముకగా పనిచేస్తాయన్నారు. భౌతిక, రసాయన, జీవ సెన్సార్లుగా వర్గీకరించబడిన ఇవి దాదాపు అన్ని అప్లికేషన్ రంగాలను కలిగి ఉంటాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యాలను ఏకీకృతం చేయడం ద్వారా, ముందుగా శిక్షణ పొందిన యంత్ర అల్గోరిథంల ఆధారంగా ప్రతిస్పందించడానికి సెన్సార్లు అధికారం పొందుతాయన్నారు. ఈ ఒక రోజు వర్క్ షాప్ రసాయన, బయో-మెడికల్, జియో-ఫిజికల్ వంటి వైవిధ్యభరితమైన అనువర్తనాల కోసం వివిధ రంగాలలో సెన్సార్ల సామర్థ్యాన్ని పరిశీలిస్తుందన్నారు. మానవ వనరుల అవసరాలను తగ్గించడం, సమాజ శ్రేయస్సు కోసం వనరుల సామర్థ్యం, స్థిరత్వాన్ని మెరుగుపరచడం ద్వారా వివిధ రంగాలలో స్మార్ట్, ఇంటెలిజెంట్ సెన్సింగ్ పరికరాలు పెద్ద ఎత్తున ఉపయోగపడుతున్నాయని అన్నారు. రిసోర్స్ పర్సన్స్ ఎన్ఐటీ వరంగల్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగం డాక్టర్ కేవెస్ రాజమోహన్, సీఎస్ఐఆర్ హైదరాబాద్ నుండి ఇన్స్ట్రుమెంటేషన్ విభాగం ఎయిర్‌బోర్న్, ఇంజనీరింగ్ జియోఫిజిక్స్ సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ హాజరై "సెన్సార్లు ఇంటర్ఫేసింగ్ అండ్ ఇంటెగ్రేషన్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్" పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందజేశారు. గ్రీన్ నానోటెక్నాలజీ, వ్యర్థాల నుండి సంపద మాడ్యూళ్ల ఏకీకరణతో మద్దతు ఇచ్చే సెన్సార్లలో స్థిరత్వాన్ని సాధించడానికి సవాళు ,, ప్రత్యామ్నాయ పరిష్కారాలను తెలియజేశారు. రెండు సాంకేతిక సెషన్‌లు స్థిరమైన అభివృద్ధి యొక్క కీలకమైన ప్రాముఖ్యతను, దానిని సాధించడంలో తెలివైన సెన్సార్ టెక్నాలజీలు పోషించే కీలక పాత్రను వివరించారు. సాంకేతిక పురోగతి యొక్క వేగవంతమైన వేగం వివిధ పర్యావరణ సవాళ్లకు దారితీసింది, కఠినమైన విధానాలు, వినూత్న పరిష్కారాలు అవసరం. ఏఐ తో సెన్సార్‌లను అనుసంధానించడం ద్వారా, కాంపాక్ట్, ఇంటెలిజెంట్ బయోసెన్సర్ మాడ్యూల్‌లు అభివృద్ధి చేయబడ్డాయని, శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంపొందించడం-మెరుగైన భవిష్యత్తు కోసం స్థిరత్వ లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. తర్వాత అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పీ వెంకటేశ్వరరావు, కన్వీనర్ జే హనుమంతు, కో కన్వీనర్లు డాక్టర్ డీ శ్రీనివాసరావు, డాక్టర్ డీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

### - ఆరోగ్యాన్ని మించిన సంపద లేదు
### - మెగా వైద్య శిబిరాన్ని ప్రారంబించిన మంత్రి వాసంశెట్టి సుభాష్




**రామచంద్రపురం(మనసులో మాట)అక్టోబర్ 24:** ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని, ప్రజారోగ్య పరి రక్షణకు కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలోని కె. గంగవరం మండల కేంద్రంలో శుక్రవారం పైప్ లైన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్, టి ట్రీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు జరిగే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి సుభాష్ ప్రారంభించారు. అనంతరం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పైప్‌లైన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, టీ ట్రీ హాస్పిటల్స్, ఫౌండేషన్ బెంగళూరు సంస్థలు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల ప్రతినిధులను మంత్రి అభినందించారు. ఎన్ని సంపదలు ఉన్నా ఆరోగ్యం లేకుంటే సమస్తం సూన్యమని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆశయంతో ఆరోగ్య రామచంద్రపురం లక్ష్యంగా పలు ఆరోగ్య సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ప్రభుత్వం వైద్య రంగ బలోపేతానికి కృషి చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు ఆశయం మేరకు తమ ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. సామాజిక సేవలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు పాల్గొని బీపీ, షుగర్, ఈఎన్టీ, స్త్రీ వ్యాధులు (గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ ), పురుషుల ప్రొస్టేట్ పరీక్షలు, కంటి పరీక్షలు (ఉచిత కళ్లజోళ్ల పంపిణీతో), దంత పరీక్షలు, ఫిజియోథెరపీ వంటి పలు వైద్య సేవలను అందించారు. అలాగే సి.బి.సి., ఈ.సి.జి., డిజిటల్ ఎక్స్%-%రే వంటి ఉచిత నిర్ధారణ పరీక్షలు మందుల పంపిణీ చేశారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పిల్ ఎండి అఖిల్ మల్హోత్రా, సీఈఓ ప్రదీప్ చౌహన్, హెడ్ కె.దివాకర్, ఏపీ హెడ్ సత్య శ్రీనివాస్, సీనియర్ జిఎం కే ప్రసాద్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులను మంత్రి సుభాష్, ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్ఞాపికలతో సత్కరించారు.

### ఒకవైపు మహిళలపై చేసే

# అత్యాచారాలకు ప్రతిఘటన

### మరోవైపు పల్స్ పోలియోతో సంరక్షణ.. - ఆదిత్య ఎన్ఎస్ఎస్ టీమ్ ర్యాలీలు







**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 24:** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కన ఉన్న ఆదిత్య డిగ్రీ కళాశాల, ఆదిత్య మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, ఆదిత్య యానిమేషన్ వింగ్, బిజినెస్ స్కూల్ ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు సంయుక్తంగా శుక్రవారం స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల నుండి రామాలయం సెంటర్ వరకు పోలీసు సిబ్బందితో కలిసి ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీని పోలీసు సిబ్బందితో కలిసి ప్రిన్సిపాల్ సీహెచ్ ఫణికుమార్ ప్రారంభించగా వైస్ ప్రిన్సిపాల్ ఎన్డీవీ ప్రసాద్ సహకరించారు. ఈ ర్యాలీలో 210 మంది ఆదిత్య వాలంటీర్లు పాల్గొన్నారు. 'మహిళల గౌరవం మన సంస్కృతికి ఆభరణం, రెస్పెక్ట్ ఉమెన్ ప్రొటెక్ట్ హ్యూమానిటీ, ఎంపవర్ ఉమెన్ - ఎంపవర్ ది నేషన్, ప్రొటెక్ట్ ఆర్ స్మైల్ ప్రొటెక్ట్ ద నేషన్స్ ప్రైడ్, స్త్రీలపై అత్యాచారాలు- అమానుషత్వం' వంటి అనేక నినాదాలతో దిక్కులు పిక్కటిల్లే విధంగా ఆదిత్య వాలంటీర్లు గళాలు మార్మోగాయి. అనంతరం పల్స్ పోలియో ఆవశ్యకతను వివరిస్తూ రామాలయం సెంటర్ నుండి ఆదిత్య డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. 'పోలియో చుక్కలు వాడండి అంగవైకల్యాన్ని జయించండి, పోలియో చుక్కలు వేయండి మీ బిడ్డను రక్షించుకోండి, పోలియో చుక్కలు వేయండి.. బిడ్డ భవిత కు క్షేమం కలిగించండి, పోలియో చుక్కలు వేస్తే బిడ్డ కాళ్లు చేతులకు అపాయం ఉండదు'. వంటి నినాదాలతో రోటరీ క్లబ్బుతో కలిసి ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు, డాక్టర్ బీహెచ్ వూ రమాదేవి, ప్రోగ్రాం ఆఫీసర్స్ పోలుకొండ సాయి, ఆకుల శిరీష, సీఆర్టీ లెక్చరర్స్ రామ్ కిషోర్, వీరాంజనేయులు, ఎన్ఎస్ఎస్ లీడర్స్ సూర్య, వినయ్, మనోజ్ మౌనిష్ పాల్గొన్నారు. ప్రతి రోజు రాజమండ్రి ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో ఏదో ఒక సామాజిక కార్యక్రమం చేస్తున్న ఆదిత్య ఎన్ఎస్ఎస్, యూత్ క్రెడిట్ క్రాస్ వాలంటీర్లను చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎన్ సుగుణా రెడ్డి అభినందించారు. సామాజికంగా స్పందించి తమ బాధ్యతను నిర్వర్తిస్తున్న రాజమహేంద్రవరం ఆదిత్య విద్యా సంస్థల ప్రోగ్రాం ఆఫీసర్స్ కృషిని కొనియాడారు. ఒకే రోజున రెండు కార్యక్రమాలు నిర్వహించగా.. ఈ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్న వాలంటీర్లను ప్రిన్సిపాల్స్ ఎస్కే ఎన్ రెహమాన్, ఎం చంద్రశేఖర్, డీ రామకృష్ణ లు అభినందించారు.



### రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్చుకోలేక

# వైసీపీ కుతంత్రాలు

### - నకిలీ మద్యం కుట్రల వెనక వైసీపీ పాపాలు
### - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 24:** రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్చుకోలేక వైసీపీ నేతలు కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, వైజాగ్‌కు గూగుల్ వస్తూ, అమరావతి నిర్మాణం శరవేగంగా కొనసాగుతుండటాన్ని చూసి వైసీపీ నేతలకు గుండెల్లో రైళు పరిగెత్తుతున్నాయి అన్నారు. ప్రజలను రెచ్చగొట్టడం, కులవైషమ్యాలు రగిలించడం, దుష్ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించడమే వైసీపీకి మిగిలిందని విమర్శించారు.

**అక్రమ మద్యం పాపాలు వైసీపీదే**

వైసీపీ హయాంలో నాసిరకం మద్యం వల్ల అనేక కుటుంబాలు నాశనమయ్యాయని గుర్తుచేశారు. రూ.3,500 కోట్ల అక్రమ మద్యం కేసుల్లో జగన్ అండ్ కో ఇరుక్కున్నారని, ఇప్పుడు నకిలీ మద్యం పేరుతో కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే మద్యం షాపుల కేటాయింపులు పారదర్శకంగా జరిగాయని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి నిరాధార ఆరోపణలు చేస్తూనే ఉన్నారని, చిల్లర మాటలకు నేను స్పందించను అని చెప్పారు. వైసీపీ నేతలకూ మద్యం షాపులు ఉన్నాయని, వారు కూడా అధిక ధరలకు మద్యం అమ్ముతున్నారని ఎద్దేవా చేశారు.

**నకిలీ మద్యం నిర్మూలనకు సురక్ష యాప్**

నకిలీ మద్యం నిర్మూలన కోసం ప్రభుత్వం 'సురక్ష' యాప్‌ను ప్రవేశపెట్టిందని వివరించారు. బాటిల్‌పై క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా మద్యం వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో యాప్ పనితీరును పరిశీలించినట్లు చెప్పారు.

**జగ్గిరెడ్డి వ్యాఖ్యలపై ఎద్దేవా**

తన హయాంలో జరిగిన అక్రమాలను మరిచిపోయి జగ్గిరెడ్డి మాట్లాడడం గురివింద గింజ సామెతలా ఉంది అని వ్యాఖ్యానించారు. ఇసుక, మద్యం అంటూ పాడిందే పాడరా పాచిపళ్ల పాట అన్నట్లుగా మాట్లాడుతున్నారు అని ఎద్దేవా చేశారు.

**అభివృద్ధిపైనే దృష్టి**

నియోజకవర్గ అభివృద్ధి, గ్రామాల అభ్యున్నతి, పారిశ్రామిక అభివృద్ధి, రోడ్ల నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను కలిసి పలు అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు వివరించారు.

ముఖ్యమంత్రి లొల్లలాకుల పునర్నిర్మాణానికి సహకరించనున్నారని, కొత్తపేట ఆర్డీవో కార్యాలయ కాంప్లెక్స్‌ను మార్కెట్ యార్డ్ స్థలంలో నిర్మించేందుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు. రావులపాలెం-వాడపల్లి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరు కోట్లు నిదులు మంజూరు చేసినట్లు తెలిపారు.

కొత్తపేట నియోజకవర్గ అభ్యున్నతికి దోహదం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపినట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రజల ఆకాంక్షల నెరవేర్పే మా లక్ష్యం అని పేర్కొన్నారు. వైసీపీ నేతల అసత్య ఆరోపణలు నిరాధారమని ఆయన ఖండించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా ఎన్డీయే కూటమి విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, కంఠంశెట్టి శ్రీనివాస్, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, ముత్యాల బాబ్జి, పాలింగి రవిచంద్ర, గనిశెట్టి వీరేష్, పల్లి కుమార్ రాజా, యల్లమెల్లి జగన్మోహన్, మేడపాటి కాసురెడ్డి, చిన్నం శ్రీనివాస్ రెడ్డి, గుబ్బల వెంకటరమణ, వాసంశెట్టి సత్యనారాయణ, తమ్మన సాయిప్రసాద్, కోట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు బస్సు దగ్ధమైన ప్రమాదంపై కొత్తపేట ఎమ్మెల్యే బండారు దిగ్భ్రాంతి

**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 24:** కర్నూలు వద్ద ప్రైవేట్ బస్సు దగ్ధమైన ప్రమాదంపై కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో రావులపాలెంకు చెందిన కొవ్వూరు శ్రీనివాస్ రెడ్డి (39)వ్యక్తి మరణించడంపై సానుభూతి తెలిపారు. గాయపడిన వ్యక్తి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# టెన్త్ లో ఉత్తమ ఫలితాలు రావాలి

### - విద్యార్థులు కష్టపడి చదివితే ఇది సాధ్యమే
### - తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
### - జీపీఆర్ హైస్కూల్లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మత్సేటి..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 24:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలంటే విద్యార్థులలో ఆందోళన, భయం లేకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని స్థానిక జీపీఆర్ ఉన్నత పాఠశాల కమిటీ ఎక్స్ అఫీషియో సభ్యుడు మత్సేటి శివ సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం జీపీఆర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులతో ఆ పాఠశాల హెచ్ఎం నరసింహారెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ పితాని రాజు, వైస్ చైర్మన్ పల్లెడ నాయుడు సంయుక్త ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే సంవత్సరం మార్చి నెలలో నిర్వహించబోయే 10వ తరగతి పరీక్షలకు తల్లిదండ్రులు ఏ విధంగా పిల్లలతో మెలగాలి, వారి ఉన్నతమైన భవిష్యత్తుకు తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పై తీసుకోవాల్సిన శ్రద్ధ, జాగ్రత్తలపై ఈ సమీక్షా సమావేశంలో పలువురు అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్కూల్ కమిటీ ఎక్స్ అఫీషియో సభ్యుడు మత్సేటి శివ సత్య ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకి టెట్ టెన్షన్

## - సర్వీస్ పూర్తయ్యాక టెట్ నిబంధన న్యాయమేనా?
## - భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ సంఘాలు



**ముమ్మిడివరం (మనసులో మాట)** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రభుత్వ, మండల, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, పాఠశాలల్లో ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 5400 వరకూ ప్రాథమిక, ప్రాధమికొన్నత, ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. సుమారుగా 10 వేల మంది వరకూ టెట్ ను ఎదుర్కోవలసిన అవసరం ఉంటుంది. ఎంకి పెళ్లి సుబ్బి.. చందంగా ఉంది ప్రభుత్వ టీచర్ల పరిస్థితి. టెట్ అంశంపై సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం టీచర్లు ప్రస్తుతం సర్వీస్ కొనసాగించాలన్నా, ఉద్యోగోన్నతి పొందాలన్నా టెట్ ఉత్తీర్ణత సాధించాల్సిందేనని కోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పుతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో టీచర్లలో ఆందోళన నెలకొంది. ఎప్పుడో 20, 25 ఏళ్ల కిందట ఉపాధ్యాయులుగా ఎంపికై ఈ వయస్సులో టెట్ రాసి ఉత్తీర్ణత సాధించడం సాధ్యమవుతుందా ? అని ప్రశ్నిస్తున్నారు? టెట్ నిర్వహణపై కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తుండటంతో ఉపాధ్యాయులు టెన్షన్‌కు లోనవుతున్నారు. టెట్ పై టీచర్లలో నెలకొన్న ఆందోళన చెందుతున్నారు

విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి కొన్ని మార్పులు చేపట్టారు. విద్యార్హతలతో పాటు వృత్తి సామర్థ్యాలను పరీక్షించి నాణ్యమైన అభ్యర్థులను ఎంపిక చేయాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను ప్రవేశ పెట్టారు. సర్కారు బడుల్లో బోధించే టీచర్లకు టెట్ తప్పనిసరిగా అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు జిల్లా లో పనిచేస్తున్న టీచర్లలో కలవర పరుస్తోంది. పిల్లలకు పాఠాలు బోధించి పరీక్షలు నిర్వహించే గురువులకే ఇప్పుడు పరీక్ష పాస్ కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. టెట్ తప్పనిసరి చేయడంతో పాటు పైగా రెండేళ్లలోపు పాస్ కావాల్సిందేనంటూ నిబంధన విధించడం సీనియర్ టీచర్లలో ఆందోళన నెలకొంది. కూటమి ప్రభుత్వం టెట్ పరీక్ష నోటిఫికేషన్ తెర పైకి తీసుకురావడంతో డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ని 5,135 మంది టీచర్లు పెదవి విరుస్తున్నారు.

**2010కి ముందు టీచర్లు టెట్ రాయాల్సిందే:**

జిల్లాలో 2010 వ సంవత్సరం నుంచి ఉపాధ్యాయ పోస్టులు సాధించిన వారంతా టెట్ ఉత్తీర్ణత పొందినవారే. అయితే 2010 వ సంవత్సరం కంటే ముందు కేవలం డీఎస్సీలో మాత్రమే ప్రతిభ చూపి ఉపాధ్యాయ పోస్టులు పొందారు. 2010 కంటే ముందు టీచర్ పోస్టులు సాధించిన వారు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో వేల సంఖ్యలో ఉన్నారు. ఇదిలా ఉంటే ఐదు సంవత్సరాల లోపు ఉద్యోగ విరమణ పొందే వారు మినహా మిగతా వారు 2027 ఆగస్టు 31 వ తేదీలోపు టెట్ ఉత్తీర్ణత సాధించాలని సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. ఒక వేళ ఆలోగా టెట్‌లో ఉత్తీర్ణత సాధించకుంటే ఉద్యోగం వదులుకోవాలని తీర్పులో వెల్లడించింది. దీంతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లోని వేల మంది టీచర్లు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారు.

**సర్వీసు నిబంధనలు లేకున్నా:**

టెట్ అర్హత తప్పనిసరి చేయడం సరికాదని సీనియర్ టీచర్లు అభిప్రాయపడుతున్నారు. టెట్ నిబంధనపై టీచర్లు గుర్రుమంటున్నారు. ఆగస్టు 2010 తర్వాత జరిగిన నియామకాలు నిబంధనలకు లోబడి జరుగుతున్నాయి. కానీ అప్పటికే సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ తప్పనిసరి అని ఎన్‌సీటీఈ (నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్) నిబంధనల్లో లేదని టీచర్లు వెల్లడిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాల విద్యాశాఖ ఎక్కడా వృత్తిలో ఉన్న టీచర్లు టెట్ కలిగి ఉండాలనే ఉత్తర్వులు ఇవ్వలేదని, కేవలం వృత్తిలోకి రావాలనుకునే అభ్యర్థులకు అంశంగా పరిగణించాలని చెబుతున్నారు.

**రివ్యూ పిటీషన్ దాఖలు చేయాలి:**

సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తీర్పును పున:సమీక్షించమని రివ్యూ పిటీషన్ ను దాఖలు చేయాల్సి ఉంటుంది. టెట్ పరీక్షపై వేల మంది టీచర్లు టెన్షన్ ఎదుర్కొంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పలు సంఘాల నాయకులు టెట్ పరీక్ష కు సంబంధించి కూటమి ప్రజాప్రతినిధులకు వినతులు ఇచ్చినా ఏ మాత్రం స్పందన లేకుండా పోయింది. ఉద్యోగోన్నతి పొందడానికి టెట్ నుంచి పూర్తి మినహాయింపు ఇచ్చేలా చట్ట సవరణ చేయాలని కోరుతున్నారు. టీచర్లకు బోధన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని , ఉద్యోగంలో కొనసాగడానికి, 50 సంవత్సరాలు దాటిన వారికి ఉద్యోగోన్నతి పొందేందుకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగోన్నతి తర్వాత టెట్ పాస్ కావడానికి 4 సంవత్సరాల సమయం ఇవ్వాలని కోరుతున్నారు.



ముంపు పొలాల పరిశీలన

# నష్ట నివారణకు చర్యలు చేపట్టాలి

**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 24..** అకాల వర్షాలతో ముంపుకు గురైన పంట పొలాలను శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఎస్. విజయ్ కుమార్ పెద్దాపురం ఏరువాక డాట్ సైంటిస్ట్ ఏ సీతారామ శర్మ సంయుక్తంగా పరిశీలించారు. మండలంలోని పెదలంక కోలంక నామావానిపాలెంతో పాటు పల్లపు ప్రాంతాలను పరిశీలించి రైతులకు నష్ట నివారణ చర్యలు పై పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా జేడిఏ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షాల కారణంగా మండలంలోని అనేక ప్రాంతాల్లో పొలాలు ముంపుకు గురయ్యాయని ఈనిక దశనుండి గింజ పాలు పోసుకునే దశలో ఉన్నాయని ఇవన్నీ నేల నంటడంతో రైతులు చాలా నష్టపోతారన్నారు. పల్లపు ప్రాంతాల్లో నిలిచిన నీటి వల్ల పంటలు దెబ్బతిని, రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారనీ ఈ పరిస్థితుల్లో వ్యవసాయ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవడం అవసరం ఉందన్నారు. ప్రస్తుతం వరిపంట గింజ పాలు పోసుకునే దశ నుండి గింజగా మారుతున్న దశలో ఈ వర్షాలు వల్ల అధిక శాతం రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని గుర్తించారు.

ముంపు ప్రభావిత ప్రాంతాలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి రైతులతో చర్చించి వారి సమస్యలను వినడం, తగిన సాంకేతిక సలహాలు ఇవ్వడం అత్యవసరం అని గుర్తించామని తెలిపారు నీటి పారుదల వ్యవస్థలో లోపాలను గుర్తించి, భవిష్యత్తులో ముంపు పునరావృతం కాకుండా నివారణ చర్యలు చేపట్టడం కూడా అవసరం అన్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులను గుర్తించి త్వరితగతిన అమలు చేయాలనీ రైతులు కొరూతున్నారు. ఈ నెలాఖరు వరకు వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో నవంబర్ మొదటివారంలో మరొకసారి పంట పొలాలనుపరిశీలించడం జరుగుతుందన్నారు. పంట బీమా పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించవచ్చని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా, ముంపు వల్ల కలిగిన నష్టాన్ని తగ్గించేందుకు అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు రావాలనీ రైతులు నిరాశలో కాకుండా తిరిగి పంట సాగు చేయగలుగు తారని ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ కలసి పనిచేయాలని ఇలాగే కృషి చేస్తే మాత్రమే రైతు ఆర్థికంగా బలపడతాడనీ రైతులు ఆశభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఏడీఏ బాబురావు మండల వ్యవసాయ అధికారి అశోక్ కోలంక సహకార సంఘ అధ్యక్షులు బొండా వెంకట నరసింహనాయుడు కోటిపల్లి డిసి దాట్ల విజయ గోపాల రాజు కోలంక మాజీ సహకార సంఘం అధ్యక్షులు భూపతిరాజు రామచంద్ర రాజు వ్యవసాయ శాఖ సహాయకులు దుర్గాప్రసాద్ , వెంగలి సాయిప్రసన్న, మౌనిక, చినబాబుపలువురు రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కృంగిపోతున్న

# పిడబ్ల్యూడీ పంట కాలువ గోడ



**ముమ్మిడివరం(మనసులో మాట) అక్టోబరు 24:** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముమ్మిడివరం మండలం కర్రివానిరేవు గ్రామపంచాయతీ పరిధిలోని పెన్నాడవారిపాలెం లో పిడబ్ల్యుడి పంట కాలువకు నిర్మించిన రక్షణ గోడ కృంగిపోతుంది. బొబ్బర్లంక– పల్లంకురు పిడబ్ల్యుడి పంట కాలువ గట్టును ఆనుకొని రక్షణగా నిర్మించిన సిమెంట్ వాల్ కు రోడ్డుకు మధ్య వర్షం నీరు నిలిచిపోవడంతో సిమెంట్ వాల్ కృంగిపోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై నుండి వర్షం నీరు దిగే అవకాశం లేకపోవడంతో పాటు ఆక్రమణకు గురై కొబ్బరి ఇతర మొక్కలు వేయడంతో నేల కృంగిపోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. రెండు రోజులుగా విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇరిగేషన్ అధికారులు ఇప్పటివరకు స్పందించలేదని స్థానికులు అంటున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు రక్షణ గోడ లోపల నాటిన మొక్కల్ని గ్రామపంచాయతీ అధికారులు వెంటనే తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పెన్నాడ వారి పాలెం సమీపంలోని అసంపూర్తిగా ఉన్నటువంటి రక్షణ గోడలను నిర్మించడానికి అధికారులు చొరవ తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సెక్యూరిటీ గార్డ్స్ కు

# ఉద్యోగ భద్రత కల్పించాలి

## - మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ సెక్యూరిటీ వర్కర్స్ యూనియన్ 8వ మహాసభలో
## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు






**కాకినాడ మనసులో మాట అక్టోబర్ 24..** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి లో శుక్రవారం మధ్యాహ్నం స్థానిక యూనియన్ కార్యాలయం వద్ద 8 వ మహాసభ రామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన కామ్రేడ్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ కాంట్రాక్టర్ సెక్యూరిటీ గార్డ్స్ కు జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేయడం లేదని, శ్రమకు తగిన వేతనం రావడం లేదని శ్రమ దోపిడీకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 138 ప్రకారంగా ఈపీఎఫ్ ఈఎస్ఐ తో కలిపి వేతనంగా 18600 రూపాయలు మంజూరు చేయవలసి ఉండగా కేవలం 12,100 రూపాయలు మాత్రమే మంజూరు చేస్తున్నారన్నారు. అదనపు డ్యూటీల బకాయి వేతనాలు, ఈపీఎఫ్ ఈఎస్ఐ తో కలిపి తక్షణమే చెల్లించాలని, సెక్యూరిటీ గార్డ్స్ కు వారాంతపు సెలవుతోపాటు 21 పండగ సెలవులు అమలు చేయాలని, సెక్యూరిటీ గార్డ్స్ ను ఆప్కాస్ లో విలీనం చేయాలని, సెక్యూరిటీ గార్డ్స్ కు తుమ్మిన, దగ్గిన ఉపాధి నిలిపి వేస్తున్నారని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన వ్యాఖ్యానించారు. యూనిఫారం రెండు జతలు అందజేసి కుట్టు కూలి మంజూరు చేయాలని ఆయన అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ ఖాతాలో జమైనది ఎప్పటికప్పుడు సెక్యూరిటీ గార్డ్ కు తెలియపరిచేందుకు ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ల నియమించాలని, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో నిత్యం రోజుకి 4 వేల మంది పైనే వైద్య సౌకర్యం నిమిత్తం వస్తున్నా పేషెంట్లకు వారి బంధువులకు పార్కింగ్ స్థలం తీవ్రత ఇబ్బందులకు గురి చేస్తుందని, ప్రజలకు అసౌకర్యాలు ఏర్పడకుండా బైక్ పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసి పార్కింగ్ సమస్య తీర్చాలని తాటిపాక మధు అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు ఇటువంటి తరుణంలో కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు వచ్చే నూతన కమిటీ సెక్యూరిట్ గార్డ్ సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ సభలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిబాబు, సిటీ అధ్యక్షుడు మోహన్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్. అనిల్ కుమార్, ఎం జాన్ బాబు, కాటూరి రాజు, కే వెంకటేష్, వి వెంకటరమణ, షఫీ ఖాన్, మేరా బి, రత్నం, ఎం వెంకటలక్ష్మి, ఎస్. వెంకటలక్ష్మి, రామలక్ష్మి, వి దుర్గాభవాని, గీతా దుర్గాభవాని తదితర సభ్యులు ప్రసంగించారు.

# పల్లా వెంకన్న నర్సరీని సందర్శించిన విద్యార్థులు



**కడియం (మనసులో మాట), అక్టోబరు 24:** కడియం నర్సరీలు విజ్ఞానంతో పాటు ఆయుర్వేదానికి సంబంధించిన అన్ని మొక్కలు ఉత్పత్తి అవ్వడం మన అదృష్టమని, విద్యార్థులు ఈ నర్సరీలను సందర్శించి పరిశీలిస్తే ఎంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని ఆలమూరు మండలం చెముదులంక ఎస్టీఎస్ఎన్ఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీ శివరాంకుమార్ అన్నారు. విద్యార్థులు పరిశ్రమ సందర్శనలో భాగంగా కడియం పల్ల వెంకన్న నర్సరీని సందర్శించారు. ఈ నర్సరీలో ఉత్పత్తి అవుతున్న మొక్కల యొక్క ఉపయోగాలను ఆ పాఠశాల 9, 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి పరిశీలించి వాటి యొక్క ఉపయోగాలను నర్సరీ మేనేజింగ్ డైరెక్టర్ పల్ల గణపతి నుండి అడిగి తెలుసుకున్నారు. ఆయుర్వేదానికి సంబంధించిన వివిధ మొక్కలతో పాటు ఆహ్లాదానిచ్చే మొక్కలు, దేశ విదేశాల నుండి దిగుమతి చేసుకున్న మొక్కల నుండి కొత్త మొక్కల ఉత్పత్తి, వాటి యొక్క ఉపయోగాలు, వాటిని పెంచే విధానాల గురించి విద్యార్థులకు వివరించారు. ఏ సమయంలో ఎరువులు వెయ్యాలి, మొక్కలపై రసాయన క్రిమి సంహారక మందులు పిచికారి చేయాలో వివరించారు. ఈ నర్సరీలో రూపుదిద్దుకుంటున్న ఒక్కొక్క మొక్క మానవ జీవితాలకు ముడిపడి ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బయాలజీ ఉపాధ్యాయురాలు ఎస్ లక్ష్మీరత్నం, వృత్తి విద్య ఉపాధ్యాయులు కే శ్రావణి, వీ సూర్యకిరణ్, కోఆర్డినేటర్ రమేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను

# వ్యతిరేకించండి

## - అక్టోబర్ 28 తేది న ప్రజా ఉద్యమానికి సిద్ధం కండి
## ప్రజలకు పిలుపునిచ్చిన
## - మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి

**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 24..** రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కాకినాడ స్మార్ట్ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అధ్వర్యంలో శుక్రవారం కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ లో కోటి సంతకాల ప్రజా ఉద్యమం రచ్చబండ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి కోటి సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్య అందకుండా చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రజా డబ్బుతో నిర్మాణం ప్రారంభమైన పది ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ మేనేజ్మెంట్‌కు అప్పగిస్తూ, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్(పీపీపీ) మోడల్‌లో నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థుల నుంచి వైద్య నిపుణుల వరకు అందరిలోనూ ఈ నిర్ణయం ఆందోళన రేపుతోంది. ఈ అడుగును తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో రాష్ట్రం ఉండడం వల్ల తీసుకోవాల్సిన ప్రయోజనకరమైన సంస్కరణగా అధికారపక్షం పేర్కొంటోంది. ప్రతిపక్ష వైసీపీ మాత్రం దీన్ని ప్రజల ఆస్తులను ప్రైవేటు చేతుల్లో పెట్టి సామాన్యులకు వైద్య విద్యను, ఆరోగ్య సేవలను అందని ద్రాక్షగా మార్చే ద్రోహాత్మక చర్యగా విమర్శిస్తోందన్నారు .మాజీ మేయర్ కాకినాడ సిటీ నగర అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న సాగర్ మాట్లాడుతూ, జగన్ కాలంలో వైద్య కళాశాలలు పేదల కలలు నెరవేర్చాయని నేడు ఆ కలలపై ప్రైవేటు ముఠాలు దాడి చేస్తున్నాయని అన్నారు. ఇది వైద్య రంగంపై దాడి కాదని ప్రజల హక్కులపై దాడి అన్నారు.

కాకినాడ అర్బన్ దవలప్మెంట్ మాజీ చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి(కుమార్) మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల ఉన్నతి కోసం గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలొ కొత్తగా 17 మెడికల్ కాలేజీలను నిర్మాణానికి పూనుకుందన్నారు. వీటిలో 7 పూర్తి అయ్యాయని, రాష్ట్రంలో అభివృద్ధే జరగలేదంటూ కూటమి నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ కింద అందించే సేవలు బంద్ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ జరగకుండా ఆపేందుకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని తమ అధినేత వైఎస్ జగన్మోహన రెడ్డి చేపట్టారన్నారు. మాజీ కార్పొరేటర్ కిషోర్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పేదలకు వైద్య విద్య ద్వారం తెరిచిందని అయితే చంద్రబాబు ఆ ద్వారం మూసేశాడని. వైద్య విద్య అంటే సేవ, దాన్ని వ్యాపారంగా మార్చడం పేదల భవిష్యత్తుపై దాడి గానే రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల లు ప్రయివేట్ చేస్తే దాని అనుబంధం గా ఉన్న బోధనాసుపత్రులలో కూడా ఉచిత వైద్యం అందుబాటులో ఉండదని దాని ఫలితంగా పేదలకు ఉచిత వైద్య సేవలు దూరమై ఆర్థిక భారం కలుగుతుందని కేవలం పేద, మధ్య తరగతి వైద్య విద్యార్థులే గాకుండా సామాన్య ప్రజలు కూడా ఈ ప్రయివేటీకరణతో నష్టపోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సిటీ నగర అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న సాగర్,కాకినాడ అర్బన్ దవలప్మెంట్ మాజీ చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, కాకినాడ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్ పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, బాలత్రిపుర సుందరి మాజీ చైర్మన్ పెద్ది రత్నాజీ,మాజీ కార్పొరేటర్ రాగిరెడ్డి అరుణ్ కుమార్( బన్నీ)., కంపర బాబి , సంఘాని నందం,యార్లగడ్డ లక్ష్మి శ్రీరామచంద్రమూర్తి . ఖాళీద్ బిన వలి. బషీరుద్దీన్ . ఆలీ. బెజ్జంగి సుధాకర్. వరిపల్లి కృష్ణవేణి. దాకరపు వరప్రసాద్ సంగాని నందం పంతాడి బ్రహ్మానందం, తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమంగా

# కోటి సంతకాల సేకరణ

## రచ్చబండలో వైసీపీ కోఆర్డినేటర్ సూర్యప్రకాశ్




**రామచంద్రపురం(మనసులో మాట)అక్టోబర్ 24:** మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమంగా కోటి సంతకాల సేకరణ చేస్తుందని, దానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుందని, వైసీపీ రామచంద్రపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. పట్టణంలోని 20వ వార్డు కమ్మవారిసావరంలో శుక్రవారం ఆయన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణ చేయటం మూలంగా పేద మద్య తరగతి విద్యార్దులు ఏ విధంగా నష్టపోతరనేది ఆయన వివరించి సంతకాల సేకరణ చేశారు. అనంతరం కాలనీలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హాయంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి అంకురార్పణ చేశారన్నారు. కాగా 5 కళాశాలల నిర్మాణాలను పూర్తి చేసి తరగతులు ప్రారంభించగా మరో రెండు కళాశాలలు నిర్మాణాలు పూర్తి చేసుకుని తరగతులు నిర్వహణకు సిద్దం చేశారని వివరించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఏర్పడిన కూటమి ప్రభుత్వ అధికారంలోనికి వచ్చిన తరువాత ప్రభుత్వం పూర్తి చేయాల్సిన మెడికల్ కళాశాలలను పీపీపీ పద్దతి పేరుతో ప్రవేటు వ్యక్తులు చేతుల్లో పెడుతున్నారని విమర్శించారు. దీని మూలంగా పేద, మద్య తరగతుల విద్యార్దులకు వైద్య విద్య అందకుండా పోతుందన్నారు. పూర్తిగా మెడికల్ కళాశాలలను వ్యాపార దృక్పథంతో అయిన వారికి దోచి పెట్టేందుకు పీపీపీ పద్దతిని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు వైద్యాన్ని, వైద్య విద్యను అందించే సంకల్పంతో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తూ తీసుకున్న ప్రవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సూర్యప్రకాశ్ అన్నారు. వార్డు కౌన్సిలర్ సీతారామలక్ష్మి, పట్టణ పార్టీ కన్వీనర్ గాదంశెట్టి శ్రీదేవి, పార్టీనేతలు రెడ్డి సురేష్, పీ శ్రీనివాస్ తదితర పార్టీ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.




## బస్సు ప్రమాదం పై విచారణ చేపట్టాలి..

### బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలి
### - కామన ప్రభాకరరావు

బస్సు ప్రమాదం పై విచారణ చేపట్టాలని ఈ ఘటన కు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు డిమాండ్ చేశారు. హైదరాబాదు నుండి బెంగళూరు ప్రయాణిస్తున్న కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లాలోని సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో పలువురు ప్రయాణికులు దుర్మరణం చెందడంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగడ సంతాపం తెలియజేసారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు అందరూ ధైర్యంగా ఉండాలని,క్షత గాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని కోరారు. మృతుల కుటుంబాలకు, క్షత గాత్రులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం లు వెంటనే మృతులకు ఒక్కొకరికి రూ 50 లక్షల ఆర్థిక సాయం ప్రకటించాలని ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు. ఈ ఘోర ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రవాణా భద్రత నిబంధనలను కట్టు దిట్టం చేయాలని కోరారు. తరచు ప్రైవేట్ బస్ లలో ప్రమాదం లు జరుగుతుంటే ప్రభుత్వం ఏం చర్యలు తీసుకొంటుందని ప్రశ్నించారు. ఈ ప్రమాదం పై బస్ యాజమాన్యం పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణం దీనిపై జ్యూడిషయల్ విచారణ చేపట్టి భాధిత కుటుంబలను ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం లను డిమాండ్ చేశారు.



## బస్సు అగ్ని ప్రమాద ఘటనపై ముమ్మిడివరం ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

**ముమ్మిడివరం (మనసులో మాట) అక్టోబరు 24:** కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రైవేటు బస్సు అగ్ని ప్రమాద ఘటనపై ప్రభుత్వవిఫ్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సంఘటన తనను తీవ్రంగా కలిసి వేసింది అన్నారు. ఫోరెన్సిక్ వైద్యులు ఘటన స్థలానికి వెళ్లారని, ప్రమాద సంఘటనపై విచారణ జరిపించాలన్నారు. భౌతిక కాయాల తరలింపునకు మహాప్రస్తానం వాహనాలు కూడా సిద్ధంగా ఉన్నాయని, చనిపోయిన వారిని గుర్తించేందుకు డీఎన్ఏ నమూనాలు కూడా సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు.

## పల్నాడు జిల్లా త్రిసభ్య కమిటీ సభ్యునిగా ఎంపికైన బిజెపి నేత హనుమంత్ యాదవ్



**పల్నాడు, (మనసులో మాట ) అక్టోబర్ 24:** కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ వారి "మేరా యువ భారత్ & నేషనల్ యూత్ కార్ప్స్ పల్నాడు జిల్లా త్రిసభ్య కమిటీ లో జిల్లా కలెక్టర్, జిల్లా యూత్ అధికార సభ్యునిగా ఎంపిక చేసిన కేంద్ర మంత్రివర్యులు శ్రీ మన్ సూక్ మండవియాకి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా హనుమంత్ యాదవ్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో "మై భారత్" యూత్ కార్యక్రమాలను నిర్వహించి,యువతలో దేశం పట్ల భక్తి భావం పెంపొందించి, చైతన్యవంతమైనటువంటి యువకులను జిల్లాలో తయారు చేయడంలో నా వంతు కృషి చేస్తానని ఓ ప్రకటనలో తెలిపారు.

# రాయవరం బాణసంచా ప్రమాద మృతుల కుటుంబాలకు పరిహారం

### అందజేసిన మంత్రి సుభాష్ ఎమ్మెల్యే నల్లమిల్లి ఎమ్మెల్యే వేగుళ్ళ



**అనపర్తి (మనసులో మాట) అక్టోబర్ 24:** ఇటీవల రాయవరం గణపతి గ్రాండ్ ఫైర్ వర్క్స్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఒక్కో కుటుంబానికి నేడు కొమరిపాలెంలో 15 లక్షల రూపాయల చొప్పున, పరిహారం అందజేసిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ,పిఠాపురం మరియు అనపర్తి జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. శ్రీగణపతి ఫైర్ వర్క్స్ యాజమాన్యం నుండి కూడా మృతి చెందిన తొమ్మిది మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి 2 లక్షల 50 వేలు చొప్పున పరిహారం అందజేత. టిడిపి సభ్యత్వం కలిగి ఉన్న 8 మంది మృతుల కుటుంబాలకు త్వరలో పార్టీ నుండి తలో 5 లక్షలు అందజేయనున్నట్లు మంత్రి సుభాష్ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, పది రోజుల క్రితం ఇక్కడ జరిగిన బాణాసంచా ప్రమాదంలో పదిమంది మృతి చెందడం, దాంతో బాధిత కుటుంబాలను ఆదుకోవాలంటూ స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, మండపేట ఎమ్మెల్యే జోగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి కి వివరించడం ఆ కుటుంబాలు పేదరికంలో ఉన్నాయని వారిని తప్పనిసరిగా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉందని కోరడం జరిగింది. మరొకపక్క ఈ విషయంపై వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేయడం జరిగింది. ప్రభుత్వం కమిటీ వేసి ఆ ప్రచారంలో నిజం లేదని తేల్చడం జరిగింది. వైసీపీ వాళ్లు బాధితుల కుటుంబాలు దగ్గరకు వెళ్లి మీకు ప్రభుత్వం నుండి సహాయం ఏది రాదని చెప్పి దొంగ ధర్నాలు చేయడం చాలా హాస్యాస్పదంగా ఉందని, ఈరోజు ప్రభుత్వం నుండి ఒక్కో కుటుంబానికి 15 లక్షల రూపాయలు చొప్పున అందజేయడమే కాకుండా వీరిలో ఎనిమిది మందికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండడంతో, పార్టీ నుండి కూడా వారికి ఐదేసి లక్షల రూపాయలు చొప్పున త్వరలో అందజేయడం జరుగుతుందని, ఈ జిల్లాలో ఎప్పుడూ లేనంతగా ఈ కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని, ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ, సాంకేతికంగా ఇది రాయవరంలో జరిగినప్పటికీ మొత్తం ప్రమాద సంఘటన అంతా అనపర్తి నియోజకవర్గానికి సంబంధించినది, అయినప్పటికీ ఎమ్మెల్యే జోగేశ్వరరావు పెద్ద ఎత్తున సహకారం అందించడం, మంత్రి వాసంశెట్టి సుభాష్, హోం మంత్రి అనిత, కలెక్టర్ మిగతా అధికారులందరూ సహాయక చర్యల నుండి పరిహారం వచ్చేవరకు కృషి చేయడం జరిగింది. ముఖ్యమంత్రి నివేదికలు వచ్చిన వెంటనే ఒక్కో కుటుంబానికి 15 లక్షల రూపాయలు చొప్పున ప్రకటించడం జరిగింది. ఈరోజు ఆ పరిహారం ఆ పది కుటుంబాలకు అందజేయడం జరిగిందని, అలాగే ఈ ప్రమాదంలో యజమాని వెలుగుబంటి సత్తిబాబు కూడా మృతి చెందడం జరిగిందని, అయినప్పటికీ వారి కుటుంబం కూడా సహృదయంతో స్పందించి ఒక్కో కుటుంబానికి రెండు లక్షల 50 వేల రూపాయలు చొప్పున ఈ రోజున అందజేయడం జరిగిందని, ఈ దురదృష్టకర సంఘటనలో భాధితులకు న్యాయం చేయడం అందరూ తమ వంతు సహకారం అందజేశారు. కార్మిక శాఖ నుండి ఈ పరిహారం ఇవ్వడం జరిగిందని, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. అలాగే ఇక్కడ మృతి చెందిన వారి కుటుంబాలకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోయిన వారున్నారు. కూటమి ప్రభుత్వం పి 4 ద్వారా వారిని ఆదుకునే కృషి చేస్తుందని హామీ ఇస్తున్నాని అన్నారు.

## మల్లవరం ఓఎన్జీసీ లో 26 మందికి తిరిగి ఉద్యోగాలు ఇప్పించిన ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం (మనసులో మాట) అక్టోబర్ 24:** అమలాపురం పార్లమెంట్ పరిధిలోని మురమళ్ల నియోజకవర్గం మల్లవరం గ్రామంలో ఉన్న ఓ ఎన్ జీ సీ, హెచ్ పి హెచ్ టీ అసెట్ లో ఉద్యోగాలు కోల్పోయామని ఎంపీ హరీష్ మాధుర్ కు బాధితులు విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ ఓఎన్జిసి అధికారులతో మాట్లాడి ఉద్యోగాలు కోల్పోయిన 26 మందికి ఫైర్ అండ్ సేఫ్టీ విభాగంలో తిరిగి ఉద్యోగాలు ఇప్పించి వారిని ఆదుకున్నారు. ఈ మేరకు అమలాపురం పట్టణం ఎర్రవంతెన సమీపంలోని పార్టీ కార్యాలయంలో ఎంపీ హరీష్ మాధూర్ శుక్రవారం పాత్రికేయయల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు కంపెనీలో ఇటీవల నూతనంగా వచ్చిన కంపెనీ గత 16 ఏళ్లుగా అక్కడ ఉద్యోగం చేస్తున్న 26 మందిని వివిధ కారణాలతో వేరే రాష్ట్రాలకు బదిలీ చేయడం లేదా ఉద్యోగాల నుండి తొలగించే ప్రయత్నం చేసింది.తమ గోడును ఎంపీ హరీష్ కు విన్నవించుకున్న ఉద్యోగులకు ఆయన భరోసా ఇచ్చి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి సదరు ఉద్యోగులను ఎటువంటి బదిలీ లేకుండా చేసి తిరిగి వారి ఉద్యోగాలు వారికే వచ్చేలా ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల కసుబ్బరాజు తో కలిసి చర్యలు తీసుకున్నానని ఎంపీ చెప్పారు. అలాగే గత నెల రోజులుగా విధులు నిర్వహించక పోయినా సదరు కంపెనీతో మాట్లాడి నెల జీతం కూడా ఇప్పించడం జరిగిందన్నారు. అదేకాకుండా గతంతో 23 వేల రూపాయల జీతం ఉంటే దానిని పెంచి సుమారు 40 వేల రూపాయల వేతనం చెల్లించేలా ఆ కంపెనీ అధికారులతో చర్చలు జరిపి పెంచే విధంగా చర్యలుతీసికోవడం జరిగిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం పరిపాలనలో ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ఉద్యోగ భద్రతకు కూడా కృషి చేస్తామని ఎంపీ హరీష్ తెలిపారు. ఉద్యోగాలు కోల్పోయిన వారందరికీ ఉద్యోగాలు రావటంతో హరీష్ బాలయోగి వారంతా కృతజ్ఞతలు తెలిపి ఆనందం వ్యక్తం చేసారు.

## విద్యార్థులకు మట్టి పరీక్ష విశ్లేషణపై శిక్షణ



**గొల్లప్రోలు (మనసులో మాట) అక్టోబరు 24 :** గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మట్టి పరిశోధన స్థానం వ్యవసాయ అధికారి కె. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మట్టి పరీక్ష విశ్లేషణపై అవగాహన శిక్షణ కార్యక్రమంని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మట్టి నమూనాలు సేకరణ విధానం, పరీక్షా ప్రక్రియ, ఫలితాల విశ్లేషణ గురించి వివరంగా తెలియజేశారు. అలాగే మట్టి పరిశోధన స్థానం వ్యవసాయ అధికారి కే విజయకుమార్ మాట్లాడుతూ...మట్టిలో ఉండే వివిధ రకాల పోషకాలు, అవి పంటల పెరుగుదలలో చేసే పాత్ర, అలాగే పోషకాలు తక్కువైతే పంటలకు కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థి రాబోయే రోజుల్లో రైతులకు నష్టం వాటిల్లకుండా రైతులకు ఉపయోగపడే విధంగా అవగాహన చేసుకోవాలని కోరారు. భవిష్యత్‌లో రైతులుకు ఉపయోగపడే విధంగా విద్యార్థుల్లో శాస్త్రీయత పెంపొదించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట మట్టి పరిశోధన స్థానం సహాయ వ్యవసాయ సంచాలకురాలు పి. మాధవి మరియు పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకురాలు పి. స్వాతి పాఠశాల అసిస్టెంట్ హెడ్ మాస్టర్ అర్జున్ రావు, సైన్స్ టీచర్ సిహెచ్. ప్రభాకర్, మండల వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది పైలా రాజా పాల్గొన్నారు.

## రామకృష్ణ శాస్త్రి కి ఎడ్యుకాన్ బి2025 పురస్కారం




**మాచర్ల (మనసులో మాట) :** విద్యా రంగంలో కృషి చేస్తున్న కిడ్స్ పాఠశాల మాచర్ల ప్రిన్సిపాల్ జె వి ఎన్ రామకృష్ణ శాస్త్రి కు ఎడ్యుకాన్ బి2025 పురస్కారం వరించింది. మల్లా బ్యూరో ఆఫ్ చైల్డ్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్, స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్, నిసా అప్పుస్మా, టిఆర్ఎస్ఎంఎలతో కలిసి ఎడ్యుకాన్ 2025 పురస్కారాల ప్రదానోత్సవం విశాఖపట్నంలోని హోటల్ ఫెయిర్‌ఫీల్డ్ మారియట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు మతుకుమిల్లి భరత్, నిసా అధ్యక్షుడు కులభూషణ్ శర్మ, అపుస్మా చీఫ్ మెంటర్ కృష్ణ రెడ్డి, తులసి విష్ణు ప్రసాద్, మధు, మల్లు బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధ్యక్షులు మల్లు రాము నాయుడు, మల్లు శ్రీవాణి చేతుల మీదుగా ప్రిన్సిపాల్ రామకృష్ణ శాస్త్రి అవార్డును అందుకున్నారు. పురస్కారం అందుకున్న సుభాసందర్భంగా స్నేహితులు, సహచర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కెసిపి మేనేజ్మెంట్, పాఠశాల యాజమాన్యం, బంధువులు, శ్రేయోభిలాషులు అవార్డు గ్రహీత రామకృష్ణ శాస్త్రిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రయాణికులకు భద్రత ఏది...!

- పుట్టగొడుగుల్లా ప్రైవేట్ ట్రావెల్ బస్సులు
- యానాం పరిసర ప్రాంతాల్లో వందకు పైగా బస్సులు
- నిత్యం వందలాది మంది ప్రయాణం
- వరుస ప్రమాదాలతో బెంబేలెత్తుతున్న జనం
- ప్రైవేటు బస్సులపై నియంత్రణ కరవు...
- కర్నూలు బస్సు ప్రమాదంపై సర్వత్ర చర్చ



**యానాం (మనసులో మాట), అక్టోబరు 24:** ప్రైవేటు బస్సులలో ప్రయాణానికి భద్రత కరువైంది. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. రోజు రోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ట్రావెల్స్ బస్సుల్లో ప్రయాణం ప్రశ్నార్థకంగా మారింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కర్నూలు జిల్లాలో శుక్రవారం జరిగిన బస్సు ప్రమాదంలో 20 మందికి పైగా సజీవ దహనం కావడం సర్వత్ర చర్చనీయాంసమైంది. ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల్లో ప్రయాణించాలంటేనే జనం గజగజ వణికిపోతున్నారు.

**నిత్యం వందలాది మంది ప్రయాణం**

కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం సరిహద్దు ఆంధ్ర ప్రాంతాల నుంచి నిత్యం వందలాదిమంది ప్రయాణికులు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులలో ప్రయాణిస్తుంటారు. అనేక కంపెనీలకు చెందిన బస్సులు నిరంతరం అటు హైదరాబాద్ ఇటు బెంగళూరు తదితర ప్రాంతాలకు వెళుతుంటాయి. కార్పొరేట్ ఉద్యోగాలు చేసేవారు అధిక శాతం మంది ఇటీవల ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా రైల్వే టికెట్లు లభించకపోవడంతో ప్రైవేటు బస్సులను ఆశ్రయిస్తున్నారు. వారు నివసించే ప్రాంతంలోనే బస్సులు ఎక్కే సౌకర్యం ఉండడంతో వాటిలో ప్రయాణానికి ఆసక్తి చూపుతున్నారు.

**రహదారి చెంతన ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు**

కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం, ఆంధ్ర ప్రాంతమైన సుంకరపాలెం జాతీయ రహదారి 216 కి ఇరువైపులా అనేక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను నిలిపి ఉంచుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బస్సులను తిరిగి వెళ్లే నిమిత్తం బస్సులను శుభ్రం చేయడం తదితర నిర్వహణ ఈ ప్రాంతంలో చేపడుతున్నారు. అయితే విచ్చలవిడిగా పెరిగిపోయిన ఈ ప్రైవేట్ బస్సులకు అనుమతులు ఉన్నాయా, లేవా అన్నది ప్రశ్నార్థకం. అలాగే ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో నడుస్తున్న ఈ బస్సులకు పూర్తి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నారా లేదా అనే అంశాలను పట్టించుకునే వారే కరువయ్యారు. ఇతర రాష్ట్రాలలో అనుమతులు పొంది, కనీస నిబంధనలు పాటించకుండా నడుపుతున్న బస్సులకు సంబంధించి విస్తృత తనిఖీలు నిర్వహించాలని సర్వత్ర కోరుతున్నారు.

**డీజిల్ ధరలు తక్కువ కావడంతో..**

ఆంధ్ర ధరలతో పోలిస్తే కేంద్రపాలిత ప్రాంతమైన యానంలో పెట్రోల్ డీజిల్ ధరలు తక్కువ కావడంతో అధిక శాతం మంది ట్రావెల్స్ యజమానులు తమ బస్సులను యానం కేంద్రముగా నడుపు తున్నారు. ఆంధ్రతో పోలిస్తే పెట్రోలు లీటరుకు రూ. పది, డీజిల్ కు రూ. ఎనిమిది నుంచి పది రూపాయల మేర వ్యత్యాసం ఉండడంతో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను యానాం-సుంకరపాలెం జాతీయ రహదారిలో నిలుపుతున్నారు. పెట్రోలు డీజిల్ రాయితీ కారణంగా ట్రావెల్స్ యజమానులకు ఆ రూపంలో కూడా ఆదాయం సమకూరుతుంది. కాగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన బస్సులకు యానాం లో డీజిల్ నింపడంతో ఆంధ్ర ఆదాయానికి గండిపడుతోంది. వివిధ ప్రాంతాలకు వెళ్లి వచ్చిన బస్సులకు యానాం లోని బంకుల ద్వారా డీజిల్ నింపి ప్రయాణానికి సిద్ధం చేస్తుంటారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను పూర్తి భద్రతా ప్రమాణాలతో నిర్వహించే విధంగా రవాణా శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

**బస్సులు ఎక్కాలంటేనే భయమేస్తోంది...**



ఇటీవల జరుగుతున్న వరుస బస్సు ప్రమాదాలతో బస్సులో ప్రయాణించాలంటేనే భయమేస్తోంది. దూరప్రాంతాల్లో పనిచేస్తున్న వారు విధిలేని పరిస్థితుల్లో ఈ బస్సుల్లో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రైవేటు బస్సుల నిర్వహణపై అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించి పూర్తి భద్రత ప్రమాణాలతో బస్సులను నడిపే విధంగా చర్యలు చేపట్టాలి. అదేవిధంగా రహదారి చెంతన నిలిపి ఉంచుతున్న బస్సుల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలి. అనిశెట్టి శ్రీనివాసరెడ్డి, స్థానికులు లచ్చిపాలెం.

## విద్యార్థులకు వృత్తి విద్యలో ప్రత్యేక శిక్షణ



**మండపేట (మనసులో మాట) అక్టోబర్ 24:** మండపేట పట్టణంలొ గల శ్రీ గౌతమీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు వృత్తి విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండపేట లోని శ్రీ గౌతమీ మున్సిపల్ హైస్కూల్ లో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. వీ ఎస్ ఎం ఇంజనీరింగ్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫసర్ సీహెచ్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. 9, 10వ తరగతి విద్యార్థులకు ఆటోమోటివ్ వృత్తి విద్య కోర్స్ ప్రాముఖ్యత వివరించారు. విద్యార్థులకు ఆటోమొబైల్ సబ్జక్ట్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా ట్రైనర్ వై.ఎస్.రాజు, హెచ్ ఎం డి.శ్రీనివాసు, పాల్గొన్నారు.



## సంకల్పం బలంగా ఉంటే భగవంతుడు ప్రత్యక్షమవుతాడు

**ఏలూరు (మనసులో మాట) అక్టోబర్ 24..** భక్తుల సంకల్పాలు బలంగా ఉంటే భగవంతుడే ప్రసన్నమవుతాడు అనడానికి అనేక నిదర్శనాలు ఉన్నాయని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. అటువంటి దృఢ సంకల్పానికి ప్రతీకే షిరిడీ సాయి ప్రేమ మందిర్ అని ఆయన పేర్కొన్నారు. ఏలూరు ఆదివారపు పేటలో వేంచేసియున్న శ్రీ షిరిడీ సాయి ప్రేమ మందిర్ వద్ద శుక్రవారం అభయాంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్టోత్సవంలో ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు, ఏపీఎస్ ఆర్టీసి విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నగర మేయర్ షేక్ నూర్జహాన్, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు దంపతులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఇసుకపల్లి తాతారావు ఆధ్వర్యంలో ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చంటి, ఆర్టీసి జోన్ చైర్మన్ అప్పలనాయుడు, మేయర్ నూర్జహాన్ పెదబాబులు,,, అభయాంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్టను వేడుకగా నిర్వహించారు. అనంతరం అన్నసమారాధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా ఆలయాభివృద్ధికి కంకణబద్ధులై పయనిస్తున్న భక్తుల అభీష్టాలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి నగరాధ్యక్షులు చోడే వెంకటరత్నం, డిప్యూటి మేయర్ వందనాల దుర్గాభవానీ శ్రీనివాస్, కార్పొరేటర్ ఇలియాస్ పాషా, టిడిపి సీనియర్ నాయకులు ఇసుకపల్లి తాతారావు, డివిజన్ నాయకులు రామ లక్ష్మణ్ సోదరులు, ఎలమంచిలి నాగశేషు, సాయి సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాదగయ క్షేత్రంలో దత్తమాలధారణ



**పిఠాపురం మనసులో మాట అక్టోబరు 24...** పిఠాపురం పట్టణం స్థానిక పాదగయ క్షేత్రంలో కొలువైయున్న స్వయంభు శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో శుక్రవారం పలువురు భక్తులు దత్త దీక్ష ను స్వీకరించారు, తెల్లవారుజాము నుండే అధిక సంఖ్యలో భక్తులు దత్త దీక్ష స్వీకరణ కోసం బారులు తీరారు, సుమారు 200 మంది భక్తులు శుక్రవారం దత్త మండల దీక్ష స్వీకరించారు, దత్త మండల దీక్ష లో భాగంగా శుక్రవారం నుండి 41 రోజులు పాటు మాలాదారణ చేసిన స్వామిలంతా భక్తిశ్రద్ధలతో దీక్ష ఆచరిస్తారు, డిసెంబర్ మూడో తేదీ ఉదయం దత్తస్వాములకు ఇరుముడుల కార్యక్రమం సాయంత్రం నగరోత్సవం ఘనంగా జరుగుతాయి, డిసెంబర్ 4వ తేదీ దత్త జయంతిని పురస్కరించుకుని దత్త స్వామిలంతా ఇరుముడి సమర్పణ చేస్తారు, అదే రోజు దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు అనంతరం లక్ష గులాబి అర్చన నిర్వహించునున్నట్లు ఆలయ వేద పండితులు తెలిపారు.

## కర్నూలు బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన రావులపాలెం వాసి



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 24 :** కర్నూలు లో జరిగిన హృదయ విధారకరమైన ఘటనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం కు చెందిన కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (39 )ప్రాణాలు కోల్పోయాడు. దీంతో ఆ కుటుంబం దు:ఖ సాగరంలో మునిగిపోయింది. క్రైన్ పని మీద హైదరాబాద్ వెళుతున్నానని ఇంట్లో చెప్పి అక్కడ నుండి బస్సులో బెంగళూరు వెళ్తూ బస్సు అగ్ని ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన శ్రీనివాసరెడ్డి కుటుంబానికి విషయం తెలిసిన వెంటనే దు:ఖ సాగరంలో మునిగిపోయారు. శ్రీనివాస్ రెడ్డి వృత్తి రీత్యా క్రైన్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.అతనికి భార్య లక్ష్మీ జ్యోతి వెంకటరెడ్డి (13) దివ్య (5 )సంవత్సరాల పిల్లలు ఉన్నారు. క్రైన్ పనిమీద హైదరాబాద్ వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన వ్యక్తి తిరిగిరాని లోకానికి వెళ్లిపోయారని కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు స్థానికులు హృదయాలను కలిసివేసింది.

### వైసీపీ బీసీ నాయకురాలు అనూ యాదవ్ అక్రమ అరెస్టుపై

# మాజీ ఎంపీ మార్గాని భరత్ మండిపాటు

- ▶ పోలీసు స్టేషన్ వద్ద బైఠాయింపు ▶ వైసీపీ శ్రేణుల ఆందోళన ▶ త్రీటౌన్ వద్ద ఉద్రిక్తత
- ▶ అనూ యాదవ్ కు 41 నోటీసు ఇచ్చి పంపించిన పోలీసులు
- ▶ బీసీ మహిళను రెండు గంటలు పోలీసు స్టేషన్ లో కూర్చోబెడతారా ?
- ▶ పోలీసులను నిలదీసిన మార్గాని భరత్ ▶ వారిపై కేసులు పెడతామని హెచ్చరిక



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 24:** రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఫ్లెక్సీ పై పేడ రాశారనే అభియోగంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అను యాదవ్ పై కేసు నమోదు చేసి స్థానిక త్రీటౌన్ పోలీసు స్టేషన్ కు తీసుకురావడంతో మాజీ ఎంపీ, వైసీపీ నగర అధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ స్టేషన్ వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. శుక్రవారం ఆమె ఇంటికి వెళ్ళిన పోలీసులు అనూ యాదవ్ ను స్టేషన్ కు తీసుకు వచ్చి రెండు గంటలు కూర్చోబెట్టారు. విషయం తెలిసి అక్కడకు చేరుకున్న వైసీపీ శ్రేణులు భరత్ ఆధ్వర్యంలో ఆందోళన చేయడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు దిగివచ్చి ఆమెకు 41 సీఆర్పీ నోటీసులు ఇచ్చి బయటకు పంపించారు. వైసీపీ శ్రేణులు ఇంటికి వెళ్ళిపోతుండగా పోలీసు స్టేషన్ గేటు వద్ద. అడ్డుకున్న సీఐ అప్పారావు మళ్లీ స్టేషన్ లోకి రావాలని కోరడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల పట్ల త్రీ టౌన్ ఎస్ఐ అప్పలరాజు దురుసుగా ప్రవర్తించడంతో మాజీ ఎంపీ మార్గాని భరత్ మండిపడ్డారు. దీంతో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. దురుసుగా ప్రవర్తించిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిమాండు చేశాయి. ఈ సందర్భంగా మార్గాని భరత్ మీడియాతో మాట్లాడుతూ "మహిళలపై వరుసగా జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా ఫ్లెక్సీలోని రాజమండ్రి సిటీ ఈవీఎం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖంపై కోపంతో ఎవరైనా పేడ రాసి ఉండవచ్చు. అంత మాత్రం చేత బీసీ వర్గానికి చెందిన మహిళా నాయకురాలు అనూ యాదవ్ ను అరెస్టు చేసి ఎలా తీసుకు వస్తారని" ప్రశ్నించారు. తుని, రాజమండ్రి ప్రభుత్వ వసతి గృహంలో జరిగిన సంఘటనలపై మహిళలు ప్రశ్నిస్తే ఈవీఎం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కేసు పెట్టిస్తారా అని ఆయన నిలదీశారు. అసలు బాలికల వసతి గృహం వద్ద ఈవీఎం ఎమ్మెల్యే ఫ్లెక్సీ ఎందుకు, దానికి పర్మిషన్ ఉందా అని ఆయన ప్రశ్నించారు. మోరంపూడి ఫ్లై ఓవర్ వద్ద తన పేరుతో ఉన్న శిలా ఫలకాన్ని ఆదిరెడ్డి వాసు అనుచరులు గునపాలతో బద్దలు కొట్టినప్పుడు తాను ఫిర్యాదు చేసినా ఎవరి మీద చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు మాత్రం పేడ రాశారని ఏకంగా పది మంది పోలీసులు అనూ యాదవ్ ఉంటున్న అపార్టమెంట్ కు వెళ్ళి అరెస్టు చేయడమేమిటని భరత్ నిలదీశారు. ఇది ఆమె గౌరవానికి భంగం కలిగించడమేనని మండిపడ్డారు. ఎమ్మెల్యే మనిషి మద్యం సిండికేట్ కు సంబంధించి మాట్లాడిన ఆడియో బయట పెడితే ఎలాంటి చర్యలు తీసుకోని పోలీసులు మహిళను రెండు గంటలు స్టేషన్ లో కూర్చోబెట్టారని ఆయన విమర్శించారు. వారిపై కోర్టులో కేసు వేస్తామని హెచ్చరించారు. అప్పటికీ ఇప్పటికీ పాలన ఎలా ఉందో ప్రజలు గమనిస్తున్నారని మార్గాని భరత్ వ్యాఖ్యానించారు. అనూ యాదవ్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఫ్లెక్సీపై పేడ రాసినట్లు సీసీ ఫుటేజీ ఉందని పోలీసులు చెబుతున్నారని, మరి నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు ఆడియోను తమ నాయకుడు మార్గాని భరత్ బయట పెడితే పోలీసులు చర్య తీసుకోలేదని విమర్శించారు. ఇలాంటి కేసులకు తాను భయపడేది లేదన్నారు. న్యాయవాది శంభూ ప్రసాద్ మాట్లాడుతూ 41 నోటీసులు ఇచ్చి పంపాల్సిన ఈ కేసులో పోలీసులు అతిగా స్పందించి అనూ యాదవ్ ను అరెస్టు చేసి స్టేషన్ కు తీసుకు వచ్చారని, దీనిపై న్యాయపరంగా పోరాటం చేస్తామని చెప్పారు.

# ఆహా ఏమి రుచి... తినరా మై మరచి!

### చిట్టి చీరమేను అదిరేను - మాంసాహార ప్రియులకి భలే ఇష్టం



**ముమ్మిడివరం (మనసులో మాట) అక్టోబరు 24:** చీరమీను..అరుదైన ఒక రకం చిట్టిచేప. గోదావరి నది బంగాళాఖాతంలో కలిసే ప్రాంతాల్లో, ముఖ్యంగా కోనసీమ ప్రాంతం లో ఉన్న పుదుచ్చేరి యానం లో దొరికే ఒక ప్రత్యేకమైన, అత్యంత విలువైన చేప.

ఈ చిన్న చేప చక్కని రుచి, పోషకాలతో కూడినది. సీజన్‌లో దొరుకుతుంది. ప్రత్యేక వేట పద్ధతులకు ప్రసిద్ధి చెందింది. చీరమీను స్థానికులకు మాత్రమే కాక, సీ ఫుడ్ ప్రియులకు కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది.

**చీరతో పట్టే చేప:**

చీరమీను ప్రధానంగా గోదావరి నది – సముద్రం కలిసే బురద నీటిలో దొరుకుతుంది. ఈ ప్రాంతం లో ఆక్సిజన్ సమృద్ధిగా ఉండటం వల్ల ఈ చేపలు గుడ్లు పెడతాయి. వర్షాకాలం సీజన్‌లో తూర్పు గాలులు వీస్తే, ఈ చేపలు నది ఒడ్డుకు చేరతాయి. వాటి రాకను పక్షులు గమనించి వాటిని తినడానికి నీటిపై ఎగురుతాయి. పక్షుల హడావుడి చూసి మత్స్యకారులు 'చీరమీను వస్తోంది' అని గుర్తిస్తారు. చీరమీను వేట ఒక సాంప్రదాయ ప్రక్రియ. మత్స్యకారులు చీరలకు ఒకవైపున షీట్లు కుట్టి వాటిని నీటిలో అమరిస్తారు. చేపలు వాటిలో చిక్కుకుంటాయి. చిన్న వలలు ఉపయోగించకుండా ఈ చేపలను చీరలతోనే సురక్షితంగా పట్టుకుంటారు. చీరలను ఉపయోగించి పడవలో వెళ్లి పట్టుకుంటారు కాబట్టి 'చీరమీను' అని పేరుపెట్టారు. ఈ చేప 1.7 సెంటీమీటర్లు వరకు పెరుగుతుంది.

చీరమీను సాధారణంగా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో లభిస్తుంది. వర్షాకాలంలో ఎక్కువగా దొరుకుతుంది. దీపాళి, నాగుల చవితి వంటి పండుగల సమయానికి చీరమీను మార్కెట్లలో అత్యధిక డిమాండ్‌లో ఉంటుంది. ఈ సీజన్‌లోనే స్థానికులు, ఆహార ప్రేమికులు దీన్ని ఆస్వాదిస్తారు. మాంసకృత్తులు, కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, నియాసిన్, సెలీనియం, ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు చీరమీను చేపల్లో పుష్కలంగా ఉంటాయి.

**రేటు అ "ధర" హో:**

శేరు వెయ్యి రూపాయలు నుండి 1500 రూపాయల వరకూ ఉంటుంది. చీరమీను అరుదుగా దొరుకుతుంది. వేట శ్రమతో కూడినది. కాబట్టి, మార్కెట్‌లో అధిక ధర పలుకుతుంది. దీన్ని గ్లాసు, తవ్వ, సేరు, కుంచం, బిందె, బకెట్లలో కొలిచి విక్రయిస్తారు. ఒక గ్లాసు చీరమీను చేపల ధర సుమారు రూ. 50–100. ఒక కుండి లేదా పెద్ద పాత్ర చేపల ధర రూ.10,000 వరకు ఉంది. కిలో ధర: రూ.500 – 1,500 (డిమాండ్‌ను బట్టి) పలుకుతుంది. ఇందువల్ల ఇది ఒక విలాసవంతమైన వంటకంగా మారింది. చీరమీను మాత్రమే కాక, దీని పిల్లలు కూడా ప్రాన్స్ వంటి అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి అవుతాయి.

మసాలా దట్టించి వండిన చీరమీను చక్కటి రుచి ఉంటుంది. కొంతమంది చీరమీను మినప్పిండి, చింత చిగురు, మామిడి కాయ, గోంగూర వంటి ఇతర పదార్థాలతో కలిపి వంటలు తయారు చేస్తారు. స్థానికులు పండుగల సమయంలో బంధు మిత్రులకు దీన్ని బహుమతిగా ఇచ్చి ఆనందిస్తారు.

# సుంకరపాలెంలో వైభవంగా లక్ష బిల్వార్చన

### శివనామస్మరణతో మారుమోగిన ఆలయం





**తాళ్లరేవు (మనసులో మాట), అక్టోబరు 24:** మండల పరిధిలోని సుంకరపాలెం గ్రామంలో కొలువై ఉన్న పురాతన శివాలయంలో శుక్రవారం లక్ష భిల్వార్చన పూజా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పవిత్ర కార్తీక మాసం సందర్భంగా శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వరస్వామివారి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థాన సంస్థాన వేద పండితులు అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధాని బ్రహ్మత్వంలో సుమారు 20 మంది పుణ్యదంపతులచే స్వామివారికి ఉదయం నుంచి గణపతిపూజ, రుద్రాభిషేకం, సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో అభిషేకాలు, అన్నాభిషేకం, మారేడు దళాలతో భిల్వార్చన. భద్రకాళీమాతకు సామూహిక కుంకుమార్చన, సూర్యనమస్కారాలు, దీపోత్సవం తదితర పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వరస్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతీయేటా కార్తీకమాసం తొలి శుక్రవారం నాడు లక్ష భిల్వార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్

**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 24...** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ని శుక్రవారం రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు,ఆత్రేయపురం ఎమ్,ఆర్,ఓ రాజేశ్వరావు ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వకుళమాత అన్నదాన భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బండారు



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 24...** కోనసీమ తిరుమల భక్తుల భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న వకుళమాత అన్నదాన భవనాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శుక్రవారం పరిశీలించారు. పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున దాత శ్రీరామరాజు రూ.1.50 లక్షలు అన్నదాన భవనంలో కిచెన్ నిర్మాణం, స్ట్రీమింగ్ బాయిలర్లు ఏర్పాటుకు విరాళంగా అందజేశారు, ఆనంద్ గ్రూప్ చైర్మన్ కాశీ విశ్వనాథరాజు వాటర్ ప్లాంట్, బయోగ్యాస్ ఏర్పాటుకు విరాళం అందజేశారు. దాతలు ముందుగా స్వామివారిని దర్శనం చేసుకుని అనంతరం ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి అన్నదాన భవనంలో కిచెన్, స్ట్రీమింగ్ బాయిలర్లు ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరావు పాల్గొన్నారు.

## మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు




**గండేపల్లి ( మనసులో మాట) అక్టోబర్ 24.** గండేపల్లి మండలం లో మండల స్థాయి భారత రాజ్యాంగ వ్యాచారచన , వక్రత్వ, క్విజ్ పోటీలను శుక్రవారం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లేపల్లి లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మండలంలోని ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు ప్రాథమిక ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలు నియోజకవర్గ స్థాయిలో ఈనెల 29 ,30 తేదీల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాయక్, వెంకట్ రెడ్డి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిఆర్ఎంటిసిలు లక్ష్మణరావు సుహాసిని తాతబాబు లు పాల్గొన్నారు.

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై

# ప్రభుత్వ మెడలు వంచుతాం

### వైయస్సార్సీపి ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ



**అనపర్తి (మనసులో మాట), అక్టోబర్ 24:** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఈ నెల 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహిస్తామని, గత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేదల పక్షపాతగా ప్రభుత్వ రంగంలో వైద్య కళాశాలలను తీసుకువస్తే, చంద్రబాబు వాటిని పీపీపీ విధానానికి మార్చి, పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్నారని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆక్షేపించారు. అనపర్తి లో ఈరోజు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వై ఎస్ ఆర్ సి పి ప్రజా ఉద్యమం పోస్టర్ ని, అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈనెల 28న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు)(అనపర్తి మండల పార్టీ కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్), సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి మార్కెట్ మాజీ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి), పోతుల ప్రసాద్ రెడ్డి(బుజ్జి) (బిక్కవోలు మండల పార్టీ కన్వీనర్), గుత్తుల వెంకటరమణ (పెదపూడి మండల పార్టీ కన్వీనర్), పేపకాయల వెంకటరమణ, కర్రి శ్రీ వెంకటరెడ్డి, కేత శ్రీనివాస్, నాగుమళ్ళ వీరభద్రరావు (వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి), అద్దంకి ముక్తేశ్వరరావు (రాష్ట్ర పార్టీ కార్యదర్శి(పార్లమెంట్)), వల్లభశెట్టి రామ సతీష్ (అనపర్తి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు), వార కుమారి (అనపర్తి గ్రామ సర్పంచ్), నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణ రెడ్డి (రంగంపేట మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్), కొండేటి భీమేశ్వర స్వామి (అనపర్తి నియోజవర్గం వైయస్ఆర్‌సీపీ బీసీ సెల్ అధ్యక్షులు %డ% ఎంపీటీసీ సభ్యులు), సత్తి సూరా రెడ్డి (పొలమూరు గ్రామ ఉప సర్పంచ్), సత్తి కనకా రెడ్డి (పొలమూరు గ్రామ ఎంపీటీసీ సభ్యులు), గుడాల మాచరావు, సత్తి హరి ప్రసాద్ రెడ్డి, వీరభత్తుల చంద్రశేఖర్ తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శనివారం 25 అక్టోబర్ 2025


# సమాజ మార్పునకు దిక్సూచిలా ఉండాలి

- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- వర్గల్ కావేరి వర్సిటీ, సీడ్ కంపెనీ సందర్శన



**వర్గల్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

విద్యార్థులు సమాజ మార్పునకు దిక్సూచిలా ఉండాలని, విజ్ఞానాన్ని వినియోగించి వ్యవసాయ ఉత్పత్తిని, సాంకేతికతను మరియు పరిశోధనలను అభివృద్ధి చేయాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలోని కావేరి యూనివర్సిటీ, కావేరి సీడ్స్ కంపెనీని సందర్శించారు. గవర్నర్ కు జిల్లా కలెక్టర్ కె హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ రెండు సంస్థలు తమ తమ రంగాల్లో సాధించిన అసాధారణ పురోగతి, విజయాలు, పరిశోధన మరియు అభివృద్ధి కార్యక్రమాలను యూనివర్సిటీ చాన్సిలర్ జీ.వి. భాస్కరరావు, వైస్ చాన్సలర్ డాక్టర్ వి.ప్రవీణ్ రావు వివరించారు. గవర్నర్ యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు మరియు పరిశోధకులను కలిసి వారితో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో తీసుకుంటున్న కార్యక్రమాల గురించి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మొదట కావేరి యూనివర్సిటీని సందర్శించి యూనివర్సిటీ ప్రొఫైల్ ను పరిశీలించారు. తదుపరి ఎంటమాలజీ , పాథాలజీ, సాయిల్ సైన్స్,బ్రీడింగ్ , ఫిజియోలజీ ల్యాబ్స్ ను మరియు విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్లో వివిధ రకాలైన డ్రోన్ టెక్నాలజీ, రోబో టెక్నాలజీ, త్రీడీ ప్రింటింగ్ ఏ.ఆర్, వి.ఆర్ మోడల్స్, మరియు అగ్రికల్చరల్ ఇన్నోవేషన్స్ ఆయన పరిశీలించారు. తర్వాత గవర్నర్ వర్మి కంపోస్ట్ కార్యక్రమాలను పరిశీలించి నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ రీసెర్చ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ రీసెర్చ్ సెంటర్లో టిష్యూ కల్చర్, జినోమిక్స్, స్పీడ్ బ్రీడింగ్, ప్లాంట్ హెల్త్ ల్యాబ్స్, జీన్ బ్యాంక్ లను సందర్శించి ఇవి చాలా అదునాతనంగా ఉన్నాయని అభినందించారు. కావేరి యూనివర్సిటీ చాన్సలర్ మాట్లాడుతూ గవర్నర్ సందర్శన విశ్వవిద్యాలయానికి ఒక గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల మొత్తం అభివృద్ధి కోసం విశ్వవిద్యాలయం తీసుకుంటున్న ప్రతిపాదనలు మరియు పథకాలను వివరించారు. వైస్ చాన్సలర్ మాట్లాడుతూ కావేరి యూనివర్సిటీ పరిశోధనలో కొత్త దారిని చూపించడానికి కట్టుబడి ఉందని, కావేరి సీడ్స్ కంపెనీతో సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు రాష్ట్ర వ్యవసాయ రంగానికి ఒక మనోబలం కలిగిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో వి.చంద్రకళ, వర్గల్ తాసిల్దార్ రఘువీరా రెడ్డి, ఏసిపి నరసింహులు, సిఐ మహేందర్ రెడ్డి, కావేరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ బి. శ్రీనివాసులు, స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్ హర్ష పొలసాని, అగ్రికల్చరల్ డీన్ ఏ. ప్రతాప్ కుమార్ రెడ్డి, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ కొండా శ్రీనివాస్, ప్రొఫెసర్లు,శాస్త్రవేత్తలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కర్నూల్ బస్సు దుర్ఘటన.. విచారం వ్యక్తం చేసిన గవర్నర్

**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

చిన్ని టేకూరు బస్సు ప్రమాదంలో 20 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనపై తన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని తెలియజేసారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ దారుణ ఘటన మన రహదారులపై భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని, ఇటువంటి విషాద సంఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని తెలియచేస్తుందని అభిప్రాయపడ్డారు.

## బస్సు ప్రమాదం ఘటన తీవ్రంగా కలచివేసింది

-మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళుతున్న ప్రైవేటు బస్సు కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదానికి గురి కావడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో పలువురు మృతి చెందారన్న వార్త తీవ్రంగా కలచివేసిందన్నారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నానని పేర్కొన్నారు.

# పోలింగ్ స్టేషన్లలో అన్ని సౌకర్యాలు

- -సీఈవో సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన అన్ని పోలింగ్ స్టేషన్లలో ఓటర్లకు ప్రాథమిక సౌకర్యాలు, సహాయ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని, సుగమమైన ఓటింగ్ అనుభవాన్ని నిర్ధారించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. మొదటిసారిగా, పోలింగ్ స్టేషన్ల బయట మొబైల్ ఫోన్ డిపాజిట్ కౌంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఓటర్లు తమ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసి ఈ కౌంటర్లలో ఉంచి, ఓటు వేసిన తర్వాత తిరిగి తీసుకోవచ్చున్నారు. వృద్ధులు మరియు వికలాంగులతో సహా అందరికీ ఓటింగ్ సులభంగా, అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. “పోలింగ్ రోజుకు ముందే ప్రతి బూత్ సిద్ధంగా ఉంటుంది, తద్వారా ఓటర్లు సౌకర్యవంతంగా, ఆలస్యం లేకుండా ఓటు వేయవచ్చు,” అని ఆయన పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో తాగునీరు, టాయిలెట్లు, వేచి ఉండే స్థలాలు, లైటింగ్, ర్యాంపులు, స్పష్టమైన సైన్‌బోర్డులు ఉంటాయన్నారు. ఓటు రహస్యాన్ని కాపాడేందుకు ప్రామాణిక ఓటింగ్ కంపార్ట్ మెంట్లు ఉపయోగించబడతాయని, ఓటరు సమాచార పోస్టర్లలో పోలింగ్ వివరాలు, అభ్యర్థుల జాబితా, గుర్తింపు కార్డు అవసరాలు, ఓటింగ్ సూచనలు ప్రదర్శించబడతాయన్నారు. ప్రతి పోలింగ్ స్థలంలో ఓటరు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేస్తారని, ఇవి బూత్ లెవల్ అధికారులచే నిర్వహిస్తారన్నారు. ఓటర్లు తమ పేరు మరియు బూత్ నంబర్‌ను ఓటరు జాబితాలో కనుగొనేందుకు సహాయపడతారన్నారు. తెలంగాణలోని పోలింగ్ స్టేషన్లను ఓటర్లకు మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు ఎన్నికల సంఘం చేస్తున్న ప్రయత్నాల్లో ఇవి భాగమని సీఈవో తెలిపారు.

# వికసిత్ భారత్‌కు యువశక్తే కీలకం

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- రోజ్ గార్ మేళా సందర్భంగా నియామక పత్రాలు అందజేత




**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

వికసిత్ భారత్ లో యువశక్తే కీలకమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో ఉన్న భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన 17వ రోజ్ గార్ మేళా సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి, కొత్తగా ఎంపికైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా నియమితులైన ఉద్యోగులను ఉద్దేశించి మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల్లో 11 లక్షలకుపైగా యువతకు ప్రధాన మంత్రి మోదీ చేతుల మీదుగా నియామక పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఉద్యోగాలు వికసిత భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించనున్నాయని ఆయన పేర్కొన్నారు. “ఇది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, దేశ అభివృద్ధిలో అర్థవంతమైన పాత్ర పోషించే అవకాశం” అని ఆయన అన్నారు. యువతను ఉద్యోగదారులుగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ తీసుకున్న చర్యలను గుర్తు చేస్తూ, స్టార్టప్‌లకు అందుతున్న బలాన్ని వివరించారు. “గత 11 ఏళ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలో వ్యవసాయం నుండి సాంకేతిక రంగం వరకు అనేక ఆవిష్కరణలు చోటు చేసుకున్నాయి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ డా. వీనా కుమారి డెర్మల్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సౌతర్న్ రీజియన్ అదనపు డైరెక్టర్ జనరల్ , హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ బసబ్ ముఖోపాధ్యాయ, సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ హైదరాబాద్ జనరల్ మేనేజర్, హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ ఎస్. ఆర్. వాజ్పే, డివిజన్ కార్పొరేటర్ డా. సురేఖ బీశ్వా మరియు తెలంగాణ సర్కిల్ పోస్ట్ కౌన్సిల్ డైరెక్టర్ సి. ఎం. సంపూర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పోస్టల్ విభాగం, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సెంట్రల్ జీఎస్టీ, కస్టమ్స్, సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ హైదరాబాద్, మౌలానా ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీ, ఐఐటీ హైదరాబాద్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, సిఎస్ఐఆర్-ఐఐసీటి హైదరాబాద్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఆదాయపు పన్నుశాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ, విమానాశ్రయ ప్రాధికార సంస్థ, సీఐఎస్ఎఫ్, ఎస్ఎస్‌బీ వంటి వివిధ శాఖలకు చెందిన సుమారు 80 మంది అభ్యర్థులు నియామక పత్రాలు స్వీకరించారు. దేశవ్యాప్తంగా 40 ప్రాంతాల్లో 17వ రోజ్ గార్ మేళా నిర్వహించబడింది. జాతీయ స్థాయిలో, వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా నియమితులైన యువతను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉద్దేశించి ప్రసంగించారు.

## ‘గురుపురబ్’కు సీఎం రేవంత్ కు ఆహ్వానం

### ముఖ్యమంత్రితో పంజాబ్ మంత్రుల భేటీ



**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

పంజాబ్ ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్న 350వ “గురుపురబ్” ఉత్సవానికి రావాలని సీఎం రేవంత్ రెడ్డిని పంజాబ్ మంత్రులు కోరారు. శుక్రవారం పంజాబ్ మంత్రులు సంజీవ్ అరోరా, గుర్మీత్ సింగ్ ఖుడియన్ రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటాం



- మంత్రి జూపల్లి కృష్ణ రావు

**జోగులాంబ గద్వాల్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

కర్నూలు జిల్లాలో జరిగిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడ్డ తెలంగాణ ప్రాంతానికి చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం ప్రమాద ఘటనా స్థలాన్ని జోగులాంబ గద్వాల జిల్లా అధికారులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బస్సు ప్రమాద ఘటనలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆరుగురు మృతి చెందారని, పదిమంది గాయాలతో బయటపడ్డారన్నారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు. మృతి చెందిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి రూ.5 లక్షలు, గాయపడ్డ వారికి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారన్నారు. ఈ ప్రమాదం బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో జరిగిందని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోనూ 2013లో పాలెం వద్ద జరిగిన ఘటనలో 48 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలు సుశిక్షకులైన డ్రైవర్లను నియమించుకునేలా, రవాణా శాఖ నియమ, నిబంధనలను కచ్చితంగా పాటించేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. మంత్రితోపాటు తెలంగాణ జెన్కో సిఎండి హరీష్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య. ఆర్డీవో అలివేలు, ఉండవెల్లి ఎమ్మార్వో ప్రభాకర్, తదితరులున్నారు.

# ‘విక్టోరియా పార్లమెంట్’ను సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

- లెజిస్లేటివ్ ప్రొసీజర్స్, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంటబిలిటీ తదితర అంశాలపై సుదీర్ఘ చర్చ
- తెలంగాణ - విక్టోరియా’ మధ్య ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్‌ను పెంపొందించేందుకు చొరవ చూపాలని కోరిన మినిస్టర్

**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం ‘విక్టోరియా పార్లమెంట్’ను సందర్శించారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ ‘లీ తార్లామిస్’, పార్లమెంటరీ సెక్రటరీ ‘షీనా వాట్’ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లెజిస్లేటివ్ ప్రొసీజర్స్, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంటబిలిటీ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. శాసనాల తయారీలో పౌరుల భాగస్వామ్యం పెరిగినప్పుడే పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్ ను వారికి వివరించారు. ట్రాన్స్‌పరెంట్, టెక్నాలజీ-ఎనేబుల్డ్, సిటిజన్-డ్రివెన్ గవర్నెన్స్ మోడల్స్ రూపకల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తుందని చెప్పారు. ‘తెలంగాణ - విక్టోరియా’ మధ్య ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్‌ను పెంపొందించేందుకు చొరవ చూపాలని కోరారు. ప్రగతిశీల విధానాలను అనుసరిస్తూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్న ‘తెలంగాణ’ లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని ‘లీ తార్లామిస్’, ‘షీనా వాట్’ తెలిపారు. ‘తెలంగాణ- విక్టోరియా’ మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# శానిటైజేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టండి

డిప్యూటీ కమిషనర్ కు కార్పొరేటర్ శ్రవణ్ వినతి



**మల్కాజిగిరి, అక్టోబర్ 24 (మనసులో మాట):**

ఓల్డ్ నేరెడీమేట్, చాణక్యపురి, ఆర్కే నగర్ ప్రాంతాల్లో శానిటైజేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిప్యూటీ కమిషనర్ సుల్తానాను కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందగర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ ఓల్డ్ నేరెడీమేట్, చాణక్య పూరి, ఆర్ కే నగర్ లలో ఆశించిన మేరకు పనులు జరగట్లేదని అన్నారు. అదే విధంగా టాక్స్ రెవెన్యూ సెక్షన్ వారు ఇష్టానుసారంగా మధ్య తరగతి వారికీ ఆస్తి పన్ను పెంచుతున్నారని, దానిని సవరించాలని కోరారు. కొన్ని సంస్థలు అడ్వర్టయిజ్మెంట్ బోర్డులు ఇష్టానుసారంగా పెడుతున్నారని, వారు నుంచి జీహెచ్ఎంసీకి రావాల్సిన డబ్బు రావడం లేదన్నారు. కార్యక్రమంలో శంకర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి కృషి

-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి, అక్టోబర్ 24 (మనసులో మాట):**

మత్స్యకారుల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ నల్లచెరువు కట్టపై గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం పరిధిలోని మత్స్యకారుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ఈ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం త్వరలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ మత్స్య సహకార సంఘ సభ్యులు, మత్స్యకారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భైంసా మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలి

కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

భైంసా మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, అమృత్ 2.%ా% పథకం కింద భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భైంసా మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ దోహదపడుతుందని అన్నారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తిచేయడంతో పాటు, సోషియో ఎకమిక్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. వివిధ జిల్లా శాఖ అధికారులు 15 రోజుల లోపు సంబంధిత డాటా మొత్తం అందజేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు చేసిన ప్రణాళికల వివరాలు అందించాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుతో మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, త్రాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు. మాస్టర్ ప్లాన్ అమలులో సంబంధిత అధికారులందరూ భాగస్వామ్యం అవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జి.ఐ.ఎస్ హబ్ డిటిసిపి ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్వినీ యాదవ్, డిటిసిపివో వరంగల్ ఆర్డీ జ్యోతి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాం

- రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



**వికారాబాద్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం కోట్ పల్లి ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల ప్రారంభోత్సవ కార్యక్రమానికి తాండూరు శాసనసభ్యులు బి.మనోహర్ రెడ్డి తో కలిసి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కోట్ పల్లి చెరువులో మూడు రకాలతో కూడిన 10 లక్షల పై చిలుకు చేప పిల్లలను వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులతో కలిసి వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... ముదిరాజు కుటుంబాలు కులవృత్తిని ఆధారంగా చెరువుల్లో చేపలను పట్టుకొని తమ కుటుంబాలను పోషించుకుంటారన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని సదుద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా పెద్ద ఎత్తున రిజర్వాయర్లు, ప్రాజెక్టులు,చెరువులలో చేప పిల్లలను వదలడం జరుగుతుందని ఆయన అన్నారు.గత ప్రభుత్వాలు మత్స్యకారులను సరిగ్గా పట్టించుకోలేదని చెరువుల్లో ఎన్ని చేపలను వదిలారో కూడా లెక్కలు లేవని ఆయన అన్నారు.జిల్లాలో ఒక కోటి 29 లక్షల చేప పిల్లలను వదిలేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం జరిగిందని దీనికి కోటి 7 లక్షల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 5 లక్షల మత్స్య కారుల కుటుంబాలకు జీవనోపాధి కలిగే విధంగా 123 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. మత్స్యకారులు ఏదైనా ప్రమాదాలకు గురి అయినట్లయితే కోటి 40 లక్షల ఉచిత బీమాకు గాను ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మత్స్యకారుల సంఘాల్లో సభ్యత్వ సమస్య ప్రధానంగా ఉందని ఇట్టి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు. తాండూరు నియోజకవర్గం లో శాసన సభ్యుల సహకారంతో నిర్మాణం చేపట్టడం సంతోషదాయకమని ఇందుకు ఎమ్మెల్యే కి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 120 కోట్ల నిధులను వెచ్చించి ముదిరాజుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాల్లో లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యతను తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కోట్ పల్లి ప్రాజెక్టులో ఎన్నడూ లేని విధంగా పది లక్షలకు పైగా చేప పిల్లలను వదలడంతో మత్స్యకారులకు ఆదయపరంగా లబ్ధి చేకూర్చే విధంగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మత్స శాఖ కార్పోషన్ చైర్మన్ మట్టి సాయి కుమార్, మురిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్,ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, స్పోర్ట్స్ చైర్మన్ శివా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, మత్స్య శాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస్, ఏడి వెంకన్న, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా పశుసంవర్ధక అధికారి సదానందం, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ , ఎంపీడీవో డానియల్, ముదిరాజ్ సంఘం జిల్లా ఇంచార్జ్ శ్రీధర్ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బయో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, అక్టోబర్ 24 (మనసులో మాట):**

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల మేనేజ్‌మెంట్‌పై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోగుల ఆరోగ్య భద్రత మరియు పర్యావరణ పరిరక్షణ కోసం ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల సక్రమ నిర్వహణ అత్యంత కీలకమని అన్నారు. ఆసుపత్రుల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను వర్గీకరించి, ప్రత్యేక కంటైనర్లలో నిల్వ చేయడం, వాటిని గుర్తించిన సర్టిఫైడ్ ఏజెన్సీల ద్వారా సమయానికి సేకరించి శాస్త్రీయంగా పారవేయడం అనివార్యమని కలెక్టర్ సూచించారు. ప్రతి ఆసుపత్రిలో బయో వ్యర్థాల నిర్వహణ బాధ్యత వహించే నోడల్ అధికారులు ఉండాలని, వారు ప్రతిరోజు రికార్డులను సక్రమంగా నమోదు చేసి, నియమిత సర్టిఫైడ్ ఏజెన్సీకి అందచేయాలని ఆదేశించారు. అసుపత్రుల పరిశుభ్రత, వ్యర్థాల నిల్వ ప్రదేశాలు, సేకరణ విధానం, రవాణా వాహనాల శానిటేషన్ వంటి అంశాలపై పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని అన్నారు. పర్యావరణ కాలుష్యం నియంత్రణ మండలి (%ూజదీ%) అధికారులు ఆసుపత్రులను తరచూ పరిశీలించి, బయో వ్యర్థాల నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు కూడా ప్రభుత్వ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం బయో వ్యర్థాల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలి. సిబ్బందికి శిక్షణలు ఇవ్వడం, రక్షణ పరికరాలను ఉపయోగించడం, వ్యర్థాలను క్రమపద్ధతిలో నిర్వహించడం తప్పనిసరి అని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఎంపీలు లేదా ఇతర వ్యక్తులు బయో వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో లేదా మున్సిపాలిటీ వ్యర్థాలతో కలిపినట్లయితే, కఠిన చర్యలు తీసుకోవాలని, వారిపై పెనాల్టీ విధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షణను ప్రయోగాత్మకంగా జిల్లా లో ఒక ప్రాంతంలో అమలు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు ఆసుపత్రులు, ఆర్ఎంపీల అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించి, బయో వ్యర్థాల సురక్షిత నిర్వహణ, నియమావళి భద్రతా చర్యలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే, జిల్లావ్యాప్తంగా ఆసుపత్రులలో అవగాహన కల్పించేందుకు గోడపత్రికలను రూపొందించమని సూచించారు.



ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన భద్రతా అధికారులకు ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారి విజయలక్ష్మి, డిసిహెచ్ ఓ రవిబాబు, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ డీ.ఈ. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సుజాత, మణుగూరు మున్సిపల్ కమిషనర్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి

- 407 పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేశాం
- జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్



**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజవర్గ ఉప ఎన్నిక కు సంబంధించి 407 పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ తెలిపారు. జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ముగిసిన దృష్ట్యా జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో హైదరాబాద్ జాయింట్ పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ తో కలిసి జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు, నోటా తో కలిపి మొత్తం 59 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. ఈవీఎంల ద్వారా ఈ ఎన్నిక కోసం 4 బ్యాలెట్ యూనిట్లను వాడుతున్నట్లు తెలిపారు. ఫలితంగా ఓటింగ్ కంపార్ట్మెంట్ సాధారణ సైజు కంటే పెద్దగా ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ప్రిసైడింగ్ అధికారికి తప్ప ఓటర్లకు, ఏజెంట్లకు, ఇతర పోలింగ్ పర్సన్ లు , భద్రతా సిబ్బందికి అనుమతి లేదని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పు గుర్తింపు కార్డు కాదని, ఇది ఓటర్ల సౌలభ్యం, సమాచారం కోసం మాత్రమే ఉద్దేశించిందని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన 12 ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తమ వెంట ఓటర్లు తీసుకురావడం తప్పనిసరి అన్నారు. ఉప ఎన్నిక పోలింగ్ కోసం 600 ప్రిసైడింగ్ అధికారులు, 600 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1200 మంది ఓపిఓ లను పోలింగ్ పర్సన్ లుగా వినియోగించుకోనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలిపేందుకు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం వర్గం పరిధిలో విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పోలింగ్ సమయంలో మహిళల కోసం ప్రత్యేక క్యూ లైన్ లో ఉంటాయన్నారు. దివ్యాంగ ఓటర్ల కోసం రవాణా సౌకర్యం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకూ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 2.83 కోట్ల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఎంసీసీ ఉల్లంఘనలకు పాల్పడ్డ 11 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. సోషల్ మీడియాలో మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి తప్పుడు ప్రచారం చేస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఈ సారి ఎన్నికలలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల సౌకర్యార్థం పలు నూతన విధానాలను చేపట్టిందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులను సరిగ్గా గుర్తించేందుకు వీలుగా బ్యాలెట్ యూనిట్లలలో ఉంచే పేపర్ లో అభ్యర్థుల ఫోటోలను కలర్ లో ముద్రించనుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ అసిస్టెంట్ కేంద్రమ-ను పెడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. అలాగే ప్రతి పోలింగ్ లొకేషన్ లో మొబైల్ డిపాజిట్ కౌంటర్ ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులలో ఓటర్ల సీరియల్ నంబర్ ,పార్ట్ నంబర్ ను పెద్ద అక్షరాలతో, స్పష్టంగా చదవడానికి వీలుగా ముంద్రిస్తుందన్నారు. బీఎల్ఓల చేతనే ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ ఉంటుందని స్పష్టం చేశారు. వీటి ముద్రణ పూర్తయిందని రేపటి నుంచి పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. బిఎల్ఓ కాకుండా ఇతరులు ఎవరు పంపిణీ చేసిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సన్నద్ధంగా పోలీస్ యంత్రాంగం

హైదరాబాద్ జాయింట్ పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు పోలీస్ యంత్రాంగం సన్నద్ధంగా ఉందని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో పారా మిలిటరీ ఫోర్స్ ను మోహరిస్తారని తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, విజిలెన్స్ ఏఎస్పీ నరసింహ రెడ్డి, వెస్ట్ జోన్ డీసీపీ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ అపూర్వ రావు , పీఆర్ఓ దశరథం తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

- సామాజిక సేవ వంటి వాటితో మానసిక ఒత్తిడిని అధిగమించొచ్చు
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం




**కరీంనగర్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కళాశాల, పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో హాజరై.. కలెక్టరేట్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో రంగోలి, వాల్ పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని, ఇందులో భాగంగా జిల్లాలో వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున ఈ అవగాహన కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారని తెలిపారు. వివిధ రకాల ఒత్తిళ్ల కారణంగా అనేకమంది డ్రగ్స్ కు బానిసలవుతున్నారని అన్నారు. మత్తు పదార్థం మానసికంగా, శారీరకంగా తీవ్ర నష్టం చేస్తుందని తెలిపారు. సమస్యను పరిష్కరించుకునేందుకు, ఒత్తిళ్లను అధిగమించేందుకు అనేక మార్గాలు ఉన్నాయని అన్నారు. స్నేహితులతో మాట్లాడడం, పుస్తకాలు చదవడం సామాజిక సేవ వంటి వాటితో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. మత్తు పదార్థాల నివారణకు జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం విధులు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజా రక్షణ కోసం పోలీసు వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. డ్రగ్ సంబంధిత సమాచారం నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

### స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయం: సుడా చైర్మన్

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం స్వచ్ఛంద సంస్థలు, అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కరీంనగర్ జిల్లాలో ఉన్నతాధికారులు మత్తు పదార్థాల అనర్థాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని తెలిపారు.

### మత్తుతో యువతపై తీవ్ర ప్రభావం : మున్సిపల్ కమిషనర్

మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం యువత, విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతుందని, వారి భవిష్యత్తును అంధాకారంలోకి నెట్టుతుందని అన్నారు. విద్యార్థులు, యువత ఒత్తిడిని అధిగమించేందుకు స్నేహితులు, తల్లిదండ్రులతో మాట్లాడటం, పుస్తకాలు చదవడం క్రీడలు, ఆటలు ఆడడం వంటివి అలవర్చుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల నివారణకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు మత్తు పదార్థాల నివారణ పై చేసిన నృత్య రూపకం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీమ్ రావ్, డీఐఓ, బి గంగాధర్, సిడిపిఓ సబిత, ఎన్ఎంబీఏ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ రిజర్వాయర్ ను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాద్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

వర్ని మండలం సిద్ధాపూర్ వద్ద నిర్మిస్తున్న రిజర్వాయర్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం సందర్శించారు. ఎలాంటి సాగు నీటి సౌకర్యం లేని నిజాంసాగర్ నాన్ కమాండ్ ఏరియా పరిధిలోకి వచ్చే ప్రాంతాలకు సాగు నీటిని అందించేందుకు ఉద్దేశించిన ఈ రిజర్వాయర్ నిర్మాణం ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, నిర్మాణ పనుల విషయంలో ఎదురవుతున్న అడ్డంకులు, సాంకేతిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. పక్షం రోజుల క్రితం సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులను పరిశీలించిన కలెక్టర్, తాజాగా శుక్రవారం మరోమారు క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. బండ్ నిర్మాణం నిమిత్తం సరిహద్దు ప్రాంతాల నిర్ధారణ కోసం రెవెన్యూ, అటవీ, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలకు చెందిన అధికారులతో పరిశీలన జరిపారు. వాహనాలు వెళ్ళేందుకు వీలు లేకపోవడంతో కాలి నడకన వాగులు, కొండలను దాటుతూ, రిజర్వాయర్ బండ్ నిర్మిస్తున్న ప్రాంతానికి చేరుకుని, అక్కడి నుండి ఫారెస్ట్ గెజిట్ నోటిఫికేషన్ లో పొందుపర్చిన జిల్లా అటవీ సరిహద్దు ప్రాంతాన్ని పరిశీలించారు. హద్దుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థల వివాదానికి సంబంధించిన అంశాలపై తన వెంట ఉన్న బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, ఇతర అధికారులతో చర్చించారు. పరస్పర సమన్వయంతో హద్దులను పక్కాగా నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్ నిర్మాణ పనులకు ఆటంకాలు ఉత్పన్నం కాకుండా అవసరమైన అన్ని చర్యలు చేపడుతూ, పనులు వేగంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. అటవీ భూమి అవసరం అయిన పక్షంలో భూసేకరణ, అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని అన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సాయిలు తదితరులు ఉన్నారు.



# వ్యాసరచన పోటీలు

**వికారాబాద్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

పోలీస్ అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి మాట్లాడుతూ, దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టిన అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. విధి నిర్వహణలో దేశం కోసం,రాష్ట్రం కోసం అమరులైన పోలీసుల స్ఫూర్తిని, వారి ధైర్య సాహసాలను ఎప్పటికీ మర్చిపోకూడదని తెలిపారు. ఈ వ్యాసరచన పోటీల నిర్వహణ ముఖ్య ఉద్దేశం, ప్రస్తుత పోలీస్ సిబ్బందిలో అమరవీరుల త్యాగనిరతి, దేశభక్తిని మరింతగా పెంపొందించడమే అని పేర్కొన్నారు. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. వారి సేవలకు గుర్తింపుగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి పోలీస్ సిబ్బంది నిబద్ధతతో, అంకితభావంతో పనిచేయాలని, అమర వీరులు చూపిన బాటలో నడవాలని ఆయన తెలిపినారు.ఇట్టి కార్యక్రమం లో డి.సి.ఆర్.బి. డీఎస్పీ జానయ్య, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# రక్తదానంతో మరో ముగ్గురి ప్రాణాలు కాపాడచ్చు

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

**హన్మకొండ, అక్టోబర్ 24 (మనసులో మాట):**

రక్త దానం చేయడం ద్వారా మరో ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడగలమని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ సీపీ ప్రారంభించారు. ఈ శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితోపాటు స్థానిక యువత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వీరికి సీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రజలకు అభినందనలు, శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సిపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలక సభ్యుడు ఇవి శ్రీనివాస్ తో పాటు డాక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



# రేపు జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు



**కరీంనగర్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

సైక్లింగ్ యొక్క ప్రాముఖ్యత దృష్టిలో పెట్టుకొని జిల్లా అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర సైకిల్ అసోసియేషన్ మార్గదర్శకంలో ఇప్పటివరకు వివిధ రకాల పోటీలను నిర్వహించామని, ఈనెల 26వ తేదీన ఉదయం 6:30 గంటలకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీ లో అండర్-14, అండర్-17, అండర్-19, అండర్-21 మరియు 21 సంవత్సరాలు పైగా బాలబాలికలకు పోటీలను నిర్వహించనున్నట్లు కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ “అల్ఫోర్స్” డాక్టర్ వి,నరేందర్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు కెప్టెన్ డాక్టర్ బి.మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి సురభి వేణుగోపాల్, ప్రతినిధులు ఇ.రమేష్, జగదీశ్వర చారి తెలిపారు. కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అనేక స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలను మరియు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి హాజరై వారు మాట్లాడారు. సైక్లింగ్ చేయడం వలన ఎన్నో లాభాలు చేకూరుతాయని ప్రధానంగా ఆరోగ్యంగా ఉండగలుగుతారని మరియు కార్యకలాపాలను చాలా హుషారుగా నిర్వర్తించవచ్చని వారు చెప్పారు. పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారిని నవంబర్ 1, 2 తేదీల్లో యాదాద్రి భువనగిరి లోని హామిటాస్ పాఠశాలలో రంగారెడ్డి సైకిలింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే అంతర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలిపారు. పోటీల్లో పాల్గొనేవారు సైకిల్ తోపాటు వయస్సు ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని రావాలని వారు చెప్పారు. మరిన్ని వివరాలకు 9032762247 నందు సంప్రదించాలన్నారు. డాక్టర్ కెప్టెన్ బి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా జట్టుకు ఎంపికై కరీంనగర్ క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించేందుకు సంస్థలు దరఖాస్తు చేసుకోవాలి

## మైనార్టీ అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి

**పెద్దపల్లి, అక్టోబర్ 24 (మనసులో మాట):**

నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించేందుకు ఆసక్తి గల సంస్థలు నవంబర్ 6 లోపు దరఖాస్తులు అందజేయాలని జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ (ముస్లిం, బౌద్ధ, పార్సి, సిక్కు మరియు జైన) యువతీ యువకులకు స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడానికి ప్రభుత్వ, ప్రసిద్ధ ప్రైవేట్ సంస్థల నుండి ప్రతిపాదనలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రొఫెషనల్, ఐ.టి. రంగాలలో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుబంధమైన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ద్వారా ఉచిత శిక్షణ అందించబడుతుందని, ఇందు కొరకు ఆయా సంస్థల నుండి ప్రతిపాదనలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రతిపాదనల ద్వారా విద్యావంతులైన నిరుద్యోగ మైనారిటీ యువతకు ప్రస్తుత ఉద్యోగ మార్కెట్ లో అధిక డిమాండ్ ఉన్న రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎంపికైన సంస్థలు శిక్షణ ఇవ్వడమే కాకుండా, శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల శిక్షణా సంస్థలు తమ ప్రతిపాదనలను జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి, పెద్దపల్లి కార్యాలయానికి సంస్థ యొక్క రిజిస్ట్రేషన్ / ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ వివరాలు, చిరునామా, సంప్రదింపు నంబర్,నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అనుబంధ సర్టిఫికేట్ (తప్పనిసరి), గత మూడు ఆర్థిక సంవత్సరాల ఆదాయపు పన్ను రిటర్నులు, ఆడిట్ నివేదికలు, అందించిన నైపుణ్య శిక్షణల ప్రదర్శన, కోర్సు పూర్తి చేసిన సర్టిఫికెట్లు / సంబంధిత ప్రభుత్వ (రాష్ట్ర / కేంద్ర) సంస్థల ద్వారా జారీచేయబడిన వర్క్ ఆర్డర్లు, తృతీయ పక్ష అంచనా నివేదిక , సంస్థ అందించిన శిక్షణల విజయ గాథలు, ఫోటోలు, గత సంవత్సరంలో ఉపాధి కల్పించిన రికార్డులు లేదా బ్యాంకు స్టేట్‌మెంట్లు, జిల్లాలో ఉన్న శిక్షణా కేంద్రాల వివరాలు మరియు అక్కడ పని చేస్తున్న సిబ్బంది అర్హతల జాబితా తో కలిసి సమర్పించాలని స్పష్టం చేశారు. శిక్షణా సంస్థలు తమ ప్రతిపాదనలు అవసరమైన పత్రాలను పెద్దపల్లి జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం లో నవంబర్ 6 లోపు సమర్పించాలని జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బాన్సువాడలో మహిళా మండలి భవనం

## ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు పోచారం

**బాన్సువాడ, అక్టోబర్ 24 (మనసులో మాట):**

బాన్సువాడ పట్టణంలో ఎస్డీఎఫ్ నిధులు రూ.19 లక్షలతో నూతనంగా నిర్మించిన మహిళా మండలి భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భగా మహిళా సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేయర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్, అక్టోబర్ 24 (మనసులో మాట):**



జిల్లా లో లైసెన్స్ సర్వేయర్ల పరీక్షల నిర్వహణకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం తన చాంబర్ లో సంబంధిత అధికారులతో లైసెన్స్ సర్వేల పరీక్షల నిర్వహణ పై సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని, జిల్లా 26వ తేదీన ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) వికారాబాద్ లో లైసెన్సుడు సర్వేయర్ల అభ్యర్థులు 106, ఇది వరకే పరీక్ష రాసి ఫెయిల్ అయినవారు 35 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లుతెలిపారు. పరీక్షా సమయం ఉదయం 10 నుండి మద్యాహ్నం 1 వరకు, మధ్యాహ్నం 2 నుండి 5 వరకు ఉంటుందని తెలిపారు. పరీక్షకు గంట ముందే రావాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరీక్ష నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## 'కర్నూలు' బాధితులను పరామర్శించిన గద్వాల కలెక్టర్, ఎస్పీ



**గద్వాల, అక్టోబర్ 24 (మనసులో మాట):**

కర్నూలు జిల్లా చిన్నటేకూరులో బస్సు ప్రమాద స్థలాన్ని పరిశీలించి గద్వాల కలెక్టర్ బీఎం సంతోష్, ఎస్పీ శ్రీనివాస రావు పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ప్రమాదంపై సంబంధిత అధికారులతో చర్చించి, సహాయక చర్యలను వేగవంతం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని సహాయాలు అందించేందుకు కర్నూలు జిల్లా యంత్రాంగం తో కలిసి జోగులాంబ గద్వాల జిల్లా యంత్రాంగం కూడా కృషి చేస్తుందన్నారు. బస్సు ప్రమాదంలో చిక్కుకున్న ప్రయాణికుల కుటుంబ సభ్యులకు అవసరమైన సాయం అందించేందుకు 9912919545, 9440854433 నంబర్లతో హెల్ప్ లైన్ ఏర్పాటు చేశారు.

## గంగాధర పీహెచ్ సీ తనిఖీ



**గంగాధర, అక్టోబర్ 24 (మనసులో మాట):**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, పీఓ ఎమ్హెచ్ఎన్ డాక్టర్ సనా జవేరియాతో కలిసి గంగాధర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్, అవుట్ పేషెంట్ రిజిస్టరు లను, ఇతర రికార్డులను వెరిఫై చేశారు.ఎ న్ సి డి క్లినిక్ లో అసంక్రమిత వ్యాధుల బ్లూ మరియు రెడ్ రిజిస్టర్ లను, అందులో నమోదైన అధిక రక్తపోటు మరియు షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాల నమోదును పరిశీలించి వారికి మందులు ఇస్తున్న తీరును పరిశీలించారు. అవుట్ పేషెంట్ల తో మాట్లాడుతూ వారు అధిక రక్తపోటు మరియు షుగర్ వ్యాధికి సంబంధించి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందులను వాడుకోవాలని మరియు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకుని అందరూ ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులను వాడుకోవాలని మందుల ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. ఫార్మసీ స్టోర్స్ లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను దాని రోజువారి టెంపరేచర్ రికార్డులను పరిశీలించారు. ఐఇసి బోర్డును పరిశీలిస్తూ దానిపై ప్రదర్శించిన అధిక రక్తపోటు షుగర్ వ్యాధి మందులకు సంబంధించిన వివరాల స్పెసిమెన్ లను పరిశీలించారు. అదేవిధంగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఆరోగ్య కార్యక్రమాలని ప్రసారం చేస్తున్న టీవీ ప్రోగ్రాం ని పరిశీలిస్తూ హాస్పిటల్ పనివేళలలో ఎల్లప్పుడూ టీవీ పని చేస్తూ ఉండాలన్నారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో మహిళల రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ప్రసూతి గది పరిశుభ్రతలను పరిశీలించి అందులో ఉండాల్సిన అత్యవసర మందుల పరిశీలించి సిజేరియన్ కానుపు చేయించుకోవడం వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీల కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగేటట్లుగా గర్భవతులను మరియు వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. పీహెచ్సీ నార్మల్ డెలివరీ లను ఇంప్రూవ్ చేయాలన్నారు. కార్యక్రమంలో పిఓ ఎమ్ హెచ్ఎన్ డాక్టర్ సనా జవేరియా, గంగాధర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్వేత పాల్గొన్నారు.

## కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలి

### వనపర్తి లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్



**వనపర్తి, అక్టోబర్ 24 (మనసులో మాట):**

ప్రజలు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన చేసుకోవటం వల్ల తమ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించినవారవుతారని వనపర్తి లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ అన్నారు. జన సురక్ష 2025 కార్యక్రమం లో భాగంగ జూలై 1 నుండి అక్టోబర్ 31 వరకు లీడ్ బ్యాంకు కార్యాలయము బ్యాంకు బ్రాంచీల యొక్క సహకారముతో జిల్లాలో జన సురక్ష శిబిరాలు నిర్వహించారు. శుక్రవారం లీడ్ బ్యాంక్ కార్యాలయం, వనపర్తి జిల్లా యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రేవల్లి శాఖ ఆధ్వర్యంలో రేవల్లి మండలం లోని గౌరీదేవి పల్లి లో నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ మాట్లడుతూ 18 ఏండ్ల వయసు నిండిన ప్రతి ఒక్కరూ కేవలము రూ. 456 (పీ.ఎం.జే.జే వై(రూ. 436) పీ.ఎం.ఎస్.బీ వై-(రూ. 20)లతో ఈ రెండు బీమా చేయడం ద్వారా, కుంటుంబానికి ఆర్థిక భద్రత, ఆర్థిక భరోసా కల్పించిన వారమవుతామన్నారు. ప్రతి ఖాతాదారుడు కే.వై.సీ ని చేసుకొని ఖాతాలను పునరుద్ధరించుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల బారిన పడిన బాధితులు టోల్ ఫ్రీ నంబర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలనీ. జన సురక్ష కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు రేవల్లి బ్రాంచ్ మేనేజర్ సిబ్బంది, పంచాయతి కార్యదర్శి, బిజినెస్ కరస్పాండెంట్లు, సీ.ఎఫ్.ఎల్, ఎఫ్.ఎల్.ఎల్ కౌన్సిలర్లు, ఏ.పీ.ఎం, బ్యాంకు లింకేజీ, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పత్తి కే మద్దతు ధర


- **ఆదిలాబాద్ కలెక్టర్ రాజార్షి షా**



**ఆదిలాబాద్, అక్టోబర్24 (మనసులో మాట):**

రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రైతులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా రైతులకు క్వింటాకు రూ. 8,110 కనీస మద్దతు ధరను నిర్ధారించిందని, కాగా ప్రైవేట్ మార్కెట్ ధర సుమారు రూ. 6,500గా ఉన్నదని తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కలెక్టర్ వివరించారు. రైతులు "కపాస్ కిసాన్ యాప్" ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మార్కెట్ యార్డుల్లో తాగునీరు, విశ్రాంతి సదు-పాయాలు, తూకం యంత్రాలు, కంట్రోల్ రూమ్ వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీ నుండి పూర్తి స్థాయిలో పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఇప్పటికే రైతు సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి సూచనలను సేకరించినట్లు తెలిపారు. రైతుల మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసి, ముందస్తుగా స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించినట్లు వివరించారు. జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం 4,31,042 ఎకరాలు కాగా ఉత్పత్తి 33,46,926 మెట్రిక్ టన్నులుగా ఉందని వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో 33 జిన్నింగ్ మిల్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడిందని, రైతులు ఏవైనా సందేహాలు, సమస్యల కోసం దానిని సంప్రదించవచ్చని సూచించారు. అలాగే త్వరలోనే సోయా, మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవి, ఏడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, సీసీఐ బ్రాంచ్ మేనేజర్ పునీత్ రాటి, సెంటర్ ఇన్‌చార్జ్ ఎ. శరత్, చంద్రశేఖర్ రెడ్డి, ఏవో శక్తి పాత్రో, ఏఎం మార్కెటింగ్ (సీసీఐ) పూజ, దినేష్ బిస్త్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ




**ఆదిలాబాద్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

ఆదిలాబాద్ పట్టణ తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ రికార్డులను పరిశీలించి, దరఖాస్తుల స్వీకరణ నుండి ధృవీకరణ పత్రాల జారీ వరకు జరుగుతున్న విధానాన్ని సమీక్షించారు. ప్రజలు సమయానుసారంగా సేవలు పొందేలా తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే కుల, ఆదాయ, నివాస తదితర ధృవీకరణ పత్రాల దరఖాస్తులను ఆలస్యం చేయకుండా ప్రాధాన్యతతో పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేసి, నిజనిర్ధారణ అనంతరం ధృవపత్రాలను తక్షణమే జారీ చేయాలని ఆదేశించారు. అలాగే భూభారతి దరఖాస్తుల నిర్వహణలో ఖచ్చితత్వం పాటించాల్సిందిగా, ఇన్‌వర్డ్, అవుట్‌వర్డ్ రిజిస్టర్లను ప్రతిరోజూ సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. కార్యాలయంలో సమయపాలన పాటిస్తూ, పారదర్శకతతో పనిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో వర్క్ షాప్

**కరీంనగర్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల డెవలప్మెంట్ కమిషనర్ ఆధ్వర్యంలో "కాస్ట్ అండ్ కాంపోటేటీవ్స్ ఆఫ్ ఎంఎస్ఎంఈస్ ఇన్ ఇండియా" అనే అంశంపై కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో క్లస్టర్ స్థాయి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో ఎంఎస్ఎంఈ, సెబీ, ఇండస్ట్రీ జిఎస్టి, బ్యాంకింగ్ తదితర రంగాలకు చెందిన పలువురు అధికారులు మాట్లాడుతూ 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ ఉపాధి ఉత్పత్తి ఇచ్చే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక మార్పులు, సంస్కరణలు తీసుకొచ్చిందని తెలిపారు. వివిధ సంస్థల, పరిశ్రమల ప్రతినిధులు ఎంఎస్ఎమ్ఈలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కార మార్గాలు, సలహాలు సూచనలు ఈ వర్క్ షాప్ ద్వారా తెలియజేయాలని సూచించారు. తద్వారా సమస్యలు, సలహాలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపుతామని తెలిపారు. అనంతరం ఎంఎస్ఎమ్ఈల ఆవశ్యకత, అభివృద్ధి, వస్తువు ధరలు ఎలా తగ్గించి నాణ్యతగా ఎలా అందించాలి అనే అంశాలపై సంస్థలు, చిన్న పరిశ్రమల ప్రతినిధులకు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ వర్క్ షాప్ లో ఎం.ఎస్.ఎం.ఈ డెవలప్మెంట్ కమిషనర్ అంకిత పాండే, స్టేట్ జిఎస్టి డిప్యూటీ కమిషనర్ సిహెచ్ రవికుమార్, సెబి డిప్యూటీ మేనేజర్ వివిఆర్ ప్రసాద్, ఇండస్ట్రీ జెడి మధుకర్, ఎం.ఎస్.ఎం.ఈ జెడి సి.ఎస్.ఎస్.రావు, కె.వి.ఐ.బి సీఈవో వెంకటేశ్వర్, ఎల్.డి.ఎం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు సమయపాలన పాటించాలి



- ప్రజలకు మెరుగైన వైద్యం అందాలి
- ప్రీహెచ్ సీలో మందులు అందుబాటులో ఉండాలి
- జ్రిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

వైద్యులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యులకు సూచించారు. శుక్రవారం హవేలీ ఘనపూర్ మండలంలోని సర్దన గ్రామంలో ఉన్న పీహెచ్ సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పుస్తకాలను, మందులను పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వైద్యులందరూ తప్పకుండా సమయపాలన పాటించాలన్నారు. పేదలందరికీ ఉచిత నాణ్యమైన వైద్యం అందాలన్నారు. అందుబాటులో అన్ని రకాల మందులు కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

వానాకాలం సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు పై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లు, ఐకెపి ఏపిఎంలు, సీసీలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల మానిటరింగ్ అధికారులు, కార్యదర్శులు, పాయింట్ ఇంచార్జి లు, వ్యవసాయ శాఖ ఏడిలు, ఏఈఓలు, ఏఓలు, రైస్ మిల్లర్ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్న దృష్ట్యా కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లు చేపట్టవలసిన జాగ్రత్తలు, సూచనలు ఆయా శాఖల అధికారులు తెలిపిన విధంగా తప్పని సరి పాటించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో నీడ కల్పించేలా టెంట్, తాగు నీరు, కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు జిల్లాకు 45 ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ లు వారం రోజుల్లో రానున్నాయని తెలిపారు. రైతులు ఆరబోసి తాలు, లేకుండా నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యం తీసుకువచ్చేలా నాణ్యతా ప్రమాణాల గురించి వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. నాణ్యతా ప్రమాణాలు,నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యం ను మాత్రమే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రంలో ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా రైతులకు నాణ్యత ప్రమాణాలు తేమ శాతం ఉన్న ధాన్యం కు సీనియారిటీ ప్రకారం టోకెన్ లు జారీ చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుకు కొనుగోలు పత్రం జారీ చేయాలని, కొనుగోలు పత్రం తీసుకున్న రైతులు ఎట్టి పరిస్థితుల్లో మిల్లర్ వద్ద కు వెళ్లవద్దని తెలిపారు. కొనుగోలు పత్రంలో సూచించిన విధంగా మాత్రమే ధాన్యం ఆలస్యం చేయకుండా మిల్లర్ లు దిగుమతి చేసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సీజన్ పూర్తి అయ్యే వరకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, వివిధ శాఖల సిబ్బంది సమన్వయంతో కొనుగోళ్లు ఎటువంటి సమస్యలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులపై రైతులకు వ్యవసాయ అధికారులు తెలియ చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో వర్షం లో ధాన్యం తడవకుండా టార్పాలిన్ లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రంకు తీసుకు వచ్చిన వెంటనే ఓ.పి.ఎం.ఎస్.లో రైతు వివరాలు అప్ లోడ్ చేయాలని అన్నారు. హార్వెస్టర్ యజమానులతో సమావేశం జరిపి వారికి ఆర్.పి.ఎం 18 నుండి 19 వరకు ఉండేలా,ఇతర సూచనలు తెలుపాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు పాల్పడిన,నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డి.ఆర్.డి.ఓ నర్సింహులు,జిల్లా సహకార అధికారి శంకరాచారి,పౌర సరఫరాల సంస్థ డి. ఎం.రవి నాయక్,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణుగోపాల్,జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి,సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# జీ ప్లస్ వన్ తరహాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం



- హర్షం వ్యక్తం చేస్తున్న చిన్న ప్లాట్ లబ్ధిదారులు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగాం, అక్టోబర్ 24 (మనసులో మాట):**

చిన్న ప్లాట్లలో ఇందిరమ్మ ఇళ్లను జీ ప్లస్ వన్ పద్ధతిలోనూ నిర్మాణం చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శు క్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగం గా స్థలం ఉన్న వారికి ప్రభుత్వం నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంచి సడలింపు ని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. గ్రౌండ్‌ఫ్లోర్‌లో 400 చ.అ నిర్మాణం చేపట్టలేని ప్లాట్లలో జీ ప్లస్ వన్ పద్ధతిలో కట్టుకునేందుకు సర్కారు సడలింపు ఇచ్చిందని, కనీస కార్పెట్ ఏరియా 323 చదరపు అడుగులు ఉండాలని పేర్కొందని, కిచెన్, బాత్‌రూం, టాయిలెట్ కచ్చితంగా ఉండాలని జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో రూఫ్ నిర్మించాక రూ.లక్ష, మొదటి అంతస్తు రూఫ్ లెవెల్ వరకు కాలమ్స్ నిర్మించాక మరో రూ.లక్ష, గోడలు నిర్మించిన అనంతరం రూ.2 లక్షలు, నిర్మాణం పూర్తయ్యాక రూ.లక్ష నగదును విడుదల చేస్తారన్నారు. ఇప్పటివరకు 5793 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా... అందులో 4,950 గ్రౌండింగ్ అయ్యాయని, 2,322 బెస్మెంట్, 833 రూఫ్ లెవల్, 920 స్లాబ్ లెవల్,25 గృహాలు పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి అయ్యాయన్నారు. జనగాం పట్టణానికి సంబంధించి 318 ఇల్లు మంజూరు కాగా, 259 గ్రౌండింగ్ అయ్యాయని, ఇద్దరు లబ్ధిదారులు అలాగే స్టేషన్ ఘనపూర్ లో ముగ్గురు లబ్ధిదారులు జీ ౦1 నిర్మాణమ్ కి దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇప్పటివరకు రూ.77.28 కోట్లు లబ్ధిదారులకు చెల్లించామన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, అక్టోబర్ 24 (మనసులో మాట):**

ఇందిరమ్మ ఇండ్లకు మంజూరి పత్రాలు అందుకున్న లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చందాపూర్,చిట్యాల గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లకు మంజూరి పత్రాలు అందుకుని ఇంకా ప్రారంభించని వారు త్వరగా ప్రారంభించి, నిర్మాణాలను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి దశల వారీగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. గ్రౌండింగ్ ప్రారంభించిన ఇళ్లు బెస్‌మెట్ లెవల్‌కు చేరితే మొదటి విడత బిల్లు చెల్లిస్తారని వివరించారు. సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పనులను నాణ్యవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులను అధికారులు పర్యవేక్షించాలన్నారు. పెండింగ్ లేకుండా లబ్ధిదారులకు నగదు పడే విధంగా చూసుకోవాలని, పెండింగ్ సమస్యలు ఏమైనా ఉంటే నివేదిక సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే లబ్ధిదారులకు ఇసుకకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

**గణితం పై ప్రత్యేక తరగతులు నిర్వహించాలి**

చందాపూర్ గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల గణితం మార్కుల నివేదికతో పాటు ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ గురించి ఆరా తీశారు. గణితంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, గృహ నిర్మాణ శాఖ డి.ఈ విఠోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీవో రవీంధర్, ఇతర శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ దాడులు

- బాడీ బిల్డింగ్ కోసం వాడే స్టెరాయిడ్లు, కార్డియాక్ స్టిమ్యులెంట్స్ అక్రమ నిల్వపై చర్యలు



**హైదరాబాద్ అక్టోబర్ 24 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అద్వర్యులో అక్రమంగా నిల్వ చేసి విక్రయిస్తున్న అనాబాలిక్-అండ్రోజెనిక్ స్టెరాయిడ్లు, కార్డియాక్ స్టిమ్యులెంట్స్‌పై ప్రత్యేక దాడులు నిర్వహించింది. ఈ పదార్థాలు బాడీ బిల్డింగ్ కోసం జిమ్ సభ్యులు దుర్వినియోగం చేసే అవకాశముండడం తో, డ్రగ్స్ కంట్రోల్ అధికారులు ఈ ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టారు. దీని భాగంగా శుక్రవారం నగరంలోని వివిధ ప్రాంతాల్లోని 20 జిమ్‌లలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీలు స్థానిక పోలీసుల సమన్వయం తో చేపట్టారు.



# ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

**పరిగి, అక్టోబర్ 24 (మనసులో మాట):**

వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీ పరిధిలోని తుంకుల్ గడ్డలో నూతనంగా నిర్మించిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను శు క్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల భద్రత, చట్ట పరిరక్షణ అని తెలిపారు. నూతన ఎక్సైజ్ స్టేషన్ ప్రారంభంతో ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందుతాయని తెలిపారు. కల్తీ మద్యం విక్రయం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని, ఇటువంటి అక్రమాలను అరికట్టేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యమే టీఆర్పీ సంకల్పం

- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజని కుమార్ యాదవ్

**వరంగల్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

తెలంగాణలో అగ్రవర్ణ పార్టీల కోటను బద్దలు కొట్టి బహుజన రాజ్యాన్ని స్థాపించేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) ఏర్పడిందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజనీ కుమార్ యాదవ్ ప్రకటించారు. టీ ఆర్ పి రాష్ట్ర కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హనుమకొండ శారద ఫంక్షన్ హాల్లో శుక్రవారం టిఆర్పి జిల్లా, నియోజకవర్గ కన్వీనర్లు, కో కన్వీనర్లు నియామకంపై ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇన్నాళ్లు బీసీల పేరుతో ఓట్లు సేకరించి అగ్రవర్ణాల పక్షాన నిలిచిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల అసలు స్వరూపాన్ని ప్రజల ముందుకు తెస్తామని హెచ్చరించారు. తెలంగాణలో బీసీలకు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అందే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాజకీయ రంగం మాత్రమే కాదు, విద్య, ఉ ద్యోగాలు, స్థానిక సంస్థల వరకు రిజర్వేషన్ అమలుకు టీఆర్పీ



కట్టుబడి ఉందని అన్నారు. మా వర్గాల ప్రజలందరినీ ఐక్యం చేసి బహుజనుల రాజ్యాన్ని తెలంగాణలో నెలకొల్పుతామన్నారు . తీన్మార్ మల్లన్న నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఉద్యమం మరింత బలంగా కొనసాగుతుంది. ప్రధాన రాజకీయ పార్టీలు తమ వైఖరిని మార్చుకోకపోతే వారికి తెలంగాణలో రాజకీయ సమాధి తప్పదని అన్నారు. రాబోయే 100 రోజుల్లో బహుజనుల డంక తెలంగాణ అంతటా మోగబోతోందని ఆయన తెలిపారు. జిల్లా స్థాయి నాయకుల నియామకంపై సూచనలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరిగింది. మేమెంతో %-% మాకు అంత అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని నాయకులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో టీఆర్పీ జెండా ఎగురవేసి బహుజన ఉ ద్యమాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్తామని తీర్మానించారు. సమావేశాన్ని విజయవంతం చేసిన నాయకులకు రజనీ కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి పల్లబోయిన అశోకు ముదిరాజ్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని, వరంగల్ హనుమకొండ మహబూబాబాద్ జనగాం భూపాలపల్లి ములుగు జిల్లాల నియోజకవర్గ కన్వీనర్లు, కో కన్వీనర్లను నియమించడం కోసం టిఆర్పి ముఖ్య నాయకులతో చర్చ జరిగిందన్నారు. నాయకులందరూ వారి అభిప్రాయాలను తెలపడం జరిగిందని వారి అభిప్రాయాలను రిజర్వ్ చేసుకున్నామని టిఆర్పి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో టిఆర్పి వ్యవస్థాపకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని మల్లన్న ఆదేశాల మేరకు నియామకాలు చేపడతామన్నారు. మేమెంతో మాకు అంత నినాదంతోనే టిఆర్పి పార్టీ ఏర్పడిందన్నారు. కొద్ది మంది ఉన్నవాళ్లు ఇచ్చుడేంది ఎక్కువమంది ఉన్నవాళ్లు తీసుకునిందని మండిపడ్డారు. తెలంగాణలో పిరికిడు ఉన్నవాళ్లు ఇచ్చుడేంది గంపడం నోళ్లు తీసుకునేది తప్పన్నారు . టిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆలోచన మేరకు పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు అనేక స్పందన గ్రామాలలో కనబడుతుందన్నారు.

# పారిశుధ్యంపై దృష్టి సారించండి.

జిల్లా పంచాయతీ అధికారి



**పెద్దపల్లి, అక్టోబర్24 (మనసులో మాట):**

అధికారులు గ్రామస్థాయిలో శుభ్రత, వంద శాతం పన్నుల వసూళ్లు, ప్రజా సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారిఅన్నారు. ఎజెండా అంశాల అమలులో ఏ నిర్లక్ష్యం జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఐడీఓసీ మీటింగ్ హాల్‌లో జిల్లా పంచాయతీ అధికారి అధ్యక్షతన, బిల్ కలెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో టాక్స్ కలెక్షన్, సానిటేషన్, విజిబుల్ క్లీన్లినెస్, పబ్లిక్ ఇన్స్టిట్యూషన్స్ క్లీనింగ్, సేగ్రిగేషణ్ షెడ్ నిర్వహణ, ఫాగింగ్, సిటిజెన్ సర్వీసెస్, ట్రేడ్ లైసెన్సుల క్లియరెన్స్, డ్రింకింగ్ వాటర్ ఇష్యూస్, క్లోరినేషన్, రికార్డుల నవీకరణ, డీఎస్ఆర్, ఏఏపీ వినియోగం మరియు పీఎంఏవైజీ వంటి అంశాలపై చర్చించారు. సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారులు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# 'ఇందిరమ్మ' వివరాలు మొబైల్ యాప్‌లో నమోదు చేయాలి

- నాణ్యత, ప్రమాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వివరాలను లబ్ధిదారులు స్వయంగా మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకునే సౌకర్యం ఉన్నందున, దానిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలంటూ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులు ఆదేశించారు. లబ్ధిదారులు యాప్ ద్వారా నిర్మాణ దశలను, పనుల పురోగతిని తామే నమోదు చేసుకోవడం ద్వారా పర్యవేక్షణ సులభతరం అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం, మన బడి %-% మన నీరు, నర్సరీలు, ఆది కర్మయోగి, వన మహోత్సవం తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పథకం అమలులో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పనుల పురోగతిని తరచుగా పరిశీలిస్తూ, ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థా.స) రాజేశ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోని చబ్రా, డీఆర్డీఓ, హౌసింగ్, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమాచార నమోదుకు యాప్

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**వరంగల్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

నగరంలోని రహదారుల సమాచార నమోదుకు యాప్ రూపొందించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి చెత్త వాహన కదలికల సమాచారాన్ని అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రధాన కార్యాలయంలో గల ఐసిసిసి కేంద్రంలో తెరలపైన చెత్త తరలింపు వాహనాల కదలికలను ట్రాన్స్ ఫర్ స్టేషన్ లలో కొనసాగుతున్న పనితీరు జిపిఎస్ ట్రాకింగ్ తోపాటు నగరంలోని పలు పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఐసిసిసి కేంద్రం ద్వారా వచ్చిన సమాచారాన్ని క్షేత్ర స్థాయిలో రివీల్ చేయాలని పోతన నగర్ సెకండ్ ట్రాన్స్ఫర్ ఫర్ స్టేషన్ కు వాహనాలు ఏ విధంగా వెళుతున్నాయి అని వాల్ వీడియో లలో పరిశీలించారు. ఐసిసిసి కేంద్ర సిబ్బంది తో మాట్లాడిన కమిషనర్ వారు చేయాల్సిన పని విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. నగరం లోని అన్ని ప్రాంతాలకు వెంటనే రూట్ మ్యాప్ ను ఆప్టిమైజేషన్ (సమర్థవంతం గా) చేసుకుని పెట్టాలని ఇందుకోసం ప్రత్యేకం గా అప్లికేషన్ తయారు చేసుకుని సిద్ధంగా ఉండాలని ఇందులో వాహనాల మరమ్మతులకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉండాలని ఏ వాహనం ఎక్కడ ఆగిన వెంటనే అలర్ట్ (హెచ్చరిక)వచ్చే విధం గా ఉండాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఐ టి మేనేజర్ రమేష్ ఐసిసిసి ఇంచార్జి తేజస్వి డిజిటల్ ఇంజనీర్ నవ్య తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ సిక్తా పట్నాయక్



**కోస్గి, అక్టోబర్ 24 (మనసులో మాట):**

క్యాన్సర్ వ్యాధి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రారంభించారు. ఉదయం 9 గంటల ప్రారంభం అయినా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి నిపుణులైన వైద్యులచే క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్య విద్య కౌన్సెలింగ్, మహిళలకు పీ ఏ పీ స్మెర్, క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, మామోగ్రఫీ, అల్ట్రాసౌండ్ మెడ, అల్ట్రాసౌండ్ ఉదరం పెల్విస్, సోనో మామోగ్రఫీ, డిజిటల్ ఎక్స్ రే ఛాతీ,నోటి పరీక్షలన్ని నిపుణులైన వైద్యుల క్లినికల్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం నిర్వహింస్తరన్నారు. క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది మన ఆరోగ్యాన్ని కాపాడుకునే ముందస్తు జాగ్రత్త అని ఆమె తెలిపారు. ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడానికి ఈ స్క్రీనింగ్ దోహదపడుతుందని, ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కాగా ఈ శిబిరంలో మొత్తం 326 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోగా వారిలో 220 మహిళలు,106 మంది పురుషులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇస్ట్యూట్ డాక్టర్లు, సిబ్బంది, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ జయచంద్రమోహన్ డీఎం%ఢ%హెచ్వో, డాక్టర్ అనుదీప్, తహసీల్దార్ బక్క శ్రీనివాస్,ఎంపీడీవో శ్రీ ధర్ ఆయా సబసెంటర్ ల వైద్యులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాకు భగీరథుడే ఆదర్శం

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెద్దమందడి, అక్టోబర్ 24 (మనసులో మాట):**

భగీరథుడినే ఆదర్శంగా తీసుకుంటానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన భగీరథుడి విగ్రహాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టుదలలో భగీరథుడే ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అన్నారు. తాను ఎల్లవేళలా భగీరథ మహర్షినే ఆదర్శంగా తీసుకుంటానని సగరుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ అమలుపరిచి తెలంగాణను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికే రోల్డ్ మాడల్ నిలిచారన్నారు.రిజర్వేషన్ల ప్రకారం సగరులకు అవకాశం ఉన్నచోట గుర్తింపుని ఇస్తామన్నారు. పెద్దమందడి మండల కేంద్రంలో 20 లక్షల రూపాయలతో సగరుల సామూహిక భవనాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఉప్పర శేఖర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హరికిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యం, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చీర్ల విష్ణు సాగర్, జిల్లా అధ్యక్షులు, తిరుపతయ్య, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, ప్రభాకర్, రాధాకృష్ణ, లోకేష్, సుగురు మురళి, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం.. కాంగ్రెస్ పార్టీకే సాధ్యం



**రాయపోల్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

నిరుపేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మెదక్ జిల్లా ఇన్ చార్జి మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మనోహరాబాద్ మండలం కోనాయిపల్లి తాజా మాజీ సర్పంచ్ ప్రభావతి నర్సింలు కుమారుడు మధుసూదన్, అనూష ల వివాహం రాయపోల్ మండలం బేగంపేట ఫంక్షన్ హాల్ లో జరుగగా ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,నిరుపేదలకు రూ.500లకే సబ్సిడీ పై గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి నిరుపేదలను ఆదుకుంటుందన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి నిరుపేద ప్రజలను పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్, రాంసాగర్ గ్రామ ఉపాధ్యక్షులు రామకృష్ణ ఫంక్షన్ హాల్ యజమాని తీగుళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, అక్టోబర్ 24 (మనసులో మాట):**

ప్రజలకు సకాలంలో, సమర్ధవంతమైన వైద్య సేవలు అందించాలన్నారు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా నవంబర్ 1 నుండి 7 వరకు జరగనున్న జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమానికి సంబంధించి, కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, ముందస్తు ఏర్పాట్లను మరియు ఆరోగ్య కేంద్రాల స్థితిగతులను స్వయంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం పలు ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చాతకొండ పల్లె దవాఖాన మరియు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాలలో వైద్య సిబ్బంది హాజరు, ఔషధ నిల్వలు, శుభ్రత, శానిటేషన్, టీకా కార్యక్రమాల పురోగతి, గర్భిణీ స్త్రీలు మరియు శిశువులకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసూతి గది, ఔషధ నిల్వ గది, ఔషధ నిల్వల పట్టిక, ల్యాబ్, అవుట్‌పేషెంట్ విభాగం, శానిటేషన్ విభాగం, పేషెంట్ వేటింగ్ హాల్స్ సవివరంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచి, రోగులకు



అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రులు, బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ఆయుష్మాన్ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు పూర్తిగా సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం పర్యటనకు ముందు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి, అని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రతి ఆరోగ్య కేంద్రం సమర్థవంతంగా పనిచేయాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన సూచించారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణాల్లో శుభ్రత, పచ్చదనం మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, బయో వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం జరగకూడదని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఆరోగ్య సేవల నాణ్యతను పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి వైద్యుడు, సిబ్బంది రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, రోగులకు అవసరమైన సేవలు సమయానికి అందేలా చర్యలు కొనసాగించాలన్నారు. కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం పర్యటన విజయవంతం కావడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు మరియు వైద్య సిబ్బంది ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రండి.. కలిసి అద్భుతాలు ఆవిష్కరిద్దాం

- ఉమ్మడిగా పరిశోధనలు, సంయుక్త ప్రాజెక్టులు చేపడదాం
- ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులకు ఆహ్వానం
- ఆస్ట్రేలియా పర్యటనలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక భేటీ




మెల్బోర్న్/హైదరాబాద్, అక్టోబర్ 24 (మనసులో మాట):

అడ్వాన్స్ డ్ టెక్నాలజీస్, గ్లోబల్ హెల్త్ ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, సస్టైనబుల్ ఇంజనీరింగ్, క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ తదితర రంగాల్లో వినూత్న ఆవిష్కరణల కోసం తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని మెల్‌బోర్న్‌లోని ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానించారు. ఇక్కడి ప్రముఖ విద్యా సంస్థలను భాగస్వామ్యం చేస్తూ జాయింట్ రీసెర్చ్ ప్రోగ్రామ్స్, ప్రాజెక్టులు, ఫ్యాకల్టీ, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్‌లు, కో-ఇన్నోవేషన్ ఇనిషియేటివ్స్ ను చేపట్టాలని కోరారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం మెల్బోర్న్ లోని ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీని సందర్శించారు. అనంతరం ఉమ్మడి పరిశోధన, ఇన్నోవేషన్ బేస్డ్ కొలాబరేషన్, అకడమిక్ ఎక్స్ఛేంజ్ , స్టార్టప్ ల భాగస్వామ్యం తదితర అంశాలపై యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించారు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను 'గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ క్వాంటం కంప్యూటింగ్, తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్, టీ హబ్, టీ వర్క్స్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో వినూత్న ఆవిష్కరణలు, పరిశోధనలకు ఈ భాగస్వామ్యం మరింత ఊతమిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. "గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్" మారేందుకు అవసరమైన ఎకో సిస్టం కలిగిన తెలంగాణ లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు యూనివర్సిటీ అకడమిక్ అఫైర్స్ వైస్-ప్రోవోస్ట్ ప్రొఫెసర్ మ్యాథ్యూ గిలెస్పీ వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి పరిశోధనలు, సంయుక్త ప్రాజెక్టులను చేపట్టేందుకు వీలుగా రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీన్ రీసెర్చ్ ప్రొఫెసర్ లే హై వూ, డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ క్రిస్టోఫర్ థామ్సన్ తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక ఎమ్మెల్యే

**రాయపోల్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

మండలంలోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు హనుమా%శీ%డ్ల రాజిరెడ్డి మేనకోడలు చైతన్య రెడ్డి,హరిభూషణ్ రెడ్డిల వివాహం ప్రజ్ఞాపూర్ లోని బింగి ఎల్లయ్య ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- మెదక్ ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలి
- పెండింగ్ పనులు పూర్తి చేయాలి
- ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు

**మెదక్, అక్టోబర్ 24 (మనసులో మాట):**

ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం కలెక్టర్ సమీకృత కార్యాలయం లోని సమావేశ మందిరంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీ, పంచాయతీరాజ్, నీటిపారుదల, వ్యవసాయ, పౌరసరపర, స్త్రీ సంక్షేమ, పారిశ్రామిక, ఎస్సీ ఎస్టీ బీసీ అభివృద్ధి శాఖల, గృహ నిర్మాణ, విద్యుత్, మున్సిపాలిటీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని



రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నాను అన్నారు. నూతన పిహెచ్సి, సబ్ సెంటర్ల నిర్మాణం జరగాలన్నారు. రామాయంపేట హాస్పిటల్ కు నూతన డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కొత్తపల్లి బ్రిడ్జి, శంకరంపేట్.. మెదక్ రోడ్ పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. దూప్ సింగ్ తండా ఏడుపాయల రోడ్డు, ఏడుపాయల్లో మరుగుదొడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పాపన్నపేట్ ,కొత్తపల్లి కాలువల మరమ్మతులు చేయాలని రాయినపల్లి, కొంటూరులలో నిర్మాణాలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు ను మరింత వేగవంతం చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. లోడింగ్ అన్లోడింగ్ కు వాహనాలు సిద్ధం చేశామని, హమాలి కూడా పూర్తి అందుబాటులో ఉందన్నారు. అధికారుల సమన్వయంతో ధాన్యం సేకరణ త్వరగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో అపరిశుభ్రం, వీధి దీపాలు వెలగడం లేదని సమస్య ఉందని ఫిర్యాదులు వచ్చాయని, పంచాయతీ అధికారిని త్వరితగతిన ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ ,పట్టణ ప్రాంతాల్లో నిరంతరం పాగింగ్ జరగాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో కాలుష్య నివారణ చేయాలన్నారు. ప్రజలకు కాలుష్యం ఇబ్బంది ఉంటే ఎంత పెద్ద వారినైనా వదలకుండా ప్రజల గురించి నేను పోరాడుతానని ఉద్ఘాటించారు. అసలైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు అందించాలన్నారు. కొన్ని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై కరెంటు తీగలు వేలాడుతున్నాయని ఫిర్యాదులు వచ్చాయని దాని విద్యుత్ అధికారులు సరి చేయాలన్నారు.

**బాధ్యతగా వ్యవహరించాలి : కలెక్టర్**

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అధికారులు ప్రజలతో బాధ్యతగా వ్యవహరించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. పాత పనులు త్వరగా పూర్తి చేసి,నూతన పనులు ఎమైన ఉంటే ప్రణాళికలు చేసి పంపాలన్నారు. అధికారులు పంపిన ప్రణాళికలు ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. నిజమైన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. జిల్లాలో ఉన్న పెండింగ్ పనులన్నీ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప
శనివారం 25అక్టోబర్ 2025


# అంతర్జాతీయ ఆర్గానిక్ మేళాకు హరికృష్ణకు ఆహ్వానం



**పెనుమూరు, అక్టోబర్ 24 (మనసులో మాట):** గంగాధరనెల్లూరు నియోజకవర్గం పెనుమూరు మండలంకు చెందిన ప్రముఖ ప్రకృతి రైతు, పులిగుంటీ శ్వర ప్రకృతి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పసపల హరికృష్ణా రెడ్డికి న్యూ ఢిల్లీలోని భారత కళా మండపంలో నిర్వహించే అంతర్జాతీయ ఆర్గానిక్ మేళాలో పాల్గొనేందుకు ఆహ్వానం లభించింది. 2025 భారత ప్రభుత్వం న్యూఢిల్లీలో ఈ నెల 30 నుండి 31 వరకు నిర్వహించే ప్రపంచ ప్రకృతి పంటల మేళాకు ఆయనను ఆహ్వానించారు. హరికృష్ణారెడ్డి రైతు సాధికార సంస్థలో చిరుద్యోగిగా పనిచేస్తూ ,తనకెంతో ఇష్టమైన,అభిరుచి కలిగిన ప్రకృతి వ్యవసాయంలో గత దశాబ్ద కాలంగా వివిధ పంటలు పండిస్తున్నారు. ఇటీవల పులిగుంటీశ్వర ప్రకృతి రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని నెలకొల్పి 600 మంది రైతులను సభ్యులుగా చేర్చి ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులకు అందిస్తున్నారు. అలాగే పాఠశాల విద్యార్థులకు, మహిళా సంఘాల సభ్యులకు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నారు. తాను పండిస్తున్న పళ్ళు, కూరగాయలు,చిరుధాన్యాలు దేసీ వరి రకాలు సొంతంగా మార్కెట్ చేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి రైతు నేస్తం ఫౌండేషన్ 2020లో భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతులమీదుగా రైతు నేస్తం పురస్కారం అందించారు. నేడు అంతర్జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న ప్రకృతి పంటల మే ళాకు ఆయనకు ఆహ్వానం రావడం అభినందన నీయమని మండలంలోని రైతులు తెలిపారు. ఈ మేళాలో హరికృష్ణా రెడ్డి తాను పండిస్తున్న పంటలను, విలువ ఆధారిత వంటలను న్యూఢిల్లీ మేళాలో ప్రదర్శించనున్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రకృతి వ్యవసాయానికి, ఉత్పత్తులకు అంతర్జాతీయంగా ఉన్న డిమాండు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, రైతులు సమిష్టిగా ఎదగడానికి ఉన్న అవకాశాలు, రైతులకు కావలసిన అవసరాలపై ఉపన్యాసం (ప్రజెంటేషన్) అందించనున్నారు .రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న ఈ మేళాకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హాజరుకానున్నారు.

# మద్యం కుంభకోణంలో వాస్తవాలను వక్రీకరిస్తున్న జగన్

**పలమనేరు అక్టోబర్ 24 ( మనసులో మాట):** ఎవరో ఎక్కడో తప్పు చేస్తే దాన్ని ప్రభుత్వానికి పార్టీకి అంటగట్టేలా వైసిపి తప్పుడు ప్రచారం చేస్తోందని, వాస్తవాలను వక్రీకరించి మద్యం కుంభకోణంలో జగన్ రెడ్డి తమ కొండంత దోపిడీని కప్పిపెట్టుకునే కుట్ర నాటకం ఆడుతున్నారని పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి పేర్కొన్నారు. మద్యం కుంభకోణం అంశంపై స్పందిస్తూ ఆయన శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు... తమ అవినీతి, అక్రమాలను ఎదుటి వారిపై నెట్టడంలో జగన్ అండ్ కో పీ హెచ్ డి చేశారన్నారు. గత ఐదేళ్ల లిక్కర్ మాఫియాను నడిపి వేలకోట్లు దోచుకున్న విషయం పై నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్ కుట్రలకు ప్లాన్ చేశారన్నారు. అందులో భాగంగానే ములకలచెరువు,ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం అంశమని కోటకు ప్రభుత్వం ప్రతిష్ఠిన దెబ్బతీయాలని ఉద్దేశంతోనే కుట్రపూరితంగా కల్తీ మద్యం ఫార్ములాను తాడేపల్లి ప్యాలెస్ లో తయారు చేశారని తెలిపారు. జనార్దన్ రావు, జోగి రమేష్ చిన్ననాటి స్నేహితులు కావడంతో నకిలీ మద్యానికి పక్క ప్రణాళిక రచించారని దీంతోనే జోగి రమేష్ అనుచరుడు సురేష్ ములకలచెరువు కల్తీ మద్యం తయారీ కేంద్రం ఆచూకీ ఎక్సైజ్ అధికారులకు ఫోన్ చేసి చెప్పి వారి కుట్రను కూటమి ప్రభుత్వానికి ఆపాదించేందుకు ప్రయత్నించారన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి బాధ్యులపై చర్యలు



తీసుకున్నారని ఇప్పటికే కొలువురిని అరెస్టు చేయడంతో పాటు చట్టవిరుద్ధ చర్యలపై ప్రభుత్వం కఠిన వైఖరిన అవలంభిస్తున్నదన్నారు. దీనికి తోడు కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న జయ చంద్రారెడ్డి,కట్టా సురేంద్ర నాయుడులను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసి తగిన విచారణ చేపట్టాలని ఆదేశించడం జరిగిందని ఇది తమ ప్రభుత్వ,పార్టీ నిబద్ధతకు నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో ఆయనతోపాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ధర్మవరం రైల్వే స్టేషన్ మౌలిక సదుపాయాలపై సమీక్ష సమావేశం

**పలు అంశాలను సూచించిన ధర్మవరం ప్రజలు, మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ కుమార్**



**ధర్మవరం అక్టోబర్ 24 (మనసులో మాట):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దక్షిణ మధ్య రైల్వే స్టేషన్ లో ప్రజల సౌకర్యార్థం అనేక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసింది. నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు అమృత సంవాదం పేరుతో రైల్వేస్టేషన్లో ప్రజల సౌకర్యార్థం ఇంకా ఏమైనా మౌలిక సదుపాయాలను చేకూర్చాల్సి ఉందా, మరి ఇంకా స్టేషన్ యొక్క పనితీరు, అధికారుల యొక్క పనితీరు, ప్రయాణికులకు కావలసిన మౌలిక సదుపాయాలు గురించి సమీక్ష స్టేషన్ మేనేజర్ చల్లా నరసింహనాయుడు ఆధ్వర్యంలో డివిజనల్ అధికారి మనోజ్ కుమార్, శ్రీనివాసులు, అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేసినటువంటి ధర్మవరం పట్టణ ప్రజలతో పాటు మంత్రి సత్య కుమార్ కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ కుమార్ పలు అంశాలను అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాకుండా ధర్మవరం ప్రాంతంలో రైల్వే అండర్ బ్రిడ్జిలు దగ్గర నీరు నిలబడి ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటిని అతి త్వరలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. అంతేకాకుండా రైల్వే స్టేషన్ ఐదు, నాలుగు ప్లాట్ఫారంలో టికెట్ కౌంటర్లతో పాటు మరుగుదొడ్ల నిర్మాణం మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. అంతేకాకుండా స్టేషన్లో విఐపి లాగిన్ లో మాత్రమే మరుగుదొడ్లు ఉన్నాయి, ప్రతి ప్లాట్ఫారంకు కనీసం ఐదు మరుగుదొడ్ల నిర్మాణం ఏర్పాటు చేసేలా రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహులు, లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం అనంతశయన, జయన్న, బొట్టు కిష్ట, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

**ధర్మవరం అక్టోబర్ 24 (మనసులో మాట) :** అన్ని దానముల కన్నా అన్నదానం మిన్న అని సుబ్బదాసు భజన మందిరం, పిఆర్టి సర్కిల్, శ్రీ సత్య సాయి సేవ సమితి -2 నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు భజన మందిరంలో దాదాపు 1000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత వైద్య శిబిరమును నిర్వహించి 700 మందికి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సేవాదాతగా పుట్టపర్తి కు చెందిన ఇంజనీర్ శ్రీధర్, జోహాన్ వ్యవహరించడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలను దాము



పుట్టపర్తి బాబా ఆశీస్సులతో, సేవాదాతల సహకారంతో నిర్వహించడం మాకెంతో తృప్తిని, సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడమే మా లక్ష్యం



**ధర్మవరం అక్టోబర్ 24 (మనసులో మాట) :** విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడమే మా లక్ష్యము అని రుషి విద్యాలయ ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు ఆర్ట్స్ తో పాటు చిత్రలేఖనములో పోటీలను నిర్వహించారు. అనంతరం మొదటి మూడు బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ కూడా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ కరెంట్స్వరూపాసింగ్ మాట్లాడుతూ చదువుతోపాటు సృజనాత్మక శక్తి ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కూడా పాల్గొనడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ భాస్కర్, సీఈఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఏవో రంగారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ గుడి పాలకవర్గ ప్రమాణ స్వీకారం



**పలమనేరు అక్టోబర్ 24 ( మనసులో మాట) :** పలమనేరు శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో పాలకవర్గ చైర్మన్,సభ్యులచే ఈవో కమలాకర్ అధికారికంగా ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి కృషి చేయడంతో అమ్మవారి వైభవాన్ని మరింత పెంచేలా పనిచేయాలని అన్నారు. అదేవిధంగా అమ్మవారి కృప పాలకవర్గంతో పాటు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే తో పాటు పాలకవర్గానికి ఘనంగా సన్మాన కార్యక్రమం సాగింది. మరోవైపు నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి, ఏఎంసి చైర్మన్ రాజన్న,కూటమి నాయకులు ఆర్వీ బాలాజీ, కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్,కిరణ్, పసుపులేటి దిలీప్ కుమార్, జిల్లేడు అరుణ్, హరీష్, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్... శ్రీధర్ నాయుడు వైస్ చైర్మన్... శ్యామల చిన్నీ డైరెక్టర్ లు....విజయ శేఖర్ నాయకర్,ఐశ్వర్య లోకేష్ రోహిణి మురళీ,నాగరాణి ఆదెప్ప ఈశ్వర్ ప్రసాద్,పసుపులేటి రాజేష్ ఆనంద తీర్థ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవా గుణమును అలవర్చుకోవాలి



**ధర్మవరం అక్టోబర్ 24 (మనసులో మాట):** ప్రతి ఒక్కరూ సేవా గుణమును అలవర్చుకోవాలని శ్రీ సత్య సాయి సేవ సమితి- గాంధీనగర్ కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు, సహాయకులకు భోజనపు ప్యాకెట్లను వాటర్ ప్యాకెట్స్ లను ఆసుపత్రి సిస్టర్లచే పంపిణీ చేశారు. అదేవిధంగా గర్భిణీలకు ప్రత్యేకంగా స్వీట్లు కూడా పంపిణీ చేశారు. అనంతరం కన్వీనర్ నామా ప్రసాద్ మాట్లాడుతూ 360 మందికి భోజనపు ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. నేటి ఈ సేవా కార్యక్రమానికి దాతగా కీర్తిశేషులు ఆవులకుష్టప్ప జ్ఞాపకార్థం కుమారుడు శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు దాతలు సెల్ నెంబర్ 9966047044కు గాని 9030444065కు గాని సంప్రదించారని తెలిపారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి వారు చేస్తున్న సేవలు ఎంతో మందికి స్ఫూర్తినిస్తాయని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు పట్టణములోని దాతలు కూడా ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి తరపున వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సిపి పార్టీ పదవులు పొందిన వారికి ఘన సన్మానం



**ధర్మవరం అక్టోబర్ 24 (మనసులో మాట) :** పట్టణంలోని వైయస్సార్సీపి పార్టీ పదవులు పొందిన ఎస్టీషాల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవరకొండ రమేష్ ను, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం చౌడప్పను, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గరడంపల్లి నారాయణస్వామిని, రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కూనుతురు గోపాల్, అనుబంధ విభాగాలలో పదవులు వచ్చినందుకు పట్టణంలోని ఎన్జీవో హోం లో మిత్రులు, తోటి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా వీరందరినీ బడన్నపల్లి నరసింహులు, వారి మిత్రబృందం సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి, వచ్చే ఎన్నికల్లో తాము అహర్నిశలు కృషి చేస్తామని వారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బడనపల్లి నరసింహులు, బడనపల్లి ముట్ట, తేజ, నటరాజ, మల్లికా, పోతులయ్య, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## రైళ్లలో ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలి



ధర్మవరం అక్టోబర్ 24 (మనసులో మాట)బీ రైళ్లలో ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని టూ టౌన్ సి ఏ రెడ్డప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు రైల్వే స్టేషను పరిసర ప్రాంతములలో వారు తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను తనిఖీ చేసి అందరికీ హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం సిఐ రెడ్డప్ప మాట్లాడుతూ రైలు ప్లాట్ఫారం నందు గాని, రైళ్లలో గాని ఎవరైనా అనుమానంగా అగుపడితే వెంటనే డైల్ 100 కు ఫోన్ చేయాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోరాదని, విలువైన వస్తువులు, నగలు, పెద్ద మొత్తంలో నగదును రైళ్ల ప్రయాణంలో పోరాదని తెలిపారు. రైళ్ల ప్లాట్ఫారంలలో ఎవరైనా అనుమానితులు గాని, ఏదైనా సహాయం అడిగితే జాగ్రత్తగా మసులుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిబ్బంది

# ఎమ్మెల్యే చేతుల మీదుగా బాస్ భవన్ ప్రారంభం

**పలమనేరు అక్టోబర్ 24( మనసులో మాట):** పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సంఘం కార్యాలయ భవనాన్ని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. బాస్ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక గంగమ్మ గుడి షాపింగ్ కాంప్లెక్స్ నందు ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఎన్నో రోజులుగా భవనం నిర్మాణం ఏర్పాటు చేయడంతో ఇక కార్యక్రమాలు అక్కడ నిర్వహించుకోవచ్చును. బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ బాస్ భవనానికి గుణశేఖర్ నాయుడు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆ భవనాన్ని ఆయన కుమారుడు జిల్లేడు అరుణ్ చేతుల మీదుగా పూర్తి చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బాస్ సంఘ నాయకులు సుధాకర్ , రూపేష్,



కిరణ్, జిల్లేడుఅరుణ్, జనార్దన్,నరసింహులు, శ్రీధర్, పిజేసి బాబు,డిష్ రమేష్, కోటి, పగడాల ప్రవీణ్, శ్యామ్, ముని రాజా, నరేష్, సుబ్బ నాగయ్య, రఘునాథ్, జగ్గా, దొరస్వామి, శంకరన్న, చంద్రన్న, జన, లక్ష్మీపతి, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం,తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# లోతట్టు ముంపు ప్రాంతాల తనిఖీ -మున్సిపల్ కమిషనర్



**పలమనేరు అక్టోబర్ 24 ( మనసులో మాట):** పలమనేరు పురపాలక సంఘ పరిధిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా లోతట్టు ముంపు ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి పరిశీలించడం జరిగింది. పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు గంట ఊరు ఇందిరమ్మ కాలనీలలో పాడైపోయిన రోడ్లను పరిశీలించడం జరిగిందన్నారు. తక్షణ చర్యల్లో భాగంగా డబ్ల్యూ ఈ టి ఎం ఐ ఎక్స్ ద్వారా గుంతలను పూడ్చడం జరిగిందన్నారు. రాకపోకలకు అణువుగా జెసిబి సహాయముతో రోడ్లు చదును చేశారు. లక్ష్మీ నగర్ కాలనీ, గంట ఊరు, దండపల్లి రోడ్డు తదితర ప్రాంతాలలో పాడైపోయిన రోడ్లకు మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలందరూ కాచి వడపోసిన నీటిని త్రాగాలని అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. డిగ్రీ కళాశాల ఏరియా నందు ఈ ఎల్ ఎస్ ఆర్ ట్యాంకును సందర్శించడం జరిగిందన్నారు. నీటి సరఫరా క్లోరినేషన్, హెల్త్ డిపార్ట్మెంట్ వారితో కోఆర్డినేషన్ చేసుకోవాలన్నారు. నీటి నిల్వలు ఉన్న కొబ్బరి చిప్పలు, టైర్లు,తొట్టెలు, డ్రమ్ములు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, డివై ఈ ఈ సురేష్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ, పురపాలక సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని పోటీలలో పాల్గొనే
# విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి

**ధర్మవరం అక్టోబర్ 24 (మనసులో మాట):** విద్యార్థులను అన్ని పోటీలలో పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మండల స్థాయిలో వ్యాసరచన భక్తుత్వపు పోటీలను నిర్వహించగా, ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎంఈఓ లు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ లు మాట్లాడుతూ ఈ పోటీల్లో బిఎస్ఆర్ గర్ల్స్ హైస్కూల్ సి. సుమియా, బిఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాలలో పి. జస్వంత్, శాంతినగర్ మున్సిపల్ హైస్కూల్లో ఎస్. గణేష్ అనే విద్యార్థులు గెలుపొందడం జరిగిందని



తెలిపారు. తదుపరి ఈ విద్యార్థులకు నియోజకవర్గస్థాయిలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్లు రామకృష్ణ, కుళ్లాయప్ప, శ్రీనివాసులు, ప్రేమ్ సాగర్ లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్లకు రెవెన్యూ కోర్టులో తప్పక న్యాయం లభిస్తుంది



**ధర్మవరం అక్టోబర్ 24 (మనసులో మాట) :** సీనియర్ సిటిజనులకు రెవెన్యూ కోర్టులో తప్పక న్యాయం చేకూరుతుందని ఆర్డీఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని లోని కోటకు చెందిన గుంజర లక్ష్మమ్మ కూతురైన లక్ష్మీదేవికి దానవిక్రయం చేసి, బాగోగులు చూసుకోకపోవడంతో ఎన్నో సమస్యలను, మానసిక బాధలను అనుభవించిన తల్లి గుంజర లక్ష్మమ్మ కు చివరకు ఆర్డిఓ మహేష్ న్యాయం చేకూర్చారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ గుంజల లక్ష్మమ్మ (భర్త లేట్ గుంజర నారాయణస్వామి) అనే తల్లి కు ముగ్గురు కూతుర్లు ఒక కుమారుడు కలడని తెలిపారు. ఇందులో రెండవ కుమార్తె అయిన లక్ష్మీదేవికి దాన విక్రయం కింద సర్వే నెంబర్ 596-1, విస్తీర్ణం 59.50 సెంట్ల స్థలాన్ని ఇచ్చి, తన బాగోగులు చూడాలని తెలిపింది. అందుకు అంగీకరించిన లక్ష్మీదేవి కొన్ని రోజులు బాగానే చూసుకుందని, అనంతరం తల్లికి అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టడం వలన, ఆ బాధలు తాళలేక 5/2/2025 వ తేదీన ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. తదుపరి ఈ ఫిర్యాదును సీరియస్గా తీసుకొని పలుమార్లు కుటుంబ సభ్యులతో విచారణ జరపడం జరిగిందని, అనంతరం తల్లిని ఇబ్బందులకు గురి చేసింది వాస్తవం కావడంతో శుక్రవారం నాడు (24/10/2025) రెవెన్యూ కోర్టు ద్వారా కుమార్తె లక్ష్మీదేవికి ఇచ్చిన దాన విక్రయం స్థలమును తిరిగి తల్లి గుంజల లక్ష్మమ్మకు అప్పగిస్తూ సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా బాధితురాలు గుంజర లక్ష్మమ్మ, మనవడు మహేష్ మాట్లాడుతూ ఇటువంటి న్యాయం మాకు జరగడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, భవిష్యత్తులో మాలాంటి వారికి కూడా ఇలాంటి న్యాయం జరగాలని వారు తెలిపారు. రెవెన్యూ కోర్టులో ఇంత త్వరగా మాకు న్యాయం జరగడం పట్ల ఆర్డిఓ మహేష్కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై ఈనెల 28న ర్యాలీలు జయప్రదం చేయండి

**మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**

**ధర్మవరం అక్టోబర్ 24 (మనసులో మాట ):** ధర్మవరం నియోజక కేంద్రాలలో ఈనెల 28వ తేదీన మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయడానికి నిరసిస్తూ ర్యాలీని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారి స్వగృహంలో నియోజకవర్గ వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పోస్టర్లను వారు విడుదల చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే సామాన్య ప్రజలకు వైద్యం ఎలా అందుతుందని, పేద విద్యార్థులకు విద్య అందదు అని వారు స్పష్టం చేశారు. నేటి ఎన్డీఏ ప్రభుత్వం వివిధ పథకాలు, ప్రజలను ఎన్నో ఇక్కట్లకు



గురిచేస్తోందని తెలిపారు. అభివృద్ధి అన్న పథకానికి అర్థం ఉండేలా చూడాలని తెలిపారు. కావున నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు, ధర్మవరం, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాలలో ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# వాడ్రాపల్లిలో అట్టహాసంగా ప్రారంభమైన చెడుగుడు పోటీలు

**15 ఏళ్లుగా పోటీలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న టీడీపీ నేత మల్ల వరహానర్సింగరావు రాష్ట్రస్థాయి పోటీలను ప్రారంభించిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ**



**మునగపాక, మనసులో మాట, అక్టోబర్ 24:** గ్రామీణ ప్రజలు గుండె చప్పుడుగా బావించే కబడ్డీ ఆటకు జిల్లా తెలుగురైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరహా నర్సింగరావు ఊపిరిగా నిలుస్తున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ పేర్కొన్నారు. మండలంలో వాడ్రాపల్లి గ్రామం పెదరామాలయం ప్రధాన జంక్షన్ వద్ద మల్ల వరహా నర్సింగరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను గురువారం రాత్రి మాజీ ఎంపీపీ ఆడారి మంజు, మండల టీడీపీ అధ్యక్షుడు పెంటకోట విజయలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు ఉంటేనే ఆడేవారు బయటకు వస్తారని, వాడ్రాపల్లి గ్రామంలో 15ఏళ్లుగా నర్సింగరావు అటు వంటి నిర్వాహణ బాధ్యతలను తీసుకొని ఆదర్శంగా నిలుస్తున్నాడని తెలిపారు. జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా ఎన్టీఆర్ తీర్థం నిర్వహించి పలు రకాల ప్రోత్సాహక పోటీలుతో పాటు పేదలకు వస్త్రదానం చేయడమే కాకుండా నిరంతరం గ్రామస్తులకు నర్సింగరావు భరోసాగా నిలుస్తున్నాడని తెలిపారు. నిరంతరం గ్రామాభివృద్ధి కోసం నర్సింగరావు పడుతున్న తపన అభినందనీయమన్నారు. ఆయన సేవలను గ్రామస్తులు గుర్తించాలని కోరారు. మండల టీడీపీ అధ్యక్షుడు పెంటకోట విజయ్ మాట్లాడుతూ కనుమరుగవుతున్న కబడ్డీకి పూర్వ వైభవం తీసుకు రావడం కోసం నర్సింగరావు శ్రమిస్తున్నాడని తెలిపారు. తుఫాన్ ప్రభావం ఉన్నా రాజీపడకుండా పోటీలు నిర్వహించడం సాధారణ విషయం కాదన్నారు. జిల్లా తెలుగురైతు ప్రధాన కార్యదర్శి, కబడ్డీ పోటీలు నిర్వాహకుడు మల్ల వరహా నర్సింగరావు మాట్లాడుతూ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే తన అభిమతమన్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి, నాగులచవితి సందర్భంగా పోటీలు నిర్వహిస్తున్న విషయం గ్రామస్తులందరికి తెలిసిందేనన్నారు. కబడ్డీ పోటీలు ఆర్గనైజింగ్ బాధ్యతలను, ప్రోత్సాహకులుగా వాడ్రాపల్లి చిన్నరామాలయం యూత్, వాడ్రాపల్లి కబడ్డీ కింగ్స్, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు ఆడారి బాలాజీ, బూత్ కన్వీనర్ మల్ల శంకర్, మల్ల శేషు, విల్లూరి సూరిబాబు, కాండ్రేగుల రాము, విల్లూరి మహలక్ష్మినాయుడు, విల్లూరి



నాయుడుతో పాటు పలువురు కూటమి నాయకులు వ్యవహరిస్తున్నారని చెప్పారు.

# మోతాదుకి మించి యూరియా వలన తెగుళ్లు బెడద



**సబ్బవరం, (మనసులో మాట) అక్టోబర్ 24 :** మోతాదుకు మించి యూరియా చల్లడం వలన వరిలో తెగుళ్ళు బెడద అవుతుందని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సిహెచ్ సుబ్రమణ్యం తెలిపారు. నమోదు ప్రగతిని తెలుసుకునేందుకు శుక్రవారం ఇక్కడకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది రైతాంగానికి అవసరమైన యూరియా కంటే రెండు రెట్లు ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. మండలంలో ఈ ఏడాది 1338 హెక్టార్ల వరి సాధారణ విస్తరణ కాగా, 1306 హెక్టార్ల రైతులు నాటు వేశారన్నారు శాస్త్రవేత్తలు లెక్కల ప్రకారం ఎకరా వారికి 75 కిలోల యూరియా మూడు దపాలగా వేసుకోవాలి అన్నారు. ఈ లెక్కన మండలానికి 234 మెట్రిక్ టన్నులు యూరియా అవసరము కాక 220 మెట్లు టన్నులు రైతు సేవ కేంద్రం వచ్చిందన్నారు, ప్రైవేట్ డీలర్ షాపులకు 480 మెట్రిక్ టన్నులు నిల్వ చేయడం జరిగిందన్నారు.అయితే రైతులు పశుగ్రాసానికి అధికంగా వినియోగించినట్లు తెలిసింది అన్నారు అదేవిధంగా ఉద్యాన పంటల కు కూడా వినియోగించినట్లు సిబ్బంది గుర్తించారన్నారు మండలంలోని అన్ని రకాల పండ్లకు ఇ క్రాప్ నమోద జోరుగా జరుగుతుందన్నారు వరి పంట, ఉద్యాన పంటల వేచిన రైతులు సుమారు 8 వేల మంది ఉండగా ఇంత వరకు 6520 ఎకరాలు క్రాప్ నమోదు జరిగిందన్నారు. ఈనెలాఖరకు పూర్తవుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పోతల సత్యనారాయణ ఏఈఓ బాలరాజు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వదేశీ ఉత్పత్తులను వినియోగిద్దాం

**బిజెపి పాడేరు నియోజకవర్గ కన్వీనర్ కూడా కృష్ణారావు**



**అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం (మనసులో మాట) అక్టోబర్ 24:** స్వదేశీ ఉత్పత్తులను వినియోగిస్తూ దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుదామని బిజెపి పాడేరు నియోజకవర్గ కన్వీనర్, రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు పిలుపునిచ్చారు. కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గిరిజన భవన్ లో నిర్వహించిన పార్టీ మండల పదాధికారుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారావు మాట్లాడుతూ ఆత్మనిర్బర్ భారత్ పథక ముఖ్యోద్దేశాన్ని వివరించారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం వల్ల దేశీయంగా కంపెనీలు అభివృద్ధి చెందడంతో పాటు దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువుల్ని కొనుగోలు చేయాలని సూచిస్తూ స్వదేశీ వస్తువులు వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు విదేశీ వస్తువులు వాడకం వల్ల జరిగే నష్టం కలిగే ఇబ్బందులను ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ నూతనంగా ప్రవేశపెట్టిన జీఎస్టీ తగ్గింపు విధానం వల్ల పేద మధ్యతరగతి సామాన్య కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. మధ్య తరగతి కుటుంబీకులు వారికి ఎన్నో రకాల వస్తువులు ధరలు గణనీయంగా తగ్గడం వల్ల ఆయా కుటుంబాలకు మేలు చేకూరుతుందని వివరించారు. నూతన జీఎస్టీ అమలు వల్ల ప్రజలకు జరిగే మేలును గ్రామస్థాయి నుండి వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా పార్టీ బలోపేతానికి, పథకం వల్ల ప్రజలకు మేలు చేకూరే విధంగా వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వాటిని సద్వినియోగం చేసే విధంగా చైతన్య పరచాలని సూచించారు. పార్టీ మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పాడేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మంగతల్లి, గిరిజన మోర్చా అల్లూరి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ఓబీసీ మోర్చా అధ్యక్ష ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం,చక్రరావు మండల ప్రధాన కార్యదర్శులు పద్మరాజు, సన్యాసిరావు, పిఎసిఎస్ డైరెక్టర్ చంద్రరావు, వెంకటేశ్వరరావు, డివిడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వారాహి దేవిగా భూలోకమాంబ అమ్మవారు



**ఎలమంచిలి (మనసులో మాట) అక్టోబర్ 25:** పట్టణంలో తులసినగర్ లో వెలసిన శ్రీ భూలోకమాంబ అలాగే పాత వీధిలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి పంచరాత్రుల మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ దేవాలయాల వద్ద గడిచిన నాలుగు రోజుల నుండి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు ఆచరించారు. 5వ రోజైన శుక్రవారం నాడు భూలోకమాంబ అమ్మవారు వారాహి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ముత్తయిదువులతో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు ఆచరించారు. కమిటీ వారు రెండు దేవాలయాల వద్ద భక్తులు తాకిడి పెరగడంతో క్యూ లైన్లు ఏర్పాటు చేసి ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. రేపు శనివారం ఆఖరి రోజు నాగుల చవితి కావడంతో భక్తుల తాకిడి పెరిగే సూచనలు ఉండడంతో సర్కిల్ సిఐ ధనుంజయరావు అధిక సంఖ్యలో పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# వెంకటాపురంలో ఘనంగా నాగుల చవితి వేడుకలు

**మునగపాక, మనసులో మాట, అక్టోబర్ 24:** మునగపాక మండలం వెంకటాపురం గ్రామంలో నాగుల చవితి వేడుకలు శుక్రవారం సాయంత్రంఘనంగా జరిగాయి. విచిత్రము ఏమిటంటే నాగుల చవితి వేడుకలు ప్రతి గ్రామంలో శనివారం ఉదయం పూట జరుపుకుంటారు .కానీ మా గ్రామంలో పూర్వీకులు నుండి రాత్రిపూట పాలు పోస్తాం సాయంత్రం 6:30 గంటల నుండి ఆకాశంలో చుక్కని చూసి పుట్టలో పాలు పోస్తాం.రాత్రి 9 గంటల వరకు పుట్టలు వద్ద చాలా సందడిగా ఉంటాది. పూర్వీకులు నుండి వస్తున్న ఆనవాయితీని గ్రామస్తులందరూ ఇప్పటికీ పాటిస్తున్నందున గ్రామ ప్రథమ పౌరుడు గా సుందరపు తాతాజీచాలా సంతోషిస్తున్నాను.

## శివానగర్ పాఠశాలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ



**ధర్మవరం పట్టణం, అక్టోబర్ 24 (మనసులో మాట):** ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు శుక్రవారం శివనగర్ ప్రాథమికోన్నత పాఠశాలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు.పాఠశాల హెడ్‌మాస్టర్ కె.ఎన్. రాజేశ్వరరావు ప్రభుత్వ పాఠశాలలో క్రీడా సామగ్రి లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పరిటాల శ్రీరామ్‌కు వినతిపత్రం అందించడంతో, ఆయన సూచనల మేరకు శివనగర్ శివాలయం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దాసర రంగయ్య ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్, వార్డ్ కౌన్సిలర్ పామిశెట్టి శివశంకర్, ఇన్‌చార్జ్ పల్లపు రవీంద్ర, అధ్యక్షుడు పల్లపు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తూనికల శాఖ తనిఖీలు



**పలమనేరు అక్టోబర్ 24 ( మనసులో మాట):** తూనికలు మరియు కొలతల శాఖ ఇన్స్పెక్టర్ రమాదేవి శుక్రవారం రోజున పలమనేరు మండలంలో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేశారు. కొలమాసనపల్లి లోని చికెన్ షాపులు, జనరల్ స్టోర్స్ లలో ఉన్న వేయింగ్ మిషన్లను పరిశీలించి ప్రభుత్వ సీలును ముద్రించారు. దుకాణదారులతో మాట్లాడుతూ... కొలతల విషయంలో వినియోగదారులను మోసగించే ప్రయత్నం చేస్తే వారికి భారీ జరిమానాలు విధించడమే కాకుండా కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.తనికీల్లో ఆమెతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

**సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి**

**పిజిఆర్ఎస్ కు 166 అర్జీలు**

**జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**



**పాడేరు ( మనసులో మాట) అక్టోబర్ 24:** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 166 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐ టి డి ఏ పి ఒ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, డిఆర్ఓ కె. పద్మలత, పాడేరు ఇంచార్జ్ ఆర్ డి వో ఎస్. వి. ఎస్ లోకేశ్వరరావు సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు.అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.బి. పరిమళ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డిఆర్డిఎ పిడి వి మురళీ, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, డిపివో కె.పి. చంద్ర శేఖర్, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు , డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ .జయప్రకాష్, జిల్లా పరిశ్రమల అధికారి ఆర్. వి రమణా రావు , జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి. ప్రసాద్ పలువురు తాహాసిల్దార్లు తదితరులు ఉన్నారు.

## శ్రీ సాంబశివుని నంది చెట్టు భజన ప్రారంభం



**మునగపాక, మనసులో మాట, అక్టోబర్ 24 :** ఉత్తరాంధ్ర జిల్లాలకే ప్రసిద్ధి చెందిన శ్రీ సాంబశివుని శూలాల మహోత్సవం నవంబర్ మూడో తారీఖున ఘనంగా నిర్వహించడానికి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేస్తుంది. యాట కార్తీక్ మాసం రెండో సోమవారం సోలాల మహోత్సవం నిర్వహించడం ఆయన ఆనవాయితీగా వస్తుంది. దీనిలో భాగంగా నంది చెట్టు భజన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శివ భక్తులంతా నంది చెట్టు భజనతో ఇంటింటికి వెళ్లి శివునిపై ప్రత్యేకమైన గీతాలు ఆలపించి తమ భక్తి భావాన్ని చాటుకుంటున్నారు. మహిళలంతా ఆనంది చెట్టు భజన కార్యక్రమాన్ని ఆహ్వానిస్తారు. ఇంటి ముందు పూజలు చేసి స్వామివారినీ మొక్కుకుంటారు. ఉత్సవ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం గ్రామంలోని పది రోజులు పాటు నిర్వహిస్తారు

# రోడ్డు కోసం గ్రామస్తుల సొంత ఖర్చు



**మనుసులోమాట అక్టోబర్ 24:** గూడెం/సీలేరు: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం, గూడెం కొత్తవీధి పంచాయతీ పరిధిలోని వీరవరం గ్రామం రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. వీరవరం నుంచి చీపురుగొంది గ్రామం వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు లేకపోవడంతో గ్రామస్తులు ప్రతి నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు.ఈ రోడ్డు సమస్యపై గ్రామస్తులు గతంలో పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు లిఖితపూర్వకంగా విజ్ఞప్తులు సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి స్పందన రాలేదు. తమ సమస్య పరిష్కారం కాకపోవడంతో విసిగిపోయిన గ్రామ ప్రజలు వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు.ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడకుండా, గ్రామస్తులందరూ స్వయంగా డబ్బులు పోగు చేసుకుని, ఒక జేసీబీ యంత్రాన్ని అద్దెకు తీసుకువచ్చారు. వీరవరం గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఆ జేసీబీతో పనులు చేయిస్తున్నారు. తమ సొంత డబ్బులతో రోడ్డు పనులు చేయించుకోవడం తమ దయనీయ పరిస్థితికి నిదర్శనమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల ఆవేదనను, సమస్య తీవ్రతను ప్రభుత్వం తక్షణమే అర్థం చేసుకుని, వీరవరం-చీపురుగొంది గ్రామాల మధ్య రోడ్డు సౌకర్యాన్ని యుద్ధప్రాతిపదికన మంజూరు చేయాలని వీరవరం గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. తమకు తక్షణమే రోడ్డు సౌకర్యం కల్పించి, తమ కష్టాలు తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు.

## పాడేరు, జనసేన పార్టీ కార్యాలయంలో జీకే వీధి మండల కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



**(మనసులో మాట) అక్టోబర్ 24:** గూడెం/సీలేరు.జీకే వీధి మండలం కోర్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశమై 16పంచాయితీలు 18 ఎంపీటీసీలకు సంబంధించి సుదీర్ఘమైన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.. జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డా!! వంపూరు గంగులయ్య మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు...కూటమిలో భాగంగా జనసేన పార్టీ తరపున గెలుపు గుర్రాలకే అవకాశం కల్పించాలని, కోర్ కమిటీ కోరగా అందుకు తగ్గ అభ్యర్థులను గుర్తించే ఆలోచన చేస్తున్నామన్నారు... అందులో భాగంగా జీకే వీధి, మండలం కోర్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా కోర్ కమిటీ సభ్యులు వివిధ సూచనాలతో ప్రతిపాదనలు చేయడం జరిగింది... కొన్ని పంచాయతీల అభ్యర్థుల విషయంలో కమిటీను ఏర్పాటు చేసి అభ్యర్థుల స్తితిగతులు గెలుపు అవకాశాలపై పరిస్థితులు అదేవిధంగా పోటీకి ఆసక్తి చూపిస్తున్న అభ్యర్థుల గుణగణాలు వాళ్లకు సంబంధించిన గెలుపు అవకాశాలపై అధ్యాయనం చెయ్యాలని ఆలోచన చెయ్యడం జరిగింది... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ పావులు కదుపుతుంది.. దాంట్లో భాగంగా ఈ రోజు పాడేరు. మండలంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది... స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి శ్రేణులతో కలిసి జనసేన శ్రేణులు గెలుపే లక్ష్యంగా బలంగా ముందుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.అలాగే రానున్న స్థానిక ఎన్నికల్లో టికెట్ ఇప్పిస్తామని మాయమాటలు చెప్పే నాయకులను నమ్మి మోసపోవద్దు...అన్ని మండలలు కన్నా జీకే వీధి మండలం. అగ్రస్థానంలో నిలవాలని కోరడమైనది. సమావేశంలో. జీకే వీధి మండల అధ్యక్షులు. కొయ్యం. బాలరాజు. అరకు పార్లమెంట్. ఎగ్జిక్యూటివ్ మెంబర్. గొర్లె. వీర వెంకట్. ప్రధాన కార్యదర్శి. పొత్తురు. విస్సు మూర్తి. కొయ్యం. ఇమ్మానుయేల్.(సిద్దు) ఉలం. ఈశ్వరరావు గడుతూరి. పరమేశ్వరరావు. గుండ్ల. రఘువంశి చిక్కుడు.అశోక్, కూడా. మధు వనపల. ఈశ్వర్.మచ్చల కళ్యాణ్ చక్రవర్తి. గబులంగి గణేష్. సాగిన. బ్రాహ్మజీపడాల్.పాంగి శ్రీను. మాదల. సతీష్, గడుతూరి. రమణబాబు విరోజీ. త్రిమూర్తులు ఉలంగి. నరేంద్ర కుమార్ వంతల. రాజుబాబు. బూడిద. రామరావు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్కు శ్రీనాథ్ శ్రీనివాసరావు ఎంపిక



**మాడుగుల అక్టోబర్ 24 (మనసులో మాట) :** మాడుగుల వ్యాపారవేత శ్రీనాథ శ్రీనివాసరావు ఐవిఎఫ్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా శ్రీ శ్రీనాథ్ శ్రీనివాసరావు గారు నియమితులైనందుకు వారికి నా తరపున హృదయపూర్వక అభినందనలు ధన్యవాదములు శ్రీనివాస్ గారు ఇంకా ఉన్నతమైన పదవులు రావాలని అమ్మవారు ఆశీస్సులు మెండుగా ఉండాలని వెంకటేష్ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను



**పాయకరావుపేట అక్టోబర్ 24 మనసులో మాట:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం పోస్టర్ ను పాయకరావుపేట వై జంక్షన్ వద్ద ఉన్న వైసీపీ కార్యాలయంలో వైకాపా నాయకులు ఆవిష్కరించారు.అలాగే కోటి సంతాకల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,పాయకరావుపేట వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ కంబాల జోగులు,వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు,జడ్పీటీసీ లంక సూర్య నారాయణ,జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా,ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు,వైసీపీ మండల అధ్యక్షులు గెద్దమూరి శ్రీనివాసరావు,దనిశెట్టి బాబు రావు,ఉప సర్పంచ్ జగత శ్రీనివాస్,రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి,కె.సుందర లత,చోడిపిల్లి శ్రీనివాస్,టౌన్ ప్రెసిడెంట్ ధనిశెట్టి మహేష్,సర్పంచులు కోడా కోటేశ్వరరావు,పన్నీరు పాపారావు,చేపల నాగమణి తాతాజీ అనుబంధ విభాగా సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముంచింగి పుట్టులో కొనసాగుతున్న పారిశుద్య కార్మికుల దీక్ష



**ముంచింగి పుట్టు (మనసులో మాట ) అక్టోబర్ 24** ఆసుపత్రిలోని పరిశుద్య కార్మికుల నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా శుక్రవారం ముంచింగి పుట్టు పీహెచ్సీలో పారిశ్రమ కార్మికులు సమ్మె నేటికీ మూడో రోజు దీక్ష కొనసాగుతుంది.కార్మికులు సుబ్బలక్ష్మి, చిట్టిబాబు, కాశీనాథ్ లు మాట్లాడుతూ 2024 నవంబర్ లో కొత్త వేతనం 18,600 రూ చెల్లించాలని పీఎఫ్ అమలు చేయాలని ఎఫ్ ఆర్ ఎస్ జీతంతో ముడి పెట్టే విధానం రద్దు చేయాలని అదన పనులు అప్పగించవద్దని టెండర్ విధానం రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కౌసల్య, దేవి,కొండబాబు,గసన్న, వసంతలు పాల్గొన్నారు.


## డెంగ్యూ మలేరియా వ్యాధుల నివారణ పై అవగాహన సదస్సు



**గాజువాక (మనసులోమాట)అక్టోబర్ 24:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో అప్పికొండ చెట్టిబలిజ వీధిలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ మలేరియా వ్యాధుల నివారణ పై అవగాహన సదస్సు లో ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం (జగన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదులు మాట్లాడుతూ దోమలు ద్వారా వ్యాపించే వ్యాధులు శోకకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వారంలో ఒకరోజు మన ఇంటి పరిసరాలలో వున్న మంచినీటి నిలువలు ఉండకుండా సుబ్రపరుచుకోవాలని విషజ్వరాలు వ్యాపించే దోమలు మంచినీటిలో పుడతాయని అన్నారు. అనంతరం ప్రధాన కాలవను పరిశీలించి కాలవ అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయని త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని అన్నారు. వీధి దీపాలను పరిశీలించి వెలగని వీధి దీపాలను మరమ్మత్తు లేక కొత్త వీధి దీపాలను వేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు,రాజన్ రాజు,ఆనంద్ కుమార్, కళ్యాణ్ చక్రవర్తి, తుట్టా పైడిరాజు, బంగారు రాజు,మలేరియా డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నరేష్, వాసు,రాము, గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## దారకొండలో మండలాన్ని ఏర్పాటు చేస్తే స్వచ్ఛందంగా భూములు ఇవ్వడానికి రైతులు సిద్ధం

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకరి.విష్ణుమూర్తి**



**మనసులోమాట అక్టోబర్ 24:** గూడెం/సీలేరు.జీకే వీధి మండలం దారకొండలో మండల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ఏమీ ఆశించకుండా భూమిని ఇవ్వడానికి స్థానిక గిరిజనులు సిద్ధంగా ఉన్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకరి.విష్ణుమూర్తి తెలిపారు.వందల గ్రామాలు అభివృద్ధికి నోచుకోక చాలా ఇబ్బందులు పడుతున్నామని రహదారులు,త్రాగు నీరు,సాగునీరు,విద్యా,వైద్యం క్రయ విక్రయాలు,నిత్యావసర వస్తువులు,నాగరికత,అన్ని రకాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామ్మన్నారు. సరైన వైద్య సేవలు అందక ఎంతోమంది మృత్యువాత పడ్డారన్నారు.దారకొండలో మండల కేంద్రం ఏర్పాటు చేస్తే అన్ని రకాలుగా ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు.నిరుద్యోగ సమస్య కూడా తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అందుకే అన్ని రాజకీయపార్టీల నాయకులు ,నిరుద్యోగులు, యువత,కులమతాలకు తావివ్వకుండా ఈ ప్రాంతంలో నివశిస్తున్న గిరిజనులు,గిరిజనేతరులు అందరూ కలిసి ఐక్యమత్యంతో దారకొండలో మండలాన్ని ఏర్పాటు చేయాలని శాంతియుతంగా అధికారులకు ,నాయకులకు తెలియజేసామన్నారు. అధికారులు,నాయకులు మాటిచ్చిన విధంగా అతిత్వరలో ధారకొండలో మండల కేంద్రం ఏర్పాటు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకరి.విష్ణుమూర్తి కోరారు.



# అందరి దృష్టి కోహ్లీ పైనే..

భారత్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఈ సిరీస్‌లో చివరి వన్డే మ్యాచ్ కోసం టీమిండియా సిడ్నీ చేరుకుంది. ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి మరోసారి టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ పైనే ఉంది. ఎందుకంటే, గత రెండు వన్డేల్లో కోహ్లీ పరుగుల ఖాతా తెరవకుండానే డకౌట్ అయ్యాడు. ఒకవేళ సిడ్నీలో జరిగే మూడవ వన్డేలో కూడా విరాట్ సున్నా పరుగులకే ఔటైతే, అనవసర రికార్డును తన పేరు మీద లిఖించుకునే ప్రమాదం ఉంది. భారత్–ఆస్ట్రేలియా సిరీస్‌లో విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు ఖాతా తెరవలేకపోయాడు. పెర్త్, ఆడిలైడ్ వన్డేలలో అతను సున్నా పరుగులకే ఔటయ్యాడు. ఒకవేళ విరాట్ కోహ్లీ సిడ్నీలో కూడా సున్నా పరుగులకే ఔటైతే, వన్డే క్రికెట్ చరిత్రలో వరుసగా మూడు సార్లు సున్నా పరుగులకే ఔటైన ఆరో భారత బ్యాట్స్‌మెన్‌గా నిలవనున్నాడు. ఈ జాబితాలో ఇప్పటికే సచిన్ టెండూల్కర్, సూర్యకుమార్ యాదవ్, అనిల్ కుంబ్లే, జహీర్ ఖాన్, ఇషాంత్ శర్మ వంటి దిగ్గజాలు ఉన్నారు. వన్డే క్రికెట్ చరిత్రలో ఏ భారత ఆటగాడు కూడా ఒకే సిరీస్‌లో వరుసగా మూడు సార్లు డకౌట్లు అయిన దాఖలాలు లేవు. ఒకవేళ సిడ్నీలో విరాట్ కోహ్లీ సున్నా పరుగులకే ఔటైతే, ఒకే వన్డే సిరీస్‌లో వరుసగా మూడు డకౌట్లు సాధించిన తొలి భారత ఆటగాడిగా చెత్త రికార్డును తన పేరిట లిఖించుకుంటాడు. విరాట్ కోహ్లీ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో మునుపటి ప్రదర్శన కూడా అంతగా బాగోలేదు. ఇది కోహ్లీ అభిమానులకు కాస్త ఆందోళన కలిగిస్తోంది. కోహ్లీ సిడ్నీలో ఆడిన 7 వన్డే మ్యాచ్‌లలో కేవలం 146 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 25 కంటే తక్కువగా ఉంది. ఈ పేలవమైన గణాంకాలు మూడో వన్డేపై ఒత్తిడిని పెంచుతున్నాయి. గత రెండు మ్యాచ్‌లలో కోహ్లీ రెండు వేర్వేరు బంతులకు ఔటయ్యాడు. బయటకు వెళ్తున్న బంతికి, అలాగే లోపలికి వస్తున్న బంతిని కూడా అర్థం చేసుకోలేక వికెట్ కోల్పోయాడు. వన్డే క్రికెట్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో సున్నా పరుగులకు ఔటైన ఆటగాళ్ల జాబితాలో పలువురు దిగ్గజాల పేర్లు ఉన్నాయి. సచిన్ టెండూల్కర్ (భారత్), రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా), టామ్ లాథమ్ (న్యూజిలాండ్), లాన్స్ క్లూజ్నర్ (దక్షిణాఫ్రికా), సూర్యకుమార్ యాదవ్ (భారత్), షోయబ్ మాలిక్ (పాకిస్థాన్) వంటి గొప్ప ఆటగాళ్లు కూడా ఈ డకౌట్ హ్యాట్రిక్‌ను నమోదు చేశారు.



# భారీ రికార్డుకు చేరువలో రోహిత్

భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న వన్డే సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లలో ఓటమి పాలైన టీమిండియా సిరీస్‌ను కోల్పోయింది. సిడ్నీలో జరిగే చివరి వన్డే మ్యాచ్‌లో ఓటమి నుంచి తప్పించుకొని, కనీసం పరువు నిలబెట్టుకోవాలని భారత్ చూస్తోంది. ఈ కీలక మ్యాచ్‌లో అందరి దృష్టి టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పైనే ఉంది. అడిలైడ్ వన్డేలో 73 పరుగులు చేసి ఫామ్‌లోకి వచ్చిన రోహిత్, సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో అద్భుతమైన రికార్డు కలిగి ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ ఒక భారీ రికార్డును కూడా తన పేరిట లిఖించుకునే అవకాశం ఉంది. రోహిత్ శర్మ గత మ్యాచ్‌లో 73 పరుగుల ఇన్నింగ్స్‌తో ఫామ్‌లోకి రావడంతో, సిడ్నీలో అతడి నుంచి అభిమానులు పెద్ద ఇన్నింగ్స్ ఆశిస్తున్నారు. సిడ్నీ మైదానంలో రోహిత్ శర్మ ఇప్పటికే 9 సిక్స్‌లు కొట్టాడు. శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య కూడా వన్డేల్లో ఈ మైదానంలో 9 సిక్స్‌లు సాధించాడు. రోహిత్ శర్మ ఈ చివరి వన్డేలో కేవలం ఒక సిక్స్ కొడితే, సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో వన్డేలలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన ఆసియా క్రికెటర్‌గా అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకుంటాడు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో రోహిత్ శర్మ వన్డేల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. అందుకే ఈ మైదానం రోహిత్‌కు బాగా కలిసొచ్చిందని చెప్పవచ్చు. రోహిత్ ఈ మైదానంలో ఆడిన 5 వన్డే మ్యాచ్‌లలో ఏకంగా 333 పరుగులు సాధించాడు. అతని బ్యాటింగ్ సగటు 66.60 గా ఉంది. ఇందులో ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. సిడ్నీలో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ రోహిత్ శర్మనే. ఈ జాబితాలో రోహిత్ తర్వాత సచిన్ టెండూల్కర్ 52కు పైగా సగటుతో 315 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ సిడ్నీలో అద్భుతంగా రాణిస్తే, విరాట్ కోహ్లీ రికార్డు మాత్రం ఇక్కడ పేలవంగా ఉంది. విరాట్ కోహ్లీ ఈ మైదానంలో ఆడిన 7 మ్యాచ్‌లలో కేవలం 24.33 సగటుతో 146 పరుగులు మాత్రమే చేశాడు. ఇక్కడ అతను ఒకే ఒక్క హాఫ్ సెంచరీని నమోదు చేయగలిగాడు. ముఖ్యంగా ఈ సిరీస్‌లో కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌లలో సున్నా పరుగులకే ఔటయ్యాడు. ఈ ఫామ్ సమస్య కారణంగా సిడ్నీలో కోహ్లీ ప్రదర్శన ఎలా ఉంటుందో చూడాలి. సిరీస్‌లో వరుసగా రెండు మ్యాచ్‌లలో ఓడిపోయిన భారత్, చివరి వన్డే గెలిచి కనీసం పరువు నిలబెట్టుకోవాలని చూస్తోంది. ఈ మ్యాచ్‌లో కూడా భారత్ ఓడితే, ఆస్ట్రేలియా సిరీస్‌ను 3–0తో వైట్‌వాష్ చేస్తుంది. ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లలో ఆస్ట్రేలియా ఇంతకుముందు భారత్‌ను క్లీన్ స్వీప్ చేయలేదు. సిడ్నీలో భారత్ రికార్డు కూడా ఆందోళన కలిగిస్తోంది. ఈ మైదానంలో భారత్, ఆస్ట్రేలియాతో ఆడిన 19 వన్డే మ్యాచ్‌లలో కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. ఈ గణాంకాలు ఆఖరి మ్యాచ్‌లో ఒత్తిడిని పెంచుతున్నాయి.

# మొదలు కాబోతున్న టీ20 సిరీస్

భారత్ – ఆస్ట్రేలియా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరుగుతోంది. ఇప్పటికే భారత్ రెండింటిలో ఓడిపోయి సిరీస్ వదులుకుంది. శనివారం ఆఖరి వన్డే ఆడబోతోంది. దీని తరువాత, రెండు జట్ల మధ్య టీ20 సిరీస్ కూడా జరగనుంది. భారత్–ఆస్ట్రేలియా మధ్య టీ20 సిరీస్ అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో జరిగే మొదటి మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. టీ20 సిరీస్‌లో భారత జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్ కోసం కొంతమంది ఆటగాళ్ళు వన్డే సిరీస్ తర్వాతే టీ20 జట్టులో భాగమవుతారు.

మిగిలిన ఆటగాళ్లు టీ20 సిరీస్ ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రాకు చేరుకున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత వన్డే జట్టుకు రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు జరిగాయి. టీమ్ ఇండియా రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయింది. ఆస్ట్రేలియా ఈ సిరీస్‌లో 2–0 తో ఆధిక్యంలో ఉంది. వన్డే సిరీస్‌లో చివరి మూడవ మ్యాచ్ సిడ్నీలో శనివారం జరగనుంది. కెప్టెన్‌గా తొలి టెస్టు సిరీస్‌లో మంచి ఆటతీరుతో ఆకట్టుకున్న శుభ్‌మన్‌గిల్ వన్డే కెప్టెన్‌గా ప్రూవ్ చేసుకోలేకపోయాడు. జరిగిన రెండు మ్యాచ్‌లలో మొదటి మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో ఓడిపోయారు. టాప్ ఆర్డర్ మొత్తం ఫెయిల్ అయ్యింది. రెండో మ్యాచ్‌లో బ్యాటింగ్ బౌలింగ్ ఫర్వాలేదనిపించినా ఫీల్డింగ్ లోపాలు కారణంగా మ్యాచ్‌ను జారవిడుచుకున్నారు. రెండు మ్యాచ్‌లలో కూడా కోహ్లీ పరుగులు చేయకుండానే పెవిలియన్ బాటపట్టాడు. మూడో మ్యాచ్‌లో గెలిచి ఆత్మవిశ్వాసంతో టీ 20 మ్యాచ్ సిరీస్ ఆడాలని టీమిండియా చూస్తోంది. అంతే కాకుండా వన్డే సిరీస్ క్లీన్ స్వీప్ కాకుండా గెలిచేందుకు ప్లాన్‌లు వేస్తోంది.



**భారత జట్టు**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజు సామ్సన్ (వికెట్ కీపర్), రింకు సింగ్, వాషింగ్టన్ సుందర్.

**ఆస్ట్రేలియా జట్టు**

మిచ్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, టిమ్ డేవిడ్, బెన్ డ్వార్‌షూయిస్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), మాథ్యూ కుహ్నెమన్, మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.



# వైడ్ బాల్స్‌పై కొత్త రూల్

క్రికెట్‌లో బౌలర్లు, బ్యాట్స్‌మెన్‌లకు మరింత బ్యాలెన్స్ తీసుకురావడానికి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఎప్పటికప్పుడు కొత్త నిబంధనలను ప్రవేశపెడుతోంది. తాజాగా, వైడ్ బాల్ నియమంలో ఒక కీలక మార్పు తీసుకొచ్చింది. ఈ కొత్త నిబంధన ప్రకారం.. ఇప్పుడు లెగ్ సైడ్ వైపు వెళ్లే ప్రతి బంతిని వైడ్‌గా ప్రకటించరు. ఈ మార్పు బౌలర్లకు కొంచెం ఉపశమనం కలిగించనుంది. క్రికెట్ ఫార్మాట్‌లలో వైడ్ బాల్ నియమం బౌలర్‌లకు కఠినంగా ఉండేది. ముఖ్యంగా లెగ్ సైడ్ బయటకు వెళ్లే బంతులు చాలా వరకు వైడ్‌గా ప్రకటించబడేవి. కానీ ఇప్పుడు ఆ నిబంధన మారింది. గతంలో బ్యాట్స్‌మెన్ ఆఫ్ స్టంప్‌కు వెలుపల ఉండేలా ఒక గైడ్‌లైన్ ఉండేది. దాని ప్రకారం అంపైర్ వైడ్ నిర్ణయం తీసుకునేవారు. ఇప్పుడు అలాంటిదే ఒక గైడ్‌లైన్‌ను బ్యాట్స్‌మెన్ లెగ్ సైడ్ వైపు కూడా ఏర్పాటు చేశారు. బంతి ఈ లెగ్ సైడ్ గైడ్‌లైన్ లోపల ఉంటే, అది వైడ్‌గా పరిగణించబడదు. గైడ్‌లైన్‌కు వెలుపల వెళ్లే బంతులను మాత్రమే వైడ్‌గా ప్రకటిస్తారు. బ్యాట్స్‌మెన్ క్రీజ్‌లో కదులుతూ బౌలర్‌ను గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేసినప్పుడు, బౌలర్ విసిరిన బంతి లెగ్ సైడ్ వైడ్ అవుతుండేది. ఈ కొత్త నియమం ద్వారా బౌలర్‌లు అలాంటి వైడ్ బాల్స్ నుంచి కాస్త ఉపశమనం పొందనున్నారు. వన్డే క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్‌లకు పరుగులు చేయడం కష్టంగా మారుతుండటానికి రెండు కొత్త బంతుల నియమం కూడా ఒక కారణం. ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో 34 ఓవర్ల వరకు రెండు కొత్త బంతులతో ఆడతారు. ఆ తరువాత మిగిలిన 16 ఓవర్లకు (డెత్ ఓవర్స్) ఒకే బంతిని ఉపయోగిస్తారు. గతంలో మ్యాచ్ మొత్తానికి ఒకే బంతిని వాడేవారు. దీనివల్ల బంతి పాతబడి రివర్స్ స్వింగ్ అయ్యే అవకాశం ఉండేది. కానీ, రెండు కొత్త బంతుల వల్ల 34 ఓవర్ల వరకు రివర్స్ స్వింగ్ రావడం కష్టమవుతోంది. ఇది డెత్ ఓవర్లలో బౌలర్‌లకు కొంత ఇబ్బంది కలిగిస్తుంది. బౌండరీ వద్ద క్యాచ్‌లు పట్టే సమయంలో ఉన్న నియమంలో కూడా ఐసీసీ మార్పు చేసింది. ఫీల్డర్ బౌండరీ వెలుపల నుంచి బంతితో సంబంధం కలిగి ఉంటే ఆ క్యాచ్ చెల్లదు. ఫీల్డర్ బౌండరీ వెలుపల ఉన్నప్పటికీ, బంతిని ఒకసారి మాత్రమే బౌండరీ లోపలికి ఎగరవేసి, ఆ తరువాత లోపలికి వచ్చి క్యాచ్ అందుకోవచ్చు. అయితే, ఈ ప్రక్రియలో బంతితో ఫీల్డర్ శరీరానికి రెండోసారి టచ్ అయితే అది బౌండరీగా పరిగణించబడుతుంది. ఈ నియమం ద్వారా క్యాచ్‌లు పట్టడంలో క్లారిటీ పెరుగుతుంది.

# స్మృతి మంధానా సెంచరీతో రికార్డుల మోత

భారత మహిళల క్రికెట్ జట్టు ఐసీసీ వన్డే ప్రపంచ కప్‌లో మూడు ఓటముల తరువాత విజయం సాధించింది. డి.వై పాటిల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన గ్రూప్ స్టేజీ మ్యాచులో న్యూజిలాండ్‌పై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ స్మృతి మంధానా సెంచరీతో చెలరేగి పలు రికార్డులు తన పేరిట లిఖించుకుంది. మంధానా 95 బంతుల్లో 109 పరుగులు చేసి 10 ఫోర్లు, 4 సిక్సర్లు బాదింది. ఈ ఇన్నింగ్స్‌తో స్మృతి మహిళల వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకుంది. ఆమెతో పాటు మరో ఓపెనర్ ప్రతీకా రావల్ సెంచరీ ఇన్నింగ్స్‌లతో టీమ్ ఇండియా సెమీ స్ వైపు అడుగులు వేసింది. స్మృతి మంధానా ఈ అద్భుతమైన సెంచరీతో పలు రికార్డులు సాధించింది. తన వన్డే కెరీర్‌లో స్మృతి మంధానా 14వ సెంచరీ సాధించింది. దీంతో మంధానా న్యూజిలాండ్ సూజీ బేట్స్ (13 సెంచరీలు)ను అధిగమించి ఆస్ట్రేలియా బ్యాటర్ మెగ్ లానింగ్ (15 సెంచరీలు) తర్వాత రెండో స్థానానికి చేరుకుంది. అంతర్జాతీయ క్రికెట్ ఫార్మాట్‌లలో స్మృతి మంధానాకు (టెస్ట్, వన్డే, టీ20) మొత్తం 17వ సెంచరీ ఇది. ఈ ఘనతతో ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో సెంచరీల పరంగా మెగ్ లానింగ్‌తో సమానంగా నిలిచింది. ప్రపంచ కప్ 2025లో ఇది మొదటి సెంచరీ, కాగా మొత్తం ప్రపంచ కప్‌లలో స్మృతి మంధానాకు ఇది మూడో సెంచరీ. ఈ సెంచరీతో వరల్డ్ కప్ శతకాలలో ఆమె భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో సమానంగా నిలిచింది. మంధానా తన ఓపెనింగ్ భాగస్వామి ప్రతీకా రావల్‌తో కలిసి 212 పరుగులు జోడించి మహిళల ప్రపంచ కప్‌లో భారత్ తరపున అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం సైతం నెలకొల్పింది. ఈ ఏడాది స్మృతి మంధానా ఇప్పటివరకు 29 సిక్సర్లు కొట్టింది. ఆమె 2017లో 28 సిక్సర్లు కొట్టిన దక్షిణాఫ్రికాకు చెందిన లిజెల్ లీ రికార్డును బద్దలు కొట్టింది.



# ఆస్ట్రేలియా జట్టులో అనూహ్యంగా కీలక మార్పులు

## కీలక ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చే అవకాశం

భారత్‌తో జరగబోయే చివరి వన్డే మ్యాచ్, తదుపరి టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టులో అనూహ్యంగా కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా యాషెస్ సిరీస్ సన్నాహాల కోసం కొందరు కీలక ఆటగాళ్లకు విశ్రాంతి ఇవ్వడంతో ఈ మార్పులు అనివార్యమయ్యాయి. ఈ మార్పుల మధ్య స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ తిరిగి జట్టులోకి రావడంతో భారత్‌కు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఇంగ్లాండ్‌తో నవంబర్ 21 నుంచి ప్రారంభమయ్యే యాషెస్ టెస్ట్ సిరీస్‌కు సిద్ధమయ్యేందుకు ఆస్ట్రేలియా జట్టు యాజమాన్యం కీలక ఆటగాళ్లను షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్‌లు ఆడాలని సూచించింది. ఈ వ్యూహంలో భాగంగానే మార్నస్ లబుషేన్ చివరి వన్డేకు ముందే జట్టు నుంచి వైదొలిగాడు. జోష్ హేజిల్‌వుడ్ (మొదటి 2 టీ20 మ్యాచ్‌లు), షాన్ అబాట్ (మొదటి 3 టీ20 మ్యాచ్‌లు) కూడా తమ నిర్ణీత మ్యాచ్‌లు ఆడిన తర్వాత టెస్ట్ క్రికెట్ సన్నాహాల కోసం టీ20 జట్టు నుండి విరామం తీసుకుంటారు. మణికట్టు గాయం కారణంగా సెప్టెంబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌కు దూరమైన ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ పూర్తిగా



కోలుకున్నాడు. భారత్‌తో జరిగే టీ20 సిరీస్‌లోని చివరి మూడు మ్యాచ్‌లలో అతను జట్టులో భాగం కానున్నాడు. దీంతో పాటు పశ్చిమ ఆస్ట్రేలియాకు చెందిన యువ ఫాస్ట్ బౌలర్ మహ్లీ బియర్డ్‌మ్యాన్‌కు టీ20 జట్టులో చోటు దక్కింది. అది అతని అంతర్జాతీయ అరంగేట్రంగా నిలిచే అవకాశం ఉంది. మాక్స్‌వెల్‌తో పాటు బెన్ ద్వార్షుయిస్, జోష్ ఫిలిప్, మహ్లీ బియర్డ్‌మ్యాన్ టీ20 స్క్వాడ్‌లో చేర్చబడ్డారు. వన్డే జట్టులో మార్పులు: లబుషేన్ నిష్క్రమణతో, జాక్ ఎడ్వర్డ్స్, మ్యాట్ కుహ్నెమన్‌లను వన్డే జట్టులోకి తీసుకున్నారు. సిడ్నీలో జరిగే చివరి వన్డే మ్యాచ్ కోసం జోష్ ఇంగ్లిస్ తిరిగి వచ్చే అవకాశం ఉంది. న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో మాక్స్‌వెల్ స్థానంలో ఆడిన జోష్ ఫిలిప్ ఈ టీ20 సిరీస్‌లో కూడా జట్టులో ఉన్నాడు. బెన్ ద్వార్షుయిస్ నాలుగో, ఐదో టీ20 మ్యాచ్‌లకు జట్టులో చేరతాడు. పాట్ కమిన్స్ వెన్నునొప్పి, కామెరాన్ గ్రీన్ శస్త్రచికిత్స తర్వాత నెమ్మదిగా కోలుకుంటున్న నేపథ్యంలో షాన్ అబాట్, మైఖేల్ నెసర్, బ్రెండన్ డోగెట్ వంటి ఫాస్ట్ బౌలర్లను ఆస్ట్రేలియా తమ బౌలింగ్‌ను బలోపేతం చేసుకోవడానికి సిద్ధం చేస్తోంది.

భారత్‌తో చివరి వన్డే జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, అలెక్స్ కేరీ, కూపర్ కాన్లీ, జాక్ ఎడ్వర్డ్స్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమన్, మిచెల్ ఓవెన్, జోష్ ఫిలిప్ (వికెట్ కీపర్), మ్యాట్ రెన్షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.



# శ్రీలంకలో పెద్ది పాట షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం పెద్ది కోసం శ్రీలంకకు బయల్దేరారు. 'ఉప్పెన' ఫేమ్ డైరెక్టర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. సినిమా షూటింగ్ కోసం హీరో రామ్ చరణ్ మరియు డైరెక్టర్ బుచ్చి బాబు సానా శ్రీలంకకు బయల్దేరారు. సమాచారం ప్రకారం, రేపటి నుండే అక్కడ పెద్ది షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ శ్రీలంక షెడ్యూల్‌లో, టీమ్ పెద్ది కొన్ని కీలకమైన సన్నివేశాలను, ఒక పాటను చిత్రీకరించనుంది. శ్రీలంకలోని అద్భుతమైన లొకేషన్లలో హీరో చరణ్, హీరోయిన్ జాన్వీ కాంబినేషన్లో ఈ పాటను షూట్ చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేసింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా మ్యూజికల్ అప్‌డేట్ గురించి కూడా ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. శ్రీలంకలో ఈ షూటింగ్ షెడ్యూల్ చురుకుగా పూర్తి చేసిన వెంటనే, ఈ సినిమా నుండి మొదటి సింగిల్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ఎలాన్ చేస్తున్నారు. విశేషమేమిటంటే, ఈ మొదటి సింగిల్ పాటలో శ్రీలంకలో చిత్రీకరించిన అద్భుతమైన విజువల్స్‌ను జత చేయనున్నారు. దీంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# రాజమౌళి-మహేశ్ బాబుల మూవీ

## మ్యూజిక్ సెషన్ మొదలయ్యిందన్న కాలభైరవ

ఎస్ఎస్ఎంబి 29 ప్రస్తుతం భారతీయ సినీ ఇండస్ట్రీలో క్రేజీ ప్రాజెక్ట్. మహేశ్‌బాబు కథానాయకుడిగా అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ అడ్వెంచర్ మూవీ ఇది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీకి సంబంధించి ఎప్పుడెప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు కాల భైరవ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఆయన స్వరాలు సమకూర్చిన 'మోగ్లీ' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా మహేశ్–రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించి అప్‌డేట్‌ను ఇచ్చారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి సంగీత కార్యక్రమాలు మొదలైనట్లు తెలిపారు. నాన్నగారి సినిమాల్లో వర్క్ ఉంటే, కచ్చితంగా చెబుతారు. ముఖ్యంగా రికార్డింగ్ సెషన్స్‌కు వెళ్తా. ఎస్ఎస్ఎంబి 29కు సంబంధించి కూడా మ్యూజిక్ పనులు ఇటీవల మొదలయ్యాయి. నేను కూడా అందులో భాగమయ్యా అని అన్నారు. దీంతో మహేశ్ అభిమానులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ మూవీకి సంబంధించి అసలైన అప్‌డేట్ నవంబరులో రానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టైటిల్‌ను వెల్లడించడంతో పాటు, ఓ వీడియోను కూడా విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులను కూడా పూర్తి చేశారట. హైదరాబాద్ వేదికగా ప్రెస్‌మీట్ లేదా ఈవెంట్‌ను నిర్వహించి వీడియోను విడుదల చేయనున్నారు. అప్పుడే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం అనువైన వేదిక కోసం చిత్ర బృందం శోధన మొదలు పెట్టింది. నెలాఖరులోగా దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. వారణాశి నేపథ్యంగా సాగే కథతో రాజమౌళి దీన్ని తీర్చిదిద్దుతున్నారు.



# బాలయ్యతో గోపీచంద్ మలినేని మూవీ

## నవంబర్ 7న పూజా కార్యక్రమాలతో మొదలు



బాలయ్యకు వీరసింహ రెడ్డి వంటి సూపర్ హిట్ సినిమాను అందించిన గోపీచంద్ మలినేనితో మరో సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. రాయలసీమ నేపథ్యంలో వీరసింహ రెడ్డితో సూపర్ హిట్ ఇచ్చిన గోపీచంద్ మలినేని ఈ సారి సరికొత్త ప్రయోగానికి రెడీ అవుతున్నాడు. ఈ సినిమాపై ఇప్పటి నుండి అభిమానుల్లో అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ఈ పవర్ఫుల్ కాంబోను అత్యంత భారీ బ్జడెట్ పై వృద్ధి సినిమాస్ బ్యానర్ లో సతీష్ కిలారు నిర్మించనున్నారు. ఎన్‌బికె111 టైటిల్ తో తెరకెక్కుస్తున్న ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లేందుకు ముహూర్తం ఫిక్స్ అయింది. నవంబరు 7 తారీఖున ఈ సినిమాను పూజా కార్యక్రమాలతో షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నారు. మాస్ యాక్షన్ అంశాలతో పాటు సినిమా రెండు వేరు వేరు కాలాలకు చెందిన హిస్టారికల్ స్టోరీ అని చరిత్రను.. వర్తమానాన్ని ముడిపెడుతూ ఎపిక్ స్టోరీని రెడీ చేసినట్టు తెలుస్తోంది. ఒకరకంగా టైమ్ ట్రావెల్ లాంటి కథలా ఉంటుందని బాలయ్యను మునుపెన్నడు చూడని విధంగా పవర్ఫుల్ గా ఉండబోతుందట అందుకు తగ్గట్టే దర్శకుడు కొన్ని రోజుల క్రితం మొరాకోలో అనౌన్స్‌మెంట్ షూటింగ్ కూడా ఫినిష్ చేసాడు దర్శకుడు గోపీచంద్. టెక్నికల్ టీమ్ విషయంలోను ఈ సారి ఎక్కడ కంప్రమైజ్ కావడం లేదు మేకర్స్. ఈ సినిమాకు సీనిమాటోగ్రాఫర్ గా కాంతార కు పని చేసిన అర్విండ్ కశ్యప్ ను తీసుకున్నారు. ఇక సంగీత దర్శకుడిగా బాలయ్య ఆస్థాన వాయిద్యుడు తమన్ వర్క్ చేయబోతున్నారు. బాలయ్య కెరీర్ లో ఈ సినిమా బెస్ట్ వర్క్ ఫిల్మ్ అవుతుందని ఈ చిత్ర కథ తెలిసిన కొందరు టాలీవుడ్ సిర్కిల్స్ లో చెప్పుకుంటున్నారు.

# ఓటిటిలోకి వచ్చేస్తున్న ఇడ్లికొట్టు




ధనుష్ , నిత్యా మేనన్ జంటగా నటించిన చిత్రం 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబరు 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తన వ్యక్తిత్వం కోసం ఉద్యోగాన్ని వదిలి.. తండ్రి వారసత్వంగా ఇడ్లీ కొట్టు నడిపే సాధారణ వ్యక్తి పాత్రలో ధనుష్ కనిపించారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందడం, విజయవంతమైన 'తిరు' తర్వాత ధనుష్, నిత్యామేనన్ కలిసి నటించడంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే, ఆ స్థాయి వినోదాన్ని మాత్రం అందించలేకపోయింది. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. అక్టోబరు 29వ తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు ఓటీటీ సంస్థ పోస్టర్‌ను పంచుకుంది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా?శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది?మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి?మీరాతో అతని పెళ్లి జరిగిందా? అన్నది చిత్ర కథ.



# నవంబర్5న రాజాసాహెబ్ ఫస్ట్ సింగిల్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హార్రర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన రాజాసాబ్ ఫస్ట్ గ్లిమ్స్, ట్రైలర్ కు భారీ స్పందన వచ్చింది. రెబల్ స్టార్ బర్త్ డే సందర్భంగా ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేస్తారని సంగీత దర్శకుడు తమన్ ఆ మధ్య హింట్ ఇచ్చాడు కానీ ఎటువంటి అప్డేట్ ఇవ్వకుండా జస్ట్ పోస్టర్ తో సరిపెట్టారు మేకర్స్. దాంతో ఫ్యాన్స్ కాస్త డిజప్పోయింట్ అయ్యారు. కనీసం ఫస్ట్ సింగిల్ రిలీజ్ ఎప్పుడు ఉ ంటుందని డేట్ కూడా చెప్పలేదని సోషల్ మీడియాలో కామెంట్స్ చేసారు. తాజాగా పీపుల్స్ మీడియా నిర్మించిన మరో సినిమా మోగ్లీ ఫస్ట్ సింగిల్ లాంచ్ లో నిర్మాత విశ్వప్రసాద్ మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడూతూ' రాజసాబ్ ఫస్ట్ సింగిల్ ను నవంబరు 5న రిలీజ్ చేస్తాము. అలాగే జనవరి 9న వరల్డ్ వైడ్ గా సినిమా రిలీజ్ అవుతుంది. రిలీజ్ కు ముందు రాజాసాబ్ సెకండ్ ట్రైలర్ ను రిలీజ్ చేస్తాం' అని అన్నారు. రెబెల్ స్టార్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఫస్ట్ సింగిల్ అప్డేట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.

# ఓటిటిలోకి 31న వస్తోన్న కొత్తలోక

చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాసింది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిందీ సినిమా. ఈ మూవీ ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని అభిమానులు ఎదురుచూశారు. తాజాగా వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ జియో హాట్‌స్టార్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అక్టోబర్ 31 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. తెలుగు, మలయాళం, తమిళ, హిందీతో పాటు బెంగాలీ, మరాఠీలలోనూ ఇది స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. చంద్ర అలియాస్ నీలి (కల్యాణి ప్రియదర్శన్) అతీంద్రియ శక్తులు కలిగి ఉంటుంది. ఒక మిషన్‌లో ఆమె త్రుటిలో శత్రువుల నుంచి తప్పించుకుంటుంది. దీంతో చంద్ర స్వీడన్ నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యి తన గురించి ఎవరికీ తెలియకుండా ఒక కేఫ్‌లో పనిచేస్తూ ఉంటుంది. ఆమె పక్కింట్లో ఉండే సన్నీ (నస్లేన్) ఆమెతో స్నేహం పెంచుకుంటాడు. మరోవైపు ఇన్‌స్పెక్టర్ నాచియప్ప గౌడ (శాండి మాస్టర్), అతడి బాస్ మానవ అవయవాల అక్రమ రవాణా చేస్తుంటారు. అనుకోకుండా తారసపడిన చంద్రపై నాచియప్పకు అనుమానం కలుగుతుంది. మరి ఆ తర్వాత అతడు ఏం చేశాడు? అసలు చంద్ర ఎవరు..? ఆమెను చూసి సన్నీ ఎందుకు అంతగా భయపడ్డాడు? అనేది చిత్ర కథ. ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్లకు పైగా వసూలు చేసింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది.

